
# సుమతి


అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-03-2024 సంపుటి -2 మహా శివరాత్రి (మార్చి) సంచిక -1 రూ.25/-





ఎడిటర్
శ్రీమతి ఎ. శ్రీవిద్య





అసోసియేట్ ఎడిటర్
శ్రీమతి కె. వీణ

# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

## తెలుగు సాహితీ జగత్తులో
## అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు
## ధన్యవాదాలు తెలుపుతూ

- ఎడిటోరియల్ బోర్డ్

## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-


ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.

ఇప్పుడు సుమతి పత్రికను ఆన్లైన్లో కూడా చదవ వచ్చు



https://sumathimasapathrika.com








# సుమతి

మాసపత్రిక

సంపుటి :2 సంచిక:1

మార్చి 2024

## సంపాదకురాలు

అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు

కె .వీణ

## ముఖచిత్రం

సంక్రాంతి

## చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్
(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు


# సంపాదకీయం

సుమతి మాసపత్రిక విడుదలై ఏడాది గడుస్తోంది . 64 వివిధ అంశాలతో (9 సీరియల్స్ , 12 కథలు ,6 కవితలు ,3 కార్టూన్ పేజీలు ) అత్యధిక పేజీలతో వెలువడుతున్న ఏకైక అంతర్జాల మాసపత్రిక సుమతి మాత్రమే అని తెలియచెయ్యటానికి సంతోషిస్తున్నాము .

ఈ రోజుల్లో పత్రిక నడపడం అంటే అంత తేలికయిన విషయం కాదు. పెద్ద పెద్ద సంస్థలే నష్టాలను ఎదుర్కోలేక తాము నడుపుతున్న పత్రికలను మూసి వేసాయి .కేవలం తెలుగు సాహిత్యం మీద ఉన్న ప్రేమతో ఖర్చుకు వెనుకాడకుండా ఏడాదిపాటు పత్రికను ఎటువంటి ఇబ్బందులు లేకుండా నడిపామంటే మాకే ఆశ్చర్యంగా ఉంది .దీనికంతటికి పాఠకదేవుళ్ళు. కవులు , కవయిత్రులు , సాహితీ మిత్రులు ఇచ్చిన ప్రోత్సాహమే అని చెప్పక తప్పదు .

మొదట్లో బాలారిష్టాలను ఎదుర్కొని చాల ఇబ్బందులు పడ్డాము. ముఖ్యంగా సరైన తెలుగు డిటిపి ఆపరేటర్లు దొరకక అక్షర దోషాల కారణంగా విమర్శలను ఎదుర్కొన్నాము . ఇప్పుడు ఇప్పుడే వీటిని అధిగామిస్తున్నాము . డిజైన్ విషయం లో మిగిలిన పత్రికల కన్నా సుమతి దే పై చేయి అని ఘంటా పథంగా చెప్పగలం.చాలామంది మిత్రులు పత్రికను ప్రింటు లోకి తీసుకురమ్మని అడుగుతున్నారు . ప్రస్తుతానికి చందాదారులు తక్కువగా ఉండటం వాళ్ళ అది సాధ్యపడదు . ఒక వేళ ప్రింటు కు వెళితే పత్రిక ఖరీదు 100 రూపాయల పై మాటే అవుతుంది (200పేజీలు ). ఇంత ఖరీదు పెట్టి ఈ రోజుల్లో పత్రికను ఎవ్వరు కొనరు . కాబట్టి కొన్నాళ్లపాటు ఆన్లైన్ లోనే పత్రిక వెలువడుతుంది .ఇక ముందు కుడా ఇలాగె ఆదరిస్తారని ఆసిస్తూ ...

మీ సుమతి

## సుమతి –సుభాషితం

ప్రశాంతంగా జీవించాలనుకుంటే... ఎదుటివారు మారాలని ఆశించకండి, మీరే మారండి. కాళ్ళకి ఏమీ గుచ్చుకోకుండా ఉండాలంటే, మనం చెప్పులు వేసుకుంటాంగానీ వీధంతా తివాచీ పరచం కదా.

లోపలి పేజీలలో....

# ఈ నెల 64 కుసుమాలు...

## 35 ఫీచర్స్ అందరి కోసం


| | |
|---|---|
| 5 | ముఖచిత్ర కథ |
| 7 | స్పందన |
| 10 | ఈ నెల కవిత |
| 11 | నడుస్తున్న చరిత్ర |
| 14 | అంతర్నేత్రం |
| 17 | ఈ శీర్షిక మీదే |
| 23 | వైరల్ |
| 44 | శేఖర్ కార్టూన్లు |
| 67 | వార్తల్లో వ్యక్తి |
| 73 | నాలుగో కోతి |
| 78 | సెటైర్ |
| 81 | కార్టూన్స్ పేజి |
| 82 | యాత్ర |
| 85 | విహారి |
| 88 | ఆంపశయ్య |
| 105 | నమ్మకాలూ -నిజాలు |
| 109 | కరెంట్ అఫైర్స్ |
| 112 | మన భాష |
| 113 | ఫోటోగ్రఫి పాఠాలు |
| 116 | యువతా తెలుసుకో |
| 119 | భేతాళ భారతం |
| 123 | మన కథానాయకులు |
| 126 | టెక్నాలజీ |
| 127 | కార్టూన్స్ పేజి |
| 128 | జీవన చిత్రాలు |
| 135 | మిస్టరీ |
| 144 | వినాల్సిన పాట |
| 146 | చదవాల్సిన పుస్తకం |
| 149 | చూడాల్సిన సినిమా |
| 152 | క్రాస్ రోడ్స్ కబుర్లు |
| 162 | కార్టూన్స్ పేజి |
| 185 | మన పురాణాలు |
| 188 | సప్తపదులు |
| 202 | ధర్మసందేహాలు |
| 203 | పిల్లల కథ |
| 204 | పిల్లలు పిడుగులు |
| 205 | రాశి ఫలాలు |


## 9 సీరియల్స్


| | |
|---|---|
| 18 | పంచవటి ( కామెడి సీరియల్ ) |
| 39 | మమతల తరంగాలు (ఫ్యామిలీ సీరియల్ ) |
| 45 | నా మొగుడు నాకే సొంతం |
| 52 | బాంధవ్యం (ఫ్యామిలీ సీరియల్ ) |
| 59 | రాణ ప్రతాప్ (చరిత్రాత్మక సీరియల్ ) |
| 70 | గర్భ శ్లోకం (క్రైం సీరియల్) |
| 137 | డెత్ మెసేజ్ (క్రైం సీరియల్ ) |
| 156 | పరుగులు తీసే నీ వయసునకు (సీరియల్) |
| 190 | విధి విన్యాసం ( సీరియల్ ) |


## 12 కథలు


| | |
|---|---|
| 25 | అమ్మనౌతా |
| 30 | జీవితంలో మలుపులు |
| 34 | పుత్రునికి పునర్జన్మ |
| 91 | నాకు సమాధి కట్టండి |
| 97 | మాతంగి గోత్రస్య |
| 101 | ఇళావని |
| 131 | మానవత్వపు సౌరభాలు |
| 163 | సరసకు రామాకు |
| 169 | సైకో కిల్లర్ |
| 176 | ఎటువైపు పయనిస్తున్నాం |
| 180 | తోడు నీడ |
| 196 | ఆవు పులి |


## 8 కవితలు


| | |
|---|---|
| 22 | అభినవ నీరోలు |
| 66 | కొడిగట్టిన దీపం |
| 76 | అచ్చరం |
| 77 | ఆత్మహత్య .. |
| 87 | దేహపు బావిలో ... |
| 108 | ఋతువును ముద్దాడని .. |
| 118 | కవిత్వమంటే |

ముఖ చిత్ర కథ

# మహా శివరాత్రి రాత్రి పూటే ఎందుకు జరుపుతారు ?



రాత్రి అంటే ప్రత్యేకార్థము చాల మందికి తెలియదు. “రా” అన్నది దానార్థక ధాతు నుండి “రాత్రి” అయిందంటారు.సుఖాన్ని ప్రదానం చేసేదాన్నే రాత్రి అంటారు.

ఋగ్వేద – రాత్రి సూక్తం తాలూకు యూప మంత్రంలో రాత్రిని ప్రశంసిస్తూ యిలా చెప్పబడింది – హే రాత్రే! అక్లిష్టమైన తమస్సు మా దగ్గరికి రాకుండుగాక!

‘ఉప మాపేపిశత్తమః కృష్ణం
వ్యవక్తమస్థిత్!
ఉష ఋణేవ యాతయ||’

నిజంగానే రాత్రి ఆనందదాయిని అన్నింటికి ఆశ్రయం ఇవ్వగలది. అందుకే రాత్రిని ప్రశంసించటం జరిగింది.

మహా శివరాత్రి వ్రతాన్ని రాత్రిపూటే జరుపుకుంటారు. అందువల్ల కృష్ణపక్ష చతుర్దశి రోజు వచ్చిన రాత్రికి ఓ ప్రత్యేకత వుంది.

చతుర్దశి రోజు ఎవరైతే శివపూజను చేస్తారో, ఆ రాత్రి జాగర్ణం వహిస్తారో వారికి మళ్ళీ తల్లి పాలు తాగే అవసరం రాదు. అంటె ఆ భక్తుడు జీవన్ముక్తుడౌతాడని స్కందపురాణంలో స్పష్టంగా చెప్పబడింది. అంతటి మహిమాన్వితమైనది శివపూజ.

‘శివంతు పూజయత్వా యోజా
గర్తిచ చతుర్దిశీం!
మాతుః పయోధర రసం నపిబేత్ స
కదాచన!!’

అందుకేనేమో గరుడ, స్కంద, పద్మ, అగ్ని మొదలైన పురాణాల్లో దీనిని ప్రశంసించడం జరిగింది.
వర్ణనలలో కొంత తేడా వుండొచ్చు. కాని ఏ వ్యక్తి అయితే ఆ రోజు ఉపవాసంచేసి, బిల్వ పత్రాలతో శివపూజ చేస్తారో,
రాత్రి జాగరణ చేస్తారో వారిని శివుడు నరకాన్నుండి రక్షిస్తాడు. ఆనందాన్ని, మోక్షాన్ని ప్రసాదిస్తాడు.

వ్రతం చేసే వ్యక్తి శివమయంలో లీనమైపోతాడు. దానము, తపము, యజ్ఞము, తీర్థయాత్రలు, వ్రతాలు లాంటివెన్ని కలిపినా మహాశివరాత్రికి సరితూగలేవు. మహాశివరాత్రి రోజు ఉపవాసము, జాగరణ శివపూజ ప్రధానమైంది. అసలు వీటికి తాత్విక అర్థాలెన్నో ఉన్నాయి. అసలు వ్రతం గురించి భిన్న భిన్న గ్రంథాల్లో భిన్నార్థలు గోచరిస్తున్నాయి. వైదిక సాహిత్యంలో దీని అర్థం – వేద బోధితమని, ఇష్ట ప్రాపకర్మ అని వుంది.
దార్శనిక గ్రంథాల్లో ‘అభ్యుదయ ‘ మని, ‘ నిః శ్రేయస్సు ‘ కర్మ అని, అమరకోశంలో వ్రతమంటే నియమమని వుంటే పురాణాల్లో మాత్రం ధర్మానికి పర్యాయవాచిగా ఉపయోగించబడింది.
అన్నింటిని కలుపుకుంటే – వేదబోధిత అగ్నిహోత్రాది ్మ, శాస్త్ర విహిత నియమాది, సాధారణ లేక అసాధారణ ధర్మమే వ్రతమని చెప్పవచ్చు. సులభంగా చెప్పుకోవాలంటే కర్మ ద్వారా ఇష్ట దేవుడి సామీప్యాన్ని పొందటమే అని అనవచ్చు. మహాశివరాత్రి వ్రతం రోజు ఉపవాసానికి చాలా ప్రాముఖ్యత నిచ్చారు. మరి ఉపవాసం అంటే ఏమిటి------? దగ్గర వసించటం, నివశించటం, ఉండటాన్ని ఉపవాసమంటారు. వ్రతం చేసేవారి ఇష్టదైవం దగ్గర ఉండటమే ఉపవాసం –
‘ఉప – సమీపే యో వాసః జీవాత్మ
పరమాత్మనోః
ఉపవాసః సవిఘ్నేయ సర్వభోగ
వసర్జిత్: ||’ (వరాహోపనిషత్తు)
భవిష్య పురాణంలో కూడా అలాగే చెప్పబడింది.

'ఉపావృత్తస్య పాపేభ్యోయస్సు వాసో గుణైః సహా!
ఉపవాసః స విఘ్నేయ సర్వభోగ వివర్జిత్: ||'
మహాశివరాత్రి వ్రతంలో జాగరణ అవసరము. వ్రతానికి యోగ్యమైన కాలము రాత్రి. ఎందుకంటే రాత్రిపూట భూత, శక్తులు, శివుడు తిరిగే సమయమన్నమాట. చతుర్దశి రాత్రి ఆయనను పూజించాలి.

భగవాన్ శ్రీకృష్ణుడు గీతలో ఇలా స్పష్టంగా చెప్పడు. 'సమస్త ప్రాణుల నిగ్రహ పురుషుడు రాత్రి కాలంలో మేల్కొని తిరుగుతుంటాడు. అతనిలోని ప్రాణులన్నీ జాగృతంగా ఉంటాయి. అంటే భోగ, సంగ్రహంలో మునిగి ఉంటారు. తత్వాన్ని అర్థం చేసుకోగల మునులు దృష్టిలో రాత్రి అది.

'యానిశా సర్వ భూతానం తస్యాం జాగర్తి సమ్యమీ
యస్యాం జాగృతి భూతాని సానిశాపశ్యతో మునే '
విషయాసక్తుడు నిద్రలో వుంటే అనుద్లో నిగ్రహస్తుడు ప్రబుద్ధంగా ఉన్నాడు.

అందువల్ల శివరాత్రి రోజు జాగరన ముఖ్యమన్నమాట. శివునితో ఏకీకరణమవటమే నిజమైన శివ – పూజ. ఇంద్రియాభిరుచుల్ని నిరోధించి పూజించటమే శివవ్రతము.

శివరాత్రి ఎలా చేసుకోవాలంటే – గరుడ పురాణంలో ఇలా వుంది – త్రయోదశి రోజునే శివ – సన్మానము గ్రహించి, వ్రతులు కొన్ని ప్రతిబంధకాల్ని గమనించాలి. అంటే కొన్ని నియమాల్ని మనసులో నిర్ధారించుకుని పాటించాలి.

. పంచామృతంతో పాటు పంచగవ్యాలును (అంటే అయిదు విధములైన గో సంబంధిత దాతువులు – ఆవు పేడ – ఆవు పంచితము, ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవునెయ్యి) శివలింగాన్ని అభిషేకం చేయించాలి. అభిషేకం చేస్తున్న సమయంలో 'ఓం నమః శివాయ ' అనుకుంటూ జపించాలి. చందన లేపనంతో ప్రారంభించి అన్ని ఉపాచారాలతో పాటూ శివపూజ చేయాలి. అగ్నిలో నువ్వులు, బియ్యము, నెయ్యితో కలిపిన అన్నము వేయాలి. ఈ హోమము తర్వాత పూర్ణాహుతి నిర్వహించాలి.

అందమైన శివకథలు వినవచ్చు. వ్రతులు మరొకసారి రథరాత్రి మూడవ, నాల్గవ ఝాములో ఆహుతులను సమర్పించాలి. సూర్యోదయం అయ్యేంతవరకూ మౌన పాఠం చేయదలచినవారు 'ఓం నమః శివాయ ' అంటూ భగవాన్ శివుని స్మరిస్తూ ఉండాలి
.
శివరాత్రినాడు పధ్నాలుగు లోకాలలోని పుణ్యతీర్థాలు ' బిల్వ ' మూలంలో ఉంటాయనీ, శివరాత్రినాడు ఉపవసించి ఒక్క బిల్వమైన శివార్పణ చేసి తరించమని శాస్త్రం చెబుతోంది.
కనీసం జన్మకొక్క శివరాత్రి అయినా చేయమని పెద్దలు చెబుతుంటారు.
సమస్త ప్రాణికోటిలో సూక్ష్మజ్యోతిరూపంలో ఉండే శివుడు భూమిపై పార్థివలింగంగా ఆర్చింపబడుతుంటాడు.

★★★

# స్పందన

మొదటి వార్షికోత్సవం సందర్భంగా

## పాఠకులు ,రచయతల అభినందనలు



సుమతి ప్రారంభించి ఏడాదయ్యిందంటే ఆశ్చర్యంగా మరియు ఆనందం గా ఉంది. నాణ్యత కు ప్రాధాన్యత ఇచ్చే సుమతి లో నావి రెండు కథలు వచ్చాయి.
1.చరమాంకం 2.గురువింద
సమతి మరిన్ని మంచి శీర్షికల తో, కథల తో అలరించాలని కోరుకుంటూ...

వీరేశ్వర రావు మూల
కవి మరియు రచయిత

సుమతి పత్రిక కుటుంబంలో అందరూ కలిసి కూర్చుని చూసే మంచి సినిమాలాగా అన్ని వయసుల వారు చదువగలిగే సాహితీ పత్రిక. చిరుకాలంలోనే అందరి మన్ననలను పొందింది. ఎంతో మంది రచయితలకు స్థానం కల్పించడానికి అధిక సంఖ్యలో పోటీలు నిర్వహిస్తున్న ఏకైక పత్రిక సుమతి. అయితే చంద్రుడికి మచ్చలాగా అచ్చుతప్పులు ఉంటున్నాయి. సాంకేతిక లోపాన్ని సరిదిద్దుకోవలసిందిగా ఎడిటర్ గారికి మనవి. సుమతికి శుభాభినందనలు.

సుమ కైకాల
కవి మరియు రచయిత





నమస్కారములు. సుమతి పత్రిక సంవవత్సరం పూర్తి చేసుకున్న సందర్భముగా నిర్వాహకులకు, సంపాదక వర్గానికి, ప్రత్యేకముగ శ్రీ శ్రీనివాసరెడ్డి గారికి "ప్రథమ వార్షికోత్సవ శుభాభినందనలు". చక్కని కథలతో, కవితలతో, శీర్షికలతో, అనేక పోటీలతో అలరిస్తున్న సుమతికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ పత్రికలో నేను కూడ నా కథలతో, కవితలతో భాగస్వామిని కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. బాలారిష్టాలను దాటుకుని చక్కని పత్రికగా పేరు సంపాదించుకున్న మన "సుమతి" పదికాలాలపాటు పాఠకుల మనసు దోచుకోవాలని ఆశిస్తున్నాను. "సుమతి సాహితీ సామ్రాట్" పోటీ వలన మంచి మంచి కథలు, కవితలు వస్తున్నాయి. ఇది శుభసూచకం...పత్రిక అజరామరంగా వెలగాలని కోరుకుంటూ...
మీ శింగరాజు శ్రీనివాసరావ
కవి మరియు రచయిత

# స్పందన

మొదటి వార్షికోత్సవం సందర్భంగా

## పాఠకులు ,రచయితల అభినందనలు




సుమతికి శుభాభినందనలు
దిగ్విజయంగా తొలి ఏడాది పూర్తి చేసుకున్న సుమతి అంతర్జాల తొలి పత్రికకి శుభాభినందనలు తెలియచేసుకుంటున్నాను. దీర్ఘకాలం ఈ పత్రిక కొనసాగాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నాను.
అర చేతిలో అందుతున్న అద్భుత కథలు, శీర్షికలు అందరినీ ఎంతో అలరిస్తున్నాయి అనటంలో ఎంత మాత్రము సందేహం లేదు. మీ కథల ఎంపిక బాగుంది. అన్నీ మంచి కథలే. జీవిత సత్యాలను కథల రూపంగా అందిస్తూ, పాఠకులను రంజింపజేస్తున్న రచయిత, రచయిత్రులు అందరికీ నమస్కారాలు. ఎందరో రచయిత, రచయిత్రుల గురించి తెలుసుకోవటానికి వీలవుతోంది, ఈ పత్రిక ద్వారా, అందుకు ముఖ్యంగా మీకు ధన్యవాదములు తెలుపుకుంటున్నాను. నేను ఈ మధ్యే కలం పట్టేను. నేను వ్రాసిన మొట్ట మొదటి నవలకు బహుమతి ప్రకటించిన మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలుపుకుంటున్నాను. పుస్తకాలు చదివే అలవాటు ఉండటం వలన, ఇప్పుడిప్పుడే కాస్త ఖాళీ దొరకటం వలన, మా పిన్ని ప్రోత్సాహముతో కథలు వ్రాయటం మెదలుపెట్టాను. వ్రాయటంలో ఏ మాత్రం అనుభవం లేదు. మీరు ప్రచురించిన అన్ని కథలను శ్రద్ధగా చదువుతున్నాను. మీ అందరి ఆశీస్సులతో మంచి కథలను వ్రాయటానికి ప్రయత్నిస్తాను. మంచి కథలను వ్రాస్తున్న ఎందరో రచయిత, రచయిత్రులను ప్రోత్సహిస్తున్న సుమతి పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు.
పూడిపెద్ది వెంకట సుధారమణ



అప్పుడే ఏడాది గడిచి,ప్రథమ పుట్టినరోజు పండుగ జరుపుకుంటున్న సుమతి పత్రికకు,పత్రికాధిపతికి,ఇతర నిర్వాహకులకు శుభాకాంక్షలు.అప్పుడప్పుడు ఆలస్యంగా పంపినా కూడా నా ★వినాల్సిన పాట★ ను క్రమం తప్పక అందంగా ముద్రిస్తున్నందుకు అనేక ధన్యవాదములు.

చంద్రకళ దీకొండ
రచయిత



ఆర్యా,
సుమతి పత్రికని మొదటి నెల నుంచి క్రమం తప్పకుండా చదువుతున్న వందలాది పాఠకులలో నేనుకూడా ఒకరిని. రెండవ నెలలోనే చందాదారునిగా మారి పోయాను. సుమతిలో చూడగానే ఆకట్టుకునే ది పత్రిక యొక్క మృదువైన (silky) రంగుల పేజీలు. తరువాత చక్కని fonts. చిన్న చిన్న అచ్చు తప్పులు తప్పటడుగుల వయసులోనే సరిదిద్దుకున్నది మన సుమతి.
కథలు, కవితలు, కార్టూన్లు, సీరియల్స్ , పజిల్స్ వంటి మంచి శీర్షికలను కలుపుకుంటూ నిండు తనాన్ని సంతరించుకుంటున్న మన సుమతి పత్రిక అనతి కాలంలోనే తెలుగు పత్రికా రంగంలో అగ్రస్థానానికి వస్తుందని అభిలాషిస్తున్నాను.

– మోదుగ బాలసుబ్రహ్మణ్యం, గుంటూరు రచయిత

స్పందన

మొదటి వార్షికోత్సవం సందర్భంగా

# పాఠకులు ,రచయతల అభినందనలు



శుభాకాంక్షలు

సుమతి వారపత్రిక ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంలో మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను.హ్యాపీ బర్త్ డే చెప్పాలా! హ్యాపీ యానివర్సరీ చెప్పాలా అని అర్థం కాలేదు. యనీ హౌ శత సంవత్సారాలు పూర్తి చేసుకుని, పత్రికా రంగంలో తారాజువ్వలా దుసుకుపోవాలనీ! మా రచయితల సమూహం తరుపున హృదయపూర్వకముగా కోరుకుంటున్నాను. ఈ ఏడాదిలో సుమతి వారపత్రికతో నా ప్రయాణం రెండు కధలు మాత్రమే. సుమతి వార పత్రిక వారికి ఎలా కృతజ్ఞతలు తెలుపుకోవాలో అర్థం కావటం లేదు. మామ్స్ప్రెస్లో రచయితగా ఒక చిన్న పూలమొక్కను నాటుకున్నాను. వారు నేను రచనలు చేయగలననే నమ్మకాన్ని ఏర్పరచి నా రచన అనే మొక్కను నిలబెట్టారు.సుమతి వారు ఆమొక్కకు ఇంకాస్త ఎదగటానికి ప్రోత్సాహాన్ని ఇచ్చారు. సుమతి వారు వినాయకచవితి పోటీల్లో ఊ ప ఫా ఫ్యామిలీ కధను సాధారణ ప్రచురణ కథగా తీసుకోవటంలో నా రచన మొక్క ఒక పువ్వు పూసింది. మళ్ళీ నాకు కథా పోటీల్లో ఓ వకుళ కథకు ద్వితీయ బహుమతి ఇచ్చి నాకు మరింత బలాన్ని ఇచ్చారు. అంటే... నా రచన అనే మొక్కకు ఇంకా పుష్టిగా ఎదగటానికి యూరియా వేసారన్నమాట. భవిష్యత్లో నా రచన మొక్క మూడు పువ్వులు ఆరు కాయలు కాసే విధంగా మీరు చేయూత నిస్తారని భావిస్తున్నాను. మీలాంటి వారుండటం వల్ల మాలాంటి వర్ధమాన రచయితలము నిలదొక్కుకుంటున్నాం అనటంలో అతిశయోక్తి లేదు. మీరు ఇంకా ఇలాంటి కథా పోటీలను పెట్టి ఇంకొంతమంది రచయితలకు వెన్నుదన్నుగా నిలుస్తారని ఆశిస్తూ సదా మీ సేవలో నా రచనలు అందిస్తానని తెల్పటానికి హృదయ పూర్వకంగా సంతోషిస్తున్నాను. మీకు మరొకమారు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

వసంత పెనుమాక ,రచయిత

ఆర్యా

నమస్తే

మా (మీ )అభిమాన మాస పత్రిక ఒక ఏడాది పూర్తి చేసుకొని రెండవ ఏడాదిలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా ఇవే నాశుభాకాంక్షలు. ఒక పత్రిక నడపాలంటే ఈ రోజుల్లో చాలా కష్టం. ప్రతీ నెల పోటీలు పెట్టడం. బహుమతులు ఇవ్వటం. కొత్త పాత అనే తారతమ్యం లేకుండా రచయితలను, కవులను, కార్టునిస్టులను చూడకుండా మంచి రచనలు ఎంపిక చేయటం, కొత్త వాళ్ళను ప్రోత్సాహించటం అభినందనీయం. ఎడిటర్ స్వయంగా రచయిత కావటం సాహిత్య విలువలకు పెద్ద పీట వేస్తున్నారు. పత్రిక చందా తక్కువ కావటం ఎక్కువ మంది చందాదారులు చేరి పత్రిక పురోభివృద్ధికి చేయూత ఇవ్వాలి. ఇలాగే ఈ పత్రిక పదికాలాలు పాటు పాఠకుల మన్నలను పొందాలని, పత్రికా యాజ్యమానం వార్కి, సంపాదాక బృందానికి శుభాస్సిసులు అందిస్తున్నాను.

గాదిరాజు రంగరాజు

కవి, కార్టూనిస్ట్, రచయిత



ఈ నెల కవిత

# మౌన రాగాలాపన

అవ్వారు శ్రీధర బాబు



కథ చెప్పమ్మా....
గోడకు చేరిగలబడి
శూన్యంలోకి చూస్తున్న
అమ్మను చూసి అడిగాడు.


కళ్ళను వాడికేసి మరలించి
కాలం కథ చెప్పనా..... అంది.
ఉ....

దిగులు కమ్మిన గొంతుతో
పిల్లవానికి చెబుతుంది ఇలా....

మీ ముత్తాత....
రాజు గుర్రపు డెక్కల క్రింద
నలిగి నశించాడు.

మీ తాత.....
పరదేశీయులపై
తుపాకి గురిపెట్టి
ఉరికొయ్యను కావలించుకొన్నాడు.

మీ మామయ్య...
స్వదేశీ రక్షణలో...
వినువీధిన విహరిస్తున్నాడు.



మీ నాన్న....
నేతల అమానవీయ బండరాళ్ల
ఎత్తుగడలకు పీలికలైనాడు.

వివర్ణమైన రంగురంగుల
జీవన కాన్వాసులు....

కొన్ని వేల కోట్ల నిశ్శబ్ద కేకలను
ఇముడ్చుకొని
మౌనరాగమాలపిస్తూ..... కాలం.

నడుస్తున్న చరిత్ర

# మరో మహాసముద్రం పుట్టుకొస్తోందా ?





ఆఫ్రికాలో కొత్త మహా సముద్రం ఏర్పడబోతోంది.ఈ మహా సముద్రం పుట్టుకు రావడానికి సుమారు 5 నుంచి 10 మిలియన్ సంవత్సరాలు పట్టొచ్చని గతంలో అంచనా వేశారు. అయితే, నూతన శాస్త్రీయ ఆవిష్కరణలు మాత్రం కొత్త మహాసముద్రం ఊహించిన దాని కంటే త్వరగానే ఏర్పడనుందని సూచిస్తున్నాయి. కొత్త మహాసముద్రం ఏర్పడేందుకు పట్టే సమయాన్ని 10 లక్షల సంవత్సరాలకు ముందుగా అంచనా వేసినా , ఇప్పుడు బహుశా ఆ సమయం కూడా సగానికి సగం తగ్గొచ్చు అని బ్రెజిల్‌కు జియోసైంటిస్ట్ లు అభిప్రాయ పడుతున్నారు . అమెరికాలోని టులేన్ యూనివర్శిటీలో పరిశోధకు లు 1980ల నుంచి ఈ అంశంపై అధ్యయనం చేస్తున్నారు.

# మరో మహాసముద్రం పుట్టుకొస్తోందా ?



ప్రసిద్ధి చెందిన 'నేచర్ మ్యాగజైన్'లో సింథియా ఎబింజెర్ రాసిన పరిశోధనాత్మక వ్యాసాలు, అధ్యయనాల ఫలితాలు ఈ విషయాన్ని ధ్రువికరిస్తున్నాయి .ఇటీవలి కాలంలో ఆమె ప్రచురించిన వ్యాసాల్లో ఎక్కువగా ఆఫ్రికాలో కొత్త మహాసముద్రం ఏర్పడటం గురించి, అక్కడి భౌగోళిక పరిస్థితులపైనే ఉన్నాయి.

అవేకాక మూడు టెక్టోనిక్ ఫలకాలు – అరేబియన్, ఆఫ్రికన్ (నుబియన్ అని కూడా పిలుస్తారు), సోమాలియన్ ఫలకాల ప్రస్తావనలు ఉన్నాయి. 1998లో నేచర్ మ్యాగజైన్‌లో ప్రచురితమైన సింథియా వ్యాసం 'సెనోజోయిక్ మాగ్మాటిజం'పై ఎక్కువగా చర్చ నడిచింది. ఆమె తోటి జియోలజిస్టులు సుమారు 900సార్లు ఆ వ్యాసం గురించి చర్చించినట్లు గూగుల్ స్కాలర్ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. తన అధ్యయనంలో ఇథియోపియన్ పీఠభూమిపై మాగ్మా (శిలాద్రవం) ప్రభావం గురించి సింథియా ఒక నమూనాతో విశ్లేషించారు. ఇది తూర్పు ఆఫ్రికా అంతటా విస్తరిస్తుందని, 45 మిలియన్ సంవత్సరాలపాటు ఈ ప్రక్రియ కొనసాగుతూ ఉంటుందని రాశారు.అంతేకాకుండా శిలాద్రవం ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఏడెన్, తూర్పు ఆఫ్రికా చీలికను దాటి వేల కిలోమీటర్ల కంటే ఎక్కువ వెడల్పుతో ఇథియోపియా ఎత్తైన ప్రాంతాలు, తూర్పు ఆఫ్రికా అంతటా విస్తరించి ఉంటుంది. ఇథియోపియా భూగర్భంలో ఉన్న చిన్న అగ్నిపరత్వం, ఉప్పునీటి ప్రవాహాన్ని అడ్డుకుంటోంది. సోమాలియన్ ఫలకం, విస్తృతమైన ఆఫ్రికన్ ఫలకాలు విడిపోయి, హిందూ మహా సముద్రం దిశగా చీలిక ఏర్పడి, ఆ చీలిక నుంచి కొత్త మహాసముద్రం ఏర్పడేందుకు వీలుంది.నిజానికి ఇది కొత్త మహాసముద్రం ఉద్భవించినట్లు కాదు. కానీ, మనమంతా కొత్త మహాసముద్రంగానే అనుకోవచ్చు ..ఎర్ర సముద్రపు నీరే ఆ మహాసముద్రంలోకి చేరుతుందని ఊహించుకోవచ్చు .

మూడు టెక్టోనిక్ ఫలకాలు భిన్నమైన వేగంతో కదులుతున్నాయి. అరేబియన్ పలక ఆఫ్రికన్ ఫలకం నుంచి ఏడాదికి 2.5 సెంటీమీటర్ల మేర దూరం జరుగుతోంది.

నడుస్తున్న చరిత్ర

# మరో మహాసముద్రం పుట్టుకొస్తోందా ?

మిగిలిన రెండూ ఏడాదికి అర సెంటీమీటర్ చొప్పున కదులుతున్నాయి.నిదానంగా కదిలి, కొన్నాళ్లకు ఆఫ్రికా ఖండాన్ని రెండుగా చీల్చుతాయి. ఈ చీలికలోకి ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌ల నుంచి ఉప్పు నీరు వచ్చి చేరుతుంది.ఈ సిద్ధాంతానికి ప్రధాన కారణమూ లేకపోలేదు. 2005లో చోటుచేసుకున్న పరిణామాల ఆధారంగానే ఇదంతా చెప్తున్నారు జియాలజిస్టులు.


2005లో ఇథియోపియాలోని ఎడారిప్రాంతంలో సుమారు 420కి పైగా భూకంపాలు సంభవించాయి. అగ్నిపర్వతాల నుంచి భారీగా బూడిద వెలువడింది.ఈ పరిణామాల వల్ల అఫార్ ప్రాంతంలో 60 కిలోమీటర్ల పొడవున చీలిక ఏర్పడింది.ఇథియోపియాలోని అడీస్ అబాబా యూనివర్సిటీకి చెందిన జియోఫిజిసిస్ట్ అటాలే అయెలె నేతృత్వంలో ఈ ఘటనపై అధ్యయనం నిర్వహించారు.ఆ ఫలితాలను 2009లో ప్రచురించారు. 'జియోఫిజికల్ రీసర్చ్ లెటర్స్'లో అగ్నిపర్వత–టెక్టోనిక్ సంక్షోభం పేరిట ప్రచురించిన వ్యాసంలో దబ్బాహు–గబ్‌హో, అడోఅలె అగ్నిపర్వత సముదాయాల్లో ఈ ఘటన మూలాలను గుర్తించినట్లు తెలిపారు. శిలాద్రవం అక్కడి నుంచే వచ్చినట్లు చెప్పారు.

ఈ సంక్షోభం చివరికి మహాసముద్రం ఏర్పడే చీలికను ఏర్పరుస్తుంది.చీలిక ప్రక్రియలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆఫ్రికన్ ఫలకం ఉత్తరం దిశగా వెళ్లి యురేషియన్ ఫలకాన్ని ఢీకొంటుంది. దీనివల్ల ఆల్ప్స్ పర్వాతాల్లో మరిన్ని పర్వతాలు ఏర్పడతాయి.అయితే, ఈ భౌగోళిక ప్రక్రియ మొత్తం రాబోయే కొన్ని శతాబ్దాల్లోనో లేదా వేల సంవత్సరాల్లోనో జరగదు. అందుకు మిలియన్ల సంవత్సరాల కాలం పడుతుంది. భూకంప చిత్రాలను చూస్తే కొత్త మహాసముద్రం ఏర్పడుతున్నట్లు తెలుస్తోంది.

టెక్టోనోఫిజిక్స్ జర్నల్‌లో గత నెలలో ప్రచురితమైన అధ్యయనాన్ని నిర్వహించిన తొమ్మిది మంది శాస్త్రవేత్తలు .ఆ ప్రాంతంలో చోటుచేసుకుంటున్న భౌగోళిక ప్రక్రియలపై త్రీడీ నమూనాను ఆ జర్నల్‌లో ప్రచురించారు.అధ్యయనానికి సంబంధించి ముగింపులో వారు పేర్కొన్నదేంటంటే, ఆ ప్రాంతంలో కొత్త, భారీస్థాయి బాల్సమిక్ క్రస్ట్‌లను గుర్తించారు. అంతేకాకుండా అఫార్ డిప్రెషన్ కిందిపొర 25 కిలోమీటర్ల కంటే తక్కువ మందంతో ఉందని తేల్చారు.అఫార్ డిప్రెషన్‌లో మహాసముద్రపు ప్రారంభానికి దారితీసేందుకు వీలున్న అంశాలను ప్రస్తావించారు.

చీలిక మరింతగా పెరిగే కొద్దీ సముద్రపు నీరు చేరడం కూడా పెరుగుతుంది. ఈ ప్రక్రియ వేగవంతం అయ్యే అవకాశాలు, ఆయా తీవ్రతలను బట్టి ఉంటాయి. ఎర్ర సముద్రం నుంచి కొత్త మహాసముద్రం ఏర్పడేందుకు ఒక మిలియన్ సంవత్సరాల కంటే తక్కువే పట్టొచ్చని ఆమె అంచనా వేస్తున్నారు.అయితే, పెద్ద భూకంపాల వంటివి చోటుచేసుకుంటే, ఈ సమయం మరింత తగ్గొచ్చు. ఇప్పుడున్న సైన్స్ సాయంతో అగ్నిపర్వత విస్ఫోటనాలు, భూకంపాలను కచ్చితంగా అంచనా వేసి చెప్పలేం. అందుకు సైన్స్ మరింత అభివృద్ధి చెందాలి. ఇథియోపియా ఎడారిలో 2005లో ఏర్పడిన చీలికపై జరిగిన పరిశోధనలతో భవిష్యత్తులో చోటుచేసుకోబోయే విపత్తులను ముందే కచ్చితత్వంతో అంచనా వేసేలా భూకంప నమూనాలను రూపొందించాలన్న లక్ష్యంతో మన శాస్త్ర వేత్తలు పనిచేస్తున్నారు .

★★★



# అంతర్నేత్రం



## యద్భావం తద్భవతి

ఆనందమైనా, దుఃఖమైనా మన భావనలోనే ఉంటుంది. భావన మంచిదైతే మనకు మనతోటి వారికి మంచే జరుగుతుంది. ఎవరిలో పవిత్ర భావనలు ఉంటాయో అట్టివారు చేసేపనులు సఫలమౌతాయి. జీవితాన్ని మనం ఏ భావనతో స్వీకరిస్తామో అనేది ముఖ్యం. మనం దాన్ని స్వీకరించే దృక్పథాన్ని బట్టి దుఃఖం కాని, సుఖం కాని ఉంటాయి. ఎవరి జీవితంలో అయినా పది శాతమే భగవత్ప్రసాదితం, అంటే వారు కోరుకున్నది జరిగేది. మిగిలిన తొంభై శాతం జీవితాన్ని ఎలా స్వీకరిస్తాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది.




# పరిణితి

ఏ భాష, భావం తెలియని మూగ జీవులే మంచి చెడుల మధ్య తారతమ్యం గ్రహించి వ్యవహరించగలిగినప్పుడు, మనిషి ప్రత్యేకంగా భగవంతుడు ఇచ్చిన బుద్ధితో, వివేకంతో జీవన పరిణామాల్ని, వాటి ఫలితాల్ని స్వీకరించలేకపోతే దానికి బాధ్యులెవరు?

రతి పరిణామాన్ని, ప్రతి నిత్యం మనముందు జరుగుతున్న సంఘటనలు, విభిన్నమైన మనస్తత్వాలు గల మనుషులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతిదానిలో ఓర్పుతో, మంచిని మాత్రమే స్వీకరించి చెడును విస్మరించగలిగే విచక్షణా జ్ఞానాన్ని అలవరుచుకోవాలి. పాలలో నీళ్ళను వేరుచేసి పాలనే స్వీకరించే శక్తి హంసకు, ఇసుక నుంచి పంచదారను వేరుచేసి పంచదారను మాత్రమే స్వీకరించే గుణం చీమలకు ఉంది. ఏ భాష, భావం తెలియని మూగ జీవులే మంచి చెడుల మధ్య తారతమ్యం గ్రహించి వ్యవహరించగలిగినప్పుడు, మనిషి ప్రత్యేకంగా భగవంతుడు ఇచ్చిన బుద్ధితో, వివేకంతో జీవన పరిణామాల్ని, వాటి ఫలితాల్ని స్వీకరించలేకపోతే దానికి బాధ్యులెవరు?

ఇద్దరు మిత్రులు దేశాటన చేస్తూ, రాత్రిపూట గుడారం వేసుకుని అందులో విశ్రమించేవారు. ఒకనాడు ఒక గ్రామం పొలిమేరల్లో బసచేసి ఉదయం ప్రయాణిద్దాం అనుకుని గుడారం వేసుకొని అందులో విశ్రమించారు. ఒకరాత్రి మెలుకువ రావటంతో, వారిలో ఒకడు 'మిత్రమా! పైకి చూడు ఆకాశం ఎంత నిర్మలంగా ఉందో చల్లని చంద్రుడు, చుట్టూ నక్షత్రాలు ఎంతో అందంగా కంటికి కనువిందు చేస్తున్నాయి!' అన్నాడు. రెండు మిత్రుడు వెంటనే 'మన గుడారాన్ని ఎవరో ఎత్తుకుపోయారన్నాడు. ఈ ఇద్దరిలోఎవరు తెలివిగలవారు అంటే మొదటివాడినే సమర్థించాల్సిందే.

మొదటి వ్యక్తి గుడారం పోయిందని తెలిసికూడా బాధపడటం వల్ల ప్రయోజనం లేదని తెలిసి ఆకాశంలోని అందాలను ఆస్వాదించి మరల హాయిగా నిద్రకుపక్రమించాడు. రెండోవాడు గుడారం పోయిన విషయాన్ని మాత్రమే గ్రహించి ఆందోళనచెంది నిద్రపాడు చేసుకున్నాడు. జీవితంలో ప్రతి అంశాన్ని సానుకూల దోరణితో స్వీకరించే శక్తి లేకపోతే ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కనుక జీవితం సాఫీగా సాగాలంటే ప్రతి అంశాన్ని పాజిటివ్ దృక్పథంతో స్వీకరించగలిగితే అంతా ఆనందమే.
ఒక గ్రామంలో ఒక గురువు గారుండేవారు. ఒకరోజు ఆ ఊరిలో భాగవత ప్రవచనం జరుగుతుందని తెలిసి, తన నలుగురు శిష్యులను విని రమ్మని పంపాడు. శిష్యులు శ్రద్ధగా విని, ఉపన్యాసం అయిపోయిన తర్వాత గురుకులానికి వచ్చారు. గురువుగారు శిష్యులతో నాయనలారా మీరు ఉపన్యాసం నుంచి నేర్చుకున్నదేదో చెప్పండి, విని సంతోషిస్తాను అన్నాడు.
మొదటి శిష్యుడు, గురుదేవా నాకు దేవుడు ఉన్నాడా లేదా అని ఈనాటి వరకూ సందేహమే. భాగవతం వినడం వల్ల అది నిజమని తేలింది. అందులో పోతనగారె 'కలడు, కలెండెనెటువాడు కలడోలేడో" అని సందేహం వెలిబుచ్చాడు. ఆయనంతటి వానికే సందేహమొచ్చిందంటే నిజంగా దేవుడు ఉన్నాడంటారా అని బదులిచ్చాడు.
రెండవ శిష్యుడు నేను ఎప్పుడైన కార్యసాధన కోసం అబద్ధాలు చెపితే మీరు కోప్పడేవారు, కాని బాగవతంలో ప్రాణ, విత్త, మానభంగ మందు అబద్ధాలాడవచ్చని చెప్పారు, కాబట్టి అబద్ధాలాడటంలో తప్పులేదండి అని సెలవిచ్చాడు.

ఇక మూడవవాడు గురువర్యా ఈ ప్రపంచం మొత్తం ఆ భగవంతుని జగన్నాటకమే అని సర్వ విజ్ఞాన సారాన్ని పోతన గారు ఒక ముక్కలో చెప్పారన్నాడు.
ముగ్గురు శిష్యులు ఎవరి సంస్కారాన్ని బట్టి, ఆలోచనలను బట్టి ఉపన్యాస సారాన్ని అర్థం చేసుకున్నారు. కాబట్టి మనసులో ఎటువంటి భావనలతో అయితే మనం వుంటామో అవే




# పరిణితి

ప్రతిబింబిస్తాయి. దోషాలకోసం మనసు ఆరాటంగా వెతికితే అవే తొందరగా కనిపిస్తాయి. గుణాలకోసం వెతికితే అవే కనిపిస్తాయి.

జిజ్ఞానతో మనిషి ఆలోచించడానికి, మరొకరి మంచి గురించి తలచుకోవటానికి, ఆఖరికి వారిని అభినందించటానికి ఆ మనిషికి అడ్డొచ్చేది – అహమే. ప్రేమతో మనుషుల్ని మానసికంగా దగ్గరకి తీసుకోవాల్సి ఉంటుంది కానీ, అహంకారమనే గోడను అడ్డంగా పెట్టుకుని ఎవరినీ దగ్గర చేసుకోలేం. ఏ కారణంగానైనా అహంకారి ఒకరిని దగ్గరకు తీసుకున్నా అది అభిమానంతో మాత్రం కాదు. తనను తాను రక్షించు కోవటానికి మాత్రమే తాపత్రయపడతాడు. ఎందుకీ భయం! ఎక్కడ తన తప్పులు బయపడతాయోనని, అయితే ఇతరులు తనకన్నా ఎక్కువ తప్పులు చేస్తే తప్ప తను క్షేమంగా ఉండలేడు. ఎన్నాళ్ళు ఇలా? తన తప్పులు ఒప్పుకోకుండా, ఇతరుల ప్రేమ పొందకుండా అహంకారి జీవితం అర్ధరహితంగా మారుతుంది.

సముద్రంలో అలలు – సముద్రం వేరు, తాము వేరు అనుకోవు. ఎగసిపడే అలలు అస్తిత్వమూ లేదు. అలా లేచి మళ్ళీ సముద్రంలో కలిసిపోతాయి.. మనమూ అంతే, ఎంత ఎత్తుకేగినా, అలలులాగా

సముద్రంలో అలలు – సముద్రం వేరు, తాము వేరు అనుకోవు. ఎగసిపడే అలలు అస్తిత్వమూ లేదు. అలా లేచి మళ్ళీ సముద్రంలో కలిసిపోతాయి.. మనమూ అంతే, ఎంత ఎత్తుకేగినా, అలలులాగా సమాజం అనే సముద్రంలో కలవాల్సిందే.

సమాజం అనే సముద్రంలో కలవాల్సిందే. నీముందు, నీ తరువాత ఈ సమాజం వుంటుంది. సమాజంలో నీకు గుర్తింపు రావాలంటే అవన్నీ వీడి తప్పులు తెలుసుకొని నీ చుట్టూ వున్న వారితో మమేకం అవ్వడం ఒక్కటే మార్గం. ఒక పొరపాటు జరిగితే దాన్ని ఓ దీవెనగా మార్చుకోండి.

ప్రతి దీవెనలోను అద్భుతమైన శక్తి ఉంటుంది. మనిషి ఎంత ఎదిగినా, ఏ స్థాయిలో ఉన్నా, ఆ స్థాయికి తగ్గ పొరపాట్లు జరుగుతుంటాయి. తప్పులు చేయకుండా మనిషి ఎదగలేడు. తప్పులు బాధిస్తాయి. అయితే ఆ తప్పు నుండి పాఠం నేర్చుకోకపోతే అనుభవించిన బాధకు అర్థం ఉండదు. పొరపాట్ల నుంచి నేర్చుకోవడం అంటే, ముందు ఆ తప్పును స్వీకరించగలగాలి. కాని చాలామంది అనేక సందర్భాల్లో తప్పుచేసి బాధ్యత వహించకుండా మరొకరి నెత్తిన రుద్దడానికి ప్రయత్నిస్తారు. తప్పును అంగీకరించటం గొప్ప సంస్కారం. మన పొరపాటుకు మరొకరిని

కారకుల్ని చేయడం అంటే, ఆ తప్పు నుంచి బయట పడకుండా దాని బాధను, దాని కారణంగా ఎదురయ్యే పరిస్థితుల్ని కొనసాగించడమే అవుతుంది. తప్పులు మరిన్ని తప్పుల్ని, దీవెనలు మరిన్ని దీవెనలను ఆకర్షిస్తాయి.

★★★


ఈ శీర్షిక మీదే

# కొంటె ప్రశ్న –చిలిపి జవాబు



కిందటి నెల ప్రశ్న
ఆడవాళ్ళ వంటకన్నా ,మగ వాళ్ళ వంట రుచిగా ఉంటుంది ఎందుకని ?
116/–రూ.బహుమతి పొందిన జవాబు:
'వంటి' మీద కాకుండా 'వంట' మీద ధ్యాస పెడతారు కనుక.

శింగరాజు శ్రీనివాసరావు,
ఒంగోలు



సాధారణ ప్రచురణకు ఎన్నికైన జవాబులు

ఆడవాళ్ళ వంటకన్నా ,మగ వాళ్ళ వంట రుచిగా ఉంటుంది ఎందుకని ?
జవాబు : మషాలా సినిమాలు బాగా చూసి చూసి ఉంటారు కనుక

–కొమ్ముల వెంకట సూర్యనారాయణ,
రాజమహేంద్రవరం

ఆడవాళ్ళ వంటకన్నా ,మగ వాళ్ళ వంట రుచిగా ఉంటుంది ఎందుకని ?
జవాబు : "శ్రద్ధగా వండుతున్నప్పుడు 'ఆ శ్రద్ధ ఎవరు?' అని భార్య అడగనప్పుడు మగవాని వంట రుచిగా వుంటుంది"
–మోదుగ బాలసుబ్రహ్మణ్యం, గుంటూరు

ఆడవాళ్ళ వంటకన్నా ,మగ వాళ్ళ వంట రుచిగా ఉంటుంది ఎందుకని ?
జవాబు : ఆడవాళ్ళ దృష్టి ఆడంబరాలు మీద, మగవాళ్ల దృష్టి తినుబండారాల మీద, అందుకే మగవాళ్ల వంటకి అంత రుచి.

పి. వి. సుధారమణ,విశాఖపట్నం

ఆడవాళ్ళ వంటకన్నా ,మగ వాళ్ళ వంట రుచిగా ఉంటుంది ఎందుకని ?
జవాబు : ఆడవారి చేయి సుకుమారం
మగ వారి చేయి రఫ్ కాబట్టి

–గాదిరాజు రంగరాజు
న్యూ జెర్సీ, అమెరికా

ఈ నెల ప్రశ్న
అత్త సొమ్ము అల్లుడు దానం చేసాడట . మరి మామ సొమ్ము ...?
జవాబులు మార్చి 25 లోపు పంపండి
sumathi.potilu@gmail.com

సరికొత్త
సీరియల్

గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి
కడుపుబ్బా నవ్వించే
కామెడి సీరియల్




అలేఖ్య

ఏం సార్, మేడమ్ గారికి భోజనం తీసుకు వచ్చారా అని ప లకరింపుగా అడిగాడు హెడ్ కానిస్టేబుల్ రంగనాధం.

అవునన్నట్లు తల ఆడిస్తూ ఉమకోసం చూసాడు శంకరం.

శంకరం చూపులు అర్థమయిన వాడిలా "మేడమ్ గారు ఓ కేసు విషయమై బయటకు వెళ్ళారు సార్. సార్ దగ్గర కారియర్ తీసుకోండి. ఇటు ఇవ్వండి సార్" అంటూ శంకరం చేతిలోని క్యారియర్ తీసుకుని కానిస్టేబుల్కి అందించాడు రంగనాధం

**జరిగిన కథ**

ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉంది ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . వర్లుగారి స్నేహితుడు తాతారావు వంటపని ఇంటిపని చేస్తూ భార్య చాటు భర్తగా గడుపుతుంటాడు . కాలనీ చుట్టూ అపార్ట్మెంట్లు రావటం తో నీటి ఎద్దడి రావటంతో మినిష్టేర్ని కలవల్నుకుంటారు వర్లు గారు

**ఇక చదవండి**

“ధ్యాంక్స్ అండి... వుంటాను” వచ్చిన పని అయిపోవటంతో వెను తిరిగాడు శంకరం.

శంకరం వెనకాలే స్టేషన్ బయట దాక వచ్చాడు రంగనాథం. మొటార్ సైకిల్ ఎక్కబోతూ వుంటే, “సార్, అనే పిలుపుతో వెనక్క. తిరిగి చూసాడు శంకరం

లోపలి నుండి ఇందాకటి కానిస్టేబుల్ గబగలా వచ్చాడు బయటకు
“సార్’ మనం అనుకున్న మాట “చెప్పారా?” అంటూ రంగ నాథం వంక చూసాడు

‘విజయ్, మర్చేపోయాను’ బదులిచ్చాడు. రంగనాథం

ఏమిటన్నట్లు చూసాడు రంగనాథం వంక శంకరం

“ఏమి లేదు సార టీ తాగుతు మాట్లాడు కుందాము ‘ అంటు ఎదురుగా వున్న టీ స్టాలుకి దారి తీసాడు రంగనాథం, కానిస్టేబుల్ తో కలసి వాళ్లను అనుసరంచక తప్ప లేదు శంకిరానికి.
తీన్ స్పెషల్ ఛాయ్ బోలో ” అంటు రంగనాథం, అక్కడ వున్న ఒక టేబుల్ దగ్గర కూర్చున్నాడు.

వాళ్ళకు ఎదురుగా కూర్చుంటూ. ‘చెప్పండి, ఏమిటి విషయం ..” అడిగాడు శంకరం:

“ఏం లేదు సార్, డ్రంక్ ఎండ్ డ్రైవ్.. హిటీ ఎండ్ రన్, చిన్న చిన్న దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి కేసుల్లో బెయిల్ కోసం లాయర్లను మేమే మాట్లాడి పెడతాం..

ఈ లోపు టీ రావటంతో మధ్వలో ఆగాడు

.

వాళ్ల ఆంతర్యం అర్ధమయినా వాళ్లు ఏమి చెబుతారో చూద్దామని, మౌనంగా టీ గ్లాసు అందుకున్నాడు శంకరం

రంగనాధానికి మద్దతుగా వచ్చిన కానిస్టేబుల్,” అదే సార్ మీరు ఉ అంటే ఆ కేసులు మీకే అప్పగిస్తాం అంటూ నసిగాడు.

‘అంటే అమ్మగారు అరెస్టు చేస్తే అయ్యగార విడి పించాలి, అంతేనా “ ‘ టీ చప్పరిస్తూ వాళ్ళను చూస్తూ అన్నాడు శంకరం

“అయ్యో అంత మాట ఎందుకుసార్ బయట వాళ్ళకు కేసులుఅప్ప చెప్పే బదులు అవేవో

సరికొత్త
సీరియల్

# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి
# కడుపుబ్బా నవ్వించే
# కామెడి సీరియల్

మీకే అప్పు చెపతే "
రంగనాథం నసిగాడు

అంతేనా 'మీకు కమీషన్ ఎక్కువ వస్తుంది,అనా "

"అబ్బే అదేమీ కాదు సారు... మీరైతే అందు బాటు లో ఉంటారని "

రంగనాథం మాటల్లో ద్వంద్వార్థం గోచరించింది శంకరానికి, ఖాళీగా ఉన్నానని అనలేక అందుబాటులో



వుంటానంటున్నారు అని మనసులో అనుకుంటు ,సరే ఈ విష యం మేడం గారికి చేప్పారా? ఆవిడ ఒప్పుకోవాలిగా? "

'అది కూడా మీరే... "అంటూ బిల్లు చెల్లించబోయాడు రంగనాథం

వద్దని వారిస్తూ జేబులో నుండి. పర్స్ తీసాడు బిల్లు కట్టడానికి, ఖాళి పర్సు వెక్కిరిస్తూ కనపడటంతో సరే, అదేదో నేను చూసుకుంటానులే..". " అంటూ

దబదబా బయటకు నడిచాడు
ఏదో పని వున్న వాడిలా

పరిస్థితి అర్థమయిన వాడిలా ముసి ముసి నవ్వులు నవ్వుకుంటా, బిల్లు చెల్లించి బయట పడ్డాడు రంగనాథం

★★★

వంట పని అంతా పూర్తి చేసుకుని, బెడ్రుమ్ లోకి అడుగు పెడుతూ 'ఏమిటి ఈ మధ్య స్టేషన్ దగ్గర ఎక్కువగా కనపడుతున్నారు? "అంటూ నైటి మార్చుకోటానికి వార్డ్ రోబ్ దగ్గరకెళ్లింది

ఎప్పటికప్పుడు విషయం చెబుదామను కుంటూ నే వాయిదా వేస్తూ వచ్చాడు శంకరం

చెప్పటానికి ఇదే మంచి సమయం అను కుంటూ, బెడ్ మీదనుంచి లేచి వెళ్ళి ఉమను వెనుకనుంచి కౌగలించుకుంటు 'రోజు నిన్ను ఒకటికి రెండు సార్లు చూడందే నిద్ర )పట్టటం లేదోయ్, అందుకని' చెవిలో చెప్పాడు శంకరం

"అబ్బ వద్దలండి, వీటిలో మాత్రం ఏం తక్కువ లేదు , ఇలాంటి మాటలతో నన్ను ముగ్గులోకి దింపారు'

"ఇప్పుడదు ఏమయ్యిందోయ్, అందమైన భర్త ముచ్చటైన కాపురం "

" ఆ అదే నేను అనబోతున్నా, ముచ్చటైన కాపురాన్ని పాడు చెయ్యి వద్దు"

ఉమ మాటల్లో ఏదో అంతు పట్టని అర్థం స్ఫురించటంతో, "ఇప్పుడే మయ్యింది?"

"ప్రస్తుతానికి ఏమికాలా, ఇక ముందు ఏమి కాకూడదనే."

"అదేదో సూటిగా చెప్పొచ్చుగా" అంటూ మంచ మీద వాలిపోయాడు

సరికొత్త
సీరియల్

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి



‘ఏం లేదండి, మీకు ఆ చిన్న చితక కేసులెందుకు ఇప్పుడు మీకేం తక్కువ అయ్యిందని. “ అంటూ శంకరం పక్కనే కూర్చుంది ఉమ
“ఉమ చేతిని తన చేతుల్లోకి తీసుకుంటూ ,ఉమా మన మిద్దరం ఒకరినొకరు
అర్థం చేసుకుని ఇష్ట పడి పెళ్లి చేసుకున్నాము కాబట్టి నువ్వు నన్ను అర్థం చేసుకో గలవు .కాని ఉళ్ళోవాళ్ళు అర్థం చేసుకోవాలి కదా ?”
‘నిజమే అనుకోండి, కాని ముందు ముందు వేరొకరి వల్ల మనిద్దరి మధ్య పొరపొచ్చులు వస్తాయేమో అని ఎక్కడో చిన్న భయం”

‘అటు వంటివేమి వుండవులే ఎస్ఐ గారు…” అంటూ ఉమను తన మీదకు లాక్కున్నాడు శంకరం.

శంకరం తీసుకున్నంత తేలికగా ఉమ తీసుకోలేక పోయింది.

కాని ప్రస్తుతానికి తనుకూడా చెయ్యగలిగింది ఏమి లేదు కాబట్టి, మౌనంగా శంకరం కౌగిట్లో ఒదిగి పోయింది ఉమ.

★★★

శంకరం, ఉమ ఇద్దరూ లా కాలేజి స్టూడెంట్లు. యూనివర్శిటీ లో చేరిన రోజే ఇద్దరి కళ్ళు కలిసాయి. ఆ కలయిక చిన్నగా స్నేహంగా మారింది. అస్నేహం ప్రేమగా మారటానికి ఎక్కువ కాలం పట్టలేదు..

చదువు విషయంలో ఇద్దరూ ఒకే స్థాయిలో పోటి పడుతూ ఉన్నా మిగిలిన విషయాల్లో ఉమదే పైచేయి .
ముఖ్యంగా ఉమకు సామాజిక స్పృహ ఎక్కువ. బహుశా తాను పుట్టి పెరిగిన వాతావరణం వాళ్ళ కావచ్చు. సమాజంలో ఎటువంటి అసమానతలు, అన్యాయాలు ఎదురైనా నిలదీసెది ఉమ.

ఉమా చొరవ, ధైర్యం చూసి అందరూ,లాయర్ కన్నా పోలీసుగానే ఉమ కరెక్టుగా సరి పోతుందనే వాళ్ళు.

. ఆమాటలు వినీ విని, ఉమ ఎస్ఐ పరీక్షలకు కుర్చోవాల్లని నిర్ణయిం చుకుంది.
అదే విషయం శంకరానికి చెపితే శంకరం కూడా అడ్డు చెప్పలేదు.

లా కోర్సు పూర్తి అయ్యేటప్పటికి ఎస్. ఐ పరీక్షల ఫలితాలు రావటం ,ఉమ సెలక్టు కావటం చెక చెకా జరిగి పోయాయి.

ట్రైనింగ్ కోసం ఉమ శంకరానికి దూరంగా జరగాల్సి వచ్చింది కాని , వారిమధ్య ప్రేమ మాత్రం మరింత బలపడసాగింది. ఎంతగా అంటే ఒకరినొకరు ఒక్కరోజుకుడా చుస్కోనంతగా .

శంకరం, లా ప్రాక్టీసు పేరుతో ఉమ ట్రైనింగ్ తేస్సుకునే ఉళ్ళో నే ప్రాక్టీసు పేరుతో ఒ సీనియర్ లాయర్ దగ్గర చేరిపోయాడు .

(ఇంకా ఉంది )

కవిత

# అభినవ నీరోలు

హక్కుల కోసం గొంతెత్తిన వాళ్ళ కుత్తుకలు తెగుతున్నాయి
దేశం ఓ మూల మంటల్లో తగలబడిపోతోంది
రాజధాని రహదారుల పై రైతుల నెత్తురు పారుతోంది
అయిన మనకెందుకు కళ్ళల్లో గ్లిజరిన్  చుక్కలు వేసుకుని
రెండే రెండు కన్నీటి బొట్లు కార్చి ఉరుకుందాం

మాయలేడి వెంటపడిన పిచ్చి రాముడ్నిచెరబట్టి
మతం మత్తులో దేశాన్ని ముంచి లేపుతున్నారు
విద్వేషపు బీజాలు యువత గుండెల్లో నాటుతున్నారు
అయినా మనకెందుకు దీపాలు వెలిగించి
పళ్ళాలుమోగించి నెత్తి మీద అక్షంతలు చల్లుకుందాం

ప్రభుత్వాలు పెట్టుబడిదారుల పంజరాల్లో పక్షుల్లా మారుతున్నాయి
ప్రశ్నించాల్సిన వాళ్ళు పాలకుల పాదాల వద్ద పావనమౌతున్నారు
వాస్తవాలను వేళ్ళతో సహా పెరికి అసత్యాలను వెదజల్లుతున్నారు
అయనాన మనకెందుకు వాట్సప్లో పోష్టులు పెడుతూ
ఫేస్బుక్ లో లైకులు కొడుతూ కాలక్షేపం చేద్దాం

ప్రజాస్వామ్యానికి పక్షవాతం వచ్చి పడకేసింది
రాజ్యాంగం లో ఒక్కో అంగం చచ్చు బడి పోతోంది
వ్యవస్థలన్నీ శక్తీ హీనమియా సిదిలల్లా కుప్పా కులు తున్నాయి
అయినా మనకెందుకు చీము పట్టిన గాయాలు
కనపడకుండా మేకప్పులు వేసి మిన్నకుందాం

తగలబడుతోంది పక్కింటి వాడి ఇల్లే కదా అని ఆనందిద్దామా ?
పడవకు చిల్లిపడ్డ వైపు మనం లేమని సంతోషిద్దామా ?
వైరస్ సోకింది వెళ్లాకే కదా అని కొమ్మల కింద హాయిగా నిద్రపోదామా ?
మంటగలుస్తున్న విలువల్ని చూస్తూ చలికాచుకున్దామా ?
తగలబడుతున్న దేశాన్ని చుసి  నీరోలా వయలిన్ వాయిద్దామా ?

ఈదర శ్రీనివాస రెడ్డి

వైరల్

# ప్రపంచం లోనే ఖరీదైన పెళ్లి



భారత్‌లో అత్యంత ధనవంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత అయిన ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ వివాహం టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. భారత్ సహా ప్రపంచంలోనే అత్యంత కాస్ట్లీ పెళ్లిగా నిలవనున్నట్లు తెలుస్తోంది. ఏకంగా రూ. 1000 కోట్ల వరకు ఈ వివాహానికి వెచ్చించనున్నారట. ముకేశ్ అంబానీ తన కూతురు ఇషా అంబానీ – ఆనంద్ పిరమల్ వివాహం కోసం వందల కోట్లు ఖర్చు చేశారు. ఇది కూడా భారత్‌లోని అత్యంత ఖరీదైన వివాహ వేడుకల్లో ఒకటిగా నిలిచింది. వీరి వివాహం కోసం రూ. 700 కోట్లకుపైగా ఖర్చు పెట్టినట్లు సమాచారం. అయితే ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇప్పటివరకు ఖరీదైన వివాహం ప్రిన్స్ ఛార్లెస్ – ప్రిన్సెస్ డయానాది. దీనికి రూ. 916 కోట్ల వరకు ఖర్చు పెట్టారట. ఇక ఇప్పుడు అనంత్ అంబానీ – రాధికా మర్చంట్ వివాహం కోసం రూ. 1000 కోట్లు వెచ్చించనున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ప్రపంచంలో అత్యంత ఖరీదైన వివాహం ఇదే కానుంది.

ఇప్పటికే పెళ్లి ముందస్తు వేడుకలు షురూ అయ్యాయి. 3 రోజుల వేడుక కోసం జామ్‌నగర్ సిద్ధమైంది. ముంబయి, ఢిల్లీ నుండి జామ్‌నగర్‌కు చార్టర్డ్ విమానాలు, ప్రపంచ స్థాయి చెఫ్‌లు, వార్డ్‌రోబ్ సేవలు, అతిథులు ప్రయాణం చేసేందుకు విలాసవంతమైన కార్లను ఏర్పాటు చేసింది. జపనీస్, థాయ్, మెక్సికన్, పార్సీ థాలీతో సహా అనేక రకాల వంటకాలను అతిథులకు అందించింది. ఇండోర్‌లోని జార్డిన్ హోటల్ నుండి 21 మంది చెఫ్‌ల బృందాన్ని నియమించింది. అల్పాహారం కోసం 75 వంటకాలు, మధ్యాహ్న భోజనంలో 225 రకాల వంటకాలు, రాత్రి భోజనానికి దాదాపు 275 రకాల వంటకాలు, అర్ధరాత్రి 85 రకాల వంటకాలు అందుబాటులో ఉన్నాయి. ప్రీ వెడ్డింగ్ వేడుకకు వచ్చే అతిథుల కోసం ఏకంగా 2500 వంటకాల్ని వడ్డించనున్నట్లు సమాచారం. ఒకసారి వడ్డించిన వంటకం మరోసారి రిపీట్ చేయకుండా ఆహ్వానితులు కలకాలం గుర్తుంచుకునేలా ఆతిథ్యం ఇవ్వనున్నారట. వీరి కోసం ప్రత్యేక మెనూ కూడా సిద్ధం చేయించారు. మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్, మైక్రోసాఫ్ట్ కోఫౌండర్ బిల్ గేట్స్ సహా ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ ఇలా ఎందరో ప్రముఖులు రానున్నారు. పలువురు దిగ్గజ క్రికెటర్లు కూడా విచ్చేస్తున్నారు. బాలీవుడ్ నటీనటులు కూడా సందడి చేయబోతున్నారు. ఇంకా రిహాన్నా, డేవిడ్ బ్లెయిన్ సహా ఎందరో అదిరిపోయే పెర్ఫామెన్స్ చేయనున్నారు. జామ్‌నగర్ విమానాశ్రయం నుండి అంబానీ గ్రాండ్ రిలయన్స్ గ్రీన్స్ కాంప్లెక్స్‌కు అతిథులను తరలించడానికి రోల్స్ రాయిస్, రేంజ్ రోవర్, BMW సహా లగ్జరీ కార్లను పెట్టారు.

జామ్‌నగర్ జోగ్వాడ్ గ్రామంలో అన్న సేవతో బుధవారం ఈ ముందస్తు వేడుకలు ప్రారంభమయ్యాయి. స్థానికులైన వేలాది మందికి స్వయంగా ముకేశ్ అంబానీ, అనంత్ అంబానీ సహా వారి కుటుంబ సభ్యులు, రాధికా మర్చంట్ సహా వారి కుటుంబ సభ్యులు భోజనం వడ్డించారు. స్థానికుల ఆశీర్వాదం కోసం అంబానీ కుటుంబం ఈ అన్న సేవ నిర్వహించింది.

.

# నీ క్రియేటివ్ తగలెయ్య ?



ఈ భూమి మీద టాలెంట్ ఉన్న మనుషులు చాలామంది ఉన్నారు. కానీ ఒకప్పుడు తమ టాలెంట్ ను ఎక్కడ నిరూపించుకోవాలి.. ఎవరి ముందు ప్రదర్శించాలో తెలియక.. ఇక తెరమీదకి రాని వారు చాలామంది. కానీ ఇటీవల కాలంలో సోషల్ మీడియా ప్రతి ఒక్కరికి కూడా అందుబాటులోకి వచ్చింది. ఈ క్రమంలోనే తమ టాలెంట్ను నిరూపించుకునేందుకు ఒక మంచి వేదిక కోసం ఎదురుచూడాల్సిన అవసరమే లేకుండా పోయింది. అరచేతిలో ఉన్న స్మార్ట్ఫోనే వేదికగా మారింది. ఈ క్రమంలోనే తమలో ఉన్న టాలెంట్ ను నిరూపించుకొని దానిని సోషల్ మీడియాలో పెట్టి పాపులారిటీ సంపాదిస్తున్న వారు చాలామంది ఉన్నారు.

ఈ క్రమంలోనే టెక్నాలజీ మీద అనుభవం లేని వారి సైతం వినూత్నమైన ఆవిష్కరణలకు కారణమవుతున్నారు అని చెప్పాలి. ఇలాంటి తరహా వీడియోలు అప్పుడప్పుడు ఇంటర్నెట్ లోకి వచ్చి వైరల్ గా మారిపోతూ ఉంటాయి. ఇప్పుడు ఇలాంటి తరహా వీడియో ఒకటి వైరల్ గా మారిపోయింది. ఈ మధ్య కాలంలో బైక్ లో ఎన్నో రకాల ఫీచర్స్ వస్తున్నాయి ఏకంగా మొబైల్ ఛార్జింగ్ పెట్టుకోవడానికి కూడా వెసులుబాటు ఉండేలా ద్విచక్ర వాహనాలను తయారు చేస్తున్నారు. అయితే ఇక భారీ ధర పెట్టి ఆ వాహనాలను కొనుగోలు చేయడం ఎందుకు అనుకున్నాడో ఏమో.. కానీ ఇతనే ఒక వినూత్నమైన ప్రయత్నం చేశాడు.

బడా బడా కంపెనీలకు సైతం సాధ్యం కాని రీతిలో అతను తన బైక్ ని ఏకంగా స్మార్ట్ గా మార్చేశాడు. అయితే అతను వాడేది ఎలక్ట్రికల్ బైక్ కాదు. కానీ దీంట్లో ఉన్న సౌకర్యాలు చూస్తే మాత్రం ప్రతి ఒక్కరు కూడా అవాక్కవుతారు. వైరల్ గా మారిపోయిన వీడియోలో చూసుకుంటే బైక్ ముందు భాగంలో ఎలక్ట్రిక్ బోర్డు కనిపిస్తుంది. ఇందులో బల్బ్ హోల్డర్ సాకెట్ స్విచ్ కూడా ఉన్నాయి. ఇక బైక్ కి హెడ్ లైట్లు లేకపోవడంతో ఓ సగటు పరుడు హెడ్ లైట్ లకు బదులు ఇలా స్విచ్ బోర్డులు సెట్ చేసుకున్నాడు. బల్బు మాత్రమే కాకుండా మొబైల్ చార్జర్ ను పెట్టుకునే సౌకర్యం కూడా ఇందులో ఉంది. ఈ వీడియో చూసి నేటిజన్స్ షాక్ అవుతున్నారు. నీ క్రియేటివిటీ ఏంటి గురు మరి ఇంత పీక్స్ స్టేజ్ లో ఉంది అంటూ కామెంట్ చేస్తున్నారు.

★★★

సాహితి
సామ్రాట్
కథలు



# ‘అమ్మనౌతా’ ’

ఈ నెల
కథ

## మొదటి బహుమతి పొందిన కథ



డా. ఎమ్ సుగుణ రావు

అది ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాల. పదవ తరగతి విద్యార్థులకు ఆ రోజుతో ఆ స్కూల్లో తమ చదువు పూర్తి అవుతుంది. ఇంకొక పదిహేను రోజుల్లో వాళ్ల పరీక్షలు మొదలవుతాయి. ఆ క్లాస్ టీచర్ ఆఖరి రోజు ఆటవిడుపుగా ఒక్కో విద్యార్థిని నించోబెట్టి మీరు పెద్దయ్యాక ఏమవుతారు? అని అడుగుతోంది.

ఒక్కో విద్యార్థి లేచి చెబుతున్నాడు. ఒక విద్యార్థి లేచి నిలబడ్డాడు. వెంటనే తుమ్మాడు.

‘‘ఇదేమిటిరా ఇలా తుమ్మావు?’’ అంది టీచరు నవ్వుతూ.

**సాహితి సామ్రాట్ కథలు**



# 'అమ్మనౌతా' '

"వాడెప్పుడూ తుమ్ముతూనే ఉంటాడు సార్" అన్నాడు వేరే విద్యార్థి.
"సరే, ఏమవుతావు చెప్పు?" అంది టీచర్.

"నేను డాక్టర్" అవుతాను అన్నాడతను.

"నీ తుమ్ములకు నువ్వే వైద్యం చేసుకుంటావన్నమాట!" టీచర్ జోక్ చేసింది.

ఇంకో విద్యార్థి లేచి నిలబడ్డాడు. "నేను ఇంజనీర్‌నవుతాను" అన్నాడు. వాడు క్లాసులో ఫ్యాన్ తిరగకబోతే తానే దువ్వెనతో ఫ్యాన్ తిప్పుతాడు.

"బాగుందిరా. నువ్వు తప్పకుండా ఇంజనీర్ అవుతావు" అంది టీచర్. ఇంకో అబ్బాయి లేచి "నేను కలెక్టర్‌నవుతాను మేడమ్" అన్నాడు.

"బిల్ కలెక్టరా? టిక్కెట్ కలెక్టరా?" అన్నారు వెనక నుంచి ఎవరో నవ్వుతూ.

టీచర్ కోప్పడుతూ, "అలా అనకండి. తథాస్తు దేవతలు అంటారు. మనం మనసులో ఏమనుకుంటామో అవి పైకి చెబితే ఆ సంకల్పం నిజంగా నెరవేరుతుంది" అంది టీచర్. ఇంకొక అమ్మాయి లేచి నిలబడిరది.

"నిజంగానే తథాస్తు దేవతలు అంటారా మేడమ్?" అంది ఆ అమ్మాయి, తల వంచుకొని.

"అవును... తప్పక" అంది టీచర్. ఆ అమ్మాయి అటూ ఇటూ చూసింది. తల వంచుకుంటూనే చెప్పింది మెల్లగా, తన మనసులో మాట. తను పెద్దయ్యాక ఏమవుతాననుకుంటుందో చెప్పేసింది. ఆ అమ్మాయి పేరు పార్వతి. నెల రోజుల తర్వాత స్కూలుకి వచ్చింది. ఆమె తల్లి చనిపోవడంతో ఆరోజే స్కూలుకి వచ్చింది. ఆమె చెప్పిందేమిటో విని అందరూ ఒక్కసారి అవాక్కయ్యారు!

టీచరు తను కూడా ఆశ్చర్యపడి ` "అలా అంటావేంటమ్మా?

అందరమ్మాయిలూ రేప్పొద్దున్న అలా అవవలసిందే! అది కాదు, నువ్వు ఏం చదువుతావు. ఆ చదువు నిన్ను ఏ వైపుకు తీసుకువెళ్తుందో అది చెప్పాలి" అంది టీచర్. ఆ అమ్మాయి మళ్లీ అదే మాట చెప్పింది.

"సరే... కూర్చో" అంది టీచర్. ఆ అమ్మాయిని చూసి అందరూ కాసేపు నవ్వుకున్నారు. ఆ క్లాసులో ఇంకో అబ్బాయి లేచి నిలబడ్డాడు. "నువ్వేం అవుతావురా?" అంది టీచర్.

"నేను... నేను..." అని నీళ్లు నమిలాడు. కానీ మనసులో మాట చెప్పలేకపోయాడు.

అందరూ ఆ అమ్మాయి నేను ఫలానా అవుతానని చెప్పగానే క్లాసంతా ఆశ్చర్యపోయిన ఆ అమ్మాయి పార్వతికి భర్తనవుతానని మనసులో అనుకున్నాడు. పైకి చెప్తే నవ్వుతారనుకొని భయపడ్డాడు.

ఏమీ చెప్పకుండానే నీళ్లు నములుతూ నిల్చుండిపోయాడు. టీచరు ఆశ్చర్యంగా చూసింది ఆ అబ్బాయి వంక.

ఆ పార్వతీ, నువ్వూ బాగా చదువుతారు. ఫస్ట్ మార్కులొస్తాయి. పార్వతి ఏదో చెప్పింది. నువ్వు కూడా ఏమీ చెప్పకుండానే నిల్చున్నావు. మీ ఇద్దరూ స్నేహంగా ఉంటారు కదా! ఏమైంది మీ ఇద్దరికీ?" అంది ఆ కుర్రాడు శ్రీహరిని.

అతను సమాధానం చెప్పకుండా అలాగే నిల్చుండిపోయాడు.

ఇంతలో స్కూలు గంట మోగింది.

★ ★ ★

సరిగ్గా పదేళ్ల తర్వాత ఆఫీసులో పని చేసుకుంటోన్న శ్రీహరికి పార్వతి నుంచి ఫోన్... "అర్జెంటుగా రండి" అంది.

సాహితి సామ్రాట్ కథలు

# ‘అమ్మనౌతా’ ’

“ఏమైంది?” అన్నాడు కంగారుగా.
“ఏమీ లేదు. ఒక్కసారి వచ్చి వెళ్లిపోండి” అంది.

“అలాగే...” అంటూ ఫోన్ పెట్టేసాడు.

శ్రీహరికి, పార్వతికి పెళ్లయి సంవత్సరం అయ్యింది. పదేళ్ల క్రితం క్లాస్ రూమ్‌లో అందరి ముందూ తన మనసులోని కోరికను బైట పెట్టలేకపోయాడు శ్రీహరి. పార్వతిని పెళ్లి చేసుకుంటానని ఆ టెన్త్ క్లాస్ చదివినపుడే భీష్మించుకు కూర్చున్నాడు. మొత్తానికి పెద్దల్ని ఒప్పించి, తన కులం కాకపోయినా పార్వతిని పెళ్లి చేసుకున్నాడు.

గతం గురించి ఆలోచిస్తూ ‘పార్వతి ఇంత అత్యవసరంగా నన్నెందుకు పిలిచినట్టో!’ అనుకుంటూనే మేనేజర్ గారిని అనుమతి అడిగి, ఆఫీసు నుంచి ఇంటికొచ్చాడు.

ఇంటికి రాగానే తలుపు వేసి ఉండడంతో బెల్ కొట్టాడు. ఐదు నిమిషాల తర్వాత పార్వతి తలుపు తీసింది. ఆమె మొహం నీరసంగా కనిపించింది.

“ఏమైంది?” అన్నాడు శ్రీహరి.
“పొద్దున్నుంచి ఒంట్లో బాగాలేదు. వాంతి వస్తున్నట్టుగా అనిపిస్తోంది. నీరసంగా ఉంది” అంది.

“సరే, డాక్టర్ గారిని కలుద్దాం!” అంటూ ఆమెను తీసుకొని ఆసుపత్రికి వచ్చాడు.

ఆసుపత్రిలో గైనకాలజిస్టు పార్వతిని ఏవో ప్రశ్నలు అడిగి, “కొన్ని పరీక్షలు చేయాలి. మళ్లీ సాయంత్రం రండి” అంటూ చెప్పడంతో ఆ ఆసుపత్రి ల్యాబ్‌లో పరీక్షలు చేయించుకొని ఇంటికొచ్చేసారు. ఇక ఆరోజు శ్రీహరి ఆఫీసుకు వెళ్లలేదు.

ఆ సాయంత్రం మళ్లీ పార్వతిని తీసుకొని ఆసుపత్రికి వెళ్లాడు. మళ్లీ ఉదయం కలిసిన డాక్టర్‌ను కలిసారు. “ఏమైందండీ. పరీక్షల రిజల్ట్స్ వచ్చాయా?” అన్నాడు శ్రీహరి.

ఆ ఇద్దరి వంక ఆమె నవ్వుతూ చూసి, “కంగ్రాచ్యులేషన్స్. మీకొక శుభవార్త!” అంది.
ఆ మాటలకు ఆ ఇద్దరు డాక్టర్ గారి వంక ప్రశ్నార్థకంగా చూసారు.

“ఇంకా అర్థం కాలేదా? మీ ఇంట్లోకి ఒక కొత్త అతిథి రాబోతుంది” అంది ఆ డాక్టర్.

ఆ మాటలకు పార్వతి మొహం అంత నీరసంలోనూ వెయ్యి వోల్టుల బల్బులా వెలిగిపోయింది.

“నిజమా డాక్టర్! నేను అమ్మనవుతానా?” అంది సంతోషంగా.

“తప్పక. మీకు ఇది తొలి కానుపా?” అంది డాక్టర్, ఆమె వంక చూసి.
“అవును” అంది పార్వతి.

“అయితే మేము నీ రక్తాన్ని పరీక్ష చేసాం. హెమోగ్లోబిన్ తక్కువగా ఉంది. చాలా ఎనిమిక్‌గా ఉన్నారు. మీ బిడ్డను కొంత కాలం వాయిదా వేస్తే బాగుంటుందేమో! మీ ఇష్టం” అంది ఆవిడ.

“అబ్బే... లేదు డాక్టర్. వాయిదా వేసుకోను” అంది దృఢంగా.
“సరే, మీ ఇష్టం. ఈ మందులు, ఈ విటమిన్లు వాడండి” అంటూ ఆమె తన ప్రిస్క్రిప్షన్ రాసి ఇచ్చింది.

బైటకొచ్చిన శ్రీహరి “డాక్టర్ చెప్పిన మాటలు విన్నావు కదా! మన పెళ్లయి సంవత్సరం కూడా కాలేదు. మన ఆఫీసు పనితో మనం ఎక్కడికీ బైటికి వెళ్లలేదు. సరదాగా రెండేళ్లు ఎంజాయ్ చేద్దాం. దేశంలోని అన్ని విహారయాత్రలకూ వెళ్దాం. నీకు నచ్చిన పుణ్యక్షేత్రాలు దర్శిద్దాం” అన్నాడు శ్రీహరి.

ఆ మాటలకు ఆమె తల వొంచుకుంది. ఆమె కనుకొనల్లో నీళ్లు.

# 'అమ్మనౌతా' '




"అయ్యో, ఏడుస్తున్నావా... దేనికి?" అన్నాడు.

ఆమె మౌనం వహించింది. ఇద్దరూ ఇంటికొచ్చేసారు.

★ ★ ★

ఒక వారం రోజుల పాటు భార్యాభర్తల మధ్య ఎడబాటు. శ్రీహరి మనసులో మాట ఏమిటో ఆమెకు అర్థమైంది. అలాగే పార్వతి ఏం కోరుకుంటుందో అతనికీ తెలిసింది. అయినా ఇద్దరూ తమ పట్టు విడవకుండా మౌనయుద్ధంతో గడిపారు. వారం రోజుల తర్వాత ఒక ఆదివారం రోజు ఆలస్యంగా లేచిన భర్తకు టిఫిన్, కాఫీ ఇచ్చి పక్కనే కూర్చుంది.

"మనం ఇక ఈ మౌనయుద్ధానికి స్వస్తి చెబుదాం. నేను చెప్పేది వినండి" అంటూ చెప్పడం మొదలుపెట్టింది.

అప్పటివరకు పార్వతి తీసుకున్న నిర్ణయానికి అసహనానికి గురైన శ్రీహరి కొంచెం శాంతంగానే "చెప్పు" అన్నాడు.

పార్వతి చెప్పడం మొదలుపెట్టింది. "ఒక వేసవికాలం వేడి చాలా ఎక్కువగా ఉంది. ఇంట్లో కరెంటు లేదు. ఒక పసిపిల్ల గుక్కపెట్టి ఏడుస్తోంది. అమ్మ గమనించింది. పరిగెత్తుకుంటూ వచ్చి పిల్లను భుజాన వేసుకుంది. ఇంటి బైట పచార్లు ప్రారంభించింది.

ఆమె నోటి వెంట ఒక పాట ` 'జోజో కమల దళేక్షణ `జోజో మృగరాజ మధ్య `జోజో కృష్ణ' అంటూ కూతుర్ని జోకొట్టడం మొదలుపెట్టింది. ఆ చిన్నపిల్ల వెన్ను తడుతుంటే ఆ తల్లి హృదయంలో సాంత్వన. అది ఆమె గళం లోంచి అలా ఆ పాటలాగ ప్రసరించింది. అలా ఆ ఆడబిడ్డ ఏడుపు ఆగింది.

ఆ మాటలు చెప్పగానే శ్రీహరి, "ఇదంతా ఎందుకు చెబుతున్నావు? ఏదైనా కవిత్వం రాసావా?" అన్నాడు, నవ్వుతూ.

"హమ్మయ్య... మీ కోపం పోయింది కదా! ఈ వారం రోజులు మీరు మౌనంగా ఉండడంతో కుమిలిపోయాను. అలా నా మనసుకు గాయమైంది. ఆ గాయం నుంచి ఈ గేయం" అంటూ మళ్లీ చెప్పడం మొదలుపెట్టింది.

"సాయంత్రం వేళ ఓ తల్లి తన కూతురుకి గోరుముద్దలు తినిపించడం మొదలుపెట్టింది. ఆ పసిపాప మూతి బిగించింది. వద్దు... వద్దు... అంటూ మారాం చేసింది. అప్పుడు ఆ తల్లి ఆ పిలను చంకనేసుకుంది. డాబా మీదకెక్కింది. చందమామను చూపిస్తూ 'చందమామ రావె `జాబిల్లి రావె `కొండెక్కి రావె `గోబిపూలు తేవె' అంటూ అన్నమయ్య పాట అందుకుంది.

ఇక ఆ పిల్ల తన అల్లరికి ఫుల్‌స్టాప్ పెట్టేసింది. అమ్మ పాడిన ఆ పాట వింటూ భోజనం ముగించేసింది."

"సూపర్... చాలా బాగుంది. అంటే తల్లి గురించి చెబుతున్నావ్. నిజమే! ప్రతీ తల్లి అంతే!" అన్నాడు శ్రీహరి.

"అలా కాదు, మా అమ్మ అందరి తల్లుల కంటె ప్రత్యేకం" అంది పార్వతి.

శ్రీహరి ఆమె వంక ప్రశ్నార్థకంగా చూసాడు. "ఒక తల్లికి కొడుకు పుట్టాడు. వీడు చాలా అదృష్టవంతుడు. ఇరుగు పొరుగువాళ్లు, ఇంట్లోవాళ్లు ఆనందపడ్డారు. ఆ పిల్లవాడికి ఘనంగా పుట్టినరోజు జరిపారు.

అయితే ఎక్కడో స్వర్గంలో వున్న అతని ఇద్దరు అక్కలు బోరుమని ఏడ్చారు" అంది మెల్లగా పార్వతి.

"ఇది కూడా కవిత్వమా, నాకు అర్థం కాలేదు" అన్నాడు శ్రీహరి.

"కవిత్వం కాదు, జీవితం. ఇది నా కథే! ఎందరో ఆడపిల్లల వ్యథ!

ఒక సర్వే జరిపితే తెలిసిందట `కుప్పతొట్టెల్లోను, వీధి బైట, గుళ్ళల్లోను పసికందులను వదిలేసి వెళ్లిపోతుంటారు. అలా వదిలేసిన పసికందులందరూ ఆడపిల్లలే తొంబై తొమ్మిది శాతం. అలాగే ఒక

సాహితి సామ్రాట్ కథలు

# 'అమ్మనౌతా' '




తల్లికి పుట్టిన ఇద్దరు ఆడపిల్లల్ని కడుపులో చిదిమేసారు. ఆ తర్వాత మూడోసారి పుట్టిన ఆడపిల్లను వాళ్లు చెత్తకుప్పలో పడేసారు. అలా అప్పుడే పుట్టిన ఆ పిల్ల ఆ చెత్తకుప్పలో ఉన్నప్పుడు చూడ్డానికి వచ్చింది ఒక తల్లి.

ఏడుస్తోన్న ఆ పిల్లను తెచ్చుకుంది. అప్పటికే ఆమెకు ముగ్గురు పిల్లలు. అయినాసరే ఆ పసికందును పెంచి, పెద్ద చేసింది. ఆ తల్లి ఎవరో కాదు, మా అమ్మ'' చెప్పడం ముగించి, ఏడుస్తూ ఉండిపోయింది పార్వతి.

''అయ్యో... ఏడవకు. నాకు అర్థమైంది. నువ్వు 'అమ్మ' అవడం నాకు ఇష్టమే. అయితే కొంత కాలం ఆగుదాం. నీ ఆరోగ్యం కూడా నాకు ముఖ్యమే కదా!'' అన్నాడు.

''అదికాదు, మరేఁ... మరేఁ...'' అంటూ చెప్పడానికి సంశయించింది పార్వతి. ''ఏంటో చెప్పు నీ మనసులో మాట'' అన్నాడు శ్రీహరి.

''తల్లి విలువ తల్లయిన తర్వాత తెలుస్తుందంటారు. తల్లి ఋణం తీర్చుకోలేనిది. అది ఆ తల్లికి తల్లయితేనే ఋణం తీరుతుందంటారు'' అంది అతని వంక సూటిగా చూసి.

అంటే అర్థం కానట్టు చూసాడు శ్రీహరి.

''మా అమ్మకు అమ్మ అవుదామని. అందుకే తొందరగా ఆడపిల్లను కంటాను'' అంది నేల వైపు చూస్తూ.

''ఏంటి నీ ఉద్దేశ్యం. నీకు ఆడపిల్ల పుడుతుందనా?'' అన్నాడు శ్రీహరి ఆమె వంక చూసి.

''నాకు ఆ నమ్మకం ఉంది. నేను టెన్త్ క్లాస్ చదువుతున్నప్పుడు చనిపోయిన అమ్మ మళ్లీ నా కడుపున పుడుతుంది. అందుకే మనకు పుట్టబోయే పాపాయి కోసం వాయిదా వేయవద్దు. అది ఎంత త్వరగా జరిగితే అంత మంచిది. దీంట్లో నా స్వార్థమూ ఉంది'' అంది చెప్పడం ఆపి.

''స్వార్థమా!'' అన్నాడు అర్థంకాని శ్రీహరి.

''అవునండి. మా అన్నయ్యకూ నాతోపాటే పెళ్లయింది కదా! వదిన కడుపులో మా అమ్మ పుడుతుందని నా భయం. మా పెద్దన్నయ్యా, పెద్దక్కకూ మగపిల్లలే! ఇంతవరకు మా కుటుంబంలో ఆడపిల్లలు లేరు. నాకు ఆడపిల్ల పుడుతుంది. అందుకే త్వరగా నేను అమ్మను కంటాను'' అని చెప్తోన్న ఆమె కళ్ల నుంచి నీళ్లు జలజలా రాలాయి.

శ్రీహరికి కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన విషయం గుర్తొచ్చింది. ఆరోజు క్లాసులో టీచరు మీరు పెద్దయిన తర్వాత ఏమవుతా(రా? అంటే అందరూ ఏవేవో చెప్పారు. కానీ పార్వతి మాత్రం అమ్మను అవుతాను అంది. నిజంగా ఎంత గొప్ప సంకల్పం ఈమెది! అనుకున్నాడు.

మౌనంగా ఉన్న అతన్ని చూసి, ''నాది స్వార్థం అంటారా?'' అంది పార్వతి, అతని చేతిలో చేయి వేసి. ''లేదు. నీది స్వార్థం కాదు. దీనిలో పరమార్థం ఉంది. తప్పక నీ సంకల్పం నెరవేరుతుంది'' అలా అంటూ భార్య అమాయకత్వానికి, ఆమెకు తల్లి పట్ల గల ప్రేమకు ఆశ్చర్యపోతూ ఆమె వంక అలా చూస్తూ ఉండిపోయాడు. ఆ సమయంలో అతనికి ఒక మహాకవి రాసిన ఒక కవిత గుర్తుకొచ్చింది. 'లోకమంతా స్వర్గాన్ని వెతుకుతూ తిరుగుతున్న ఈ మూర్ఖజనానికి చెప్పండి అమ్మ ఇంట్లో ఉందని

ఃసమాప్తం

సాహితి సామ్రాట్ కథలు

# జీవితంలో మలుపులు

ఈ నెల కథ

## మొదటి బహుమతి పొందిన కథ



కోటమర్తి రాధా హిమబిందు

“మీకేం తెలియదు తాతయ్య.. మీ చదువులు వేరు మా చదువులు వేరు.. మీ అప్పుడు ఈ కంప్యూటర్స్ ల్యాప్టాప్ లు మొబైల్స్ ఇవన్నీ లేవు కదా.. ఇప్పుడు కూడా అప్పటిలా ఏవీ ఉండవు .. తరం మారిపోయింది.. అది చాలా సహజం కూడా.. నాన్న చిన్నప్పుడు కరెంటులేదట.. కరెంటు వచ్చిన తర్వాత ఎంతో దూరం వెళ్లి కరెంటుబిల్లు కట్టేవారట.. ఇప్పుడు ఎక్కడికి వెళ్లే పని లేకుండా కూరలు.. కిరాణా.. బట్టలు.. ఇలా ఒక్కటేమిటి అన్ని ఆన్లైన్లో ఇంటికి వస్తున్నాయి. ఆన్లైన్లోనే పేమెంట్ చేస్తున్నాం. మా రోజుల్లో అంటూ చెప్పకండి” బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న పెద్ద మనవడు ఆర్య నవ్వుతూ అంటుంటే ఇంకా ఏదో ఏదో

సాహితి సామ్రాట్ కథలు

# జీవితంలో మలుపులు



చెబుదామనుకున్న నారాయణ చెప్పకుండా నవ్వుకున్నాడు. "తాతగారితో అలాగేనా మాట్లాడేది" అంటూ కోప్పడ్డాడు ఆర్య తండ్రి భాస్కర్. రెండో మనవడు సూర్య వచ్చి తాతగారి ప్రక్కన కూర్చున్నాడు.

మనవడిని దగ్గరికి లాక్కుని ప్రేమపడ్డాడు నారాయణ.

ఇద్దరూ మాట్లాడుకుంటుంటే నవ్వాడు భాస్కర్ "వాడు ఎంత అదృష్టవంతుడో చూడమ్మా మాకు లేని చనువు వాడికుంది. నాన్నగారంటే అక్కకు నాకు ఎంత భయం? ఇప్పటికీ భయమే అనుకో" తల్లికి మాత్రమే వినపడేలా అంటూ లోపలికి వెళ్ళిపోయాడు భాస్కర్.

ఊర్లో ఉండే నారాయణ జయంతి రెండునెలల క్రితం పండుగకని కొడుకు ఇంటికి హైదరాబాద్ వచ్చారు. వచ్చిన వారం రోజులకే చెస్టులో నొప్పి అంటూ మెలికలు తిరిగి పోయాడు నారాయణ.

విపరీతంగా చెమటలు కూడా వచ్చాయి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా నారాయణను ఆసుపత్రికి తీసుకెళ్తే పరీక్షలు చేసి బైపాస్ సర్జరీ అన్నారు.. వెంటనే సర్జరీ జరిగింది ఐదురోజులు ఆస్పత్రిలో వుండి ఇంటికి వచ్చారు.

అమెరికాలోవున్న కూతురు అల్లుడు వీడియో కాల్స్ చేస్తూ నారాయణ ఆరోగ్యం గురించి వెంట వెంట తెలుసుకున్నారు.

నారాయణకు ఎనభై సంవత్సరాలు నిండినా ఇప్పటివరకు ఎలాంటి చిన్న చిన్న అనారోగ్యాలు కూడా రాలేదు. బైపాస్ సర్జరీ కావడంతో అనారోగ్యం మొదలైందని మొదటిసారి బాధపడ్డాడు నారాయణ.

ఎవరు లేని సమయం చూసి భార్యతో తన మనసులో వేదన చెప్పుకున్నాడు.

"నాకు కూడా కౌంట్ డౌన్ స్టార్ట్ అయినట్లుంది.. నా ఫ్రెండ్ ప్రసాదరావు నాకంటే రెండేళ్లు చిన్నవాడు వారంక్రితం పోయాడు"

"ఇదిగో ఇలాంటి ఆలోచనే మీరు చేయొద్దు.. ఏదో చిన్న ఆపద వచ్చింది. దేవుడి దయవల్ల బయటపడ్డారు. అందరూ ఒకేసారి పుట్టారా ఒకేసారి పోవడానికి? బ్రహ్మదేవుడు ఎవరికి ఎంత ఆయుషు తలరాతగా రాశాడో అంతవరకు ఉంటాం"

"ఈమాట పెద్దగా అనకు.. పెద్ద మనవడు వింటే బ్రహ్మదేవుడు.. తలరాత అవన్నీ మీ రోజుల్లో.. ఇప్పుడు అలాంటి రాతలు ఏమీ ఉండవు అని అంటాడు.. అన్ని మనం అనుకోవటంలోనే ఉంది కానీ.. పెరిగే వయసును ఆపలేం కదా అయినా వృద్ధాప్యం అనేది ఆగేది కాదు.. ప్రతి ఒక్కరికీ వచ్చేది . . జీవితాన్ని గడుపుకుంటూ వెళ్ళాలి.. ఏదో ఒకరోజు నీటి బుడగలా ప్రాణం టప్పుమంటుంది.. ముఖ్యంగా ఆరాటాలు ఆవేశాలు అస్సలు వుండకూడదు..ప్రశాంతంగా బ్రతకాలి" జయంతి ఆశ్చర్యపోతూ భర్త వైపు చూసింది. భర్త ఇలా మాట్లాడింది ఎన్నడూ లేదు. అన్నీ తనకు మాత్రమే తెలుసన్న దర్జాతనం.. ఎవరికి ఏమీ తెలియదన్న ఒక చిన్నచూపు వుండేది. పిల్లలు కూడా తండ్రి అంటే భయం భక్తితోనే పెరిగారు.

నారాయణ మొబైల్ మ్రోగింది. జయంతి వెళ్లి టేబుల్ మీద ఉన్న మొబైల్ తెచ్చి 'మాధవరావుగారు' అంటూ ఇచ్చింది.

"మాధవా..బాగున్నావా? నేను ఆరోగ్యంగానే ఉన్నాను.. పిల్లలు అప్పుడే పంపమంటున్నారు.. అక్కడికి వచ్చి మాత్రం నేను చేసేది ఏముంది? ఇంత తినటం అరిగించుకోవడం ఆరోగ్యంగా ఉండటం అంతే కదా.. ఏంటి ఆశ్చర్య పోతున్నావా? ఎందుకు? నీ ఫ్రెండ్ నారాయణనే మాట్లాడుతున్నాను. ఒక్కో మనిషికి ఒక్కో సందర్భంలో జ్ఞానోదయం కలుగుతుంది. నాకు బైపాస్ సర్జరీ తర్వాత జ్ఞానోదయం అయింది.

సాహితి సామ్రాట్ కథలు

# జీవితంలో మలుపులు




నిజం.. నేను జోక్ చేయటం లేదు. ఏంటో.. ఒకలాంటి విరక్తి భావం వచ్చిందని అననులే కానీ.. ఏదో స్పందనలు మనసుకు కలుగుతున్నాయి.. మెదడుకు విచిత్రంగా కొత్త ఆలోచనలు వస్తున్నాయి మాధవా.. దెబ్బ తగిలితే గాని నొప్పి అర్థమైనట్టుగా..

నేను పరిస్థితులను అర్థం చేసుకుంటున్నట్లుగా అనిపిస్తుంది. అలా నవ్వకు.. అప్పట్లో పిల్లల విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. కానీ అదేంటో.. మనవడు నీకు తెలియదులే తాతయ్యా అంటే సంతోషంగానే మురిపంగానే అనిపిస్తుంది. అస్సలు బాధ కలగటంలేదు. నీకే ఫోన్ చేద్దామనుకున్నాJను ఈలోగా నువ్వే చేసావు..మాధవా ఈ తరం నాన్న మనలాగాలేడు. పిల్లలతో స్నేహితుడిలాగా ఉంటున్నాడు. పెద్దరికం ప్రదర్శించడం కోసం మనం ప్రేమను గుండెలోనే దాచుకున్నాం. ఇప్పటినాన్న పిల్లలని గుండెకు హత్తుకుంటున్నాడు. అమ్మ ప్రేమను పంచితే నాన్న బాధ్యతల బరువు మోయాలనే సంప్రదాయాన్ని రద్దుచేసి నేటి నాన్నలు మురిపాలు పంచుతున్నారు. తప్పుచేసినా.. తప్పటడుగులు వేసినా నిందించి దండించే మనలాంటి నాన్న స్థానంలో చిరునవ్వుతో మందలించే నాన్న ఇప్పుడు కనబడుతున్నాడు. అందరినీ భయపెడుతూ అంత దూరంలో ఉంచిన నాలాంటి నాన్న ఇప్పుడులేడు.. నా కొడుకులాంటి నేటి నాన్న కొడుకు భుజం చుట్టూ చేయివేసి సంబరాల సంతోషాలను పంచుతున్నాడు. చాలా రోజులుగా చూస్తున్నాను.. నీతో చెప్పుకోలేని నాకే అర్థం కాని ఒక ఆనందం కలుగుతుంది. సర్లే మాధవ.. మళ్ళీ మాట్లాడుకుందాం" అంటూ మొబైల్ ఆఫ్ చేసి వెనక్కి వాలాడు నారాయణ.

★★★★★

రాత్రి పదిగంటలవేళ తండ్రి దగ్గరికి వచ్చాడు భాస్కర్. బెడ్ దగ్గరికి వెళ్లి పక్కనున్న కుర్చీలో కూర్చొని తండ్రి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

"ఎలా ఉంది నాన్నగారూ" అంటూ ప్రేమగా అడిగాడు. నారాయణకు కొడుకుని చూడగానే కళ్ళనిండా కన్నీళ్లు నిలిచాయి. "నీతో చాలా మాట్లాడాలనిపిస్తుందిరా..ఈ బైపాస్ సర్జరీ నాలో పేరుకుపోయిన అహాన్ని చాలావరకు తగ్గించింది. ఒక్కసారే నాకు పది పదిహేను సంవత్సరాల వయసు పెరిగినట్లయింది. నాకు ఇష్టం లేదు నాకు వద్దు అని ఎంతగా అనుకున్నా తప్పనిసరిగా వచ్చేది వృద్ధాప్యమే.. ఇదిగో ఇలా పడుకుని గడిచిన కాలంలో నేను చేసిన తప్పులను నెమరువేసుకోవడం.. నేను బాధపెట్టిన మనుషులను గుర్తుతెచ్చుకోవడం.. నిజాయితీగా ఆలోచిస్తే అవమానభారంతో కృంగిపోతున్నాను. ఇవన్నీ జ్ఞాపకాలుగామారి మనసును ఎంతగానో ఇబ్బంది పెడుతున్నాయి?"

"నాన్నగారు..మీరు ఇంతవరకు ఎక్కడా తగ్గిందిలేదు.. ఊర్లో మీకు ఎంత పలుకుబడివుంది? దాని వెనుక మీ కష్టం ఎంత వుంది? అనుకోగానే ఇంత పేరు ప్రఖ్యాతలు వస్తాయా? మీరు ఎంత కష్టపడితే మేము ఈ స్థాయికి వచ్చాం. పలానా వాళ్ళ పిల్లలు అని మేమెంత గుర్తింపు తెచ్చుకున్నాం. అలాగే మా పిల్లలు కూడా మా పేరుని నిలపాలని కోరుకుంటూ కొంచెం అటు ఇటుగా మీరు వేసిన బాటలోనే మేమూ నడుస్తున్నాం. మనకుటుంబం ఎంత మందికి ఉదాహరణగా నిలబడింది? ఇది ఎంత గొప్ప విషయం నాన్నగారూ.. మమ్మల్ని పెంచిన విధానం కఠినమైనది అని మీరు ఆలోచిస్తున్నారు.. ఒక్కో కుటుంబం ఖచ్చితంగా ఒక్కో చక్కటి తోటలాంటిది.. మామిడి చెరకు బత్తాయి నారింజ ఇలాంటి తోటలన్నీ ఏది ఎక్కువ ఏది తక్కువ అంటే ఎలా చెప్తాం..పంట బాగా పండిన ప్రతి తోట మంచిదే కదా..అలాగే ప్రతీ కుటుంబానికి విధానాలు తేడా వుండొచ్చు..కానీ ఎవరైనా ప్రయోజకులు కావాలనే కోరుకుంటారు. మీరు ఏవేవో ఆలోచించకండి. మేము పిల్లల్ని పెంచే విధానంలో ఏమైనా తేడా ఉంటే చెప్పండి. మీ అనుభవం ముందు మా అనుభవం ఎంత

**సాహితి సామ్రాట్ కథలు**

# జీవితంలో మలుపులు



చెప్పండి? ఆర్థికంగా మీరు ఎలా ప్లాన్ చేసేవారో నేను కూడా అలాగే చేస్తాను. ఇప్పటికీ మీ సలహా తీసుకుంటూనే ఉంటాను. రేపటి రోజున పిల్లలకు నేను నేర్పేది ఇదే. ఇక అలవాట్లు పద్ధతులు మీ నుండి నాకు వచ్చినవే పిల్లలకూ వెళ్తున్నాయి. నాన్నగారూ.. కొన్ని సంవత్సరాల తర్వాత నేను కూడా మీ వయసుకు వస్తాను. కానీ నేను మీలాగా ఆలోచించను. వృద్ధాప్యంలో ఎంత అందంగా ఆనందంగా జీవించాలో ప్లాన్ చేసుకుంటాను. ఎందుకంటే నా జీవితం నా సొంతం. ఆ జీవితాన్ని అతి జాగ్రత్తగా శ్రద్ధగా కాపాడుకోవాల్సింది నేనే..మీరుకూడా పెరుగుతున్న వయసును ప్రేమగానే ఆహ్వానించండి.. పరిస్థితులను మీకు అనుకూలంగా మార్చుకునే నైపుణ్యాలను పెంచుకోండి. మీ పయనాన్ని చక్కగా ఇలాగే సాగనివ్వండి. బైపాస్ సర్జరీ అయిందని.. జీవితమే అయిపోయిందని ఏదేదో ఆలోచించి కృంగిపోకండి. ఇప్పటి రోజుల్లో ఇది చాలా నార్మల్ విషయం. నాకు తెలిసి మీ గుండెకు చక్కగా రక్తప్రసరణ జరిగి ఇంకా చాలా సంవత్సరాలు బలంగా ఉంటారు. మిమ్మల్ని చూస్తే అరవై అరవైఐదు సంవత్సరాల మనిషిగా కనిపిస్తారు. ఇది ఎంత గొప్ప విషయం? మీరు ఇలా ఒంటరిగా ఉండకండి. గది దాటి బయటకు రండి. అంతా కలిసి ఎన్నెన్నో ప్లాన్స్ వేసుకుందాం. ఆ ప్రకారం గడుపుదాం. మీరు ఏది కోరితే అది నేను చేస్తాను నాన్నగారూ.. మీరు మాకు ఎన్ని చేశారు? కొన్నయినా మమ్మల్ని చేయనీయండి. మా భవిష్యత్తు కోసం ఎంతగానో తాపత్రయపడిన మీకు ఏదో ఒకటి చేయాలని మాకు కూడా ఉంటుంది అక్క నేను ఎప్పుడూ ఇదే ఆలోచిస్తాం.. మీరు అమ్మ హాయిగా వుండండి నాన్నా.. అప్పుడప్పుడు అందరం కలిసి మన ఊరెళ్ళి నాలుగు రోజులు ఉండి వద్దాం.. అంతేగాని మిమ్మల్ని ఇద్దర్నీ అక్కడికి పంపనే పంపం.. మీ మనవళ్ళు అప్పుడే మీరు ఊరెళ్ళి పోతారేమో అని గుసగుసలాడుకుంటున్నారు. అంతా ఇక్కడే హ్యాపీగా ఉందాం.. మీతో మీ పక్కనే నేను ఎప్పుడూ ఉంటా..మీరు ఎప్పటిలాగానే ఉండండి నాన్నగారూ.. రండి కాసేపు అంతా హాల్లో కూర్చుని మాట్లాడుకుందాం రేపు ఎలాగూ ఆదివారం.. మీ సర్జరీ తర్వాత ఇంతవరకు బయటకు వెళ్ళింది లేదు.. అప్పటిలా మీరు ప్లాన్ చేయండి" అంటూ తండ్రి చేయి పట్టుకుని లేపాడు భాస్కర్. కొత్త ఉత్సాహంతో లేచాడు నారాయణ.

★★★★★

"మీరు అప్పటిలా వుంటున్నారు.. మిమ్మల్ని చూస్తుంటే హ్యాపీగా వుంది" భర్తకు బలం టాబ్లెట్ మంచినీళ్లు ఇస్తూ అంది జయంతి. "నేను ఇదివరకులా ఆలోచించటంలేదు జయా..జీవితంలో అన్ని మలుపులు అయిపోయాయి.

బాల్యం.. యవ్వనం.. పెళ్లి.. పిల్లలు.. వాళ్ల పెంపకాలు.. వాళ్ల పెళ్లిళ్లు.. వాళ్ళకు పిల్లలు.. ఇలా అన్ని మలుపులూ చూస్తూ వచ్చాం. ఇక మిగిలింది ఒకే ఒక్క మలుపు అదే చివరి మలుపు మరణం..ఏ విషయంలోనైనా ప్రతిదాన్ని యాక్సెప్ట్ చేయాలనుకున్నాను.. రోజుని ఎలాగడపాలో ప్లాన్ చేసాను దానికి కోడలు అనిత కూడా సహాయం చేసింది.

దగరలో ఉన్న గుడికి వెళ్లొచ్చు. టీవీ చూడొచ్చు.. మనవళ్ళ దగ్గర లాప్టాప్ లో తెలవని విషయాలు ఇంకా నేర్చుకోవచ్చు.. పిల్లలతో చనువుగా మాట్లాడుకోవచ్చు..ఇలా ఇంకా ఎన్ని లేవు? జయా.. మరణం అంటే ఎందుకు భయపడాలి? మరణించినప్పుడు మనకు తెలియదు. బ్రతికున్న వాళ్ళకే తెలుస్తుంది. ఇంకో విషయం చెప్పనా? చనిపోయిన వాళ్లని చూడటానికి చనిపోబోతున్న వాళ్ళు వెళ్తారు..అంతే.. పద.. ప్రైమ్ లో ఏదో థ్రిల్లర్ వెబ్ సిరీస్ వచ్చిందట చూద్దాం" అంటూ హుషారుగా లేచాడు నారాయణ. చిరునవ్వుతో భర్తను అనుసరించింది జయంతి.

సమాప్తం

సాహితి
సామ్రాట్
కథలు

# పుత్రునికి పునర్జన్మ

ఈ నెల
కథ

## రెండవ బహుమతి పొందిన కథ



ఓం శివాయ నమః
ఓం మహేశ్వరాయ నమః
ఉదయాన్నే శివాష్టోత్తరం చదువుకుంటూ కాఫీ కలిపి ఫ్లాస్క్ లో పోసింది తాయారు. ఆదివారం కనుక పెద్ద కొడుకు, కోడలు, చిన్న కొడుకు ఈ రోజు లేటుగా లేస్తారు. తాయారు వంటావిడకు ఆ రోజు చెయ్యవలసిన పదార్థాల గురించి సూచనలు ఇచ్చింది. పని చేసే మనిషి వసంత చేస్తున్న పనులను ఒకసారి పర్యవేక్షించింది.

హాల్ లో కూర్చొని కాఫీ తాగుతూ పేపర్ చదివింది.

బైట ట్రే లో అప్పుడే వచ్చిన అమెజాన్ పాకెట్స్ ను లోపలికి తేబోతూ ఉండగా, ఎదురింటి చాందినిదేం కూతుళ్ళు ఇద్దరూ టెన్నిస్ బ్యాట్స్ పట్టుకొని బయటకు వెళ్తూ ఉండటం చూసింది.

సాహితి సామ్రాట్ కథలు

# పుత్రునికి పునర్జన్మ



ఒక్క క్షణం ఆమె నొసలు ముడి పడ్డాయి. నాలుగు రోజుల క్రితం పార్క్ లో తను చూసిన సన్నివేశం గుర్తొచ్చింది. ఆ ఆలోచనలు వద్దని తల విదిలిస్తూ పాకెట్స్ తీసుకొని లోపలికి వచ్చింది.

ఎదురింటి అమ్మాయిలిద్దరూ పదవతరగతి చదువుతున్నారు. ఉదయాన్నే స్కూల్ బస్ లో వెళతారు. చాందిని దగ్గరలో ఉన్న ఇంకొక స్కూల్ లో మూడవ తరగతికి టీచర్ గా పనిచేస్తోంది. ఆమె తన బండిలో వెళ్తుంది. ఈవెనింగ్ వస్తూనే చాందిని ఇంటి పని చూసుకుంటూ ఉంటే, ఆడపిల్లలిద్దరూ టెన్నిస్ బ్యాట్స్ పట్టుకొని కాలనీ లోని 'ప్లే ఏరియా' కు వెళ్ళిపోతారు.

అందుకే చాందినిని చూసి ఎదిగిన ఆడపిల్లలున్నా ఇంటిపని మొత్తం చేసుకుంటోందని తాయారు జాలి పడుతూ వుంటుంది. కానీ వాళ్ళు హిందీ మాట్లాడుతారు కనుక ఆమెతో తాయారు ఎక్కువగా మాట్లాడలేదు. ఆమె చదివింది ఆరవ తరగతే కనుక ఇంగ్లీష్ కూడా అంతగా రాదు.

లోపలికి వచ్చి, టిఫెన్ తింటున్నా తాయారుకు తను పార్క్ లో ఆ రోజు ఎదురింటి అమ్మాయిలను చూసిన విషయమే కళ్ళల్లో మెదులుతోంది.

★★★

ఆరోజు ఏకాదశి. తాయారు ప్రతి ఏకాదశికి ఉపవాసముంటుంది. ఆ రోజు అలాగే ఉదయం నుంచీ ఉపవాసముండి సాయంత్రం తన మనవరాలు ఆరాధ్యను తీసుకొని కాలనీ లోని గుడికివెళ్ళింది. గుడి నుండి వస్తూ ఉంటే, ఆరాధ్య ప్లే ఏరియా లో కొద్దిసేపు ఆడుకుంటానని గునిసింది. పోనీలే అని అటువైపు కదిలింది తాయారు. ఏర్పాట్లు అన్నీ కాలనీ లోనే ఉన్నాయి కనుక సౌకర్యంగా ఉంది.

ఆరాధ్య కొద్దిసేపు అక్కడ ఉన్న నిచ్చెన ఎక్కి జారడం, ఉయ్యాల ఊగడం లాంటివి చేసింది. ఒక ఇరవై నిముషాల తరువాత బెంచి మీద కూర్చున్న తాయారు దగ్గరికి వచ్చింది. తాయారు మంచినీళ్ళ బాటిల్ ఆరాధ్యకు ఇచ్చింది తాగమని. తాగిన తరువాత ఆరాధ్య తాయారు పక్కనే కూర్చుంది, అలసట తీరడం కోసం.

తాయారు చుట్టూ ఆడుకుంటూ ఉన్న పిల్లలను గమనిస్తూ ఉంది. ఎంట్రన్స్ దగ్గర నుంచి కొన్ని తీగల మొక్కలు బాగా పైకి పాకి పొదల లాగా పెరిగాయి. వాటి వెనుక బెంచీల మీద టీనేజ్ పిల్లలు కూర్చొని మాట్లాడుకుంటూ ఉంటారు. తాయారు అలా చూస్తున్న సమయంలో ఆ చెట్ల వెనుక వాళ్ళ ఎదురింటి అమ్మాయి కనిపించింది. ఆపిల్ల చెయ్యిపెట్టి లోపలికి లాగుతున్నాడు ఒక అబ్బాయి. ఆ అమ్మాయి ఒకసారి లోపలికి వెళుతోంది, ఒకసారి బైటికొస్తోంది. అక్కడంతా పిల్లలను ఆడిస్తున్న పెద్దవారు ఉన్నారు. ఎవరి పిల్లలను వాళ్ళు ఆడిస్తూ ఉన్నారు. నడివయసు వాళ్ళు వాకింగ్ చేస్తున్నారు. వీళ్ళను ఎవరూ గమనిస్తున్నట్లు లేదు. ఆ అమ్మాయి రెండు చేతులూ ఉయ్యాల ఊపినట్లు ఊపుతున్నాడు వాడు. వాడి మొహం కనిపించడం లేదు, చేతులు మాత్రం కనిపిస్తున్నాయి. తాయారు ఇక అటువైపు చూడకుండా తల తిప్పుకున్నది. ఆరాధ్య ను తీసుకొని త్వరగా అక్కడి నుండి వచ్చేసింది.

ఇంటిదగ్గర కూడా ఆ అమ్మాయిలు ఇద్దరూ పొట్టి పొట్టి నిక్కర్స్ వేసుకొని తిరుగుతూ ఉంటారు. పోనీలే అనుకుంటే మగపిల్లలతో తిరుగుతున్నారిప్పుడు. 'వాళ్ళమ్మకు తెలిస్తే బాధపడుతుంది. తెలియకుంటే ఆడపిల్లలు దెబ్బతింటారేమో? అయ్యో, ఎలాగా?' అనుకుంది తాయారు. ఒక రెండు రోజులు తను ఒక్కతే మధన పడింది కూడా. తరువాత ఆ విషయం పక్కన పెట్టింది. అదంతా ఇప్పుడు గుర్తొచ్చింది.

★★★

ఇంతలో వసంత గిన్నెలు కడగడం పూర్తయ్యి, ఇల్లు తుడుస్తూ

సాహితి సామ్రాట్ కథలు

# పుత్రునికి పునర్జన్మ

"అమ్మా"అని పిలిచింది. ఆ పిలుపుకు అటువైపు తిరిగింది తాయారు.

"అమ్మా...ఆ ఎదురింట్లో ఉండే ఆడపిల్లలు పార్క్ లో ఎవరో మగపిల్లలతో హగ్గులూ, ముద్దులూ నంట. మా ఆయన చూసి నాకు చెప్పాడు" అంది. ఆ మాటలకు ఉలిక్కిపడింది తాయారు. తను ఆలోచిస్తున్న విషయమే ఆమె చెప్పడం యాదృచ్ఛికమే అయినా 'అమ్మాయిల విషయం చాలా దూరం వెళ్ళినట్లు ఉంది' అనుకుంది. ఆమె భర్త ఎప్పుడో ఒకసారి వచ్చి అందరిళ్ళల్లో ఆమె పని పూర్తవగానే ఇంటికి తీసుకెళ్తూ ఉంటాడు. అలా వచ్చినప్పుడు పార్క్ లో వెయిట్ చేస్తూ ఉండగా చూశాడట. వాళ్ళకు తెలియకుండా ఫోటో కూడా తీశాడట.

"రేపు మీకా ఫోటో చూపిస్తాను. చూడండి" అంది మళ్ళీ. వసంత ఇంటర్ చదివింది కూడా.

"అవునా, సరేలే" అంది తాయారు ఎక్కువ మాట్లాడకుండా. ఇంటర్ చదివిన వసంత కొత్తగా వీళ్ళింట్లో పనిలో చేరింది.

వసంత వెళ్ళిపోయిన తరువాత తాయారు 'ఎలాగైనా చాందినికి విషయం చెప్పాలి. ఆమె కూతుళ్ళను చెడ్డవాళ్ళని అంటే తన మీద చాందినికి కోపమొస్తుందేమో!? కానీ ఆమెకేమీ తెలియనప్పుడు, తను చెప్పే కూతుళ్ళ విషయం లో జాగ్రత్త పడ్తుంది కదా?' ఇలా ఆలోచిస్తున్న తాయారు ఎదురింట్లో కనకాంబరం పూలు కోస్తున్న చాందినిని చూసింది. ఇదే మంచి అవకాశమని తనే అటు వెళ్ళింది, ఆమె బాధపడకుండా ఎలా చెప్పాలా అని ఆలోచించుకుంటూ.

తాయారు వెళ్ళి పలకరించగానే చాందిని నమస్కారం పెట్టింది తాయారుకు. ఇంట్లోకి రమ్మంది. తాయారు ఇంట్లోకి వెళ్ళి సోఫాలో కూర్చుంది. అతిథి మర్యాదల తరువాత తాయారు ఆడపిల్లల పెంపకం లో కష్టాలు కొద్దిసేపు మాట్లాడింది. ఇంగ్లీషు, హిందీ, తెలుగు కలిపి మరీ మాట్లాడింది. తరువాత నెమ్మదిగా తను నాలుగు రోజుల క్రితం వాళ్ళ అమ్మాయిని పార్క్ లో మగపిల్లలతో కలిపి చూసిన విషయం, పనిమనిషి చెప్పిన విషయం ...చాందినిని బాధ పెట్టకుండా పెద్దదాన్ని కాబట్టి చెప్తున్నానని వివరించింది.

మొదట చాందినికి కోపమొచ్చింది. తరువాత ఆలోచించి ,బాధపడి ....తాయారుకు థాంక్స్ కూడా చెప్పింది. ఇక నుంచిఅమ్మాయిల విషయంలో జాగ్రత్త పడతానని కూడా చెప్పింది.

తాయారు 'అమ్మయ్య ఒక తల్లికి తను ఆడపిల్ల విషయం లో ఎంతో కొంత సహాయం చెయ్యగలిగా' నని తృప్తి పడింది.

ఇంటికి వచ్చి టైం తొమ్మిదవడం గమనించి చిన్నకొడుకును తరుణ్ ను లేపడానికి వెళ్ళింది. ఇంటర్ చదువుతూ హాస్టల్ లో ఉన్న తరుణ్ వారం క్రితమే సెలవులకు ఇంటికి వచ్చాడు.

మధ్యాహ్నం అందరూ సరదాగా భోజనాలు చేసి రెస్ట్ తీసుకున్నారు. ఆ టైం లో తాయారుకు what's app లో వసంత నుంచి ఫోటో వచ్చింది. ఆ ఫోటో చూసిన తాయారు దిగ్భ్రాంతి చెందింది. 'తరుణ్...ఎదురింటి అమ్మాయిలతో తిరుగుతున్నది తన కొడుకా? భగవంతుడా. ఆ ఫోటో అంత క్లియర్ గా లేకున్నా తాయారు తరుణ్ ను గుర్తు పట్టింది. ఆ ఫోటో లో ఉన్నది తమ కొడుకు తరుణ్ అని వసంత కు తెలియలేదు. లేకుంటే ఫోటో పంపదు' అనుకుంది తాయారు.

ఉదయం వసంత వచ్చినప్పుడు వీళ్ళు బెడ్ రూంల తలుపులు తీయరు. తరువాత ఆ రూం లు వీళ్ళే చిమ్ముకుంటారు. ఎప్పుడైనా ఒకసారి తలుపు తీసి చిమ్మించుకుంటారు, నిద్రా భంగం కాకుండా. వసంత వాళ్ళింట్లో

**సాహితి సామ్రాట్ కథలు**

# పుత్రునికి పునర్జన్మ

పనిమనిషి ఒక పది రోజులు ఊరు వెళ్తూ వసంతను వీళ్ళ ఇంట్లో పని చెయ్యమంది. రేపు పాత పనిమనిషి వస్తుంది. అందువల్ల వసంత తరుణ్ ను ఇంట్లో చూడలేదు. వీళ్ళబ్బాయే తరుణ్ అని ఆమె కు తెలియదు

తాయారు మనసు దెబ్బతిన్నది. తన పిల్లలు అల్లరిగా తిరుగుతున్నారా? ఎంత అప్రతిష్ట? తమ మంచితనం అంతా పిల్లలకు ఇదే నేర్పిందా? ఇప్పుడు తరుణ్ కు బుద్ధి చెప్పడం తన బాధ్యత. 'మొక్కయి వంగనిది మానై వంగదు కదా!' తనకు విషయం తెలిసినా చూస్తూ ఊరుకోలేదు. ఇప్పుడు మంచీ చెడూ చెప్పకుంటే వాడు ముదిరి పోతాడు. వాడూ చిన్నవాడే. వయసు మహత్యం ఇది. ఏమైనా ఇది తను ఊహించలేదు. తన మనసుకు గట్టి దెబ్బే తగిలింది. అయినా తనే శాంతంగా వాడిని దారిలోకి తేవాలి. తప్పు అమ్మాయిది కూడా ఉన్నా... ముందు తన పెంపకం లో లోపాన్ని తను సరిదిద్దుకోవాలి. వాడికి మంచి బుద్ధి నివ్వాలి. ఇంత జరిగినా కాలనీ లో ఎవరూ చూడలేదా? లేక తెలిసీ తనతో అనలేక తన వెనుక ఎగతాళి చేస్తున్నారా? ఏమైనా ఇక ఆలస్యం చెయ్యకూడదు. ఇది ఇంతటితో ఆగేట్టు చూసే బాధ్యత తనదే.

తన కూతురు శరణ్య గుర్తుకు వచ్చింది తాయారుకు. తన కూతురైతే ఎంత జాగ్రత్త గా ఉంటామో ఇప్పుడు ఎదురింటి అమ్మాయిని కూడా అంతే జాగ్రత్తగా కాపాడాలి అనుకుంది. శరణ్యను తను ఎంతో క్రమశిక్షణతో పెంచుకుంది. ఇప్పుడు శరణ్య తన ఎనిమిది సంవత్సరాల కూతురిని జాగ్రత్తగా పెంచుతోంది.

తాయారు సాయంత్రపు పనులు చేసుకుంటూ మౌనంగా గడిపింది. కొడుకు కోడలు మనవరాలు సినిమాకు వెళ్ళారు. తరుణ్ 'నేను రాను' అన్నాడు. 'ఇదీ మంచిదే' అనుకుంది తాయారు.

ఒకగంట తరువాత "అమ్మా... పార్క్ కు వెళ్ళొస్తా" అంటున్న తరుణ్ తో "తరుణ్... నువ్విలా రా" అంది తాయారు సోఫాలో కూర్చుంటూ. తరుణ్ ను కూడా "కూర్చో" అంది.

తరుణ్ వింతగా తల్లి వంక చూస్తూ ఆమెకు ఎదురుగా ఉన్న సోఫా లో కూర్చున్నాడు.

"బాగా చదువుతున్నావా తరుణ్? నువు మెడిసిన్ చదవాలని మీ నాన్న కల. నీకూ ఇష్టమే కదా? అందుకోసం నువ్వు ఫ్రీ సీట్ తెచ్చుకోగలిగితేనే చదవగలవు. మనం డొనేషన్ కట్టి చదువుకోలేము. నీకు తెలుసు" అంటూ తాయారు సంభాషణ మొదలు పెట్టింది.

"చదువుతున్నానమ్మా" అన్నాడు కొంచెం చిన్నగా. ఎందుకంటే మొన్న జరిగిన ఎగ్జామ్స్ లో ఫిఫ్త్ రాంక్ వచ్చింది. అది గుర్తొచ్చి తల వంచుకున్నాడు.

"తల వంచుకోవద్దులే చరణ్. హోమ్ సిక్ వుంటుంది, కొత్త ప్రదేశం అలవాటు పడాలి కదా!" అంది సర్ది చెప్తూ తాయారు.

దాంతో "ఈ సారి తప్పకుండా మంచి ర్యాంక్ తెచ్చుకుంటానమ్మా!" గట్టిగా, ధైర్యంగా చెప్పాడు తరుణ్.

"మీ క్యాంపస్ ఓన్లీ బాయ్స్ దే కదా?" అంది.

"అవునమ్మా. గర్ల్స్ కు వేరే క్యాంపస్ ఉంది. వాళ్ళు మాకు కనిపించరు" సరదాగా అన్నాడు.

"అందుకని ఇక్కడ గర్ల్స్ తో ఫ్రెండ్షిప్ చేస్తున్నావా?" తాయారు గొంతు కొంచెం గట్టిగా వినిపించింది.

"అమ్మా!" తరుణ్ కంగారుగా అన్నాడు.

"తరుణ్. నువ్వు ఎదురింటి అమ్మాయితో పార్క్ లో మాట్లాడుతూ వుంటే చూసిన వాళ్ళు నాకు చెప్పారు. ఎంత ధైర్యం నీకు?" తాయారు కళ్ళల్లో నిప్పులు కనిపించాయి తరుణ్ కు.

**సాహితి సామ్రాట్ కథలు**

# పుత్రునికి పునర్జన్మ

తరుణ్ వాళ్ళమ్మను అలా చూసి భయపడ్డాడు. మౌనంగా ఉండిపోయాడు. అమ్మకు ఎవరో చూసిన వాళ్ళు చెప్పారు కాబట్టి తను అబద్ధం చెప్పలేదని అర్థమయ్యింది. పార్క్ లో తమిద్దరినీ కలిపి ఎవరో చూసారనుకున్నాడు.

"తరుణ్. అమ్మాయిలతో అలా ప్రవర్తించడం తప్పు కదూ? చిన్న పిల్లలు మీరు. ఈ వయసులో బాగా చదువుకోవాలి. ఎంత బాగా చదివితే అంత వృద్ధిలోకి వస్తారు. ఇలా చెడు తిరుగుళ్ళు తిరుగుతూ ఉంటే చదివేదెప్పుడు? అసలు ఆ అమ్మాయి వాళ్ళ తల్లితండ్రులు మనలను ఎంత చెడ్డగా మాట్లాడతారో ఊహించు. అప్పుడు మన పరువేమవుతుంది? ఇలా టైం వేస్ట్ చేసుకుంటే మంచి ర్యాంకులు ఎలా వస్తాయి?"

తాయారు మాటలకు తరుణ్ కు నోట మాట రావడం లేదు. తాయారు కావాలనే తరుణ్ తో ఇలా చెప్తోంది. 'తను మొహమాటపడి మాట్లాడకుండా వుంటే తరుణ్ కు తెలిసేదెలా?' అనుకుంది. మౌనాన్ని ఛేదించకుంటే పిల్లలకు నిర్లక్ష్య వైఖరి పెరిగిపోతుంది. ముఖ్యంగా మగపిల్లలు తామేం చేసినా చెల్లుతుందనుకుంటారు. ఆడపిల్లను అల్లరి చెయ్యడం తమ జన్మ హక్కనుకుంటారు. అందుకే ప్రస్తుతం చిన్న విషయంగా అనిపించినా తాయారు తరుణ్ కు గట్టి దెబ్బే వేస్తోంది.

"లేదమ్మా. ఇంకెప్పుడూ నేను అమ్మాయిలతో మాట్లాడను" కొంచెం ఏడుపు గొంతులో అన్నాడు తరుణ్. 'తరుణ్ వయసు 17. కాబట్టి భయంగా మాట్లాడుతున్నాడు. అదే ఇరవై దాటితే రాటుదేలి విసుగ్గా మాట్లాడేవాడు' అనుకుంది తాయారు. అందుకే ఫోటో కూడా చూపించి ఇంకా భయ పెట్టడమెందుకని ఫోటో గురించి మాట్లాడదలచుకోలేదు.

అప్పుడు తాయారు లేచి తరుణ్ దగ్గరకు వచ్చి పక్కన కూర్చుంది. తరుణ్ భుజం మీద చెయ్యి వేస్తూ "లేదు నాన్నా, అమ్మాయిలతో మాట్లాడితే తప్పు కాదు. కాలేజ్ లల్లో చదువు విషయంగా మాట్లాడుకోవచ్చు. కానీ ఇలా పార్క్ లల్లో వంటరిగా తిరగడం తప్పు కదూ? నువ్వింకా బాగా చదువుకోవాలి. ఎక్కువ టైం చదువుకుంటూ తక్కువ టైం సరదాగా ఉండండి. మీ లక్ష్యం డాక్టర్ చదవడం. అదిప్పుడు మరచిపోవద్దు.

పోచికోలు కబుర్లకు టైం ఇవ్వొద్దు. అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి చదువుకుంటూ, డిస్కస్ చేసుకుంటూ ఉండటం తప్పు కాదు. ఈ రోజును భవిష్యత్తులో నువ్వు బాగా గుర్తు పెట్టుకో. అమ్మ చెప్తున్న విషయం చిన్నగా అనిపించినా చాలా పెద్దది. అమ్మాయిలను గౌరవించాలి. వాళ్ళ పర్సనల్ మేటర్స్ జోలికి వెళ్ళకుండా వుండాలి. మీ ఫ్రెండ్స్ నిన్ను ఎగతాళి చేసినా పట్టించుకోవద్దు. నీ దారి మంచిదైనప్పుడు వాళ్ళ దారిలోకి నువ్వు వెళ్ళే అవసరం లేదు. ఎగతాళి చేసే వాళ్ళు అధోగతి లోకి వెళ్తారు. వారికి చదువుపై శ్రద్ధ ఉండదు.అలాటి వారితో ఫ్రెండ్షిప్ తగ్గించుకో. క్లాస్ లో ఫస్ట్ గా వుంటే నీ కొచ్చే మజాను ఎంజాయ్ చెయ్యి. ఓకె నా!."

తాయారు మాట్లాడుతున్నప్పుడే తరుణ్ నెమ్మదిగా ఆమె ఒళ్ళో తలపెట్టుకున్నాడు కళ్ళ నీళ్ళతో. తాయారు వాడి కళ్ళ నీళ్ళు తుడిచి తలనిమురుతూ కూర్చుంది కొద్ది సేపు.

ఇంక వీడు చెడు దారిలోకి వెళ్ళడు. తను పుత్రుడికి 17 సంవత్సరాల క్రితం జన్మ నిచ్చినా ఈ రోజు ఈసుపుత్రునికి పుర్జన్మ నిచ్చింది. మౌనంగా సోఫాలో వెనక్కు వాలి కళ్ళు మూసుకుంది తాయారు.

సమాప్తం

బహుమతి
పొందిన
ఫ్యామిలీ
సీరియల్



# మమతల తరంగాలు



పాండ్రంకి
సుబ్రమణి

ఎదుట నిల్చున్నది అన్నయ్య సూర్య వివేక్!చూస్తున్నదే గాని నమ్మలేక పోతూంది.కలకాదు కదా!"అదేంవిటి లోపలకు రమ్మనమని పిలవవా శార్వదా!" ఆమె యింకా తెల్లబోయి చూస్తూనే అంది–"అది కాదురా అన్నయ్యా!ఫోను కూడా చేయకుండా వచ్చేసావే–అదీ నన్ను ఆశ్చర్యానికి లోను చేస్తూంది. అవేవో అధికార పూర్వక టూరు ప్రోగ్రాములు పూర్తి చేయడానికి మరి కొంత టైము పడ్తుందన్నావుగా!" ఊపిరి అందుకోవడానికి శ్రమ పడుతూ అందామె.

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# మమతల తరంగాలు

**జరిగిన కథ**

శారద ,పూర్ణ చందర్ దంపతులు. శారదకు నాలుగు కాన్పుల్లో కుడా ఆడపిల్లలే పుట్టటం తో అత్త బద్రమ్మ సూటిపోటి మాటలతో ఇబ్బంది పెడుతూ ఉంటుంది . శారద తల్లి చంద్రావతి మనుమరాళ్ళను చూడటానికి వస్తే ఆమెను కూడా నానా రకాల మాటలతో ఇబ్బంది పెడుతుంది . శారద సహనం కలది కాబట్టి ఏ గొడవలు లేకుండా కాపురం నెట్టుకొస్తోంది .చాల రోజుల తరువాత శారద అన్నయ్య ఫోన్ చెయ్యటం తో శారద ఆనందానికి అవధులేకుండా పోతాయి .పూర్ణ చందర్ ఫాక్టరీలో స్ట్రైక్ చేయించాడని ఉద్యోగంలో నుండి తీసివేస్తారు

**ఇక చదవండి**

“ అదంతా అప్పటిమాట-- నువ్వేగా ఆ రోజు నన్ను నిలదీస్తూ అన్నావు నిన్నూ అమ్మాయిల్నీ చూడటానికి ముందస్తు కబురి వ్వాలానని!అందుకే చెప్పా చెయ్యకుండా వచ్చేసాను. పూర్ణచందర్ ఉన్నాడా లేక ఫ్యాక్టరీలో ఉన్నాడా?” అంటూ చెప్పులు విడిచి లోపలకు వచ్చాడు సూర్య వివేక్.ఆమె కళ్ళు పెద్దవి చేసుకుని చూసింది గాని బదులివ్వలేదు.నిజంగానే అన్నయ్యకు తెలియదా బామ్మర్ది ఉద్యోగం నుండి సస్పెండ్ అయాడని.కొన్ని రోజులుగా నలువైపులా గుప్పుమంటూన్న కర్మాగార లేబర్ అనిశ్చితి గురించి తెలుసుకోకుండానే ఉంటాడా అన్నయ్య!అవన్నీ ఈ పాటికి పత్రికల్లోనో టీ వీ వార్తల్లోను వచ్చుండదూ!శారద అలా ఆలోచిస్తూ యేదో అనేంతలో లోపలనుండి పూర్ణ చందర్ రానే వచ్చాడు,“ఎప్పుడొచ్చావు బావా!నిన్ను చూసి చాలా రోజులే అయిందనుకో! రా వచ్చి కూర్చో!“అంటూ సూర్యాన్ని తీసుకు వచ్చి కూర్చోబెట్టాడు.“ఇప్పుడిప్పుడే వచ్చాను పూర్ణ చందర్! ముఖ్యంగా నిన్ను చూసిపోవటానికే వచ్చాను” అంటూ కూర్చున్నాడతను.ఆ.మాటకు పూర్ణచందర్ విస్మయాత్మ కంగా చూసాడు;నన్నా అన్నట్టు కళ్ళు తిప్పుతూ-- “ఔను బావా!నిన్ను చూడటానికే వచ్చాను. నీకు తెలియనిదేముంది? ఇప్పటి రోజుల్లో అమ్మాయిలు ఏనోతానోగా చదువుకుంటే మాత్రం చాలదు.హయ్యర్ విద్యార్హతలు సంపాదించి స్థిరమైన ఉద్యోగంలో చేరితేనే భవిష్యత్తు కుదుటపడుతుంది.ప్రీతి యేడు నుండి యెనిమిదికి వెళ్ళబోతుంది. మాన్వితేమో ఆరునుండి యేడుకి వెళ్ళబోతూంది.ఈ దశలో సాధించిన ఫలితాలు పై చదువులకి అస్థివారం వంటిది.రేపు స్కూల్ ఫైనల్ లో ఇద్దరూ మంచి శ్రేణిలో ఉత్తీర్ణులైతేనే మంచి జూనియర్ కాలేజీలో మంచి కోర్సులో ప్రవేశం లభిస్తుంది. అందుకని--“అని చెప్పి ముగించే లోపల పూర్ణ చందర్ అడ్డు వచ్చాడు-“అదంతా బాగానే ఉంది బావా! దానికి నన్నేమి చేయమంటావు?”

“నువ్వేమీ చేయనవసరం లేదు. మొన్న అమ్మ వచ్చినప్పుడు పిల్లల చదువుల గురించి తెలుసుకుని దిగులు పడ్డదట.మోడ్రన్ మేథ్స్ చెప్పడానికి సైన్సు సబ్జక్టు చెప్పడానికి ఇక్కడ చుట్టు ప్రక్కల మంచి ట్యూటర్లు దొరకడం లేదట.అందుకని నేను చెప్పొచ్చే దేమంటే నేను పెద్దమ్మాయిలిద్దరినీ మా యింటికి తీసుకెళ్ళి మంచి స్కూలులో చేర్పిస్తాను.ఇంటర్ వరకూ చదివిన తర వాత నువ్వు అమ్మాయిలిద్దరినీ ఇక్కడకు తీసుకు వచ్చేయవచ్చు. వీలుంటే—— ఐమీన్——దైవానుగ్రహం గాని ఉంటే-- మంచి కాలేజీలో సీటు గాని దొరికితే వాళ్ళు గ్రాడ్వేషన్ కూడా అక్కడే పూర్తి చేయవచ్చు. మేథ్సులో గ్రాడ్వేట్ కాబట్టి పావని గైడెన్సు కూడా అమ్మాయిలిద్దరికీ అందు బాటులో ఉంటుంది”

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# మమతల తరంగాలు

దానితో పూర్ణ చందర్ కి మౌనమే శరణ్యమైంది.వద్దన కూడని అవకాశం-- హాలు గుమ్మం వరకూ వచ్చిన భద్రమ్మ పరిస్థితి కూడా దాదాపు అలాగే ఉంది.తల్లీ కొడుకులిద్దరూ ఒకరి ముఖం ఒకరు చూసుకుంటూ ఉండిపోయారు. అన్నయ్య కోసం టీ కలిపి తీసుకు వచ్చిన శారద నమ్మాలా వద్దా అన్న సందేహంతో శిలా ప్రతిమలా నిల్చుండిపోయింది.నిజానికి ఆమె అన్నయ్య నుండి చాలానే యెదురు చూసింది.కాని యిది మాత్రం కాదు. దిగ్భ్రాంతి కలుగచేసే స్పందన. ఇక చెప్పాలంటే అత్తగారిది కూడా తన పరిస్థితిలాగే ఉంది--శారద కాసేపటికి తేరుకుని మౌనమే తానై టీ కప్పుని సూర్యాకి అందిచ్చి యెదురుగా కూర్చుంది. అప్పుడక్కడి నిశ్శబ్దానికి భంగం కలిగిస్తూ పూర్ణచందర్ అడిగాడు “అమ్మాయిల్ని యెప్పుడు తీసుకెళ్తావు బావా?”

“ఇప్పుడే ఈ రోజే!“అంటూ కప్పులోని టీని సగం సాసర్లోపోసి బావమరదికి అందించాడు సూర్యవివేక్. ఆ మాట విని దూరాన బృందంలా నిల్చుని చూస్తూన్న ఇద్దరు పెద్ద కూతుళ్ళనూ శారద పిలిచి అడిగింది- “మామయ్యతో వెళ్తారా!”

వెళ్తాం!వెళ్తాం!అందరమూ వెళ్తాం. ఇప్పుడే వెళ్తాం“అంటూ తల్లి కంటి చూపు గమనించి చప్పున వచ్చి మామయ్య కాళ్ళకు నమస్కరించారు నలుగురూ-- అప్పుడు సూర్య వివేక్ ఇద్దరు మేనగోడళ్ళనూ దగ్గరకు పిలిచి అక్కున చేర్చుకుని బుజ్జగింపుగా అన్నాడు-“ఇప్పటికి మీరిద్దరూ రండి.మా ఊళ్ళో చదువుకుందురు గాని——తరవాత హరిప్రియ గురించి,మానస గురించి అమ్మతో మాట్లాడతాను. మీరందరూ ఉన్నపాటున కట్టడిగా వచ్చేస్తే అమ్మ ఒంటరిదయి పోదూ! సరేనా?“ అక్కా చెల్లెల్లిద్దరూ తలలూపుతూ అడిగారు-“అక్కడ రాఘవ్ సాయికృష్ణ కూడా చదువుకుంటున్నారా మామయ్యా!”

“చదువులో వాళ్ళిద్దరూ మీకు సీనియర్లు. ఇకపైన వాళ్ళతో కలసే మీరిద్దరూ చదువుకుంటారు. అత్తయ్య పావని మీ డౌట్సన్నీ క్లియర్ చేస్తుంది.హోమ్ వర్కు పెండింగ్ లేకుండా గైడ్ చేస్తుంది.మీ అమ్మమ్మ వేయికళ్ళతో మీ కోసం యెదురు చూస్తుంటుంది. స్కూలు ట్రాన్సఫర్ సర్టిఫికెట్లు కాండక్ట్ సర్టిపికేట్లు గట్రా మీ నాన్న తరవాత పంపిస్తాడులే—— ముందు వెళ్ళి బట్టలు మార్చుకుని సామాను గట్రా సర్దుకోండి” బావ నోట ఆమాట విన్నంతనే పూర్ణ చందర్ చట్టున లేచి సాసర్లోని టీ తాగడం ముగించి లోపలకు వెళ్ళి దుస్తులు మార్చుకుని వచ్చాడు- “నేనిప్పుడే గంట లోపల వస్తాను” అంటూ చెప్పులు తొడుక్కొని బైటకు నడిచాడు.భర్త యెక్కడకి యెందుకు వెళ్తున్నాడో శారద ఊహించింది. పనిలో పనిగా స్కూల్ టి సీ లు కండక్ట్ సర్టిపికేట్లు తెచ్చివ్వడానికి వెళ్ళుంటాడు.తన ఆడ కూతుళ్ళ భవిష్యత్తుకి అటువంటి బంగరు తరుణం మళ్ళీ రాదుగా!ఐనా మాటకి మాట చెప్పుకోవాలే గాని-మేనగోడళ్ళ బాగోగుల పట్ల మేనమామకు ఆపాటి అక్కర ఉండదా యేమిటి--

కాసేపటికి భద్రమ్మ పలకరింపుగా వివేక్ తో రెండు మాటలు మాట్లాడి తన గదివేపు సాగిపోయింది.అమ్మాయిలిద్దరినీ లోపలకు తీసుకువెళ్ళి రెండు సూటుకేసులు వాళ్ళ ముందుంచి ఏయే సామాను యెటువంటి దుస్తులు వాటిలో ఎలా నింపాలో పురమాయించి హాలులోకి వచ్చి“అన్నయ్యా!మరొక కప్పు టీ తీసుకురానా?”అని అడిగింది శారద.అతడు తల అడ్డంగా ఆడిస్తూ నవ్వుతూ అన్నాడు-“టీ నీళ్ళతో చాలించేద్దామనుకుంటున్నావా!కడుపు నింపకుండానే పంపించేయాలని తీర్మానించావా!” శారద నిండుగా నవ్వుతూ దగ్గరకు వచ్చి అతడి జుత్తు పిలకలా పట్టుకు లాగి అంది- “బాగా యెదిగావే గాని,నీ కింకా ఆ కుర్ర బుద్ధి పోలేదురా అన్నయ్యా!నువ్వు భోజన ప్రియుడివని నాకు తెలియదూ!“అంటూ నుదుట ముద్దు పెట్టుకుని అన్నయ్య చేయి అంది పుచ్చుకుని పెరడు వేపు నడిపించుకుంటూ వెళ్ళి కాళ్ళు కడుక్కోమంది.సూర్యవివేక్

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# మమతల తరంగాలు



ఆశ్చర్యంగా చూసి, "ఎందుకూ? నేను యింట్లోకి వచ్చేటప్పుడు కడుక్కునే వచ్చాగా!"అని అడిగాడతను."ఎందుకో తరవాత చెప్తాను.ముందు కాళ్ళూ చేతులూ కడుక్కో!"అతడిక యేమీ అనకుండా కాళ్ళూ చేతులూ కడుక్కుని చెల్లిని అనుసరించాడు.తిన్నగా తీసుకు వెళ్ళి దేవుడి గది ముందు నిల్చోబెట్టింది. "నోరు మెదప కుండా అలాగే నిల్చో!"అంటూ వంగి అతడి పాదాలకు నమస్కరిస్తూ పోయింది."హేయ్!ఏమిటే ఈ ఎమోషన్స్? నన్ను కనీ,పెంచి పెద్దచేసిన నాన్న ఋణం తీర్చుకోవద్దూ!నీకేమీ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్టు ఉండిపోతే నాన్న ఆత్మ శాంతిస్తుందా!"
ఆమె లేచి నిల్చుని "ఉష్ !నేనందుకు ప్రణమిల్లడం లేదు. నువ్వనుకుంటున్నట్టు నేనేమీ యెమోషనల్ కావడం లేదు. నిదానంగానే ఉన్నాను,"
"ఓకే!ఓకే!నువ్వేమీ యెమోషనల్ కావడం లేదంటున్నావు.. ఐతే యెందుకంట ఈ దీర్ఘమైన ప్రణామం?"ఆ ప్రశ్నకు బదులుగా శారద చేయి చాచింది."నాకు మాటివ్వు.ఇక్కడే యిప్పుడే మాటివ్వు. నువ్వు నా యిద్దరి కూతుళ్ళనూ మీ యింటి కోడళ్ళు చేసుకుంటావని" అతడు నివ్వెరపోయినట్టు చూసాడు.కొన్ని క్షణాలపాటు కళ్ళు మిటకరిస్తూ ఉండిపోయాడు. ఆ తరవాత తేరు కుంటూ శారద ముఖంలోకి నవ్వుతూ చూసి అన్నాడు–" నేనింత వరకూ నువ్వు –నపరురాలవనుకున్నాను. సహనానికి మరొక పేరనుకున్నాను. కాని-- నువ్వు కూడా చాలా మందిలాగే ఉద్వేగాలకు త్వరగా లొంగిపోతావన్నమాట. మనం యిప్పుడు యే కాలంలో ఉన్నాం?కంప్యూటర్.కాదు ఇంటర్నెట్ –అదీ కాదు–డిజిటల్ యుగంలో సైబర్ యుగంలో ఉన్నాం.ప్రపంచీకరణాన్ని పుణికి పుచ్చుకున్న యుగ మన్నమాట. ప్రతి గంటకూ ఇప్పటి కాలం మోపెడంత మార్పుల్ని మోసుకొచ్చే శకటం అన్నమాట. సూర్యుని వెలుగు కంటే వేగవంతమైన ప్రపంచం.డిజిటలైజేషన్ ని పరుగులతో అందుకుంటూన్న సాంకేతిక ప్రపంచం.అదే రీతిన అభిలాషలు,ఆకాంక్షలు అభిరుచులు క్షణ క్షణ భంగురంలా మారుతుంటాయి. ఎవరైనా యెక్కడైనా మారకూడదని భీష్మించుకు కూర్చున్నా పరిసరాలు పరిస్థితులు యువతను మార్పుకి లోనుకాకుండా వదలవు.తెలిసీ తెలియని ఈ చిన్నవయసులో ఉన్న వాళ్ళు రేపు పాకానికి వచ్చి పరిణతి పొందిన తరవాత ముఖ్యంగా కొత్త ఆలేచనలను సముపార్జించుకున్న తరవాత ఇప్పటిలాగే ఉంటారని నేనుగాని నువ్వుగాని యెలా చెప్పగలం? ఒకరి నొకరు యిష్టపడి ఒక్కటవగలరని ఒక్కబాటన నడవ గలరని నేనెలా మాటివ్వగలను?ఇప్పుడు మాటిచ్చినా రేపు నేనెలా నెరవేర్చగలను?మన చేతిలో లేనిదాని కోసం మనం ఇంతగా తాపత్రయ పడకూడదు శారదా!రేపు పెరిగి పెద్దయిన తరవాత ఒకరి స్పందన మరొకటి పట్ల యెలా ఉంటుందో యెవరు చెప్పొచ్చారు? ముఖ్యంగా బలవంతంగా యువతీ యువకుల్ని పెళ్ళి పీటలపైన కూర్చోబెట్టగల కాలం కాదిది. ఐతే నా తరఫున నేనొకటి చెప్పగలను." శారద కళ్ళు పెద్దవి చేసుకుని చూసింది అన్నయ్య వేపు." భవిష్యత్తులో నా యిద్దరి మేనగోడళ్ళ మంచీ చెడు నా పరిధిలో ఉంటుందని మాత్రం చెప్పగలను.ఇక మనమీ సంభాషణకి ఫుల్ స్టాప్ పెట్టి భోజనాలకు కూర్చుందామా!"
"లేదురా అన్నయ్యా!సంభాషణ ఇంకా ాగించలేదు"ఇంకేమిటుందన్నట్టు శారద కళ్ళల్లోకి కళ్ళు పెట్టి చూసాడు సూర్య.
"నా కోరికను వదినకు చెప్పు. ఊరు చేరిన వెంటనే చెప్పు"
సూర్యవివేక్ చెల్లివేపు ఆశ్చర్యంగా చూసాడు.రెప్పలల్లార్చుతూ అడిగాడు–"నేను చేయలేనంటున్న దానిని మీ వదిన మాత్రం యెలా చేయగలదనుకుంటున్నావు ?"
"వదిన ద్వారా

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# మమతల తరంగాలు




జరుగుతుందనుకోవడానికి కారణాలున్నాయి”

“ఏదీ ఒక్క కారణం చెప్పు యిప్పటికిప్పుడు నువ్వలా పోజిటవ్ గా అనుకోవడానికి–“

“ఒకటి కాదు.రెండు చెప్పగలను. మొదటిది పావని నాకు స్నేహితురాలు.రెండవది–పావని మనింటి కోడలుగా రావడానికి చాలా వరకు కారకురాలిని నేనే!ఎలాగంటావా?అడ్డు తగలకు. ఎగిరి పడకు.నేనంతా చెప్తాను.నీకు క్లోజ్ గా ఉండటానికి ముగ్గురమ్మాయిలు ప్రయత్నించేవారు.ఏదో ఒక నెపంతో,ముఖ్యంగా నన్ను చూసి పోవాలన్న నెపంతో యింటికి తరచుగా వచ్చేవారు. వందన నందిని ఆ తరవాత పావని.అమ్మకు కలవారి యింటి అమ్మాయయిన నందిని పైన చూపుంది.ఈ చక్రవ్యూహాన్ని ఛేదించడానికి పూను కున్నాను.ఇంట్లో జరిగే ముఖ్యమైన విశేషాలకు వందనకూ నందినికీ తెలియ చేసే దాన్ని కాను.పావనికి మాత్రం ముందస్తు సమాచారం యిచ్చేదానిని.అప్పుడు నేను కావాలనే పుస్తకాలు ముందేసుకుని హాలులో కూర్చునే దానిని,పావనిని వంట గదిలోకి తోసి అమ్మకు చేదోడుగా ఉండమని చెప్పి-- నీకు పుట్టిన రోజు వచ్చినప్పుడు మనం యిటునుండి గుడికి వెళ్తున్నప్పుడు,అటు గుడి ద్వారం నుండి పావనిని రమ్మనేదానిని. దేవతలకు దేవుళ్ళకు అర్చకులు అర్చనలు చేసేటప్పుడు నేను దూరంగా జరిగి అమ్మను కూడా యెడంగా జరిపి పావనని నీ ప్రక్కన నిల్చోబెట్టే దానిని.భోజనాలు చేసేటప్పుడు నిన్ను పావని ప్రక్కన కూర్చుండబెట్టేదానిని,అప్పుడప్పుడు పావనిని నీకు వడ్డన చేయమనేదానిని.కబుర్లు చెపుతూ ఇద్దరికీ వడ్డించేదానిని. ఇది చాలా? ఇంకా చెప్పనా!“

“చాలు చాలు.అంతా అర్థమైంది. మొత్తానికి నువ్వు శుచిముఖి రోల్ తీసుకున్నావన్నమాట!”

“శుచి ముఖా!అదెవరు? “

“శ్రీకృష్ణుడు రుక్మిణీ దేవీల మధ్య రాయబారం నడిపిన ఆడ రాజహంస.సరే——నీ కోరికను పావనికి చెప్తాను.చివరిగా నేనొక క్వరీ లేవదీస్తాను.షాక్ అవకుండా బదులిస్తావా?” ఉఁ అందామె.

“రేపు పెద్దయి పరిపక్వతకు వచ్చి నీ కూతుళ్ళే బావల్ని చేసుకో మంటే––“ ఆ మాట విన్నంతనే శారద మోమున ప్రసన్నత మాయమైంది–

“అలా యెప్పుడూ జరగదు. జరగనీయను.ఇక చాలు నీ అనుమానాల రెపరెపలు.అఫీషియల్ క్వరీలూను. రా!భోజనాలు చేద్దువు గాని,మీ బావ కూడా వచ్చినట్టున్నాడు” అంటూ అన్నయ్య చేతిని పట్టుకుని వంట గదివేపు నడిపించింది.లోగిలి గదినుండి సూటు కేసులు సర్దుకుంటూన్న మేనగోడళ్ళ గొంతులు గట్టిగా వినిపిస్తున్నాయి సూర్య వివేక్ కి.

ఇప్పుడక్కడ సందడితో పండగ సంబరం వెల్లివిరుస్తూంది.


సమయం మూడవస్తోంది. ప్రీతి మాన్విత యిద్దరూ సూటు కేసుల్లో వాళ్ళకు కావలసిన దుస్తులు పుస్తకాలు తండ్రి తెచ్చిచ్చిన స్కూలు టీసీలు తదితర యోగ్యతా పత్రాలు పదిలంగా అమర్చారు;తల్లి దగ్గరుండి చేస్తూన్న పురమాయింపు ప్రకారం––సూర్య సమీపిస్తూ అన్నాడు–“ఇక నేను వెళ్ళొస్తాను శారదా!”అంటూ భద్రమ్మ వేపు తిరిగి “అత్తయ్యా !మీరొకసారి మా వూరికి రండి–– వచ్చేనెల ఊరి గుడి రథాన్ని లాగబోతున్నారు.ఊరంతా కనుల పండువుగా ఉంటుంది”ఆమె అలాగే అంటూ తలూపి వసారా వరకు వచ్చింది.ఆమెదిప్పుడు యెవ్వరూ ఊహించలేని సందిగ్ధావస్థ.ఇకపైన యేదో ఒక నెపంతో కోడలి పిల్లను అడపా దడపా రాచి రంపాన పెట్టే అవకాశం లేకుండా పోతుంది. వియ్యంకురాలు ఒకేసారి యింట్లోనుంచి ఇద్దరు మనవరాళ్ళను తీసుకెళ్ళిపోతుందని ఆమె యెదురు చూడలేదు.ఇక పైన తన యిద్దరు పెద్ద మనవరాళ్ళను యెప్పుడు చూస్తుందో యెక్కడ చూస్తుందో! కొడుకు సంసారానికి బరువు తగ్గిందని మనసున తెలికపడాలో ఇద్దరు మేనగోడళ్ళు దూరమవబోతున్నారని దిగులు చెందాలో తెలియని పరిస్థితి. చీరచెంగు ముడి విప్పి మనవరాళ్ళిద్దరి చేతుల్లోనూ చిల్లర డబ్బులు పోసింది.అప్పుడు శారద

శేఖర్ కార్టూన్లు

# నవ్వండి ప్లీజ్ !



















బహుమతి పొందిన కామెడీ సీరియల్






బొందల నాగేశ్వర రావు

బుజ్జిబాబు మాటలు సంధ్యకు నిద్రలో ఎక్కడో వినబడేసరికి దిగ్గున లేచిందామె. కిటికీలోనుంచి బాబాయి,బుజ్జి బాబును చూసింది.ఆనందంతో 'వచ్చారా బాబాయ్' అంటూ గబగబ తలుపు తీసింది.బయట వాలుకుర్చీలో కూర్చొని వున్న బాబాయి ని,బుజ్జిబాబుని, వాళ్ళవద్ద వున్నపెట్టెబెడ్డింగును చూసి ఆశ్చర్యంతో అదిరిపో యింది. ఆమెకంటికి వాళ్ళు మామూలుగా కనబడలేదు. పెట్టె బెడ్డింగుతో వచ్చా రంటే ఈ సారి వాళ్ళ ప్రోగ్రామ్ వారం,పది రోజులది కాదు. కనీసం రెండు మూడు నెలలపాటు తిష్ట వేసే విధంగా వుంది. చిటికలో వాళ్ళ వాలకాన్ని గమనించిన సంధ్య లోలోన సంతోషించింది.

బహుమతి పొందిన కామెడీ సీరియల్

# నా మొగుడు నాకే సొంతం



**జరిగిన కథ**

చక్రవర్తి ,సంధ్య ప్రేమించి పెళ్లి చేసుకుంటారు .వాళ్ళ ఇద్దరకూ తరుణ్ చక్రవర్తి ఒక్కడే పిల్లాడు . పిల్లాడిని గారాబంగా పెంచు తూ ఉంటారు. చక్రవర్తికి భార్య సంధ్య అంటే వల్లమాలిన ప్రేమ .సంధ్యకు కుడా భర్త అంటే అంతే ప్రేమ .సంధ్య తల్లితండ్రులు చిన్నతనం లోనే మరణించటం వాళ్ళ బాబాయి దగ్గర పెరుగుతుంది .సంధ్య బాబాయి , తమ్ముడు బుజ్జి బాబు చూడటానికి సంధ్య ఇంటికి వస్తారు

**ఇక చదవండి**

అంటే బాబాయి,తమ్ముడు బుజ్జిబాబు నెలల తరబడి తనవద్ద వుండటం తనకు సంతోషంతో కూడికొన్నఇష్టమే. కాకపోతే భర్తకు,మామగారికి సర్ది చెప్పుకోవాలి. అదేమంత గొప్ప విషయంకాదనుకొంది మనసులో .

"లోనికి రండి బాబాయ్ !తమ్ముడూ సామాను తీసుకొని లోనికొచ్చేయ్ "అంటూ బాబాయి సూట్ కేసు తీసుకొని లోనికి నడిచింది సంధ్య.ఆమె వెంట లోనికెళ్ళిన బాబాయ్ సోఫాలో కూర్చొన్నాడు.

"అక్కాయ్!మా గదేదీ?"సూట్ కేసును తలపై వుంచుకొని లోనికొచ్చిన బుజ్జిబాబు అడిగాడు.

"ఆ చివరి బెడ్ రూమేరా నాన్నకు,నీకు!సామాను అందులో వుంచుకొండి"అంటూ కిచ్నలోకి వెళ్ళిపోయింది సంధ్య.

బుజ్జిబాబు సామాను గదిలో పెట్టి పది మామిడి పళ్ళున్న చిన్న బుట్టను పది ములక్కాయలను తీసుకెళ్ళి కిచ్నలో వున్న సంధ్య చేతికిస్తూ"అక్కాయ్!ఇవి మనింటి పెరట్లో వున్న మామిడి చెట్టు పళ్ళు.ఇవి ములక్కాయలు"అంటూ యిచ్చి వచ్చి సోఫాలో తండ్రి ప్రక్కన కూర్చొన్నాడు. అంతలో రెండు గ్లాసుల్లో మంచినీళ్ళు,రెండు కప్పుల్లో కాఫీ తీసుకొని వచ్చి ఇద్దరికీ అందించి ఎదరే కూర్చొంది సంధ్య.నీళ్ళుతాగి కాఫీ సిప్ చేస్తూ వున్నారు బాబాయ్, తమ్ముడు బుజ్జిబాబు.

"మీరు రావటం నాకు చాలా సంతషంగా వుంది బాబాయ్!ఇంతకు పిన్ని కులా సాగా వుందా?"అడిగింది బాబాయి చిదంబరాన్ని.

వచ్చీరాకముందే పిన్ని యోగక్షేమాలగూర్చి కూతురు అడగటం చిదంబరానికి నచ్చలేదు. కోపం వచ్చిందాయనకు.ఆ కోపాన్ని మనసులోనే అణచి పెట్టుకొని "పిన్ని...దానికేం నిక్షేపంగా వుందమ్మా.ఏటొచ్చి నా కర్మ... నాకే అన్నీనూ. ఇదిగోమ్మా!ఇక చచ్చినా నేను దాని మొహం చూడను.ఈ మధ్య దాని వాలకం మారిపోయిందమ్మా! నన్ను భర్తనన్న మర్యాద కూడా లేకుండా ఎంతలేసి మాటలంటుందో "బాధతో అన్నాడు బాబాయ్ .

"అంటే పిన్ని మళ్ళీ మీతో తగాదా పెట్టుకొందన్న మాట. మీ ఇద్దరి మధ్య తగాదాలు మామూలేగా బాబాయ్ !"నవ్వుతూ అంది సంధ్య .

"అలా అనే ఇన్నాళ్ళు సర్దుకు పోయాను.ఇక కుదరదమ్మా"కోపంతో అన్నాడు.

"అంత విరక్తితో మాట్లాడు తున్నారు.అసలేమైంది బాబాయ్ ?"అడిగింది సంధ్య.

"అది ఓ రకంగా నన్ను ఆడుకొంటుందమ్మా.నిజం చెపుతున్నాను.అది నీకు పిన్నేమో కాని నాకైతే ఇకపై బ్రహ్మరాక్షసి,ఆఁ "అన్నాడు.

"అవునక్కా!నాన్నపట్ల అమ్మ

బహుమతి పొందిన కామెడీ సీరియల్

# నా మొగుడు నాకే సొంతం

జీరంగి.ఇద్దుం బస్తా!ఇంకా..."ఏదో చెప్పబోయాడు బుజ్జిబాబు.

"అవునమ్మా!ఇంకా....ఇంకా... ఎక్స్ట్రాలన్నీ అదేనమ్మా!లేకపోతే ...ఈ వయస్సు లో...ఈ వయస్సులో ఆ రాక్షసి నన్ను..."చిదంబరం మాటలు పూర్తి కాలేదు.
"అదేనక్కా..మనమ్మ నాన్ననీ...!"అంటూ తండ్రి వేపు చూశాడు బుజ్జిబాబు.

"ఏమందిరా బుజ్జీ చెప్పు?"తమ్ముడ్ని అడిగింది సంధ్య.

"నువ్వేమీ అనుకోవుగా తల్లీ?!"చిదంబరం అన్నాడు.

"నాన్నోయ్ మన సందెక్కేగా!అసలు విషయం చెప్పేయ్ ...ఏమీ అనుకోదులే!" అన్నాడు బుజ్జిబాబు.

"అదేనమ్మా! నువ్వూ ఆడదానివేగా!అందుకే సంశయిస్తున్నాను.చూడుతల్లీ!మీ ఆడజాతుంది చూశావూ ఒత్తి అనుమానపు జాతమ్మా!మొదట సందేహం పుట్టి..." దీర్ఘం తీసి చెపుతుండగా...

"నాన్నోయ్ తప్పు!మొదట ఆడోళ్ళు పుట్టి..."అని తండ్రి తప్పును సరిదిద్ద బోయాడు బుజ్జిబాబు.

"ఏదో ఒకటి...నువ్వూరుకోరా వెధవ"అన్నాడు చిదంబరం.

కోపం వచ్చింది బుజ్జిబాబుకి.పళ్ళు పటపట కొరుక్కొన్నాడు.తండ్రికి దగ్గరగా వెళ్ళాడు.

"నాన్నోయ్ !నువ్వు నన్ను మాటిమాటికి ఇలా వెధవని తిట్టావంటే నేనెళ్ళి పోతా. తెలిసిందా?అసలు నువ్వు నాకు పెళ్ళి చేసి పెడతానని ఇక్కడికి తీసుకొచ్చావ్. గుర్తుందా!ఆఁ.."తండ్రి చిదంబరం తనతో అంతకు ముందు అన్న మాటలను గుర్తు చేశాడు బుజ్జిబాబు.

"వుందిలేరా బాబూ!కాస్సేపు వూరకుండురా.చూడమ్మా సంధ్యా!నా వయస్సేమిటి ... నే నిప్పుడున్నపరిస్థితేమిటి?లేస్తే కూర్చోలేను.కూర్చుంటే లేవలేను. నాకూ... నాకూ "దుఃఖం పెల్లుబికి వస్తుండగా అన్నాడు.

"అక్కాయ్! నాన్నపాపం. నీతో చెప్పుకోలేక పోతున్నాడు.!అసలు సంగతేంటంటే... నాన్నకు...నాన్నకు... ఓ చిన్నిల్లుందన్న అనుమానంతో అమ్మ అట్లకాడట్టుకొని బాగా..."పూర్తికాలేదు బుజ్జిబాబు మాటలు.

"అట్లు పోసిందిలేమ్మా!వాడో నాలుగు నేనో నాలుగు తిని వస్తున్నాం. కదురా?" సర్ది చెప్పను ప్రయత్నించాడు చిదంబరం.
"కాదక్కాయ్ !నాన్న చెప్పేదంతా అబద్ధం. మరేమో..."ఏదో చెప్పబోయాడు బుజ్జిబాబు.

చిదంబరం బుజ్జిబాబు నోరు గట్టిగా మూసి సంధ్యకు దగ్గరగా వచ్చి మెల్లగా"నాకూ మన పక్కింటి పార్వతమ్మకు అక్రమ సంబంధం అంటకట్టిందమ్మా మీ పిన్ని"కుండ బద్దలు కొట్టాడు.

"ఆఁ...ఏమిటేమిటీ ఆరుగురి పిల్లల రుబ్బుడు పొత్రం, పిప్పిళ్ళ బస్తా పార్వతమ్మ తోనా? అయ్యోపాపం!తను నిజంగా నడవాలని ప్రయత్నించినా పదడుగులు కూడా నడవలేదే బాబాయ్ !ఆయాసంతో అలాగే కూర్చొంటుంది.మీరూ ఆడాళ్ళను కాస్త చతురులాడుతుంటారే తప్ప వాళ్ళపై తప్పుడు ఆలోచనలు మీకెప్పుడూ రావు."ఆ మాటలు ఆమెకు అనవసరమైన బాబాయికి సపోర్టు చేస్తున్నట్టు అంది సంధ్య.

"కదా!మరెందుకో మీ పిన్నినన్ను తప్పుడు మనిషిగానే చూస్తుందమ్మా.ఆ సంగతి పోనీలేమ్మా.ఇదిగో!ఆ పార్వతి విషయానికొస్తే నువ్వనుకొంటున్నట్టు కాదిప్పుడు. పట్టు పట్టి నడిచిందంటే పదడుగులేంటి కర్మ.వందడుగులైనా సరే ఎంతో వయ్యారంగా, నాజూగ్గా నడవ గలదు.ఆఁ..." అన్నాడు ఉత్సుకతతో పార్వతమ్మను వెనుకేసు కొస్తూ చిదంబరం

బహుమతి పొందిన కామెడీ సీరియల్

# నా మొగుడు నాకే సొంతం

తన ముఖం నిండా సంతోషాన్ని పులుముకొని.
“అక్కాయ్ !ఈ మధ్య ఆ పార్వతమ్మ బ్యూటీ పార్లారుకెళ్ళి ఏంచక్కా బాబ్డ హైయిర్ క్రాపు కూడా చేయించుకొని నాన్నముందే ముసిముసి నవ్వులతో టకీ టకీ మని తెగతిరిగేస్తుంది. కదూ నాన్నా!”అన్నాడు బుజ్జిబాబు.

“నువ్వూరుకోరా డిప్పమొహం వెధవా!”కొడుకునన్నాడు చిదంబరం.

“నాన్నోయ్ నాది డిప్పమొహమా?అయితే నీది చిప్పమొహం పో!నన్నిలా వూరికే తిట్టావంటే నేనెళ్ళిపోతా! నాకు పెళ్ళీవద్దు ...గిల్లీ వద్దు! మనూరెళ్ళి ఎంచక్కాబిళ్ళం గోడు ఆడుకొంటా. ఆఁ!”అలిగినట్టు అన్నాడు బుజ్జిబాబు.

“వూరికే అన్నానులేరా నా బుజ్జికణ్ణా”అని కొడుకుని బుజ్జగించి అటు కూతురు వేపు తిరిగి “అదమ్మా సంగతి.అందుకని ఇహ చస్తే మీ పిన్ని మొహం చూడ దలచుకోలేదు నేను”తెగేసి చెప్పాడు చిదంబరం.

“కనుకనే ఇక్కడే వుండి పోవాలని వచ్చేశామక్కా!తిండి ఖర్చుకూడా వుండదని నాతో చెప్పాడు నాన్న. కదూ నాన్నా!” అన్నాడు బుజ్జిబాబు.
“నాపిండాకూడు...వెధవ తద్దినం”అని కొడుకును మందలిస్తుంటే సంధ్య మెల్లగా నవ్వుకొంది.

“ఎప్పుడమ్మా?నువ్వు చచ్చిపోతే కదా!?”అన్నాడు అమాయకంగా కొడుకు.

“చస్తానులేరా నా బంగారుకొండా!దానికీ టైం రావద్దూ”చిరు కోపాన్ని ప్రదర్శించాడు చిదంబరం.
“సరిసరే!మీరెవరూ చావక్కరలేదు.ఇక్కడే మాతో వుండి పొండి. కాకాపోతే అద్దెడు బియ్యంతో పాటు ఇంకాసిన్ని కలుపుతానులే!”అంది సంధ్య.“కాసిన్నిచాలవక్కాయ్ !ఇంకోఅద్దెడు కలపాలి. కదూనాన్నా!”బుజ్జిబాబుఅన్నాడు.

చిదంబరం కొడుకు మీదికి కొపంగా చెయ్యెత్తి దించాడు.అది గమనించిన సంధ్య తనలో తానే నవ్వుకొంటూ”సరే!వెళ్ళి స్నానం చెయ్యండి.అల్పాహారాన్ని తెస్తాను. భోంచేసి రెస్టు తీసుకొండి.మళ్ళీ భోజనాల వేళకు పిలుస్తాను”అంది. తండ్రీకొడుకులిద్దరూ నవ్వుకొంటూ వాళ్ళగదిలోకి వెళ్ళిపోయారు.

★★★

ఆ ఇంటికి యజమాని, పెద్దదిక్కు చక్రవర్తి తండ్రి దామోదరం.అరవై ఏళ్ళు దాటిన ఆయిన కొడుక్కీ కోడలికీ ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ఇంటికి కావలసిన పనులన్నీతనే చేసుకు వెళుతుంటాడు.వూరికే వుండటం ఎందుకా అని బజారులో ఓ ఫ్యాన్సీ కొట్టు పెట్టుకున్నాడు.దాంతో ఆయనకు కాలాక్షేపం.ముఖ్యంగా మనవడి కి సంబంధించిన పనులన్నిటిని తనే చేసుకొంటాడు. ఒక్కొక్క ప్పుడు స్కూలు బస్సు రాకపోతే తనే స్కూలుకు తీసుకువెళ్ళి దిగబెట్టి రావటం లాంటి పనులు కూడా చేసుకు వెళుతుంటాడు.

ఆ రోజు ఉదయాన్నేఫ్యాన్సీస్టోరుకెళ్ళిన దామోదరం మధ్యాహ్నానికి కూరల సంచితో ఇంట్లోకి వచ్చాడు. ఎండకు పడొచ్చిన తనకు చెమటలు పట్టాయి. కూరల సంచి టీపాయి మీద వుంచి కండువాతో ముఖం తుడుచుకున్నాడు. అటు కిచ్చన్లోకి చూశాడు.

“అమ్మా సంధ్యా!కాసిన్ని మజ్జిగ తీసుకురామ్మా” పిలిచాడు .
“తీసుకు వస్తున్నాను

మామయ్యగారూ”అని రెండు నిముషాల్లో మజ్జిగ గ్లాసుతో హాల్లో వున్న దామోదరం ముందు ప్రత్యక్షమైంది సంధ్య.మజ్జిగను చేతికందుకున్న దామోదరం వాటిని తాగి కండువాతో మూతి తుడుచుకొన్నాడు.

“ఏమిటమ్మా!వూరినుంచి ఎవరైనా వచ్చారా!బయట రెండు జోళ్ళు

బహుమతి పొందిన కామెడీ సీరియల్

# నా మొగుడు నాకే సొంతం

కొత్త చప్పులు కనబడుతున్నె" అడిగాడు.

"అవును మామయ్యగారూ!మాబాబాయ్ ,తమ్ముడు వచ్చారు"అంటూ మజ్జిగ గ్లాసును కూరల్ను తీసుకొని లోనికెళ్ళింది సంధ్య. అంతలో లోపలినుంచి చిదంబరం,బుజ్జిగాడు అల్పాహారం ముగించుకొని చేతులు తుడుచుకొంటూ హాల్లోకొచ్చిసోఫాలో కూర్చొన్నారు.

వాళ్ళను చూసిన దామోదరం "మీరెప్పుడు దిగారండి బావగారూ!ఏమిటీ...మళ్ళీ మా చెల్లెమ్మతో గొడవ పెట్టు కొని వచ్చినట్టున్నారు"నవ్వుతూ అడిగాడు దామోదరం.ఎందుకంటే అలా గతంలో ఎన్నో సార్లు జరిగింది కనుక.

"అరే భలే పట్టేశారే!అవును మామయ్యా.నాన్న అమ్మతో గొడవ పెట్టుకొని ఇక మా వూరికి వెళ్ళకూడదన్నట్టుగా నన్నువెంటబెట్టుకొని వచ్చేశాడు. నేను కూడా నాన్న వెంట వూరికే రాలేదు.చిలకమ్మతో పెళ్ళి జరిపిస్తానంటే వచ్చాను. కదూ నాన్నా" తండ్రిని చూసి అన్నాడు. "ఇంతకు చిలకమ్మ ఎవరండి బావగారూ?"అర్థం కాక ఆశ్చర్యంతో అడిగాడు దామోదరం.

"అదీ...మన సంగీతండీ బావగారూ!ఆ పిల్లనే మా వాడు ముద్దుగా చిలకమ్మని పిలుస్తుంటాడు"నవ్వుతూ అన్నాడు చిదంబరం.

"నా కూతురు సంగీతా!అదిప్పుడు యూనివర్సిటీ హాస్టల్లో వుంది. ఎంఏ. రెండో సంవత్సరం చదువుతోందండీ"అని జవాబు చెప్పి తండ్రికొడుకులను మార్చి మార్చి చూశాడు దామోదరం. "మామయ్యోయ్ !నేనుకూడా ఏడో క్లాసు మూడేళ్ళు చదివా తెలుసా?"రెక్కలెగ రేసుకొంటూ అన్నాడు బుజ్జిబాబు.

"ఏడిశావులే...నోరు మూసుకోరా పిచ్చి నాకొడకా"కోపంగా వచ్చాయా మాటలు చిదంబరం నోటి వెంట.

దామోదరం నవ్వుతూ "పోనీలేండి బావగారూ! బుజ్జీ...నీది గట్టి చదువేలే!పోతే బావగారూ! ఏడో క్లాసయినా,ఎం.ఏ అయినా ఎవరికి యెలా రాసి పెట్టుంటుందో అలాగే జరుగుతుంది. ఏమంటారు?"సర్ది చెప్పాడు దామోదరం.

"అయితే నాకు చిలకమ్మతో పెళ్ళి చేసి పెట్టరా?"బాధపడుతూ అన్నాడు బుజ్జి బాబు.

"అలాగేం కాదు.ఆ పిల్ల నీకేనని రాసుంటే ఏంచక్కా నీకే పెళ్ళి చేసి పెడతానన్నది దాని అర్థం

...ఓకే!"అన్నాడు దామోదరం. "హాయ్ !నాకు చిలకమ్మతో పెళ్ళి. అహా నా పెళ్ళంట...ఓహో నా పెళ్ళంట" అనుకొంటూ గదిలోకి వెళ్ళిపోయాడు బుజ్జిబాబు.

ఎగురుకొంటూ లోనికెళ్ళిన బుజ్జిబాబును వెంబడించాడు చిదంబరం. వాళ్ళను చూసి నవ్వును ఆపుకోలేక పోయాడు దామోదరం. భోజనాలైన తరువాత చిదంబరం,బుజ్జిబాబు చక్కగా తయారై వాళ్ళగదిలోనుంచి బయటికి వచ్చారు.కిచ్చన్లో వున్న అక్క సంధ్య వద్దకెళ్ళాడు బుజ్జిబాబు.

"అక్కాయ్! నేనూ నాన్న సినిమాకు వెళుతున్నాం"అన్నాడు బుజ్జిబాబు.

"ఇవాళే కదరా వూరినుంచి వచ్చారు.రేపు వెళ్ళకూడదూ?"సంధ్య అంది. "నిజమే! కానీ మన నాన్న భోజనమైనా మానుకొంటాడు కానీ తన అనుదిన చర్యల్లో ఒకటైన సినిమాను చూడ్డం అస్సలు మానుకోడు.అడుగో చూడు పైలా పచ్చీసులా ఎలా తయారై కూర్చున్నాడో"తండ్రిని చూపాడు బుజ్జిబాబు.మెల్లగా నవ్వింది సంధ్య .

"సరే!మీ వద్ద

బహుమతి పొందిన కామెడీ సీరియల్

# నా మొగుడు నాకే సొంతం

డబ్బులున్నాయా?"ప్రశ్నించింది.
"నాన్నవద్ద సినిమా ఖర్చులకని ప్రత్యేకంగా పాకెట్ మనీ వుంటుందక్కా!ఆఁ"
"సరే"అంటూ హాల్లో వున్న బాబాయి వద్దకొచ్చి"బాబాయ్!సినిమా అవుతూనే సరాసరి

ఇంటికొచ్చేయండి.అటూ ఇటూ దిక్కులు చూస్తూ ఎక్కడైనా వుండిపోకండి .మీరొచ్చింది మీ అల్లుడికి కూడా తెలీదు.నేను సర్ది చెప్పుకోవాలి.తెలిసిందా!"అంది సంధ్య.

"అలాగేలేమ్మా!ఆరుగంటలకల్లా ఇంట్లో వుంటాంగా!పదరా బుజ్జీ"అని బుజ్జిబాబు ను వెంటబెట్టుకొని బయటికి నడిచాడు చిదంబరం.

★★★

ఆదివారం చక్రవర్తికి శెలవు.ఆ రోజు భార్య పిల్లాడితో మెరీనా మాల్ కు వెళ్ళాలను కున్నాడు. ఉదయాన్నేస్నానపానాదులు ముగించుకొని సినిమా యాక్టర్ల స్టయిల్లో కారులో బయలు దేరాడు చక్రవర్తి భార్య పిల్లాడితో.

అంతకు ముందే సంధ్య బాబాయి చిదంబరం, తమ్ముడు బుజ్జిబాబు తయారై రెండు రోజుల క్రితమే రిలీజైన కొత్త సినిమాకు వెళ్ళిపోయారు. ఇంట్లో ఎవరూ లేకుండా వెళ్ళిపోయింది వూహించుకొని ఇక తను ఇంటికి కాపలా వుండటం తప్పదన్నట్టు టి.వి. ముందు కూర్చొన్నాడు దామోదరం.

చక్రవర్తి కారును మెరీనా మాల్లో పార్కు చేశాడు.భార్య పిల్లాడితో దాదాపు గంటసేపు మాలు మొత్తం తిరిగి చూశాడు.పిల్లాడు తరణ్ చక్రవర్తికి ఎక్కడలేని సంతోషం. ఏవో తిను బండారాలను తింటూ అక్కడున్నపిల్లలాడుకునే చిన్న పార్కులో జారుడు బల్ల, వూయలలో వూగుతూ తతిమ్మా పిల్లలతో ఎంజాయ్ చేస్తున్నాడు. చక్రవర్తి సంధ్య లు అక్కడున్న బల్లమీద కూర్చొని వాళ్ళ పెళ్ళినాటి నుంటి ఇప్పటి వరకూ జరిగిన బోలెడు పాతజ్ఞాపకాలతో కూడికొన్న కబుర్లను చెప్పుకున్నారు.

గంట ఒకటి అవుతుండగా కొడుకును పిలుచుకున్నారు సంధ్యచక్రవర్తులు. ముగ్గురు కలసి పైనే వున్న రెస్టారెంటులోకి వెళ్ళి భోంచేశారు.మాల్లో వున్న ఐనాక్సు థియేటరులో సినిమాకు వెళ్ళారు. సినిమాను చూసిన తరువాత చక్రవర్తి ఇంటికి బయలుదేరాడు భార్య పిల్లాడితో.

కారు వేగాన్ని పుంజుకొని మూడు కిలో మీటర్లు నడిచింది.కాస్త దూరంలో ఓ ఆడ మనిషి కారును ఆపమన్నట్టు చెయ్యి వూపింది.కారు దగ్గరికి వెళ్ళి ఆగింది.

"హల్లో సార్ !నేను రాధికను. మీ ప్రక్క సెక్షన్లో కంప్యూటరాపరేటర్ను"నవ్వుతూ అంది రాధిక.

"అవునూ...ఈ వేళప్పుడు నువ్వేంటి ఇక్కడ?"సందేహిస్తూ అడిగాడు చక్రవర్తి.

"ఫ్రెండ్సుతో మాలుకొచ్చాను. అందరూ వెళ్ళిపోయారు.ఒక ఫ్రెండు నన్ను టూ వీలరులో ఇక్కడ దించి వెళ్ళిపోయింది.నేను బస్సుకొసం వైట్ చేస్తున్నాను" బాధపడుతూ అంది రాధిక.

అప్పుడు చక్రవర్తి,రాధికల సంభాషణలను వింటూ ఇద్దర్ని మార్చి మార్చి చూస్తోంది సంధ్య.
"ఇంతకు మీరెక్కడికి వెళ్ళాలి"అడిగాడు చక్రవర్తి.
"వాసుకి నగరు.మా ఇంటికి దగరగా మేయిన్ రోడ్డు మీద విడిచిపెడితే చాలు.నేను వెళ్ళి పోతాను"బ్రతిమాలినట్టు అంది సంధ్యను క్రీకంట చూస్తూ.

"ఓకే !మేము అటే వెళుతున్నాం. కారెక్కండి"డోరు తెరచాడు. రాధిక సుడిధార్ను చర్దుకొని జడ ముందుకేసుకొని సంధ్యను చూసి నవ్వి కారులో డ్రయివరు ప్రక్క సీటులో కూర్చొంది.

బహుమతి పొందిన కామెడీ సీరియల్

# నా మొగుడు నాకే సొంతం



కూర్చునేటప్పుడు రాధిక దుప్పట్టా చక్రవర్తి ముఖం మీద పడింది. 'సారీ'అంటూ తీసుకొని భుజం పైకి సర్దుకొంది.కారు కదిలింది. కారు వెళు తున్నంత సేపు రాధిక చక్రవర్తినే చూస్తోంది.చక్రవర్తి కూడా అప్పుడప్పుడు మిర్రరు సర్దు కొన్నట్టు రాధకను చూస్తూ వున్నాడు.మధ్య మధ్యలో చిన్నచిన్న జోకులు ఇద్దరి నుండి రావటంతో తెగనవ్వుకొంటున్నారు.సంధ్యకు కోపం శృతిమించుతోంది.

వాళ్ళిద్దరి ఇకఇకలు పకపకలు భరించలేక పోతోందామె.వేరు గత్యంతరం లేక తప్ప దన్నట్టు వాళ్ళ విన్యాసాలను చూస్తూ వుందామె. అంతలో వాసుకి నగరు కూడలి వచ్చింది.కారాపాడు చక్రవర్తి.కారు దిగింది రాధిక.యెదమీద దుప్ప ట్టాను మరో సారి సర్దుకొంది.
"సార్ !యూ ఆర్ వెరీ లక్కీ!మీకు మంచి మేడం.చక్కటి కొడుకు.ఇంతకు మేడం గారు మాట్లాడరా?"అడిగింది.
"నేను మూగదాన్నిలేమ్మా!నువ్వెళ్ళు" అంది సంధ్య ముఖం మూడు వంకర్లు తిప్పుతూ.చక్రవర్తి,రాధికలు ఘోళ్ళున నవ్వారు.

"కాకపోతే నేనెందుకు మాట్లాడనూ! మీరు ఒకే ఆఫీసువాళ్ళు మాట్లాడుకొంటున్న ప్పుడు మధ్య నేనెందుకనీ..."దీర్ఘం తీసింది సంధ్యం.

"యూ ఆర్ కరక్టు.మొత్తంలో మీరు ఇలాంటి సందర్భాలలో చాలా జాగ్రత్తగా వుంటారన్న మాట. వస్తాను సార్. బై!" అంటూ నాట్యం చేస్తున్నట్టు నడిచి వెళ్ళి పోయింది రాధిక.

కారు గీరు వేస్తూ"ఆ అమ్మాయిది మా ప్రక్క సెక్షన్ .సరదా మనిషి. పాపం ముప్పై ఏళ్ళయినా ఇంకా పెళ్ళికాలేదు"అన్నాడు చక్రవర్తి.
"ఎలా అవుతుందీ!అసలామెకు పెళ్ళి ధ్యాస లేనట్టుంది.ఇదిగో!ఇలాంటి వాళ్ళే మీలాంటి అందగాళ్ళతో పరిచయాలు పెంచుకొని కార్లలో మాల్సు ,సినిమాలు. పబ్బులూ, క్లబ్బులని తిరుగుతూ వుంటారు. అవునండీ!అందుకోసం ప్రతిచోట మీలాంటి గ్రూపొకటి వుంటుంది ఇలాంటివాళ్ళ చుట్టూ తిరగటానికి"ఎత్తి పోడిచింది.
చక్రవర్తి మాట్లాడలేదు.మౌనంగా కారు నడుపుతున్నాడు.సంధ్య అద్దంలోనుంచి భర్త ముఖ కవలికలను గమనించింది.కారును ప్రక్కకు తీసి ఆపించింది.పిల్లాడితో బ్యాక్లో కూర్చొన్న సంధ్య దిగి ముందుకొచ్చింది.డ్రయివరు ప్రక్క సీట్లో కూర్చొని కారును పోనీమంది. కారు నడుపుతూ సంధ్యను అద్దంలో చూశాడు చక్రవర్తి. ఆమె ముఖం చిటపటలాడుతున్నట్టు గ్రహించాడప్పుడు.
"ఏమిటి సంధ్యా!అదోలా వున్నావు"కారు నడుపుతూ అడిగాడు.
"స్ట్రెయిట్ గా మేటరుకోస్తానండి. ఏమిటావిడ యెదమీది దుప్పట్టా జారిపోయింది కూడా గుర్తించకుండా అలా మిమ్మల్నే చూస్తూ వుంది.అంత వరకు నయం. నేనున్నానని హద్దుల్లో వుండిపోయిందేమో!లేకుంటే మిమ్మల్ని కారులోనే వాటేసుకొని ముద్దులతో ముంచెత్తేది.అఁట. ఆ అమ్మాయి వాలకం అలా అనిపించింది నాకు"అన్నది సంధ్య.
"అంతా నీ భ్రమ.నేనస్సలు సీరియస్సుగా తీసుకోలేదు సంధ్య"నవ్వుతూ అన్నాడు చక్రవర్తి.
"ఏమోనండి.ఈ సీటు ఖాళీ వుండబట్టేగా తను ఇక్కడ కూర్చొని అందాలను ఆరబోసి మిమ్మల్ని అట్రాక్టు చేయాలనుకొంది. ఏదేమైనా సరే ఇకపై ఈ సీటులో నేను తప్ప మరెవరూ కూర్చో కూడదు.పదండి"అంది సంధ్య అమె మాటల్లో కాస్త ఈర్ష్య కనబడింది.చక్రవర్తి చిన్నగా నవ్వి ఏదో చెప్పబోయాడు.
"ఆ అమ్మాయిని సమర్థించటానికి నాకింకేమీ చెప్పనక్కరలేదు పదండి"అంటూ వాళ్ళ మధ్య వాదనలకు తెర దించుతూ సంధ్య. మరో అయిదు నిముషాల్లో ఇంటి ముందాగింది కారు.

(ఇంకా ఉంది)

బహుమతి
పొందిన
ఫ్యామిలీ
సీరియల్

# బాంధవ్యం





పి.వి.సుధా రమణ

మర్నాడు ఉదయం తొమ్మిది అయ్యింది, వర్ధనమ్మ, విశాల చెప్పినట్టుగా ఇల్లంతా అలంకరించారు నౌకర్లంతా. ఆదివారం కావడం వలన రఘు, పిల్లలు కూడా ఇంట్లోనే ఉన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని వాళ్ళ రాకకై అందరూ ఎదురు చూస్తున్నారు. టైము పది అయ్యింది. చెప్పిన టైముకే కామాక్షి, హరి వచ్చేరు. విశాల ఎదురెళ్లి వాళ్ళని లోపలికి ఆహ్వానించింది. వస్తూనే " మమ్మల్ని క్షమించండి " అంటూ వర్ధనమ్మ కాళ్ళ మీద పడ్డారు కామాక్షి, హరి.వాళ్ళని పట్టుకొని పైకి లేపి, " కామాక్షి... బాగున్నావా? " అన్నారు వర్ధనమ్మగారు.

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# బాంధవ్యం

**జరిగిన కథ**

వర్ధనమ్మ ,కోటేశ్వర రావు గార్ల కొడుకు రఘు భార్య విశాల.కొడుకు పెళ్లి కామాక్షి దగ్గరుండి చేయిస్తుంది .కామాక్షిని తలుచుకుంటూ గతం లోకి వెళుతుంది వర్ధనమ్మ. కొత్త ఇంట్లోకి వర్ధని ,కోటేశ్వర రావులు వెళ్ళటం తో పత ఇంటిని కామక్షి కి అద్దెకు ఇస్తారు.

**ఇక చదవండి**

కుశల ప్రశ్నలయ్యేక టిఫిన్ తిని, కాఫీ తాగేరు అందరూ. కామాక్షి, రవి పెళ్లి అంటూ శుభలేఖ ఇచ్చింది విశాలకి.

"రవి పెళ్లా?, మరి రాజా పెళ్లి అయ్యిందా, రాజా, రవి ఎలా ఉన్నారు? " అంది వర్ధని.

"వాళ్ళు రాలేదా" అన్నాడు రఘు.

"రవి వచ్చేడు. లోపలికి రావటానికి మొహం చెల్లక బయట కారులో ఉన్నాడు. వాడు మీరు లేకుండా పెళ్లి చేసుకోనంటే, తప్పక, ఏదైతే అదే అయ్యిందిలే, అని ఆ దేవుడి మీద భారం వేసి వచ్చేము" అన్నాడు హరి.

"అసలు ఏం జరిగింది, మీరు అలా ఉత్తరం ఇచ్చి వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చింది, ఇప్పటికైనా చెప్పండి " అన్నాడు రఘు.

" అసలు ఆరోజు ఏం జరిగిందంటే " అంటూ గతం లోకి వెళ్లిపోయారు హరి దంపతులు.

★★★★

అందరూ మున్నీ, బోర్లా పడటానికి చేస్తున్న ప్రయత్నాన్ని సంబరంగా చూస్తున్నారు.

అప్పుడు ఆఫీస్ నుండి మేనేజర్ భాస్కరం వచ్చేడని రంగన్న వచ్చి చెప్పగానే, రావుగారు కిందికి వచ్చేరు.

"ఏమండీ, భాస్కరం గారు ఏమైనా తెలిసిందా " అన్నారు రావుగారు.

"ఆ, రాజా ఆ కోటి రూపాయలున్న బాక్స్ తీసుకొని వెళ్ళిపోయాడు సార్, "

"నో నో, రాజా అలాంటివాడు కాదండీ, నాకు వాడిని చిన్నప్పటి నుండి తెలుసును. మీరు సరిగ్గా కనుకున్నారా అసలు".

" అది ఖచ్చితంగా రాజా పనేనండి. సందేహం లేదు. ఇద్దరు ప్రత్యక్ష సాక్షులు కూడా ఉన్నారండి, అందుకని పోలీస్ కంప్లైంట్ ఇద్దాం "

"అయ్యో, వద్దులెండి తొందర పడకండి, ఇక్కడితో ఈ విషయం వదిలెయ్యండి, నేను రాజా తండ్రితో మాట్లాడతాను, మీరిక వెళ్ళండి " అంటూ రావుగారు మేడమీదకి వెళ్లిపోయారు.

ఇదంతా పక్క వాటాలో నుండి విన్న కామాక్షి కుప్పకూలిపోయింది. అప్పుడే టీపాయ్ మీద ఉన్న రాజా రాసిన ఉత్తరం రవి కంట పడింది.

అందులో ' నేను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకొని మీకు దూరంగా వెళ్ళిపోతున్నాను. నాకోసం వెతకొద్దు... ఇట్లు మీ రాజా ' అని ఉంది.

ఆ ఉత్తరం చూసి ఆ కోటి రూపాయలు పట్టుకొని పారిపోయాడని అర్థం చేసుకొని, "అయ్యో ఎంత పని చేసాడు మన రాజా, ఇక మన ముఖం వాళ్ళకి ఎలా చూపిస్తాం" అని భోరున ఏడుస్తున్న తల్లితండ్రులను

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# బాంధవ్యం

ఓదారుస్తూ రవి
"అమ్మా... పదండి, ఈ అర్ధరాత్రి ఎవ్వరికీ చెప్పకుండా ఇంటినుండి వెళ్ళిపోదాం, ఉదయం అయితే అన్నయ్య చేసిన పనికి మనం సిగ్గుతో చావాలి, వాళ్ళకి ముఖం చూపించలేక " అన్నాడు రవి.

"అలాగే అని అందరం బట్టలు సర్దుకొని ఒక చిన్న కాగితం మీద గబ గబా 'మమ్మల్ని క్షమించండి ' అని రాసి నిద్రపోతున్న రంగన్నని లేపి ఉత్తరం ఇచ్చేసి వెళ్లిపోయాము." అన్నాడు హరి.
ఇదంతా ఎప్పుడు, ఎలా జరిగింది,

ఈ విషయాలేమి మాకు తెలీదు, మీ అన్నయ్యగారు మాకెప్పుడూ చెప్పలేదే" అన్నారు వర్ధనమ్మగారు.
ఈలోగా రఘు బయటకు వెళ్లి కారులో ఉన్న రవిని తీసుకొచ్చాడు.

రవి వస్తూనే, " అత్తయ్యా... మమ్మల్ని క్షమించండి, మా అన్నయ్య అలా చేసి ఉండకూడదు" అంటూ వర్ధనమ్మ కాళ్ళమీద పడిపోయాడు.

రఘు, రవిని లేవనెత్తి, సోఫాలో కూర్చోబెట్టి,
"అసలు రాజా ఏ తప్పు చెయ్యలేదు" అన్నాడు.

అందరూ ప్రశ్నార్ధకంగా చూసారు రఘు వైపు.

"అవును నేను నిజమే చెబుతున్నాను " అన్నాడు రఘు.

"మరి మేము ఆరోజు విన్నదీ" అంటూ ప్రశ్నిస్తున్న రవిని చూస్తూ, రఘు
"అవును మీరు ఆరోజు విన్నది నిజమే, కానీ ఆ పని చేసింది మన రాజా కాదు, అసలు ఆరోజు ఏం జరిగిందంటే..."

ఆరోజు ఆఫీసులో రావుగారు అటెండర్ ని పిలిచి సుబ్బారావుగార్ని పిలవమన్నారు.
లోపలికి వచ్చిన సుబ్బారావుని చూసి
"సుబ్బారావుగారు, వచ్చేరా! ఇదిగోండి ఈ బాక్సులో కోటి రూపాయల కాష్ ఉంది, మీరు బ్యాంకులో ఈ అకౌంటులో జమ చెయ్యండి. త్వరగా బయలుదేరండి, నేనూ ఫోన్ చేసి చెప్పాను బ్యాంకు మేనేజర్ కీ మీరు కాష్ పట్టుకొని వస్తారని "అలాగే అంటూ ఉండగా, బ్యాంకు మేనేజర్ ఫోన్ చేసాడు, కాష్ మధ్యాహ్నం పంపమని చెప్పాడు..

" సరే" అంటూ, కాష్ పట్టుకొని బయలుదేరబోతున్న సుబ్బారావుగారిని ఆగమన్నారు .
"మీరు కాష్ పట్టుకొని మధ్యాహ్నం వెళ్ళండి బ్యాంకుకి " అన్నారు రావుగారు.

సరే అని తల ఆడిస్తూ తన గదికి వచ్చి సుబ్బారావుగారు కాష్ ఉన్న బాక్సుని లాకర్లో పెట్టి లాక్ చేసేసి, ఇంటికి వెళ్లిపోయారు భోజనానికి.

సుబ్బారావుగారు కుటుంబంతో సహా ఆఫీసు వెనుక ఉన్న గెస్టు హౌసులోనే ఉంటున్నారు మొదటినుండీను. అక్కడకు వచ్చేక అతనికి కొడుకు రాజారామ్, కూతురు మహాలక్ష్మి పుట్టేరు.
ఆరోజు సుబ్బారావుగారి కోసం ఆఫీసుకు వచ్చిన రాజారామ్ ఇదంతా గమనించాడు, కానీ ఆ విషయం సుబ్బారావుగారికి తెలీదు.
సుబ్బారావుగారి వెనుకాలే ఇంటికి వెళ్లిన రాజారామ్ కళ్ళముందు ఆ కోటి రూపాయలున్న బాక్సు దా.. దా.. అని పిలుస్తున్నట్టుగా అనిపిస్తోంది. తన గదిలోకి వెళ్లి పడుకున్నాడు, కళ్ళు మూసినా, తెరచినా ఆ డబ్బే కనిపిస్తోంది.

ఎంత కష్టపడితే, అంత డబ్బు సంపాదించగలం అని ఆలోచిస్తున్నాడు. అతడికి ఆ డబ్బు అవసరం ఉంది. దానికి కారణం, తను ఎంతగానో ప్రేమించిన శారద, " నువ్వు కోటి రూపాయలు సంపాదించి కనబడు, అప్పుడు నిన్ను పెళ్లి చేసుకుంటాను" అంది.
ఆ క్షణంలో రాజాకి డబ్బు, శారద తప్ప ఇంకేం గుర్తుకు రాలేదు. అంతే వెంటనే గదిలోంచి బయటకు వచ్చి చూసాడు. తండ్రి భోజనానికి

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# బాంధవ్యం



కూర్చుంటున్నాడని చూసాడు, అంతే వెంటనే పరుగులాంటి నడకతో తండ్రి గదిలోకి వెళ్లి జేబులో ఉన్న లాకర్ తాళాలు తీసుకొని ఆఫీసుకి వెళ్ళేడు. అది లంచ్ టైం కావడం వలన అక్కడ ఎవ్వరూ లేరు. అందరూ లంచ్ కి వెళ్లిపోయారు. తనని ఎవరు గమనించటం లేదని నిర్ధారణ చేసుకొని గబ గబా తన తండ్రి గదికి వెళ్లి లాకర్ తెరిచి డబ్బున్న బాక్సు తీసుకొని వెళ్ళిపోయాడు. ఇంటికి వెళ్లి తండ్రి చూడకుండా ఆ బాక్సుని దాచేసి, ఏమి ఎరగనట్టుగా, అప్పుడే తన గదిలోనుండి వస్తున్నట్టుగా, భోజనానికి వచ్చేడు.

"ఏం నాన్నగారు ఎంత సేపైంది వచ్చి, నే చూడనే లేదు, గదిలో పడుకున్నాను, నిద్ర పట్టేసింది, లేచేసరికి మీ మాటలు వినిపించాయి, భోజనానికి వచ్చేసాను " అంటూ కూర్చున్నాడు.

"ఆ, త్వరగా వెళ్ళిపోవాలి, పనుంది అందుకే నిన్ను పిలవలేదు" అంటూ సుబ్బారావుగారు భోజనం చేసి ఆఫీసుకు వెళ్లిపోయారు.

ఆ వెళ్లడం తిన్నగా రావుగారి గదికి వెళ్లి, " నేను బ్యాంకుకి వెళ్లి వస్తాను" అన్నాడు.

సరే అన్నారు రావుగారు.

సుబ్బారావుగారు తన జేబులో ఉన్న లాకర్ తాళాలు తీసుకొని, లాకర్ తెరిచారు. ఎదురుగా పెట్టిన డబ్బు పెట్టె కనబడలేదు, లాకర్ అంతా వెతికారు, ఊహూ, బాక్సు లేదు. పరుగు పరుగున రావుగారి దగ్గరికి వెళ్లి విషయం చెప్పేరు. అది విని షాక్ అయ్యేరు రావుగారు. ఇన్ని సంవత్సరాల్లో ఎప్పుడూ ఇలా జరగలేదు.

మరిప్పుడేంటి, ఏమయ్యింది అంటూ రావుగారు లాకర్ దగ్గరికి వెళ్ళేరు. లాకర్లో కోటి రూపాయల బాక్సు తప్ప మిగిలినవన్నీ యథాతథంగా ఉన్నాయి.

అందరూ ఆశ్చర్యపోయారు. మేనేజర్ భాస్కరాన్ని పిలిచారు రావుగారు, ఇదంతా ఎలా జరిగిందో విచారించమని చెప్పేరు. ఆ సాయంత్రం వరకు అందరూ అదే పని మీద ఉన్నారు. డబ్బు దొరకలేదు, అసలు ఎలా పోయిందో కూడా తెలియలేదు. సుబ్బారావుగారు ఇంటికి వచ్చి ఇల్లంతా వెతుకుతుంటే, భార్య రాజ్యం "ఏమయ్యింది" అని అడిగింది. సుబ్బారావుగారు విషయం అంత చెప్పి, వాళ్ళబ్బాయి రాజా గురించి అడిగారు.

" రాజా మధ్యాహ్నం భోజనం అయ్యేకా మీ వెనుకే హడావిడిగా వెళ్ళిపోయాడు, ఎక్కడికి అంత హడావిడిగా అని నేను అడుగుతున్నా పట్టించుకోకుండా వెళ్ళిపోయాడు" అంది రాజ్యం.

ఆయనే వెనుకే వచ్చిన మేనేజర్ భాస్కరం , ఇదంతా విని, రావుగారికి చెప్పి, పోలీస్ కంప్లైంట్ ఇద్దామన్నాడు. వొద్దన్నారు రావుగారు. ఆలోచిస్తూ, రావుగారు ఇంటికి వెళ్లిపోయారు, ఏమైనా తెలిస్తే ఇంటికి వచ్చి చెప్పమని మేనేజర్ కి చెప్పేసి.

మేనేజర్ భాస్కరం ఇంటికి వచ్చి, "ఆ రాజా కోటి రూపాయల బాక్సు తీసుకొని వెళ్ళిపోయాడు సార్," "నో నో, రాజా అలాంటివాడు కాదండి, నాకు వాడిని చిన్నప్పటి నుండి తెలుసును. మీరు సరిగ్గా కనుక్కున్నరా అసలు ". అన్నారు రావుగారు

"అది ఖచ్చితంగా రాజా పనేనండి, సందేహం లేదు. ఇద్దరు ప్రత్యక్ష సాక్షులు కూడా ఉన్నారండీ, అందుకని పోలీస్ కంప్లైంట్ ఇద్దాం " అన్నాడు భాస్కరం.

" అయ్యో, వొద్దులెండి, తొందర పడకండి, ఇక్కడితో ఈ విషయం వదిలెయ్యండి..నేను రాజా తండ్రితో మాట్లాడతాను, మీరిక వెళ్ళండి"

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# బాంధవ్యం

అన్నారు రావుగారు

రావుగారు తన స్నేహితుడు అయిన పోలీస్ కమీషనర్ కి విషయమంతా చెప్పి రహస్యంగా ఎంక్వయిరీ చేయించమన్నారు. అతడు "సరే "అన్నాడు

ఇద్దరు మెరికెల్లాంటి కుర్రాళ్ళని రావుగారి ఆఫీసుకి పంపించారు కమీషనరు గారు.
వాళ్ళు సుబ్బారావు గారిని, మేనేజర్ భాస్కరం గారిని కలసి విషయం తెలుసుకొని,
"మీకు రాజా మీద ఎలా అనుమానం వచ్చింది" అంన్నారు.
"రాజా మధ్యాహ్నం ఆఫీసులోకి వెళ్లడం తోటమాలి వీరయ్య, అతని భార్య ఆదెమ్మ చూసారుట. ఆ టైములో సుబ్బారావుగారు ఇంట్లో ఉంటే మరి రాజాకి ఇక్కడేం పని అనుకున్నాం." అన్నారు

రాజాని వెతికే పనిలో పడ్డారు అందరూ రహస్యంగానే.
అన్నిచోట్లా వెతగ్గా వెతగ్గా, ఊరి చివర ఉన్న ఓ పాడుబడిన ఇంట్లో డబ్బుతో సహా దొరికిపోయాడు రాజా. రాజాని తీసుకొచ్చి ఆఫీసులో రావుగారి ఎదురుగా నిలబెట్టారు. ఆ గదిలో రావుగారితో పాటు సుబ్బారావుగారు, మేనేజర్ భాస్కరం ఉన్నారు. రాజాని చూసి సుబ్బారావుగారు.

"ఛీ ఛీ నా కడుపున చెడబుట్టేవు కదరా" అని చీదరించుకున్నారు.
"పోలీసులను పిలుద్దాం" అన్నాడు భాస్కరం.

"పోలీసులు వస్తే ఇన్నేళ్లగా కాపాడుకుంటున్న పరువు పోతుంది" ఒటూకుప్పకూలిపోయారు సుబ్బారావుగారు.

ఆయన అవస్థ చూసి, రావుగారు "ఆ డబ్బు తీసుకొని వాడిని విడిచి పెట్టేయ్యండి అన్నారు".

"అసలు ఎందుకు తీసావు డబ్బు, మన ఇంటా వంటా లేని పని చేసావు దౌర్భాగ్యుడా" అన్నారు సుబ్బారావుగారు. జరిగిందంతా రావుగారికి చెప్పేడు రాజా.

"ఆ రాజా పుట్టకముందు నుండి మన దగ్గర పని చేస్తున్న సుబ్బారావుగారి మొహం చూసి, మొదటి తప్పు కదా అని, ఇంకెప్పుడూ ఇలాంటి పనులు చెయ్యకు" అని హెచ్చరించి వదిలేసాము.

"ఆరోజు నుండి వాడు బుద్ధిగానే ఉన్నాడు. అయితే ఆ రాజా పేరు విని మీరు మన రాజా అనుకొని విషయం తెలుసుకోకుండా తొందరపడ్డారు. ఉదయం వరకు ఉంటే మీకు అన్ని విషయాలు తెలిసేవి " అని చెప్పటం ముగించాడు రఘు.

"మరి అన్నయ్య రాసిన ఆ ఉత్తరం" అన్నాడు రవి.

" ఓహ్ అదా! రాజా ఆర్మీకి సెలెక్ట్ అయ్యేడు, ఆ విషయం చెప్తే మీరెవ్వరూ ఒప్పుకోరు అని అలా ఉత్తరం రాసి పెట్టి వెళ్ళిపోయాడు. నాకు ఈ విషయం అప్పుడు తెలీదు, నాన్నగారు ఒకరోజు మీ విషయాలు యేవో మాట్లాడుతూ..'మన రాజా ఆర్మీలో చేరాడు కదా..ఎలా ఉన్నాడో అంటూ'

" ఆరోజు రాజా నా దగ్గరికి వచ్చి తను ఆర్మీకి సెలెక్ట్ అయ్యానని, కానీ ఈ విషయం ఇంట్లో చెపితే ఎవ్వరూ ఒప్పుకోరంటూ, నేనెలాగైనా ఆర్మీలో చేరాలి మామయ్యా.." అన్నాడు.

"సరే అయితే నువ్వు పెళ్లి చేసుకొని దూరంగా వెళ్ళిపోతున్నాను అని ఉత్తరం రాసి పెట్టి వెళ్ళిపో, తర్వాత అందరికీ నేను నచ్చచెబుతాను అన్నాను, కానీ వాళ్ళకి ఈ విషయం చెప్పనేలేదు అన్నారు నాన్నగారు " అన్నాడు రఘు.

"అయితే అన్నయ్య ఏ తప్పు చెయ్యలేదన్నమాట",
"అవును, రఘు నువ్వన్నట్లు మేము ఉదయం వరకు ఉండి

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# బాంధవ్యం

మామయ్యతో మాట్లాడి ఉంటే అన్నీ విషయాలు తెలిసేవి, నిజంగానే తొందరపడ్డాము, మరి అన్నయ్య ఏడీ, ఇప్పుడెక్కడున్నాడు, కులాసాగా ఉన్నాడా, అప్పటి నుండి వాడి విషయాలేమి తెలియలేదు, నీకేమైనా తెలుసా రఘు… “ అన్నాడు రవి.

“లేదు నాక్కూడా తెలీదు “ అన్నాడు రఘు.

“పోనీలెండి, జరిగిపోయిందేదో జరిగిపోయింది, ఇప్పటికైనా రవి పెళ్లి పుణ్యమా అని శుభలేఖ ఇవ్వడానికి వచ్చేరు కాబట్టి విషయాలన్నీ తెలిసాయి. ఇక లేవండి అందరం కలసి భోజనం చేద్దాం, కలసి తిని ఎన్నాళ్ళు అయ్యిందో కదా “ అన్నారు వర్ధనమ్మగారు.

ఇంతలో రంగన్న టెలిగ్రామ్ వచ్చింది అంటూ తెచ్చేడు. అందరూ ఏమై ఉంటుందా అని ఆతృతగా చూస్తుంటే, రఘు టెలిగ్రామ్ చదివి, ఆనందంగా మొహం పెట్టి
“నేడు నిజంగా సుదినం, మనందరికీ పండగ రోజే ఇవాళ” అంటూ ఉంటే,
“ అసలు విషయం చెప్పండి, సస్పెన్సులో పెట్టక “ అంది విశాల.

“ అయితే చెప్పేస్తున్నా, వినండి, మన రాజా వస్తున్నాడు ఇవాళే” అన్నాడు రఘు. అది విని అందరి మనసులు తేలిక పడ్డాయి.

భోజనాలు సిద్ధం చెయ్యడానికి విశాల, ఆ వెనుకే కామాక్షి, నేనూ కూడా వస్తాను పద అంటూ వెల్లబోతుంటే,
“ హాయ్! అందరూ ఎలా ఉన్నారు” అంటూ రాజా లోపలికి వచ్చేడు. అందరూ రాజాని చుట్టుముట్టేసారు ఆనందంగా.

ఇప్పటి వరకు జరిగిన విషయాలు ఏవి తెలియని రాజా,
“హమ్మయ్య! అందరూ ఒక దగ్గరే ఉంటారని అనుకున్నా, అందుకే ఇటు నుండే వచ్చేసా” అని పెద్దవాళ్లందరికి పాదాభివందనం చేసాడు. అందరూ మీకు ఎవ్వరికీ చెప్పకుండా ఆర్మీలో జాయిన్ అయినందుకు నన్ను క్షమించండి, మీకు ఒప్పుకోరనే అలా చేసాను.. కామక్షి, రాజా తల మీద ఒక మొట్టికాయ వేసి,
“చాల్లే సంబడం గొప్ప పని చేసావ్.. ఇక పద భోజనానికి” అంది భోజనానికి లేచారు.

రాజా ఆర్మీ విషయాలు, రవి పెళ్లి విషయాలు మాట్లాడుకుంటూ భోజనం కానిచ్చారు.

“అమ్మా మీరు మరోసారి నన్ను క్షమించాలి “ అన్నాడు రాజా ఏమిటన్నట్టు చూసారు అందరూ. ఇప్పుడే వస్తాను అంటూ బయటికి వెళ్లిన రాజా, ఒక అమ్మాయిని వెంటబెట్టుకు వచ్చేడు ఈసారి. అందరూ ఎవరా అని చూస్తుంటే,
“ఈ అమ్మాయి నా భార్య, సునీత “అన్నాడు.

“సునీతా, వీళ్లంతా మనవాళ్ళు” అంటూ పేరు పేరున అందరినీ పరిచయం చేసాడు రాజా. ఇద్దరు కలసి అందరికీ పాదాభివందనం చేసారు. కలకాలం సుఖంగా ఉండమని వాళ్ళిద్దరినీ దీవించారు అందరూ.

“ ఇక మేము బయలుదేరుతాము, పెళ్లి ఈ ఊరులోనే కదా, అందరం కలసి రవి పెళ్లిచేద్దాం “ అంటున్న కామాక్షిని అయోమయంగా చూస్తున్న రాజాకి, అప్పటి వరకు జరిగిన విషయాలన్నీ చెప్పాడు రఘు.

“ బాబోయ్! నా ఉత్తరం అంత పని చేసిందా” అంటూ నవ్వుతున్న రాజాతో శృతి కలిపారందరూ.
రవి పెళ్లి ఘనంగా జరిగింది. పెళ్లివారంతా వెళ్ళిపోయాక “ ఇక పదండి అందరం మనం ఇంటికి వెళ్ళిపోదాం, ఇక మళ్ళీ అందరం కలసి అక్కడే ఉందాం “ అన్నారు వర్ధనమ్మగారు. అందరూ సరే అన్నారు.

# బాంధవ్యం

కొత్త కోడలు రాధని తీసుకుని వారి పాత ఇంటికే కొత్తగా గృహప్రవేశం చేసారు కామాక్షి కుటుంబం. అందరూ ఆనందంగా ఉండగా రాజా సునీతతో ఆర్మీకి బయలుదేరాడు సెలవు అయిపోయిందంటూ..

“అనుకోకుండా సరిగ్గా రవి పెళ్లి టైముకి రాగలిగాము, నిజంగా అదృష్టం అంటే మాదే” అన్నాడు రాజా బయలుదేరుతూ.

“మనమందరం అదృష్టవంతులమే, ఇంత మంచి మనసున్న మనుషులతో బంధం ఏర్పడింది కదా “ అంటున్న కామాక్షి మాటలకు అడ్డు వస్తూ
“మీ అందరివీ మంచి మనసులు, అందుకే ఇంత బాగా మనకి కుదిరింది” అంది వర్ధనమ్మ.
అందరి ముఖాలు ఆనందంతో వెలిగిపోతుంటే, అందర్నీ చూస్తూ
“ గట్టి బాంధవ్యమే అయితే “ అంది కొత్తకోడలు రాధ.

అందరూ నవ్వుతూ రాజాకి వీడ్కోలు చెప్పి ఆనందంగా ఇంట్లోకి నడిచారు. గుమ్మానికి ఎదురుగా ఉన్న నిలువెత్తు పటంలోంచి అందరినీ ఆశీర్వదించారు రావుగారు.

సమాప్తం.



చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్ సీరియల్





డా. పులిచెర్ల సాంబశివరావు

అరణ్య మధ్యంలో అరుణరేఖలు

మొలేల గ్రామం!

మొఘల్ సైనిక శిబిరాల మధ్య ఇప్పుడా గ్రామం ఎక్కడుందో అంతుబట్టటం లేదు. మాన్ సింగ్ తన సైన్యానికి కావలసిన ఆహారాన్ని, ఇతర వస్తువులను ఆ గ్రామానికి చేర్చాడు. పనులన్నీ పూర్తయ్యాయి!

జూన్ 21, 1576.

తెల్లవారుజాముననే మాన్సింగ్ 4000 మంది సైనికులతో ఘాటీ వైపు నడిచాడు. సయ్యద్ హాషిమ్ బార్హా నాయకత్వంలో ఎనభైమంది మెరికల్లాంటి యువ సైనికులు ‘జావుజ-ఇ-హరావల్’గా ఏర్పడ్డారు! రాజపుత్రులను మొదట ఎదిరించే దళం ఇదే!

**చరిత్రాత్మక సీరియల్**

# రాణాప్రతాప్



**జరిగిన కథ** అక్బర్ చక్రవర్తి! అశేష సైన్యసమూహాలతో, విశేషాయుధ సంపత్తితో చిత్తోడ్ను కైవసం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు!
ఈ ఆలోచనలతో సతమతమవుతూ, మనశ్శాంతి కోసం ఉదయసింహుడు రాజధానిని విడిచి అరణ్యమార్గాన అనుచరవర్గంతో ఏకలింగనాథస్వామి సన్నిధికి చేరాడు.అక్కడ 'ఓం నమశ్శివాయ!' అంటూ వినపడింది. ఆ శబ్దం వచ్చిన దిశగా వెతుక్కుంటూ వెళితే ఓ సాధువు కనిపించాడు . 'ఉదయా చిత్తోడ్ వదిలి నేను చుపించాచోట కోట నిర్మంచమని చెపుతాడు . దానికి ఉదయసింహుడి మంత్రులు అది పిచ్చి ఆలోచన అంటారు .కాని ఉదయ సింహుడి కొడుకు మాత్రం తండ్రి ఆజ్ఞ పాటించలంటాడు. అక్బర్ అనుమతితో బైరాంఖాన్ తన కరకు కరవాలంతో హేమూ శిరమును ఒక దెబ్బతో తెగనరికాడు .చిత్తోడ్ అక్బర్ వశంఅయ్యింది . అగ్ర కోటకి ఇరు వైపులా జయమల్, పత్తా విగ్రహాలను నిలిపాడు అక్బర్ .చిత్తోడ్ మొత్తం శ్మశానంలా మారిపోయింది.దానితో దిగులుతో మంచం ఎక్కాడు ఉదయ సింహుడు .చిన్నరాణి తనకొడుకు జగమ్మల్లుడికి పట్టాభిషేకం చెయ్యమంటుంది .మాట ఇచ్చి మరణిస్తాడు ఉదయ సింహుడు. కాని అక్కడి సర్దారులు అందుకు ఒప్పుకోరు . రాణాప్రతపుడికే పట్టం కడతారు .దానితో జగమల్లుడు పగ బడతాడు .రాజ మాన్సింగ్ షోలాపూర్ జయిస్తాడు .మాన్సింగ్ ను రణ ప్రత్జాప్ అవమానిస్తాడు . తగిన గుణ పాఠం చెప్పాలని అక్బర్ అనుకుంటాడు .మాన్ సింగ్ ను సర్వ సైన్యా ధ్యక్షుడిగా నియమించి రణ ప్రతాప్ మీదకు యుద్ధానికి పంపుతాడు అక్బర్

ఇక చదవండి

రాజా జగన్నాథ్ ఆసఫ్ ఖాన్ను వెంటవేసుకుని తన సైన్యాన్ని నడిపాడు. ఆయనకు సయ్యద్ అహ్మదాఖాన్ కుడివైపున, ఘాజీఖాన్ బాదాఖ, లోన్కరన్ కచ్చవాహ ఎడమవైపున తమ తమ సైనికులతో నడిచారు.

మధోసింగ్, మిత్తారాఖాన్ తమ తమ సైన్యాలతో వెనుకభాగాన నిలిచారు. కున్వర్ మాన్సింహుడు వీరందరి నడుమ నడగొండవంటి మదగజం అధిష్ఠించి ఆజ్ఞలు జారీచేస్తున్నాడు.

అక్బర్ చరిత్ర లిఖిస్తున్న బదౌని మహాశయుడు తన అంగరక్షకులతో సమరాంగణాన్ని శ్రద్ధగా గమనిస్తున్నాడు. నేల ఈనినట్లుగా మొత్తం రెండులక్షల మంది సైన్యం ఘాటీ బయట విచ్చుకత్తులతో నిలబడ్డారు. రాజామాన్ సింగ్ తన సైన్యాన్ని పరికించాడు.

ఒకవైపు తోడర్వాల్. శత్రువులపాలిటి యముడు! అతని ప్రక్కన రాన్సింగ్. రణమర్మజ్ఞుడు! ఇంకోవైపు అబ్దుల్లా. అబ్దుల్ రహమాన్, అసఫ్ ఖాన్! ఒక్కొక్కడొక్కొక్క బెబ్బులి! వాళ్ల ప్రక్కన ఖడ్గవిద్యానిధానుడు ఖాసింఖానుడు!

అతిభయంకర ఆరావళీ పర్వతారణ్యాల మధ్య దావానలంలా విరుచుకుపడింది తురుష్క సైన్యం! మాన్ సింగ్ తృప్తిగా తలపంకించాడు. చేతిలో వున్న ధ్వజాన్ని పైకిలేపి

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్



వూపాడు.

సేనానాయకులు తమ తమ సైన్యాలకు హుకుంలు జారీచేశారు. జలనిధి తరంగాల్లాగా తురుష్క సైన్యాలు తరలాయి.

మహారణ్యంలో సముద్రఘోష! వన్యప్రాణులు భయంతో చెల్లాచెదరయ్యాయి.

హల్దీఘాటీ అల్లంతదూరాన వున్నదనగా మాన్సింగ్ తన సైన్యాన్ని నిలిపాడు. రాజా తోడరమల్లు తన చెంతకు రావించాడు.

"తోడర్మల్జీ! ఈ దేశంలో ప్రత్యంగుళం మీకు కొట్టినపిండి అంటారు! ఈ హల్దీఘాటీ చూస్తుంటే నావంటి యుద్ధవిశారదునికే జంకుపుట్టుకొస్తున్నది! ఇక్కడి రాళ్ళ రంగు ఏమిటి ఇలా రక్తవర్ణంలో వుంది! ఇందులోకి ప్రవేశించడానికి దారి యేది? అంతా అగమ్యగోచరంగా వుంది! ఇప్పుడెలా?"

తోడర్మల్ హల్దీఘాటీని ఒక్కనిముషం పరిశీలనగా చూశాడు. తూర్పు దిక్కు తిలకించాడు. ఇంకా సూర్యోదయం కాలేదు. అరుణారుణరేఖలు భూమిపై విస్తరిస్తు న్నాయి.

తోడర్మల్ గుర్రంమీద నుండి దిగి, వంగి ఒక రాయిని తీసుకొని పరిశీలించాడు.

"రాజామాన్ సింగ్! ఇది ఎర్రరంగు రాయి కాదు! నిజానికి ఇది పసుపురంగులో ఉంది! బాలభానుని లేతకిరణాల వెలుగు ప్రసరించి, ఈ పసుపు రంగు పారాణిరంగుగా భ్రాంతిగొలుపుతూ వుంది!

పసుపురంగు ప్రాంతం గాబట్టే దీనికి 'హల్దీఘాటీ' అనే పేరు వచ్చింది. ఈ ఆరావళీ పర్వతాలకు ఉత్తరంలో కుంభలిమియర్, దక్షిణంలో రుక్కుంభరనాథ్, తూర్పున సతుల్లా, పడమట మేరుపురమూ వున్నాయి. ఈ మధ్యప్రాంతం పొడవు ఎనభై మైళ్ళు వున్న ఘాటీ ప్రాంతం. పెద్దపెద్ద బండరాళ్ళూ, లోతైన లోయలూ నిండివున్న కనుమ యిది. ఈ హల్దీఘాటీ అంతా దట్టమైన చెట్లూ, పొదలూ, ముళ్ళూ, రాళ్ళూ, వాగులూ, వంకలూ నిండి వుంటాయి. చీమలు దూరని చిట్టడవి యిది. లోతట్టుకు పోతే యిదే కాకులు దూరని కారడవి. ఈ భీకరారణ్యాన్ని భేదించడం బ్రహ్మతరం గూడా కాదు!"

మాన్సింగ్ అలక్ష్యాన్ని సూచించే నవ్వు రువ్వాడు.

"దుర్గమ మార్గాల నెన్నిటినో ఛేదించి అసంఖ్యాక దుర్గాలను వశపరచుకున్న మాకు ఈ ఘాటీ ఒక లెక్కలోనిది కాదు!

మృత్యుముఖంలో ప్రవేశించి కోరలు పెరికి నిక్షేపంగా తిరిగి రాగలం. సూర్యుడుదయించక ముందే కనుమలోకి ప్రవేశించి చీకట్లు ముసరక ముందే ఈ ఘాటీ దాటి కుంభలిమియర్ పట్టుకుందాం. పదండి! ప్రతాపుడి సైన్యం ఈ చోటుకు రాకముందే ఘాటీ దాటిపోవాలి! సైనికులంతా ఒకరు వెనుక ఒకరుగా నడవండి! జట్లుజట్లుగా కనుమలో ప్రవేశించండి!"
వీరసింహాలు

నలభై అంగుళాల పొడవైన ముఖం, నెమలి గొంతును పోలిన ఎత్తయిన మెడ, సన్నని నడుము, చిన్నచిన్న గిట్టలు, సువాసన వచ్చే శరీరం, ఆకాశాన్ని పోలిన నీలివర్ణపు దేహచ్ఛాయ, శుభదాయకమైన సుడులు, రత్నాలు పొదిగిన బంగారు ఆభరణాలు దాల్చిన అశ్వరాజం.

అదే చేతక్! ప్రతాపుని గుర్రం! చేతక్ సకిలింత విని సమీపంలోని వీరాగ్రేసరుల అశ్వరాజాలన్నీ హేషా ధ్వనులతో తమ సంసిద్ధతను

చరిత్రాత్మక
సీరియల్

# రాణాప్రతాప్



ప్రకటించాయి.!

చేతక్పై ఠీవిగా కూర్చుని వున్న రాణాప్రతాప్ తన దక్షిణావర్త శంఖాన్ని పూరించాడు. అందరూ ఆ మహోన్నతమూర్తి వైపు భక్తిభావంతో చూశారు.

కొందరికాయన సర్వసర్వంసహా స్వాతంత్య్ర ధర్మమంత్రోపదేశ గురూత్తముడు! మరి కొందరకు ధర్మసంస్థాపనార్ధం ఉద్భవించిన దివ్యతేజస్కుడు.

సమరోత్సాహంతో తన చుట్టూ చేరిన వీరవరులను మహారాణా కన్నుల నిండా చూశాడు. ఆయన మేఘనాద సదృశమైన కంఠం పర్వతకందరాల్లో ప్రతిధ్వనించింది.

"... ఈ ఆరావళీపర్వత ప్రాంతం పవిత్రమైన మన మాతృభూమి మేవాడ్లో ఒక భాగం! ఇక్కడి కొండలూ, అడవులూ, చెట్టూపుట్టా మన సొంతం. ఈ గాలి, ఈ నేల మనవి! మన పూర్వ వీరశిఖామణులు ఈ నేలను రక్షించడానికై ఇక్కడ తమ రక్తం ధారపోశారు. వారి అడుగుజాడల్లో నడిచే మనం, మన బొందిలో ప్రాణం ఉన్నంత వరకు విదేశీ దురాక్రమణదారుల నెదిరించి నిలవాలి! తురుష్కులను తరిమికొట్టాలి! రామ రామ అంటూ అనంతకాలం రాజ్యమేలబోము.

కాలం అనంతమైనది. ఎందరెందరు మహారాజులు ఎన్నెన్ని దేశాలు పాలించారో, ఎన్నెన్ని యుద్ధాలు చేసి ఎంతెంత రక్తం ప్రవహింపచేశారో! ఎన్ని జాతులు ఊరు పేరు కూడా లేక నేడు సమసిపోయాయో తెలియదు. కానీ వీరవరుల యశస్సు మాత్రం శాశ్వతంగా నిలిచి వుంటుంది.

నిస్వార్ధబుద్ధితో చేసే ఈ యుద్ధంలో మనకు మరణం లేదు. వీరస్వర్గం పొందితే భూమిపై మన కీర్తి తరతరాలు జీవించి వుంటుంది!" రాణా పలుకులు విన్న రాణువ వీరరసంలో మునిగింది. రణారంభ



# రాణాప్రతాప్





సూచకమైన దుందుభి మ్రోగింది. కొండలపై నిండిన వీరవరులు "హరహర మహాదేవ!" అని నినాదాలు గావించారు. గత చరిత్రలో ఎవ్వరూ పూనని మహాధర్మవ్రతాన్ని పూనిన యోగులు ఆ వీరులు!

సకల లోకాతిశాయిబలుడైన అక్బర్ లక్షల సైన్యాన్ని ఈ కొద్దిమంది యోగుల పైకి పంపాడు! కొండలను పిండిచేసే వందలకొలది ఫిరంగులను చుట్టూ పెట్టాడు. నడగొండల వంటి ఏనుగులను మందలు మందలుగా దింపాడు.

అయినా – విక్రమమే ఆయుధంగా, సాహసమే సమర సామగ్రిగా ప్రతాపుని సైనికులు ఎదిరించి నిలిచారు. నిరుపేద కోటీశ్వరుణ్ణి ఎదిరించాడు. దురాక్రమణనూ, దేశద్రోహాన్నీ, కాపట్యాన్నీ, ధర్మమూ, దైవభక్తీ, స్వాతంత్ర్య కాంక్షా ఎదిరించాయి. దేశభక్తాగ్రగణ్యుడైన ధీరుని బ్రతుకు క్షణమైనా చాలు! అతని కీర్తి దివ్యజ్యోతియై కలకాలం ఈ యిలకు వెలుగిస్తుంది!

ప్రతాపుని సైన్యంలో భీరుడైన భటుడు లెక్కకు ఒక్కడు కూడా లేదు. యుద్ధభీతితో భారతజాతిని తరతరాలుగా దాస్యశృంఖలాబద్ధం చేయడానికి ఎవరూ సిద్ధంగా లేరు! రాజ్యము పోనీ! భోగభాగ్యాలు లేకపోనీ! సతీసుతులు చనిపోనీ! తుదకు తన ప్రాణం పోరాటంలో పోనీ! కానీ, దాస్యం చేయడానికి మాత్రం ఎవరూ సిద్ధంగా లేరు. పారతంత్ర్యంలో పరమాన్నం తినడం కంటే, దారిద్ర్యంతో స్వతంత్రంగా బ్రతకడమే మేవాడ వీరులకు ఇష్టం.

దేశ ధర్మరక్షా దీక్ష ఒక్కటే వారి లక్ష్యం!

అఖిల జగా లెత్తివచ్చినా జయింపగల ఆత్మతేజోబలాఢ్యులు రసపుత్ర వీరవరులు. వారికి అన్నిటా తగినవారు భిల్లవీరులు. వారి నాయకుడు భీమచాంద్. ప్రతాప్ ఎదుట నిలిచి భీమచాంద్ నమస్కరించాడు.

"భీమచాంద్! మేవాడ భూమిలో వీరులకు పుట్టినిల్లయిన ఈ ఆరావళీ ప్రాంతం తరతరాలుగా మీ జాతికి ఉనికిపట్టు! శిశోదియావంశానికి పెట్టనికోటలు భిల్లులు! శత్రువన్యమృగాలను కడికండలుగ చీల్చి చెండాడే బెబ్బులిపిల్లలు భిల్లులు! అదిగో! కనుమకు ఆవలివైపున అక్బర్ సైన్యం వున్నది! ఆరావళిని ఆక్రమించడానికి ఇటువైపే వస్తున్నది! నీ వనచరానుచరులను సిద్ధం చేయి!"

"మహారాణా! అక్బరే కాదు! అతడి తాతముత్తాతలు దిగి వచ్చినా ఈ కనుమలలో అంగుళం కూడా ఆక్రమించుకోలేరు! అరుగో చూడండి! ఆ బండల మాటున బాణాలతో దాగిన భిల్లవీరులు! ఈ చెట్లపైనున్న నా అనుచరులు అదను కోసం ఎదురుచూస్తున్నారు! అల్లదిగో ఆ పొదలమాటున నక్కిన భిల్లుల పిల్లలు! పిల్లలు కాదు, వారు పిడుగులు! కొండలపైకెగ్రాకగలరు! చప్పున దూకగలరు!! అటూ ఇటూ చూడండి! లోయలోకి అడుగుపెట్టిన వారిపై విసరడానికి సిద్ధపరచిన రాతిగుండ్లు అవిగో పైన పేర్చి వున్నారు!

గెలవటమో చావటమో తప్ప వేరే తెలియని భిల్లవీరులం మేము! ఆరావళీకొండల్లోకి ప్రవేశించడానికి ఇక జన్మలో ప్రయత్నం చేయకుండా అక్బర్కి పాఠం నేర్పుతాం!"

భీమచాంద్ పలుకులు విని, కొండలలో దాగిన భిల్లవీరులను గాంచి రసపుత్ర వీరులు హర్షధ్వానాలు గావించారు. చరిత్రలో సాటిలేని 'హల్దీఘాటీ' మొహబ్బతాఖాన్ నాయకత్వంలో మొఘల్ సైనికులు హల్దీఘాటీ లోకి ప్రవేశించారు.

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్



ఇరుకైన త్రోవ.
ఒకరివెనుక ఒకరు!
కొన్నిచోట్ల ఇద్దరిద్దరు జట్లు జట్లుగా లోనికి జొరబడి నడుస్తున్నారు. అంతా నిశ్శబ్దంగా వుంది. మొఘల్ సైనికులు బిక్కుబిక్కుమంటూ దిక్కులు చూస్తున్నారు. ఎటు చూచినా పెద్దపెద్ద బండరాళ్ళు, పొదరిళ్ళు!

నాలుగువేలమంది దాకా ఆ ఇరుకైన మార్గం గుండా ప్రయాణిస్తున్నారు. వారి వెనుక షుమారు రెండులక్షల సైన్యం వుంది!

హఠాత్తుగా "హరహరమహాదేవ్" అని అరుపులు వినవచ్చాయి. తురుష్క సైన్యం బిత్తరపోయింది.

బడబడమంటూ పైనుండి కొండరాళ్లు దొర్లిపడసాగాయి. వాటి ధాటికి తాళలేక ఖాన్ సైన్యం హాహాకారాలు చేశారు. రాళ్ళకింద పడి కొందరు పచ్చడిపచ్చడి అయ్యారు. మొహబ్బత్ ఖాన్ ప్రమాదాన్ని పసిగట్టి వెంటనే వెనుదిరిగి పరుగెత్తమని సైన్యానికి హుకుం జారీచేశాడు. ఆ ఇరుకైన కనుమలో పరుగెత్తడం కూడా ఒకరి తరువాత ఒకరే!

ఖాన్ కన్నులెదుటే వందలాది బలశాలురైన తురుష్క వీరులు బండరాళ్ళకు బలి అయిపోయారు.

బయట మైదానంలో వరుసలు తీర్చి వున్న మొఘల్ ఫిరంగులు మౌనంగా వున్నాయి. వాటిని ప్రయోగిస్తే చచ్చేది మొఘల్ సైనికులే! మాన్సింగ్ కింకర్తవ్యతా విమూఢు డయ్యాడు.

అప్పుడే తూర్పున ఉదయించిన సూర్యభగవానునికి ప్రతాపుడు మనఃపూర్వక ప్రణామములాచరించాడు. భిల్లులు వారి సాంప్రదాయకమైన తప్పెటలు, బూరలు మ్రోగించి విజయసూచకంగా ఆటవిక నాట్యం చేశారు.

బ్రతుకుజీవుడా అని మొహబ్బతాఖాన్ హతశేషులైన పదిమంది భటులతో తిరిగి ఘాటీ బయటకు ఉరికాడు. వెనకనుండి హకీంఖాన్ సూర్ తన అనుచరులతో అతన్ని వెంబడించాడు.
ఆఫ్ఘన్ జాతి వీరుడైన హకీం మొఘలులతో సూర్యంశానికి తరతరాలుగా వున్న పగను తీర్చుకోవడానికి అన్నట్లు పట్టుపట్టి, మొహబ్బత్ ఖాన్ను వెతికి పట్టి ఒక్క కత్తివేటుతో అతని తలను రెండు వక్కలు చేశాడు.

హల్దీఘాటీ బయటప్రాంతం చూడటానికి మైదానంగా వున్నా అది సుశిక్షితమైన అక్బర్ సైన్యానికి ప్రాణాంతకంగానే వుంది. అంతా ముళ్ళచెట్లూ, ఎగుడుదిగుడు నేలా! ఫిరంగిదళాన్ని కదిలించడం కష్టం. గుర్రాలు వేగంగా పరుగెత్తలేకపోతున్నాయి. ముళ్ళకంప తగులుకొని పదాతిదళం చీకాకుపడుతోంది. వెనక నుండి విజయో త్సాహంతో రాణా సైన్యం ఘాటీ బయటకు దూకింది. వారిని చూడగానే మొఘల్ సైనికుల పైప్రాణాలు పైనేపోయాయి. రసపుత్రుల గజదళం ముందుకు కదిలింది. దానివెంట హాకింఖాన్సూర్ ఆధిపత్యంలో ప్రధాన దళం ముందుకురికింది! మేవాడు వీరుల యుద్ధభేరీలు మొఘల్ సైనికుల చెవులు బ్రద్దలు చేశాయి.

రసపుత్రయోధులకు రణోత్సాహం కలిగిస్తూ కొందరు రాజస్థానీ వీర జానపద గీతాలు ఆలపించారు. ఘాటీ నుండి బయటకు ఎగదన్నుకు వచ్చిన ఈ వీరసంరంభం ధాటికి మొఘల్ సైన్యం నిలువలేకపోయింది. భిల్లులు సరసరమని బాణాలు వదులుతూ, తమ చిన్న కత్తులతో పరవీరుల కుత్తుకలు పరపరకోస్తూ, గొడ్డళ్ళతో దేశద్రోహుల దేహాలను తెగనరుకుతూ అంతటా తామేయై విహరించారు.

**చరిత్రాత్మక సీరియల్**

# రాణాప్రతాప్



రాణాప్రతాప్ చేతకాశ్వాన్ని రణభూమి అంతటా కలియద్రిప్పుతూ ఎక్కడ చూచినా తానే ప్రత్యక్షమై త్రిపురాసుర సంహారాన్ని తలపించాడు. తన వంశస్థుల ప్రతాపానికి పరవశిస్తూ సూర్యభగవానుడు ఆనందంతో ఆకాశానికి ఎగబ్రాకాడు. అప్పుడే ఎండ చిటపటలాడుతూంది. మొఘల్ సైన్యానికి ఇప్పుడు రెండే దారులు.

ఒకటి – అక్కడే చావటం!
రెండు — పరుగెత్తి ప్రాణాలు రక్షించుకోవడం.

ఈ రెంటిలో రెండవదే మంచిదని మాన్సింగ్ భావించి వెనక్కి దౌడు తీయమని ఆజ్ఞ ఇచ్చాడు.

ప్రతాప్ చేతిలోని సూర్యధ్వజం రెపరెపలకు వాళ్ళ కళ్ళు బైర్లుకమ్మాయి.

రాజపుత్రవీరులు అత్యుత్సాహంతో పారిపోయే దేశద్రోహుల్ని తరిమితరిమి మరీ చంపుతున్నారు. మాన్ సింగ్ వ్యూహమంతా ఛిన్నాభిన్నమైపోయింది. అతడు ఖిన్నుడైపోయాడు. అక్బర్ పక్షాన పోరాడుతున్న రాజపుత్రులు మహావీరులని బదౌనీ విని వున్నాడు. ఇప్పుడు వాళ్ళు గొర్రెలమందల వలె పరుగెత్తడం చూచి అతడు ఆశ్చర్యపోయాడు!

ఇరుపక్షాలలోనూ రాజపుత్రులున్నారు. వేషమూ, భాషా అంతా ఒకటే. ప్రతాప్ ముందుగానే ఈ సమస్య వస్తుందని వూహించి తన వారందరూ కత్తులు కుడివైపు కట్టుకునే ఏర్పాటు గావించాడు. కానీ అక్బర్ అనుచరులైన రాజపుత్రులు తమ వారెవరో పరవారెవరో తెలియక తత్తరపాటుతో ఒకళ్ళని ఒకళ్ళు నరుక్కోసాగారు.

బదౌని ఈ దృశ్యం చూచి కలవరపడి, పక్కనే వున్న ఆసఫ్ఖాన్ని అడిగాడు.

"ఈ దారుణ పరిస్థితిలో రాణాకు చెందిన రసపుత్రులెవరో తెలియకుండా వుంది! మనవాళ్ళే మనవాళ్ళను చంపుతున్నారేమో....!"

"ఫరవానై! వాడు రసపుత్రుడైతే చాలు! ఏ పక్షాన వున్నా చావడమే మంచిది. ఈవిధంగా ఇస్లామ్కి మేలే జరుగుతుంది. మనకు విగ్రహారాధకులను చంపితే ఘాజీ అనే బిరుదు మిగులుతుంది! కాబట్టి మొఘల్ సైనికులకు కూడా చెప్పండి! కనబడిన ప్రతి రసపుత్రుణ్ణి చంపమని!" అన్నాడు కసిగా ఆసఫ్!

మాన్సింగ్ దగ్గరకు అక్బర్ అనుచరుడైన రాజపుత్ర సేనాధిపతి లోన్కరన్ పరుగెత్తుకుంటూ పోయి "రాజామాన్! ఈ మొఘలాయీలు మనవాళ్ళనే చంపు తున్నారు!" అని మొరపెట్టుకున్నాడు.
"అందుకే వీలైనంత వేగంగా పరుగెత్తమని ఆజ్ఞాపించాడు!" అని మాన్సింగ్ మరింత వేగంగా తన గజాన్ని దౌడు తీయించాడు.
రాణాప్రతాప్ మొఘల్ సైన్యం మధ్యభాగానికి దూసుకుపోయి వారిని ఊచకోత కోశాడు. మొఘల్ సేనాపతి ఘాజీఖాన్పై బాకు విసరగా అది సూటిగా పోయి అతని భుజంలో దిగింది. వెంటనే ఖాన్ పలాయనమంత్రం పఠించాడు

(ఇంకా ఉంది)

సాహితి సామ్రాట్ కవితలు

# కొడిగట్టిన దీపం

## శింగిరాజుశ్రీనివాసరావు

మనసును గెలిచిన వయసు
దారి తప్పడానికి తలుపులు తెరిచింది
ఫలితంగా తులసి మొక్క
గంజాయి వనంలో తల దించుకుంది

పూలరథాన్ని పాన్పు చేసి
శరీరంలోని అందాలను
అన్నంలో వడియాలలా నంజుకున్న
మనుషుల జాడ కనరాలేదు

వాడుకున్న దేహం వాడి పోయిందని
నీడనిచ్చిన గూడు నెట్టివేసింది
చీకటిలో బ్రతికిన నిశి దీపానికి
చమురు అందక కొడిగడుతున్నది

పుట్టించిన వాడిని ప్రశ్నించలేక
పిడికెడు ముద్దకోసం గుడి వాకిలి చేరింది
తన తప్పును తెలుసుకున్న దేవుడు
పాశాన్ని వేసి ప్రాణాన్ని లాక్కున్నాడు

ఆకలి తీర్చుకున్న వాళ్ళు అసహ్యించుకున్నా
అడుక్కునే వారే అన్నదమ్ములయ్యారు
అనాథకు అనాథలే అయినవారుగా మారి
ఆమె తనువుకు అంత్యక్రియలు చేశారు

ఆలయంలో కాదు అందరిలో ఉన్నానని
మరొక్కమారు ఆ భగవంతుడు
నిరూపించుకున్నాడు....

## సదాశివ శతకం

గుప్పెడు గాలిలో నీవే కదరా కాళహస్తీశ్వరా
దోసిలి నీళ్ళలో నీవే కదరా జమ్ముకేశ్వ రా
పిడికెడు మట్టిలో నీవే కదరా రామేశ్వరా
ఆరని  మంటల్లో నీవే కదరా అరుణాచలా
ఆకాశం అంతా నీవే కదరా చిదంబరా
పంచభుతాత్మకైన నాలో ఉన్నది నీవేకదరా సదాశివా

సహస్ర వ్యాస కవి

వార్తల్లో వ్యక్తి

జ్ఞానపీఠ్అవార్డు గ్రహీత

# గుల్జార్



బహుముఖ ప్రతిభాశాలి గుల్జారు కవి, సినీ గేయ రచయిత, సంభాషణా రచయిత, కథా రచయిత, సినిమా దర్శకుడు, నిర్మాత మాత్రమే కాక ఆయన ఉర్దూ సాహితోద్యమకారుడు కూడా. జ్ఞానపీఠ్ అవార్డుకు గుజ్రాల్ నూటికి నూరు శాతం అర్హుడు. జ్ఞానపీఠ్ అవార్డు భారతదేశంలోని అత్యున్నత సాహితీ పురస్కారం. ఈ అవార్డును 1964 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. జ్ఞానపీఠ్ అవార్డును 1965 సంవత్సరం నుండి అందించడం జరుగుతుంది. దీనిని సాహు శాంతిప్రసాద్ జైన్, అతని భార్య శ్రీమతి రొమాజైన్లు ఏర్పాటు చేశారు. జ్ఞానపీఠ్ అవార్డును ప్రతి సంవత్సరం కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో రాజ్యాంగం గుర్తించిన 22 భాషలలో సాహిత్య రంగంలో సేవలు అందించిన వారికి బహుకరిస్తారు. 1981 సంవత్సరం వరకు రచనకు, 1982 నుండి సాహిత్య రంగంలో చేసిన కృషికి ఈ అవార్డు అందిస్తున్నారు. ఈ అవార్డును మొట్టమొదటిసారిగా శంకర్ కురూప్ (1965) ఒడుక్కుజుల్ (మళయాళం) రచనకు అందుకున్నారు.

ఇప్పటివరకు ముగ్గురు తెలుగువారు జ్ఞానపీఠ్ అవార్డును అందుకున్నారు.

వార్తల్లో వ్యక్తి

జ్ఞానపీఠ్అవార్డు గ్రహీత

# గుల్జార్

★ విశ్వనాథ సత్యనారాయణ – శ్రీరామాయణ కల్పవృక్షం – 1970
★ సి.నారాయణరెడ్డి – విశ్వంబర – 1988
★ రావూరి భరద్వాజ – పాకుడురాళ్లు – 2012

2023 ఏడాదికి గాను ఇద్దరు ప్రముఖులకు ఈ జ్ఞానపీఠ్ అవార్డులు వరించాయి. ఫేమస్ ఉర్దూ కవి గుల్జార్‌తోపాటు సంస్కృత పండితులు అయిన జగద్గురు రామ భద్రాచార్యలు ఈ పురస్కారాన్ని దక్కించుకున్నారు. ఈ మేరకు 58 వ జ్ఞానపీఠ్ అవార్డులకు ఈ ఇద్దరినీ ఎంపిక చేసినట్లు శనివారం జ్ఞానపీఠ్ అవార్డుల కమిటీ ప్రకటించింది.

2022 కు సంబంధించి జ్ఞానపీఠ్ అవార్డును గోవా రచయిత అయిన దామోదర్ మౌజో దక్కించుకున్నారు. భారతీయ సాహిత్యంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి ఏటా అందించే జ్ఞానపీఠ్ అవార్డులకు ఈసారి సంస్కృత సాహితీవేత్త జగద్గురు రామ భద్రాచార్య.. ఫేమస్ బాలీవుడ్ సినీ రచయిత, ఉర్దూ కవి సంపూరణ్ సింగ్ కాల్రా అలియాస్ గుల్జార్‌లను ఎంపిక చేస్తూ జ్ఞానపీఠ్ అవార్డుల కమిటీ నిర్ణయం తీసుకుంది. 1944 లో ఏర్పాటైన జ్ఞానపీఠ్ అవార్డును ఏటా అందిస్తున్నారు. ఇప్పటివరకు 57 సార్లు జ్ఞానపీఠ్ అవార్డుల ప్రకటన జరగ్గా.. ఇది 58 వది. అయితే సంస్కృత భాషకు ఈ జ్ఞానపీఠ్ అవార్డు దక్కడం ఇది రెండోసారి దక్కడం విశేషం. ఇక ఉర్దూ భాషకు ఇప్పటివరకు 4 సార్లు అవార్డు వరించగా.. ఇది ఐదోసారి. అయితే జ్ఞానపీఠ్ అవార్డు దక్కించుకున్న వారికి రూ.21 లక్షల నగదు, వాగ్దేవి విగ్రహం, ప్రశంసపత్రాన్ని అందజేస్తారు.

. ప్రస్తుతం పాకిస్తాన్లో ఉన్న జీలం జిల్లా దీనా నుండి గుల్జార్ కుటుంబం దేశ విభజన తర్వాత ముంబైకి వలస వచ్చింది. తన కుటుంబంలో అందరూ ఉన్నత విద్యావంతులైనా గుల్జార్కు సాంప్రదాయ చదువులపై శ్రద్ధ లేదు. చిన్నతనం నుండే ఉర్దూసాహిత్యంపై మక్కువ. డిగ్రీ పూర్తి చేశాక సిఏ చేయమని కుటుంబం ఒత్తిడి చేసినా తన కాలేజీ చదువు ఇంతటితో సమాప్తం అని ప్రకటించాడు. ముంబైలో బతుకుదెరువు కోసం ఒక మోటారు గ్యారేజీలో చేరాడు. రాత్రిపూట గుడ్డి దీపం వెలుతురులో రోజువారి అద్దెకు దొరికే ఉర్దూ డిక్టెటివ్ నవలలు కూడా వదలకుండా చదివేవాడు.

89 ఏళ్ల గుల్జార్‌ను ఇప్పటికే ఎన్నో పురస్కారాలు వరించాయి. 2002 లో సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది. 2013లో దాదాసాహెబ్ ఫాల్కే, 2004 లో పద్మ భూషణ్ పురస్కారం అందుకున్నారు. ఇక 5 సార్లు జాతీయ ఫిలిం అవార్డులు దక్కించుకున్నారు. స్లమ్‌డాగ్ మిలియనీర్, మాచీస్, ఓంకారా, దిల్ సే, గురు వంటి చిత్రాల్లో ఆయన రాసిన పాటలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి. స్లమ్‌డాగ్ మిలియనీర్‌లోని 'జై హో' పాటకు 2009లో ఆస్కార్ అవార్డు దక్కింది. గుల్జార్ సాహిత్యకృషి కంటే అతని సినిమా కృషే ఎప్పుడూ ముందుకొస్తూ ఉంటుంది. గుల్జార్ కవిత్వానికి ఉన్న పాఠకుల కంటే అతని సినిమా పాటలకు ఉన్న శ్రోతలు విస్తారం కావడమే కారణం. చిత్రమేమిటంటే గుల్జార్కు 'దాదాసాహెబ్ ఫాల్కే' వచ్చినప్పుడు ఆనందించినవారు ఎందరో మొన్న 'జ్ఞానపీఠ్' ప్రకటించినప్పుడు సంతోషించినవారు అందరు. ఇలా 'దాదాసాహెబ్', 'జ్ఞానపీఠ్' రెండూ అందుకున్న సృజనమూర్తి మన దేశంలో ప్రస్తుతానికి మరొకరు లేరు

.సిక్కు కుటుంబంలో పుట్టిన తనకు, తల్లిదండ్రులు పెట్టిన పేరు సంపూరణ్ సింగ్ కార్లా. కాగా పేరులో కుల మతాల ఛాయలు కన్పించరాదని తన పేరును గుల్జార్ మార్చుకొన్నారు. పేరు మార్చుకోవడంలో అభ్యుదయ

వార్తల్లో వ్యక్తి



జ్ఞానపీఠ్అవార్డు గ్రహీత

# గుల్జార్

దృక్పథంతో పాటు సృజనాత్మకత కూడా కన్పిస్తుంది. గుల్ అన్నది తెలుగు వారికి సుపరిచితమే. అయినప్పటికీ విడమర్చినప్పుడే అది అర్థమవుతుంది. గులేబకావళి కథలోనీ గుల్, గుల్జార్ లోని గుల్ ఒకటే. గుల్-ఏ-బకావళి అంటే బకావలి చెట్టు యొక్క పువ్వు అని అర్థం. మీఠాపాన్లో వేసే గుల్కన్ కూడా పూరేకులతో చేసేదే కదా! అందుకే దానికాపేరు. ఇక జర్ అంటే బంగారం, సంపద వగైరా అర్థాలున్నాయి. కవిత్వంతో పాటు గుల్జార్ చేపట్టిన అన్ని ప్రక్రియలూ తాజా గులాబీలా మందంగా గుబాళిస్తుంటాయి.

తన 22 ఏళ్ల వయస్సులో సినిమా రంగంలోకి పాటల రచయితగా ప్రవేశించిన ఆయన ఎస్ బర్మన్, సలీల్ చౌదురి, శంకర్జె కిషన్, హేమంత్ కుమార్, లక్ష్మీకాంత్ ప్యారేలాల్ మదన్ మోహన్, రాజేశ్ రోషన్, అనుమాలిక్, శంకర్ ఇషాన్-లాయ్, ఆర్.డి. బర్మన్, ఏ. ఆర్. రహ్మాన్, విశాల్భ రద్వాజ్లు సమకూర్చిన బాణీలకు పాటలు రాశారు. విశాల్ భరద్వాజ్ కూడా బహుముఖ ప్రజ్ఞాశాలి. అనేక సిమాలకు ఆయన దర్శకత్వం వహించారు. ఉర్దూలో గొప్ప పండితుడు. అలాగే సంగీతంపై కూడా పట్టుగలవాడు. ఏ ఆర్ రహమాన్, విశాల్ భరద్వాజ్ల ట్యూన్లకు రాయడంలో గుల్జార్ చాలా ప్రత్యేకత చూపినట్లు చెప్తారు.

గుల్జార్ పాటల్లోనూ, సినిమాల్లోనూ మనస్సును కరిగించే సున్నిత అంశాలే కాదు వాటిలో అభ్యుదయ దృక్పథం కూడా ఉంటుంది. 1973లో ఆయన నటి రాఖీని పెళ్లాడారు. వారి ఏకైక పుత్రిక మేఘ్నా గుల్జార్ కూడా దర్శకురాలు. గుల్జార్ చేసిన రచనలు రావి పార్ (రావి నదికి ఆవల), ఏ పోయం ఏ డె, త్రివేణి, మిర్జా గాలిబ్, హజార్ రాహే ముడ్ కె దేఖి వంటివి ఉన్నాయి. రవీంద్రనాద్ ఠాగోర్ రాసిన చిత్ర క్షణిక, సోనార్ తరి కవితా సంపుటాల నుండి కొన్ని కవితలను ఎంపిక చేసి గుల్జార్ ఉర్దూలోకి అనువదించారు. వాటిని బాగ్బాన్ పేరుతో ఒక పుస్తకంగా తెచ్చారు. ఉర్దూలో ఆయన రాసిన కథలను గుల్జార్ కథలు పేరుతో సి. మృణాళిని తెలుగులోకి అనువదించారు.

వాటిలో మచ్చుకు ఒకటి

బతకడానికి ముక్తసరిగా ఉండడం కూడా అవసరమే దోస్త్- అది నీ పొగరనుకుంటే అనుకోని! మరీ వొంగి నడుచుకున్నావనుకో.. ఈ లోకం నీ వీపుని కూడా ముక్కాలి పీట చేసి ఎక్కి తొక్కుతుంది!

ప్రతిభను చూపెట్టాడు. సినిమా దర్శకత్వంలోనూ ఆయనది ప్రత్యేక శైలి. మానవ సంబంధాలను సామాజిక అంశాలను సున్నితంగా కళాత్మకంగా చెప్పడంలో ఆయనది అందెవేసిన చేయి. కళ కళ కోసం కాదు దానికి సామాజిక ప్రయోజనం కూడా ఉంటుందని చూసి మెప్పించిన వాడు గుల్జార్. ఎమర్జెన్సీకి ముందు ఏర్పడిన రాజకీయ వాతావరణంలో ఆయన దర్శకత్వం వహించిన 'ఆంధీ' గొప్ప సంచలనం సృష్టించింది. అందులోని నాయిక పాత్ర ఇందిరాగాంధీ జీవితంతో పోలి ఉందని జనం భావించారు. ఆంధీతో పాటు సంజీవ్ కుమార్ హీరోగా ఆయన చాలా హిట్ సినిమాలకు దర్శకత్వం వహించారు. నిర్మించారు కూడా. మూగ చెవిటి వారైన పేద జంట పాత్రల్లో సంజీవ్ కుమార్, జయ బాదురి (ఆ తర్వాత జయా బచ్చన్ అయ్యారు) తో తీసిన కామోష్ (నిశ్శబ్దం) గుండెను పిండేసే సినిమా, షేక్ స్పియర్ రాసిన "కామెడీ ఆఫ్ ఎర్రర్స్"ను భారతీకరించి నిర్మించిన 'అంగూర్' పూర్తి హాస్యభరిత చిత్రం.

ఇంతటి బహుముఖ ప్రజ్ఞా శాలిని జ్ఞానపీఠ అవార్డు తో సత్కరించటం ఎంతైనా సముచితం.

★★★

క్రైం
సీరియల్



# గర్భ శ్లోకం

ఈదర శ్రీనివాస రెడ్డి

'మేడమ్, ఈ అమ్మాయి మన దగ్గర జూనియర్ ఆర్టిస్టుగా పని చేస్తోంది. మనం. చెప్పిన దానికి ఒప్పుకుంది . కాతపోతే కాస్త డబ్బు ఎక్కువ అడుగుతోంది" తనతో వెంట పెట్టుకు వచ్చిన ఓ పాతికేళ్ళ యువతిని చూపిస్తూ అన్నది ఉష
ఆ అమ్మాయి వంక నిశితంగే చూస్తూ "ఏం, పేరు .." అంది సుస్మిత
"మంజుల " ఆమె గొంతులో నుంచి వచ్చింది వినపడి వినపడనట్టు
చూడటానికి సన్నగా, చాలా బలహీనంగా వుంది, మంజుల . బహుశా కడుపు నిండా భోజనం చేసి ఎన్నో రోజులు అయినట్టుఉన్నది.

క్రైం
సీరియల్

# గర్భ శ్లోకం



### జరిగిన కథ

ఓ గుర్తు తెలియని మహిళ , పోలీసులు వెంబడిస్తుంటే తన బిడ్డతో సహా కృష్ణా నదిలోకి దూకుతుంది .ప్రముఖ హీరోయిన్ సుస్మిత హత్యకు గురవుతుంది .డి సి పి శ్రీనివాస రావు కేసు టేక్ అప్ చేస్తాడు .సుస్మితను పెళ్లి చేసుకోమని హీరో నవీన్ బ్లాక్మెయిల్ చేస్తుంటాడు .జూనియర్ ఆర్టిస్ట్ కాంతం తన కూతురు సుస్మితని ఇండస్ట్రీలోపెద్ద స్టార్ని చెయ్యాలని ప్రయత్నిస్తుంది.డి . సి పి మళ్ళీ ఒకసారి హత్యా జరిగిన ఇంట్లో వాళ్ళఅందరిని ప్రశ్నిస్తాడు . ఊరి శివార్లలో ఎవరిదో శవం ఉన్నాడని తెలిసి అక్కడకు వెళతాడు డి .సి .పి.అక్కడ శవం పక్కన పోలీసులు పెట్టుకునే స్టార్ పడి ఉంటుంది. సుస్మితను పెళ్లి చేసుకోవటానికి నవీన్ ఇష్టపడకపోతే సి .ఐ. అంబుజం ఒప్పిస్తాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క సాక్ష్యం కుడా సేకరించలేక పోవటంతో సుస్మిత నటించిన సినిమాల్లో పనిచేసిన వాళ్ళను ఇంటరాగేట్చెయ్యాలని నిర్ణయించుకుంటారు. తీరా వాహిని స్టూడియో కి వివేక్ వెళ్లేసరికి డైరెక్టర్ అనిల్ కుమార్ తన కారవాన్ లో చచ్చిపడి ఉంటాడు . డి.సి. పి తన బృందం తో అక్కడి కెళ్ళి దర్యాప్తు చేస్తే అనిల్ ని చంపింది కుడా ఒక ఆడదే అని తెలుస్తుంది.ఉష మీద అనుమానం తో ఆమె ఫోటో తో పోల్చి చూస్తాడు వివేక్ .సుస్మిత వేణు అవుట్ డోర్ షూటింగ్ కి వెళతారు .వాళ్ళతో పాటు రౌడి శంకర్ కుడా వాళ్ళను అనుసరిస్తాడు .సుస్మిత వేణు గుడిలో ఎవ్వరికి తెలియకుండ పెళ్లి చేసుకుంటారు . సరగోసి ద్వారా బిడ్డని కనాలని నిర్ణయించుకుంటారు. సుస్మిత వేణు దగ్గరవుతున్నాడని అతనికి వేరే పెళ్లి చెయ్యాలని ఆలోచిస్తాడు అనిల్ . **ఇక చదవండి**

ఈ అమ్మాయిని ఎప్పుడూ చూసినట్లు లేదే అనుమానంగా అందిసుస్మిత 'ఇండస్ట్రీకి కొత్తగా వచ్చింది, ఇంకా అవకాశాలు రాలేదు.. 'జవాబిచ్చింది ఉష

ఎందుకో మంజుల , సుస్మితకు నచ్చలేదు తనకు పుట్ట బోయే పిల్లలు చాలా అందంగా వుండాలని కోరుకుంటోంది . ఇటువంటి అనామకురాలి కడుపున పుడితే అందం తరువాత సంగతి,ఆరోగ్యం కూడా సరిగా వుండక జీవితాంతం బాధ పడాలి. అని మనసులోనే అనుకుంటూ..
"సరేలే తరువాత ఆలోచిద్దాము" అన్నది

సుస్మిత అంతరార్ధం అర్ధమయిన ఉష, ఉంది, మంజులను వెళ్ళమని కళ్ళతోనే సైగ చేసింది.

మంజుల వెళ్లిందని నిర్ధారించుకుని "
'ఇలా అయితే ఎలా మేడం గారు మనకు నమ్మకమైన మనుషులు దొరకాలిగా.."

"నమ్మకం తరువాత, ఇలాంటి అనాకారి మనుషులు తప్ప నీకు వేరొకళ్ళు ఎవ్వరూ దొరకలేదు "
"దొరుకుతారు మేడమ్, కాని మన విషయం బయటకు పొక్క కూడదు కదా "

'అవును అదీ నిజమే, కాని చూడటానికి చండాలంగా వుంది, ఇంక పుట్ట బోమ్ పిల్లలు . ..' అంటూ ఆగింది సుస్మిత మళ్ళీ తనే కొనసాగిస్తూ, "అసలు ఇక్కడి వాళ్ళు

క్రైం
సీరియల్

# గర్భ శ్లోకం



వద్దు, బయట ఎవరన్నా దొరుకుతారేమో చూడు "

"బయట అంటే.. " అర్థంకాక అడిగింది

'అదే మనం ఊటీ, కొడైకెనాల్ వంటి అవుట డోర్ ప్లేసులకు వెళుతుంటాము కదా? అక్కడి వాళ్లయితే మన విషయం ఎవ్వరికి తెలియదు కదా? "

''అలా అయితే అసలు మనం ఫారిన్ పెళ్లి అక్కడే ఎవరినన్నా మాట్లాడుకుంటే మంచి దేమో?" సలహా ఇచ్చింది ఉష

'నిజమే కదా? " అంది అమాయకంగా సుస్మిత

దానితో పెద్దగా నవ్వటం మొదలు పెట్టింది ఉష

అలా ఎందుకు నవ్వు తుందో అర్థం కాక, కాస్త అసహనంగా చూసింది సుస్మిత

సుస్మిత పరిస్థితి అర్థమయిన దానిలా " లేక పోత ఏమిటి మేడమ్ మనకు ఇక్కడే నమ్మకమైన మనుషులు దొరకట్లేదు , అలాంటిది ఎక్కడో ఊటీ, కోడైకెనాల్, ఫారిన్ లో దొరుకు తారా చెప్పండి "

నిజమే కదా? తను అంత దూరం ఆలోచించనందుకు తనని తనే ఒకసారి తిట్టుకుని, 'మరిప్పుడు ఏమి చేద్దాం' అంది అమాయకంగా

"ఇక్కడే మరో మంచి అమ్మాయిని. వెతుకుతాను, నాకు తప్పుతుందా"

"మరి మన విషయం బయటుకు పోక్కకూడదు "

'అది నాకు వదిలెయ్యండి, ముందు మీరు అమ్మయి ని సెలక్టు చేస్తే అ తరువాత ఆ అమ్మయి ఎక్కడ వుందో నరమానవుడికి కూడా తెలియకుండా చేసే పూచి నాది'

"ఒకే డన్.. " అంటూ తన పర్సులోనుంచి చెక్ బుక్ తీసి, ఒక చెక్కు మీద సంతకం చేసి ఇచ్చింది.

" ఏమిటి మాడమ్ ఇది, ఖాళీ చెక్కు మీద సంతకం చేసి ఇస్తున్నారు.. '"

"'అందరికీ ఎందుకు ఇస్తాను, నువ్వు నాకు నమ్మకమైన మనిషివి కాబట్టి ఇచ్చాను "

"థాంక్స్ మేడమ్, నామీద మీకు నమ్మకం వున్నందుకు "....

ఆ నమ్మకమే సుస్మిత మెడకు ముందు ముందు ఉరితాళ్ళు బిగించపోతోందని సుస్మితకు తెలిదు.

★★★

'ఏమైంది. కాయ –పండా... " ఫోన్లో అవతలి వ్యక్తి అడిగాడు

'నేను ప్లాన్ చేసిన తరువాత కయ పండాల్సిందే , .. 'బదులిచ్చింది ఉష

'అందుకేగా నిన్ను ఈ పనికి పురమాయించింది, మరి ఆ వేణు గాడు ఏమంటున్నాడు...'"

'వాడు మన దారిలోనే వున్నాడు. ఇప్పుడిప్పుడే మనల్ని నమ్ముతున్నాడు... తొందరలోనే వాడు. మన పంజరంలోకి వస్తాడు'"

"వెర్ గుడ్.
"
"ఇంతకీ మన సంగతే మిటి"

'కొత్తగా చెప్పేదేముంది, అంత సజావుగా సాగితే మనం త్వరలోనే స్విట్జర్లాండు కు మకాం మార్చేస్తాము. అక్కడ నాకు ' నువ్వు నీకు నేను "

ఆ మాటలకు ఉష మనసు ఊయల పల్లకిలో ఊగుతూ ఎక్కడికో వెళ్లి పోయింది

నమ్మకం వున్న చోటే మోసం వుంటుంది అవి రెండు నాణేనికి వున్న రెండు మొఖాలు. నమ్మిన వాళ్ళు ఎప్పుడు రెండో వైపు చుడక పోవటం వాళ్ళు చేసుకున్న దురదృష్టం "

★★★

వేణు గారు, ఈ అమ్మాయి పేరు మాధవి... "అంటు పరిచయం చేసింది ఉష మాధవిని

మాధవి వైపు చూసిన వేణు ఒక్క క్షణం క ళ్ళు తిప్పు కోలేక పోయాడు. మాధవిది అప్సరస లాంటి అందం కాకపోయినా చూపరులను ఆకట్టుకునే సౌందర్యం.

'వేణుగారు.. మిమ్మల్నే' అనే ఉష మాటలతో మళ్ళీ ఈ లోకంలో కొచ్చాడు

చెప్పండి... " అన్నాడు సిగ్గుతో తలవంచుకున్నాడు

'ఇంక నేను చేసేదేమి లేదులెండి, అర్థమయ్యింది ,.. మాధవి ఈయన పేరు వేణు, సినిమాల్లో పనిచేస్తుంటారు" మాధవికి వేణుని పరిచయం చేసింది


'నమస్తే అండి... " వేణుని చూస్తూ తల పంకించి అన్నది.

'ఇక పరిచయాలు అయ్యాయి కాబట్టి మధ్యలో నేను వుండాల్సిన అవసరం లేదు . అనుకుంటున్నా. మీరిద్దరూ మాట్లాడుకుని నాకు చెప్పండి' అంటు అక్కడి నుండి కదిలింది ఉష
(ఇంకా ఉంది )

నాలుగో
కోతి


# అతి సర్వత్ర వర్జతే ..

డా. మణికంఠ M.D



నేటి అంతర్జాల యుగంలో యువత చుట్టూ భయంకరమైన ప్రతికూల వాతావరణం అలుముకుని వుంది. వారిలో నెలకొన్న . నిరాశావాదం, చిరాకు, నిరుత్సాహం, అసంతృప్తి, అనిశ్చితత , విరక్తి వంటి గుణాలు క్రమేణా ఈ ప్రతికూల వాతావరణం వల్ల పెరిగి, వారిలోని సృజనాత్మకతను, చైతన్యాన్ని నశింపు చేస్తున్నాయి. దీనివల్ల వారిలో విపరీతమైన కోపం, ఆవేశం, అలసట అలుముకుని కనీసం తమ సొంత మనుషులతో కూడా కూర్చుని మాట్లాడే ఓపిక, సహనం వుండటంలేదు. నేడు సమాజంలో జరుగుతున్న హింసాత్మక సంఘటనలు, విద్వేష పూరితమైన రాజకీయ వాతవరణం, విషపూరితమై సంస్కృతి వంటి వాటి వల్ల యువత ఆలోచనా ధోరణి పెడమార్గంలో నడుస్తోంది. అప్రజాస్వామికమైన రాజకీయ విమర్శలు, వాక్చాతుర్యాలు, మతపరమైన ఉన్మాదపు నినాదాలు, సామాజిక మాధ్యమాల్లో పొంగి ప్రవహిస్తున్న విద్వేషపు భావనలు అన్ని వైపుల ప్రతికూల ప్రకంపనలను నిరంతరం వ్యాప్తి చేస్తూ సమాజాన్ని చికటి ప్రపంచంలోకి నెట్టివేస్తున్నాయి .

# నాలుగో కోతి



ఈ చికటి ప్రపంచంలో ప్రేమ, దయ, కరుణ, ఎదుటి వారిని అర్ధం చేసుకోవటం, వినయం వంటి లక్షణాలు మచ్చుకైనా కనపడవు.

కళాశాల అధ్యాపకులు , పాఠశాల ఉపాధ్యాయులు, టెలివిజన్ యాంకర్లు, యాక్టర్లు , డాక్టర్లు ఇలా ఒకరేమిటి మన చుట్టు వున్న ప్రతి ఒక్కరూ, ఈ భూప్రపంచం మీద వున్న ప్రతి దాన్ని విమర్శిస్తూ, అలుపన్నది లేకుండా సామాజిక మాధ్యమాల్లో నిరంతరం తీరిక లేకుండా గడుపుతున్నారు. వీరందరి కోపం, మొండితనం చూస్తుంటే రేపటికి రేపు శతృవులను తుదముట్టించి, తరిమికొట్టేయ్యలి అన్నట్టుంటుంది .

కుటుంబ సభ్యుల మధ్యే నేడు మాటలు కరువు అవుతున్నాయి. మన స్నేహితులే మనకు అపరిచితుల్లా కనపడుతున్నారు. ప్రేమగా, మృదువుగా మాట్లాడటం ఏ నాడో మర్చి పోయాం, ద్వేషం, కోపం, స్వీయ ఆరాధన, ఎక్కువై పోయి ఎవరితో ఏం మాట్లాడుతున్నరో కూడా అర్థం కాకుండా వుంది. నిజాయితీ, వినయం, సత్వ వంతులు నేడు అమాయకులు, ఎందుకూ పనికి రాని వారి కింది లెక్క.

బూతులు మాట్లాడుతూ, ప్రతిచిన్న విషయాన్ని భూతద్దంలో చూస్తూ అతిగా స్పందించే వారిని నేడు సమాజం హీరోలుగా పరిగణిస్తోంది. సాక్షాత్తు రాష్ట్ర మంత్రులు ,ముఖ్యమంత్రులే శాసనసభల్లో అసహ్యమైన , అప్రజాస్వామికమైన భాషతో ప్రత్యర్థులపై ద్వేషం తో రెచ్చిపోతూ, రగిలి పోతూ మాట్లా ఉతుంటే, ఇక సామాన్యుల సంగతి ఎలా వుంటుందో ఊహించనక్కర లేదు.

మీడియాలో చర్చలు సైతం ఇదే పంథాలో ఆవేశంతో ఒకరినొకరు దూషించుకుంటు వుంటే. చోద్యం చూస్తున్నారు తప్ప, సమాజం లోకి ఏమి సందేశం పంపిస్తున్నాము అని ఆలోచించటం లేదు. ఒకరకంగా ఇవన్నీ మానసిక రుగ్మతలే, సాంస్కృతిక క్షీణతలు, నాగరికత విధ్వంసాలు, వీటి నుండి మనం ఎప్పుడు బయటపడతాం?

ఇటువంటి వాతవరణం నుండి మన భావి పౌరుల్ని ఎలా రక్షించుకోవాలి. ఒక పక్క చలన చిత్రాల్లో హద్దులు దాటుతున్న హింస , సామాజిక మాధ్యమాల్లో పొంగి పొర్లు తున్న అశ్లీలత, రాజకీయల్లో



పెట్రేగుతున్న కుల మత , మత మౌఢ్యాలు. వీటన్నిటికి దూరంగా పారిపోగలమా? లేక వీటి మధ్య సానుకూలమైన వాతవరణాన్ని నిర్మించ గలమా? నిరాశ, నిస్పృహలతో నలుగురితో నారాయణ అంటూ ఈ చీకట్ల లోకలిసి పోదామా? ఆశావాహదృకృథం తో , చిత్తశుద్ధితో వెలుగు రేఖలవైపు అడుగులేద్దామా ?

మన చుట్టూ నేడు అలుముకున్న కుల, మత, వర్గ, వర్ణ విభేదాలన్నిటినీ దాటుకుని మనం ఆలోచించ గలిగి నప్పుడే ఇది సాధ్యపడుతుంది. మార్పు ఒకసారిగా రాదు. మార్పు చిన్నగా మొదలవ్వలి, బిందువుగా మొదలయ్యి సింధువుగా మారాలి. మార్పును ఏ మాంత్రికుడో సృష్టించేది కాదు, మానవుడు వేసే మొదటి అడుగుతతోమొదలయ్యేది. మనలోని ప్రతి ఒక్కరం, చిన్న చిన్న పనుల ద్వారానే మార్పును తీసుకు రాగలం. ఒక ఉపాధ్యాయుడు, భిన్న సంస్కృతుల మధ్య మెలిగే విద్యార్థులలో పరస్పర అవగాహన, స్నేహభావాలను

పెంపొందించ గలగాలి,
ఒక వైద్యుడు మతాలకు
అతీతంగా అల్లర్లలో గాయపడ్డ
వారికి వైద్యం చెయ్యలి,
ఒక సామాజిక కార్యకర్త
పాఠశాల విద్యార్థులకు మన
దేశంలోని విభిన్న మైన
సాంస్కృతిక సమ్మేళనం, జీవన
విధానం గూర్చి అవగాహన
కలిగించాలి. ఇటువంటి
వన్ని చాలా చిన్ని చిన్న
అంశాలుగా అనిపించినా,
ఒక విప్లవాత్మకమై సామాజిక
మార్పుకు దారి తీస్తాయి
అనటంలో ఏ సందేహం లేదు.

తల్లిదండ్రులు కుడా
పిల్లల్ని నేడు అలుముకున్న
భయంకరమైన వాతావరణం
లోనుంచి బయటకు
తీసుకువచ్చే ప్రయత్నం
చెయ్యాలి.వాళ్ళు చూస్తున్న
సినిమాలు , చదువుతున్న
పుస్తకాలు, గడుపుతున్న
సామాజిక మాధ్యమాల పట్ల
ఒక కన్ను వేసి ఉంచాలి.ఆడ
పిల్లల కన్నా నేడు మగ పిల్లల
పట్లే ఎంతో జగురుకతతో
ఉండాలి. వారితో కుర్చుని
ఎక్కువ సేపు మంచి చెడ్డలు
మాట్లాడటమే దీనికి పరిష్కారం
.గాంధి, టాగోర్,అంబేద్కర్
వన్నివాళ్ళు ప్రతికూల
పరిస్థితలను .ఏ విధంగా
అధిగామించారో తెలియ
చెప్పాలి . నిజమైన జ్ఞానం
రుచి తెలయక , నేడు వాళ్లకు
లభిస్తున్న అసుద్దాన్నే ఆస్వాదిస్తూ
కుడితిలో పడ్డ ఎలుకల్లా
కొట్టుకుంటున్నారు. వీరి
చుట్టూ ఉన్న బురదను కడిగితే
కలువపులలా వికసిస్తారు .

మన పిల్లలు మన ముందే
మాదక ద్రవ్యాలకు బానిసలుగా,
సైకోలుగా, ఆడపిల్లలపై
దురాగతాలకు ఒడిగట్టె
శాడిస్టులుగా. అసహ్యకరమైన
భాషతో దుర్భాషలాడే
అనాగరికులుగా మసలుతుంటే
చూస్తూ మౌనంగా వుందామా?
లేకపోతే వాళ్ళని మేధోవికాస
వంతులుగా, నైతిక నిబద్ధత
గలిగిన పౌరులుగా,
దయాస్వరూపులుగా, ప్రేమ
మూర్తులుగా మార్చటానికి
ఒక చిన్న అడుగు ముందుకు
వేద్దామా? మనం కనుక
ఇప్పుడు మౌనంగా, ఉత్సవ
విగ్రహాల్లో మిగిలిపోతే, చరిత్ర
మనల్నిక్షమించదు.

★★★

మొదటి బహుమతి పొందిన కవిత

# అచ్చరం

తాటి హరీష్



దినాలల్ల అచ్చరం గూడ అంగట్ల అ(్రజ్ మాలైంది

అద్దన్నా గానీ ఎంటబడి మరీ కొనమంటూ బ్రతిమిలాడుతుంది

గీ అచ్చరాన్ని నమ్ముకున్నోడు మాత్రం నడమనే నట్టేట మునుగుతుండు

గదే అచ్చరాన్ని అమ్ముకున్నోడు అందలం ఎక్కి కూసుంటుండు

వాడు ఎతల బత్కుల మీద కైత గట్టలాంటే ఏడుస్తుండు

ఎంగిలి మెత్కులకు జోలేవట్టి ఎదన కొల్సుకుంటా

బల్సినోని పక్కన జేరి ఊడిగం జేస్తుండు

కల్తీ కల్వని కన్నీళ్లనే సిరాచుక్కలుగా జేసుకొన్న కలానికి

ఆ కవి పసి హృదయాన్ని ముట్టుకుంటే

మాసిన బత్కుల మరకలు తళతళ మెరువబట్టే

కదిలే కాలం నొసటి మీద అనుభవాల తిలకాన్ని దిద్దుకుంటా

పొద్దుగూగుతున్న ముదిమి మస్తిష్కానికి నవనవలాడే యవ్వనపు జీవతైలం పూసుకుంటూ

నియతి గళ్ళ అచ్చరానికి నిలువెల్ల నిందల పోట్లు పొడుస్తున్నా

ముప్పు తిప్పలన్ని మునుంబట్టి ముట్టడిస్తున్నా

పానాన్ని పచ్చని పరికి చెట్టు పండోలే కోసిచ్చుకుంటా

ఆవుసు అడుగంటుతున్న ఆశయం కోసం తండ్లాడవట్టే

తిమ్మిని బమ్మి జేసినట్టు రూక రూపు మారి రీతి దప్పే

అన్యాలం అల్లుకున్న అమాసపు కళ్ళకు పొద్దుపొడుపై

ఎన్ని గుబులు మాటల ఈటెలు ఇసిరిన

జనాల కోసం ధిక్కారపు కైతగట్టుకుంటా ముచ్చటవెడ్తుండు

గీడ ఒక్క ముచ్చటతే యాది సేసుకోవాలే!..మనిషి పోయిన కానీ

గీ అచ్చరం ఒక్కటే కాలం ఆఖరిపేజీ వరకు బతికుంటదని!...

**సాహితి సామ్రాట్ కవితలు**

మొదటి బహుమతి పొంధిన కవిత

# ఆత్మ హత్య – బలహీనత

ఎస్ వి రమణా రావు

యేదో భీకర దారుణం
మదిలో చీకటికి కారణం
గదిలో ఒంటరి జీవనం
హృదిలో బాధాజ్వలనం
తీరనికోర్కెల మూల్గులతో
ఆరని ఆశల జ్వా లలతో
సకలం వికలం కకావికలం
నిండుజీవనం హాలాహలం
నిరాశా నిస్పృహలు
ఆవహించి మనోనిబ్బరం
నశించీ, కృశించీ ప్రాణదీపపు మనసు
ప్రమిద లో ధైర్యపుతైలాన్ని
యింకింప చేసీ
దుఃఖపు శోకపు, చీకటిగాలులు
రేగగా కొడిగట్టిన ప్రాణదీపం
కొండెక్కిపోతే
ఆత్మహత్యతో యీ బలిదానం
దేనికోసం యీ
అపాత్రదానం?

డబ్బే జబ్బై, జబ్బే ముప్పై
ప్రేమ కాటూ, మోసాల పోటూ
నేరం చేసీ. చెయ్యని నేరం మోసీ
కలిగేశోకం, క్షణికావేశం
జీవితానికిపాడేభరతవాక్యం
అశల నదిలో సుడిగుండాల
జీవన నౌక ఛిద్రశిధిలాల
అకాల మరణమృదంగ వాద్యం
బంధు మిత్రులకు అశ్రునైవేద్యం
కోరుకున్న మృత్యు వు, గ్రీష్మపు
ఎడారిలో కూసే తీతువు
సమస్యకు బలహీనత తలను
వంచితే తలెత్తి బలం సమస్యను
ప్రశ్నిస్తుంది
బలహీనత వల్లకాడుకు
దారిచూపితే మనోధైర్యం
పునర్జీవితాన్ని ప్రసాదిస్తుం ది.

**సెటైర్**

# ఫుడ్ స్ట్రీట్స్ - స్ట్రీట్ ఫుడ్స్ ...

## నెట్టింటి రామాయణం





**ఈ. సాయి అలేఖ్య**

వీధిలో నిలబడి ఓ కప్పు చాయ్, ఓ సాయంత్రం నాలుగు ప్లేట్ల పానీపూరీ విత్ ప్యాజ్, కాసింత చాట్ . బాగా వేయించిన ఫిష్ ఫ్రై.. గరం గరం మిర్చి బజ్జీలు, వేడివేడి ఇడ్లీలు, వావ్ అనిపించే వడాపావ్లు.. తినని సగటు జీవి ఉంటాడా. ఏ ఊరికి వెళ్ళినా రోడ్లన్నీ ఘుమ ఘుమలాడే రెస్టారెంట్లే కదా.. మన కడుపు నింపే వారి కడుపు నింపుకొని నలభీములు తిరుగాడే ప్లేస్ కదా.. పల్లె, పట్నం తేడా లేదు. వెజ్ నాన్ వెజ్ తేడాల్లేవు.ఇప్పుడు వీధుల వెంట జరుగుతున్న ఫుడ్ బిజినెస్ లక్షల కోట్ల మీద జరుగుతుందంటే నమ్మక తప్పదు .

సెటైర్

# నెట్టింటి రామాయణం

## ఫుడ్ స్ట్రీట్స్- స్ట్రీట్ ఫుడ్స్





దేశంలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాలనే తేడా లేదు.. సమోసాలు, మిర్చీలు, బజ్జీలు, పానీపూరీ, చాట్, ఇడ్లీ, దోశ వంటివాటితోపాటు కబాబ్లు, ఫ్రైడ్ రైస్లు, బిర్యానీల దాకా 'స్ట్రీట్ స్టాల్స్'లో దొరకని వెరైటీలంటూ లేవు.జిలేబీ వంటి స్వీట్లనూ అలా రోడ్డుపక్కన నిలబడి లాగించేయొచ్చు. స్ట్రీట్ ఫుడ్లో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం.. ఏ నగరానికి ఆ నగరమే ప్రత్యేకం. మధ్యప్రదేశ్లోని ఇండోర్లో పోహా, జిలేబీ కాంబినేషన్ ఊరిస్తే.. ముంబైలో వడాపావ్ నోరూరిస్తుంటుంది. యూపీలో ఆలూ టిక్కీ ఆకర్షిస్తే.. కోల్కతా నగర వీధుల్లో చేపల ఫ్రై, కబాబ్ రోల్స్ రారమ్మని పిలుస్తుంటాయి.

స్ట్రీట్ ఫుడ్ ఏనాడో భారత సంస్కృతిలో, చరిత్రలో ఓ భాగమైపోయింది. మెల్లగా ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలకూ విస్తరించింది. కాలేజీ స్టూడెంట్లు, ఉద్యోగులు, రోజువారీ పనిచేసుకునేవారు, ఏదో ఓ పనిపై బయటికి వెళ్లేవారు.. ఇలా అందరికీ 'స్ట్రీట్ స్టాల్స్' తోనే కడుపు నిండేది. ఇలాంటి వారు ఎక్కువగా ఎక్కడెక్కడ ఉంటారో.. అలాంటి ప్రాంతాలన్నీ స్ట్రీట్ ఫుడ్కు అడ్డాలేఎక్కడికివెళ్లినా రోడ్డు టిఫిన్ సెంటర్ల నుంచి మినీ 'స్ట్రీట్ హోటళ్ల' దాకా ఎన్నో.. ధరలు తక్కువ.. ఉన్నంతలో రుచీ ఎక్కువే. అయితే స్ట్రీట్ ఫుడ్కు.. రామాయణ, మహాభారతాలకు ఉన్నంత చరిత్ర ఉంది. ఆనాటి నుంచే నగరాల్లోని వీధుల్లో 'వేయించిన గింజలు, రొట్టెలు' వంటివి అమ్మేవారట. పాత రుచులపై మొహం మొత్తిన కొద్దీ, జనం పెరిగిన కొద్దీ.. మెల్లగా కొత్త కొత్త రుచులు పుట్టుకొచ్చాయి. స్థానిక ఆచారాలు, ఆహార అలవాట్లను బట్టి ఎక్కడికక్కడ కొత్త వెరైటీలు మొదలయ్యాయి. మొఘలుల కాలం నాటికి స్ట్రీట్ ఫుడ్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చిందట.

క్రీస్తుపూర్వం 1200వ సంవత్సరం సమయంలోనే ఈజిప్టని సిర్సా నగర వీధుల్లో గోధుమ రొట్టెలను అమ్మినట్టు పురాతత్వ తవ్వకాల్లో గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. గ్రీస్ సామ్రాజ్యంలో పది వేల ఏళ్ల కిందే 'స్ట్రీట్ ఫుడ్' అమ్మకాలు మొదలయ్యాయట. ప్రధాన రహదారుల పక్కనపై చేసిన చేప ముక్కలను అమ్మేవారట. తర్వాత ఇది రోమ్కు విస్తరించిందని పురాతత్వ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. అయితే నాడు 'స్ట్రీట్ ఫుడ్' ధనవంతులకేనని, వారు ఇళ్లలో వండుకోకుండా తెప్పించుకుని తినేవారని అంటున్నారు. తర్వాత నగరాలు విస్తరించి, జనాభా పెరిగే కొద్దీ.. 'స్టాల్స్' పెరిగిపోయి పేదల ఫుడ్గా మారింది. షాజహాన్ ఆగ్రా నుంచి ఢిల్లీకి రాజధానిని మార్చినప్పుడు.. వర్తకులు, రోజువారీ పనిచేసుకునేవారు మధ్యాహ్నం కడుపు నింపుకోవడానికి వీలుగా

సెటైర్

# నెట్టింటి రామాయణం

## ఫుడ్ స్ట్రీట్స్ - స్ట్రీట్ ఫుడ్స్

'చాట్' స్టాల్స్ను ఏర్పాటు చేయించాడని అంటారు. అలా మొదలైన 'చాట్' ఇప్పుడు దేశంలో ఎక్కడ చూసినా కనిపిస్తోంది.

స్ట్రీట్ఫుడ్ విక్రయించేవారు.. అందరి కడుపు నింపుతూ, తామూ పొట్టపోసుకుంటున్నారు. మన దేశంలో స్ట్రీట్ ఫుడ్తో ఉపాధి పొందుతున్నవారు కోటి మంది వరకు ఉంటారని అంచనా. ఇందులో ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి పెద్ద నగరాల్లోనే 60 లక్షల మంది దాకా ఉన్నారు. ఈ నగరాల్లో రోజూ ఓ పూట బయటే తిని బతుకు వెళ్లదీస్తున్నవారూ లక్షల మంది ఉన్నారు.ఇలా అమ్మేవాళ్లు, తినేవాళ్లు కలసి దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఓ చెయ్యి వేస్తున్నారు. దేశంలో స్ట్రీట్ఫుడ్ రోజువారీ వ్యాపారం విలువ రూ.8 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా. అంటే ఏడాదికి రూ.30 లక్షల కోట్లపైమాటే. దేశంలో ప్రాంతాన్ని బట్టి 2 శాతం నుంచి 10 శాతం మంది జనాభా స్ట్రీట్ ఫుడ్, దానిపై ఆధారపడిన పనులతోనే ఉపాధి పొందుతున్నారు.

.ఇటీవల వారణాసిలో నిర్వహించిన అధ్యయనంలోనూ ఈ విషయం స్పష్టమైంది. 25–45 ఏళ్ల మధ్య వయసువారిలో 42 శాతం, 14–21 ఏళ్ల మధ్య వయసువారిలో 61 శాతం మంది ఉద్యోగులు, విద్యార్థులు మధ్యాహ్నం పూట 'స్ట్రీట్ ఫుడ్'తోనే బండి లాగించేస్తామని చెప్పడం గమనార్హం.


రాజస్థాన్ లోని ఉదయ్పూర్లో ఉన్న మహారాణా ప్రతాప్ వ్యవసాయ, సాంకేతిక వర్సిటీ విద్యార్థుల 'స్ట్రీట్ ఫుడ్' అలవాటుపై ఇటీవల ఓ సర్వే జరిగింది. రుచిగా, ధర తక్కువగా ఉండ టం, త్వరగా తినేయగలగడం, స్నేహితులతో కలిసి సరదాగా వెళ్లి తినడం వల్ల 'స్ట్రీట్ ఫుడ్'కు ప్రాధాన్యత ఇస్తామని 88.3 శాతం మంది యువకులు, 90 శాతం మంది యువతులు వెల్లడించారు.

హైదరాబాద్లో చార్మినార్ ఎంతో ఫేమస్సో.. ధమ్ బిర్యానీ కూడా అంతే ఫేమస్. ఇక స్ట్రీట్ ఫుడ్కు కూడా నగరం పెట్టింది పేరు. ప్రస్తుతం సోషల్ మీడియా యుగం. ఎక్కడ ఏ ఫుడ్ స్టాల్ ఉన్నా.. సోషల్ మీడియా పుణ్యాన ఫుడ్ లవర్స్కి ఇట్టే తెలిసిపోతుంది. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిన కుమారి ఆంటీ.. కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా పాపులర్ అయిపోయింది. ఏకంగా రాష్ట్ర సీఎంలను సైతం తన వంటలతో కదిలించింది కుమారి ఆంటీ ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ యూజర్లకు 'కుమారి' పేరు ఖచ్చితంగా గుర్తుండే ఉంటుంది. నెటిజన్లంతా ఆమెను అభిమానంగా కుమారి ఆంటీ అని పిలుస్తూ ఉంటారు.

వీళ్ళ కోసం ప్రత్యేకంగా ఫుడ్ స్ట్రీట్స్ అని ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్నాయి. ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా ఉండటానికి ఈ ఏర్పాట్లు చేస్తున్నారు . ముఖ్యంగా రాత్రిపూట నగరాలలోని కొన్ని ప్రధాన నగరాలోని విధులను ఫుడ్ స్ట్రీట్స్ కింద మార్చి , అక్కడ వీళ్ళను అమ్ముకోటానికి అనుమతినిస్తున్నారు. బెంగలూరు హైదరాబాద్ ,వైజాగ్ , విజయవడా వంటి నగరాలో ఉన్న ఫుడ్ స్ట్రీట్స్ అర్ధ రాత్రి వరకు యువతీ యువకులతో కళకళలడుతుంటాయి.వీటి వాల్ మహా నగరాలు నిద్రపోవటం మర్చిపోతున్నాయి .పైపెచ్చు కోతికి కొబ్బరి చిప్ప దొరికితే అన్న చందాన మన నెటిజన్లు రీల్స్ చేస్తూ.. చేసే హడావుడి అయితే చెప్పలేని విధంగా ఉంటోంది. లేచిందే లేడికి పరుగు, కొత్తోక వింత పాతోక రోత అన్నట్లుగా ప్రస్తుతం యువత ప్రవర్తనఉంటోంది .★★★

ఒకే కార్టూన్ మూడు జోకులు

# నవ్వండి ప్లీజ్ !



## నవ్వటం ఒక యోగం ,

నవ్వలేక పోవటం ఒక రోగం ,

ఆ తరువాత మీ ఇష్టం
















యాత్ర

# గబ్బూరు

## శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం

## చూడాల్సిన ప్రదేశం





భారతదేశంలో శివకేశవుల అవతారములలో మహిమాన్విత దేవాలయాలాయతోపాటు అంతుచిక్కని రహస్యాలతో అనేక ఆలయాలు ఉన్నాయి. అటువంటి ఆలయములలో గబ్బూరు (మంత్రాలయ) శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం విశిష్టత మరియు స్వామిమహత్యం స్వయంగా చూస్తే అమితఆశ్చర్యం కలిగిస్తుంది. గబ్బూరు కర్ణాటకరాష్ట్రం రాయచూరుజిల్లా దేవదుర్గ తాలూకాలో ఉన్నది. రాయచూర్ జిల్లాలో గబ్బూరునకు ఆలయనగరం అనిప్రసిద్ధి.

జిల్లాకేంద్రం రాయచూరు నుండి 30 కి.మీ తాలూకాకేంద్రమైన దేవదుర్గనుండి 28 కి.మీ దూరంలో ఉన్ననూ వాస్తవంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలుజిల్లా మంత్రాలయ స్వామివారిమఠం బృందావనంనుండి కేవలం 500 మీ దూరంలో ఉన్నది.

అందువల్ల ఈఆలయం గోబ్బూరు దేశవిదేశాలలో మహావిష్ణువు కలియుగఅవతారం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాలు అనేకంఉన్నాయి. దివ్యశక్తితో దేశ ,విదేశీ భక్తులను ఆకర్షించు తిరుమల, ద్వారకాతిరుమల తదితర ఆలయాలు, తూర్పుగోదావరిజిల్లాలో స్థానికులను ఆకర్శిస్తూ ఆంద్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖమైనవిగా భావించబడు వాడపల్లి, అప్పనపల్లి తదితర స్వయంభూః క్షేత్రాలు అనేకం ఉన్నవి. ఈక్షేత్రములతోపాటు దక్షణభారత దేశంలో ఆదరణకు నోచుకోని అనేకప్రముఖ మరియు అద్భుతాలు నెలకొన్న శైవ మరియు వైష్ణవ నిగూఢ ఆలయాలుఉన్నాయి. మనదేశలో ఉత్తరభాగం ప్రముఖ శివాలయములకు దక్షణభాగం వైష్ణవ ఆలయయాలు ప్రముఖంగా కనపడతాయి. స్థలపురాణం ప్రకారం మంత్రాలయ సమీపంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరుని శ్రీరాఘువేంద్రస్వామివారు స్వయంగా పూజించారని తెలుస్తూంది.



శ్రీవేంకటేశ్వరఆలయం మంత్రాలయ గ్రామంలో గృహాల మధ్యఉన్నది. ద్వారపాలకుల బొమ్మలతో కూడినగోపురం కలిగి,, గోపురం దాటినపిమ్మట పెద్దమండపం మరియు గర్భాలయం కలిగిఉంది. మండపం శ్రీవేంకటేశ్వరస్వామి మరియు వారిభార్యల బొమ్మలతో అలంకరించబడి ఉంది. గర్భగుడిలో నల్లటి అలంకారరహిత వెంకటేశ్వరుని రాతివిగ్రహం దర్శనం ఇస్తుంది. స్వామివారి విగ్రహం శిరస్సు పైనుండి వేడినీటితో అభిషేకం చేస్తే. ఆనీరు స్వామివారి పాదాలను చేరగానే చల్లబడిపోతుంది. వేడి నీటిని స్వామి నాభినుండి అభిషేకం చేస్తే ఆనీరు వేడిగానే పాదాలకు చేరుతుంది.

శిరస్సుపైనుండి పోసిన వేడినీరు మాత్రమే చల్లగామారుతుంది. ఈఅద్భుతం వెనుకఉన్న రహస్యం నమ్మశక్యంకానిది మరియు శ్రీ వేంకటేశ్వరుడు మహిమాన్విత మహానుభావుడనడంలో అతిశయోక్తి లేదు. ప్రాచీనకాలంలో గబ్బూరును గర్భపుర, గోపురగ్రామం అని పిలిచేవారు. వీటిలో చాలాఆలయాలు కల్యాణి చాళుక్యుల కాలంలో నిర్మించ బడ్డాయి. ఈఆలయాల్లో హనుమాన్, ఈశ్వరుడు, వేంకటేశ్వరుడు, నందీశ్వరుడు తదితరమైనవి



ప్రముఖఆలయాలు. ఇంకనూ అనేక ఆలయ శిధీలములున్నవి. మంత్రాలయంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయం అతిపురాతన ఆలయం. శ్రీరాఘవేంద్రులు స్వయంగా ప్రతిష్ఠించి పూజించిన శ్రీవెంకటేశ్వరుని విగ్రహం మరియు ఆలయం రమ్యంగా ఉంటాయి. మఠంప్రాంగణంలో శ్రీలక్ష్మి వేంకటేశ్వర ఆలయం ఒక ప్రధాన ఆకర్షణ. స్వామివార్కి రోజువారీ పూజలు మరియు అన్ని ఉత్సవాలు నిర్వహించబడతాయి. భక్తులు ఆనందకరమైన అనుభూతిని పొందుతారు. ఆలయం ఉ 6-00 నుండి 12 వరకు తిరిగి 4-30నుండి 8-00 వరకు తెరచి ఉంటుంది.

సమీపంలో ప్రాంగణంనకు ఎడమప్రక్క మంచాలమ్మ ఆలయం ఉన్నది. మంచాలమ్మఅమ్మవారిని మంత్రాలయం గ్రామదేవతగా భావిస్తారు. నదికి సమీపంలోఉన్నఈఆలయం ఉన్నప్రదేశంన గురించి సమాచారం స్థానికులనుండి పొందవచ్చును. మంచాలమ్మ పార్వతీదేవి అవతారం మరియు ఈఆలయం మంత్రాలయంలో ముఖ్యమైన ఆలయం. రాఘవేంద్రస్వామి ఆలయంలోకి ప్రవేశించేముందు భక్తులు మంచాలమ్మను ప్రార్థిస్తారు. ఆలయం గర్భగుడి మరియు హాలును కలిగిఉంది, మంచాలమ్మ 3 అడుగుల ఎత్తైనవిగ్రహం ఒక ఎత్తైన ఆసనంపై. స్థాపితమైనది. పార్వతిదేవి రంగులచిత్రాలు అనేకం గోపురంమీద కనిపిస్తాయి. మంత్రాలయం పట్టణాన్ని మంచాలమ్మ తన దైవికశక్తులతో కాపాడుతుందని నమ్ముతారు. పూర్వం మంత్రాలయాన్ని మాంచాలమ్మదేవి పేరుతో మాంచాలి అని పిలిచేవారని ప్రసిద్ధి. భక్తులు స్వయంగా హారతి ఇచ్చుటకు అనుమతించడం ఆలయపు ప్రత్యేకమైన ఆచారం. ఆలయం ఉ 6-30 నుండి మ 2-00వరకు తిరిగి 4-00 నుండి 9-00 వరకు తెరచి ఉంటుంది.

గబ్బూరుకు చేరువలోఉన్న పెద్దపట్టణం రాయచూర్ అనిచెప్పబడిననూ వాస్తవంగా మంత్రాలయం కర్నూలు జిల్లాలోనిది కావున కర్నూలునుండి 92 కి.మీ. దూరంలోఉన్న మంత్రాలయం తరచూ రాస్త్రరోడ్డు రవాణాబస్సు సౌకర్యం ఉండటంవలనా శూలభంగా ప్రయాణించవచ్చును. దేశంలోని ఏ ప్రాంతంవారైననూ కర్నూలు వరకు రైలులో ప్రయాణించి అచ్చటినుండి మంత్రాలయం బస్సు లేదా ప్రయివేటు వాహనంలో ప్రయాణించడం అనువుగా ఉంటుంది. విమానాశ్రయం మాత్రం రాయచూర్ సమీపంలోఉన్నది. నందు ఉన్ననూ మంత్రాలయ వెంకటేశ్వరునిగా ప్రసిద్ధి చెందింది. గొబ్బూరు పట్టణంలో సుమారు ముప్పైఆలయాలు, రాతిశాసనాలు ఉన్నాయి. శ్రీశైలం యాత్రనందు మంత్రాలయం రాఘవేంద్రదర్శింనం పిమ్మట సమీపములో గబ్బూరు శ్రీవేంకటేశ్వస్వామిని దర్శించవచ్చును.

★★★

# ఆది యోగి ఆలయం



యోగశాస్త్రానికి మూల పురుషునిగా శివుని ఆరాధిస్తారు. ఈ శాస్త్రం ప్రకారం ఈశ్వరుడిని దైవంగా కాక ఆదియోగి లేదా తొలి యోగిగా పేర్కొంటారు. మనిషికి ఇలాంటి ఆలోచన తొలిసారిగా మహాదేవుడే కలిగించారట. మీ పై మీరు కృషి చేసుకోగలిగితే, మీకున్న అన్ని పరిధుల నుంచి పరిణితి చెందే అవకాశం ఉందని ఆదియోగి రూపంలో శివుడు తెలిపాడు. మనిషి తన పరిమితులకు లోబడి ఉండాల్సిన అవసరం లేదనే సంభావ్యతను ఆదియోగి తెలియజేశారు.

భౌతిక అంశానికే పరిమితం కాని మార్గం అంటే శరీరంలో నివశిస్తూనే, కేవలం శరీరానికే పరిమితం కాని మార్గం కూడా ఒకటుంది. మనసును ఉన్నత స్థాయిలో వినియోగించినప్పటికీ, అది కలిగించే బాధలను మాత్రం అనుభవించకుండానే జీవించవచ్చు. ఈ ఉనికిలో మీరు ప్రస్తుతం ఏ పార్శ్వంలో ఉన్నా, ఆ స్థితిని మించి పరిణితి చెంది ఒక సరికొత్త మార్గంలో ప్రయాణించవచ్చు. ఈ మార్గాన్ని కొన్ని వేల సంవత్సరాల కిందటే అదియోగి తెలియజేశారు. ఇది భూమ్మీద మానవ చైతన్యం వికసించడానికి ఆయన అందించిన గొప్ప సహకారం.

మనిషి తన పరిధులు దాటి, పరమోన్నత స్థితిని చేరుకోడానికి 112 మార్గాలను ఆదియోగి వివరించారు. వ్యక్తి జ్ఞానోదయానికి అవసరమైన విభిన్న మార్గాలను ఆదియోగి తెలియజేశారు. ఈ 112 ఎందుంటే అవి మన శరీరంలో ఉండే చక్రాలు. వాస్తవానికి మన శరీరంలో 114 చక్రాలు ఉన్నప్పటికీ, రెండు చక్రాలు మాత్రం శరీరం బయట ఉంటాయి. శరీర వ్యవస్థలోని 112 చక్రాల్లోని ప్రతి చక్రాన్నీ వినియోగిస్తూ పరమోన్నత స్థితికి ఎలా చేరుకోవచ్చో ఆదియోగి వివరించారు. ఈ మార్గాల గురించి ఆయన సప్త ఋషులకు బోధిస్తుంటే 112 మాత్రమే ఎందుకంటూ పార్వతి ప్రశ్నించింది. ఈ ప్రశ్నకు బదులిచ్చిన మహాదేవుడు ఇంకా ఏమీ లేవన్నాడు. లేదు, నేను మరిన్ని మార్గాలను శోధిస్తానని గౌరి ప్రతినబూని కఠోర





తపస్సు చేసింది. ఎన్నో ఏళ్లు శోధించినా 113 వ మార్గాన్ని తెలుసుకోలేని పార్వతి తన అజ్ఞానాన్ని గ్రహించి ఆదిదేవుని చెంతకు చేరుకుంది. జగన్మాత తిరిగొచ్చినంత వరకూ శివుడు ఈ విషయాలను సప్త ఋషులకు బోధిస్తూనే ఉన్నాడు. పార్వతి వచ్చినా శివుడు ఆమె వైపు కన్నెత్తి కూడా చూడలేదు. చాలా ఏళ్ల తర్వాత కైలాసానికి చేరుకున్న ఆమె శివుడు ఆసనానికి ఒక మెట్టు కింద కూర్చుంది. మామూలుగా అయితే ఆవిడ సహధర్మచారిని హోదాలో ఈశ్వరుడి పక్కనే కూర్చోవచ్చు, కానీ తన వైఫల్యాన్ని అంగీకరించడానికే ఒక మెట్టు కింద ఆసనం వేసుకుంది. అలా ఆదియోగి మానవాళి చైతన్యానికి అందించిన అత్యున్నత ఉపకారమే, ఇప్పుడు మనం యోగా అంటున్న అద్భుతమైన సంప్రదాయానికి మూలమయ్యింది.

ఆదియోగి ఆలయం కోయాంబత్తూరు లోని ఈసా యోగా కేంద్రంలో ఉంది. భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీజీ 24 ఫిబ్రవరి 2017న మహా శివరాత్రి శుభ సందర్భంగా ఆదియోగి విగ్రహాన్ని ఆవిష్కరించారు. 112 అడుగుల ఎత్తున్న ఆదియోగిని, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ప్రపంచంలోనే "అతిపెద్ద ముఖాకృతి" గా గుర్తించింది. ఆదియోగి యొక్క ఈ ప్రతిమ 150 అడుగుల వెడల్పు, 25 అడుగుల మందము ఉంటుంది, ఇది దాదాపు 500 టన్నుల స్టీల్‌తో తయారు చేయబడింది. ఆదియోగి మెడ చుట్టూ 100,008 రుద్రాక్షలతో కూర్చబడిన ప్రపంచంలోనే అతి పెద్ద రుద్రాక్ష మాల ఉంటుంది. పన్నెండు నెలల పాటు దైవిక శక్తిని గ్రోలే ఈ రుద్రాక్షలు, పరమ పవిత్రమైన మహాశివరాత్రి నాడు భక్తులకు ప్రసాదంగా అందించబడతాయి ప్రతి పౌర్ణమి రాత్రి, దర్శనార్థం ఆదియోగి అర్ధరాత్రి వరకు తెరిచి ఉంటుంది, అలాగే సౌండ్స్ ఆఫ్ ఈశా వారిచే, రాత్రి 10:30 నుండి 11:30 వరకు ఆదియోగి వద్ద సంగీత కచేరి జరుగుతుంది..

★★★



సాహితి సామ్రాట్ కవితలు

# దేహపు బావిలో ఇంకిపోయే యవ్వనం..!!

కొప్పుల ప్రసాద్

ఎన్ని వేదనల బాధలు దాచుతుందో
ఈ చిన్ని గుండె గూటిలో
ఎన్ని చేదు అనుభవాలు కాలం గాలంలో చిక్కాయో
అల్లాడిపోతుంది ఈ మనిషి బ్రతుకు...

కాలముతో పాటు పరిగెత్తే వయసు గుర్రం
దేహపు బావిలో ఇంకిపోయే యవ్వనం
మనసు మబ్బులో ఆకాశపు చీకట్లు
అయినా వెన్నెల వెతకడం మానుకో లేని మనసు..

మోహం దీపం చుట్టూ రెక్కల పురుగు తిరుగుతూ
తనువుకు గాయాలెన్నో చేస్తుంది
పెదాలపై మల్లె పువ్వుల నవ్వు రాలుతుంటే
రంగుల స్వప్నాలు చీకట్లో కలిసి పోతాయి

నా జీవితంలో గారాల అమ్మ ఒడి కావాలి
నాకు తోడుగా విశ్వాసపు మనిషి నిలబడాలి
దారపు పోగులా తెగే బంధాలు పోయినా
అనుభూతులన్నీ నా జీవితపు చెట్టుపై
వాలిపోవాలి..

నా గది నిండా పుస్తకాల తూనీగలు
రాత్రిళ్ళు తోకచుక్కల్లా మారి వెక్కిరిస్తాయి
మనసు అనే ఆట స్థలంలో తిరుగుతూ
అప్పుడప్పుడు మండే గోళంలా కనిపిస్తాయి..

మనసులు తెంచుకుంటే మళ్లీ తీసుకురాలేం
వలస వెళ్లిన వసంతం చిగురిస్తుందేమో కానీ
ఎండిన కట్టే మళ్లీ చిగురించదు సుమా
వదిలిన ప్రాణం మరలా తిరిగి రాదు కదా...



అంపశయ్య

# “ ఆఖరి ఆలోచనలు”






నిండు జీవితాన్ని ఆస్వాదించాను. బాధ్యతల్ని చక్కగా నిర్వర్తించాను. ఇప్పుడిక ప్రశాంతంగా సెలవు తీసుకోగలను’ అని తృప్తిగా చెప్పిన వాళ్లను వేళ్లమీద లెక్క పెట్టవచ్చు నేడు సమాజం లో నూటికి తొంభై తొమ్మిది మందిలో ఒకటే నిస్పృహ... ఏదో పోగొట్టుకున్న అనుభూతి. జీవితాన్ని అనుభవించలేకపోయామన్న అసంతృప్తి. ఇంకా బాగా జీవించి ఉండాల్సిందన్న అశాంతి. సంతోషంగా జీవించడంలో విఫలమయ్యామన్న ఆగ్రహం. చివరి ఘడియలని తెలిసినా దైవస్మరణలో ప్రశాంతంగానో, ఆప్తులను తలచుకుని ఆనందంగానో ఉండలేని అశక్తత... కన్పించేవి. జీవితం మనకు లభించిన అద్భుతమైన వరం. దాన్ని ఆసాంతం ఆస్వాదించి తృప్తిగా కన్నుమూయాలి కానీ తీరని కోరికలతో, అసంతృప్తితో వగస్తూ కాదు... ‘.

అంపశయ్య

# " ఆఖరి ఆలోచనలు"

ఆస్ట్రేలియాకి చెందిన బ్రానీ వేర్ ఒకఆస్పత్రిలో నర్సుగా చేరారు. జీవిత చరమాంకంలో మరణశయ్యపై ఉన్న రోగుల వార్డులో ఆమె డ్యూటీ. ఎనిమిదేళ్లపాటు వందలాది మందికి భౌతికంగా మానసికంగా తన సేవలతో సాంత్వన చేకూర్చారామె. కేవలం విధినిర్వహణలా కాక ప్రేమతో సహానుభూతితో సేవలందించేవారు. దాంతో సహజంగానే వారంతా ఆమెకి ఎంతో చేరువయ్యారు. జీవితమంతా అయినవారికి ఎవరికీ చెప్పుకోని, చెప్పుకోలేక మనసులోనే దాచుకుని సతమతమైన సంగతులెన్నో ఆమెతో పంచుకునేవారు. చెప్పి ఊరుకోకుండా తమలాగా ఇతరులు బాధ పడకూడదు కాబట్టి అందరికీ మా గురించి చెప్పమని కూడా అడిగేవారట. ఆ పేషెంట్లలో ఆడా మగా, పేదా గొప్పా, పెద్దా చిన్నా... అందరూ ఉన్నారు. భిన్న నేపథ్యాలూ సంస్కృతులకూ చెందినవారైనప్పటికీ అందరి మాటల్లోనూ ఏదో నిస్పృహ... ఏదో పోగొట్టుకున్న అనుభూతి. జీవితాన్ని అనుభవించంచలేకపోయామన్న అసంతృప్తి.

వారి మాటలు వినీ వినీ ,తన ఆలోచనలను 'ఇన్స్పిరేషన్ అండ్ చాయ్' అన్న బ్లాగులో రాసుకోవడం ఆమెకు అలవాటు.




అందులోనే 'చివరి దశలో కొన్ని పశ్చాత్తాపాలు' అన్న వ్యాసం రాశారు బ్రానీ. అది వైరల్ అయింది. దాదాపు కోటిమంది దాన్ని చదివారు. దాంతో పుస్తకంగా రాస్తే ఎక్కువ మందికి చేరుతుందనుకున్న బ్రానీ 'ద టాప్ ఫైవ్ రిగ్రెట్స్ ఆఫ్ ద డైయింగ్' అనే పుస్తకం రాశారు. ఆ పుస్తకానికి తెలుగు అనువాదమే ఈ శీర్షిక .

### అనుకోని దారుల్లోకి అడుగులు

బ్రానీ వేర్ మాటల్లో ...

చాలా కాలం తర్వాత ఇంగ్లాండు నుండి నా మాతృభూమి ఆస్ట్రేలియాలో అడుగుపెట్టాను. మళ్లీ నా పాత బ్యాంకు ఉద్యోగంలో చేరాను. కాని ఆ ఉద్యోగం లో విశ్రాంతి , విరామం లేకపోగా, కనీసం సంతృప్తి కూడా లేకపోవటంతో, నా ఉద్యోగం జీవితం నిస్సారంగా, నిరుత్సాహంగా సాగుతూ వుండేది.

ఒక రోజు పశ్చి మ ఆస్ట్రేలియాలోని పెర్త్ దగ్గరున్న స్వాన్ నది పక్కన కూర్చుని, నాలోనేను ఒక సారి తొంగి చూసుకుంటే , ఒక కళాకారిణి, తారసపడింది. నిజంగా నాలో ఓకళాకారిణి వున్నదా ? ఇంత కాలం తన నోరు నొక్కేశానా? అనే అనుమానం నాకు మొట్టమొదటి సారి వచ్చింది. నా అసంతృప్తి నాకు తెలుస్తోంది. కాని, నా కుటుంబసభ్యులు మాత్రం అర్థం చేసుకోలేక పోతున్నారు. నేనేదో మంచి ఉద్యోగం చేస్తున్నాను, మంచి జీతం సంపాదిస్తున్నాను అనుకుంటున్నారు, ఆ మంచే నా మరణానికి కారణమౌతుంది అని అర్థం చేసుకోలేక పోతున్నారు. చివరకు నా అంతరాత్మ చెప్పినట్టు నేను నడుచుకోవాలని నిర్ణయించుకున్నాను.

"బ్యాంకు ఉద్యోగం వదిలేసి, పెద్దల చిత్రాలను ప్రసారం చేసే ఒక టి.వి. ఛానలేలో కాల్ సెంటర్ ఉద్యోగిగా చేరాను. మొదట కాస్త ఆసక్తిగానే వుండేది ఆఉద్యోగం. కాని పోను పోను, కస్టమర్లు అడిగే పనికి మాలిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మళ్ళీ నిరుత్సాహం, నీరసం ఆవహించటం మొదలు పెట్టాయి.

## అంపశయ్య

# “ఆఖరి ఆలోచనలు”

మళ్ళీ నేను న్యూ సౌత్ వేల్సుకు వెళ్ళిపోవటం తో అప్పటిదాకా నాతో స్నేహం చేసిన నా సహచరుడైన డీన్ తో నా స్నేహానికి హానికి చరమ గీతం పాడాల్సి వచ్చింది. దీనికి ఒక కారణం అతనికి దూరంగా జరగటం అయితే మరో కారణం మా ఇద్దరి అభిరుచులు, ఇష్ట ఇష్టాలు ఉత్తర దక్షిణ ధ్రువల్ల ఉండటమే . నేను శాఖాహారిని అయితే, అతను మాంసాహారి . నేను వరం రోజులు ఆఫీసులో పని చేసి వారాంతంలో బయటకు వెళ్ళాలి అనుకుంటే , అతను వారంరోజులు బయట పని చేసి వారాంతం ఇంట్లో గడుపుదాం అనుకోవటం, ఇలా అనేక తూర్పు పడమర ఆలోచనల మధ్య ఇద్దరికి పొసగాదని అర్ధమయ్యింది. అతన్నుంచి విడిపోవటం బాధాకరమైన విషయమే అయినా, మా మార్గాలు మాత్రం మా అనుబంధాలను మరచి పోయేటట్టు చేస్తున్నాయి . ఓ కళాకారిణిగా బతకాలనుకోవటం అంత తేలికైన విషయమేమి కాదు, ముందు కడుపు నిండితే అప్పుడు కళతో గుండెలు నింపుకోవచ్చు. అందుకోసం ఎవరితో నాన్న సహజీవనం చేద్దామని నిర్ణయం తీసుకున్నాను. రెండు వారాల్లో నే “రూత్” అనే ఆవిడ మంచి చెడ్డలు చూసుకోవటానికి సిడ్నీలో నాకు ఉద్యోగం లభించింది.

’రూత్’, వయస్సులో మా అమ్మమ్మ వయస్కురాలు .అందుకనే నా సొంత అమ్మమ్మను చూసినట్లు అవిడ మంచి చెడ్డలు చూసేదాన్ని- ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన



నర్సు నాలుగురోజులకోసారివచ్చి, రూత్ఆ రోగ్యం గురించి ఆరాతీసి మందులిచ్చి వెళ్ళే ది. ఆమె నుంచి రోగులను ఎలా చూసుకోవాలి, ఎటువంటి మందులు,ఎప్పుడ ఇవ్వాలి వంటి అనేక విషయాలు నేర్చుకున్నాను.

‘రూత్’కు నేను చేస్తున్న సేవలకు,ఆమె కుటుంబ సభ్యులు ఎంతగానో సంతోషించారు.

’రూత్’ చెప్పే పాత కాలం స్మృతి కథలు, కబుర్లు కాస్త విసిగించినా ఆవిడ వయస్సును, మనస్సును అర్థం చేసుకోవటం వల్ల అది పెద్ద అడ్డంకిగా నాకు అనిపించలా. రూత్ కి ఒక కొడుకు, కూతురు. కొడుకు విదేశాల్లో పని చేసేవాడు, కూతురు మాత్రం రోజు మార్చి రోజు వచ్చి పలకరించి వెళ్ళే ది . రూత్ భర్త దూరమయిన దగ్గర నుండి కూతురే అండగా నిలబడింది. “రూత్’ తమ్ముడు కూడా దగ్గరలోనే వుండటం వల్ల ప్రతీరోజు వచ్చి పలకరించి వెళ్ళే వాడు.

నెలరోజులు గడచినా రూత్ అనారోగ్యం నుండి కోలుకోలేరు. మరిన్ని వైద్య పరీక్షల అనంతరం, రూత్ ఎక్కువ కాలం బతకదని డాక్టర్లు నిర్ధారించారు.. నాకు దుఃఖం ఆగలేదు .

(ఇంకా ఉంది )

సాహితి సామ్రాట్ కథలు

# నాకు సమాధి కట్టండి

ఈ నెల కథ

రెండవ బహుమతి పొందిన కథ



పి .వసంత

శాంతమ్మ, ఊరి పంచాయితీకి, వచ్చింది. నేత చీరతో, మొహంలో ముడతలతో కళ్ళజోడుతో, ఒక రకమైన, నిస్తేజంతో వుంది. చేతిలో కర్ర, ఇంకో చేతి సంచిలో కాగితాలున్నాయి. ఎండకు నడిచి రావటం మూలానా చేతి కొంగుతో, మొహం మీద చెమటను మాటిమాటికీ తుడుచుకుంటున్నది

ఆ ఊరిలో, పంచాయితీ నడి బొడ్డునున్న పెద్ద వేపచెట్టు కింద జరుగుతుంది. పంచాయితీలో ఊరి, సర్పంచు రాయుడు,ఇంకా పెద్దలు, కూర్చుని ఉన్నారు.

రాయుడుకు బాగా తెలిసిన వ్యక్తి మూలానా శాంతమ్మ తో "ఏంది, పిన్నమ్మ,! పంచాయితీ, పెట్టమన్నావు దేనికి" అడిగాడు రాయుడు.

సాహితి సామ్రాట్ కథలు

# నాకు సమాధి కట్టండి




"రాయుడు, బాగుండావా! అమ్మ బాగుందా"అనడిగింది. "బాగుందిగాని. ఎందుకొచ్చావో! చెప్పు ముందు."

"ఎందుకా! నాకు, సమాధి కట్టాలి."

అక్కడున్న, అందరూ! శాంతమ్మ మాటలకు ఆశ్చర్యపోయారు.

"నువ్వు బతికే వుండావుగా! ఎట్లా సమాధి, కడతారు ఎవరు కడతారన్న!" రాయుడు, మాటలకు, అక్కడున్న ఊరి, పెద్దలు గొల్లుమని నవ్వారు.

"ఏంది మతుండే, మాటాడుతున్నావా!" అని ఇంకొంతమంది మాట్లాడటంతో "ఆ నాకు మతి పోలేదు, గానీ! నవుతూలకు సెప్పటం లేదు. సత్తెపెమానకంగా సమాధి, కట్టాలి, నేను బతికుండగానే.

"ఓరి! నీ బండ,.. పడ, పిన్నమ్మా! నువ్వేమైనా బ్రహ్మం గారివా! బతికుండగా నీకు, సమాధి కట్టటానికి" అన్న రాయుడు మాటలకు అక్కడున్న వాళ్ళు మళ్ళీ, పెద్దగా, నవ్వారు.

"అట్లా, నవ్వమాకండి, ఆ బండను నా సమాధి మీదెయ్యండి సాలు. ఒకేలా మీకు సేతకాకపోతే, సెప్పండీ,! పక్కనే ఉన్న, నే పుట్టిన ఊరెళ్ళి ఆడన్నా నాకు సమాధి కట్టమని అడుగుతా! ఆ సర్పంచు, నా మాట ఇంటాడని శాంతమ్మ కదలబోతుంటే... "అరె ఆగు పిన్నమ్మ అంత,తొందరెందుకు, ఈడ, కూచో నేనున్నాగా! ఏమి జరిగింది సెప్పు!" అన్నాడు," రాయుడు.

ఆ ఊరి సర్పంచుకు, ఈ రాయుడుకు పడదు. 'ఈ శాంతమ్మ నికార్సైన మడిసి, సరిగా ఏదన్నా! జరక్కపోతే ఊరుకునే రకం కాదు. ఈమె ఆ ఊరెళ్ళి సర్పంచుకు సెపితే, వాడు అధికార, పార్టీ ఎంఎల్ఏకు సెపుతాడనుకునీ!' ముందు, నీ సమస్య యేంది" సెప్పు పిన్నమ్మ,నవ్వుతూ" అన్నాడు రాయుడు.

"నేను.మా పిల్లలు, సూడక ఈ వూరి సివరున్న, వృద్ధాశ్రమములో ఉన్న సంగతి నీకు ఎరుకేగా!"

"ఆ అవును! పక్క టౌన్లో ఉన్న, మన ఊరి, డాక్టర్ రమణ గారు, సుందర తులసీ! వృద్ధులాశ్రమం, పెట్టారు. అందులో, నువ్వు ఉంటన్నావు. ఇపుడైమైంది ఆడ, వాళ్ళు,నిన్ను సూడటం లేదా!, సెప్పూ ఏదన్నా ఇబ్బందుంటే, నేను, డాక్టర్గారితో మాటాడతాగా మనూరు వచ్చినప్పుడు" అన్నాడు రాయుడు.

"ఆడ, సూడలేదని, ఎవరు సెప్పారు! నీకు. వాళ్లుండి, ఏలకు ముద్ద పెట్టబట్టే, ఇపుడు నీ, ముందుకొచ్చి మాటాడుతున్నా! నాకు, నా పిల్లల మీద, నమ్మకం లేదు. అసలు మడుసులంటేనే, సిరాకుగా వుంది. ముందు, నా, ఐదుగురు పిల్లలకు, కబురెట్టి ఈడకు వున్న పలానా రమ్మనండి. అపుడే సేపుతా అంతా ఇవరంగా" అంటూ, చెట్టు అరుగుపై, ఒక వైపు, కూలబడింది. ఆ వూళ్లోనే వున్న, ముగ్గురు, కొడుకులు, ఇద్దరు, కూతుళ్లకు, కబురంపారు పంచాయితీకి రమ్మని.

పిల్లలందరూ! మళ్ళీ, ఈ ముసలిది, నెత్తి పైకి ఏమి తెచ్చిందోనని వురుకుతూ... వచ్చారు.

రాయుడు శాంతమ్మ పెద్ద కొడుకు, తన ఫ్రెండ్ అవటంతో ఏందిరా, శివ "మీ అమ్మ, తనకు సమాధి, కట్టమంటుంది, యేందీ, కతా! మీ అందరికీ తెల్సా ఈ యవ్వారం" అన్నాడు.

ఇద్దరు కూతుళ్ళు, 'యేమైంది, మా అమ్మకు' అనుకుంటూ "ఎందమ్మా! సమాధి కట్టటం ఏందన్నారు" ఆశ్చర్యపోతూ!

"అవునూ! నాకు, మతుండే సెపుతున్నా ఇనండి. మీరైదుగురు, కలిసి నాకు సమాధి, కట్టాలంది" శాంతమ్మ.

కోడళ్ళు, లోలోపల

# నాకు సమాధి కట్టండి




నువు సస్తే, ఎటూ సమాధి కడతాములే!ఎందుకంత తొందరని' గొనుక్కున్నారు.

"ఇపుడు, నీకేమి! తక్కువైంది. మా కాడ వుండమంటే,వుండకుండా ఆ ఆశ్రమంలో చేరావు. అప్పటికీ, ఆడికి, మేము వచ్చి నిను, సూత్తానేbవుండాము. మళ్ళీ ఇపుడు ఈ సమాధి గోలేంది. ఇప్పటికే, నీవల్ల ఊళ్ళో, తలెత్తుకోలేక పోతన్నామన్నారు" కొడుకులు

"మీరు, బాగా సూత్తే, నేను ఆశ్రమము కాడికి, ఎందుకు పోతా...! మీ నాయన, పోయినపుడు, మేముగ్గురము, నాల్గునెలల కాడికి, నన్ను, సూసుకుంటామని వంతులేసుకున్నారు. అపుడు మీ ఇళ్ళల్లో వుండి, సాకిరి సేత్తే బాగానే సూసుకొని నాకు ఓపిక తగ్గగానే, సూడటానికి వంతులేసుకున్నారు. నా ఒంట్లో బలం వుంటేనే నన్ను సూస్తారా!? నాకు, కూడెట్టక తిప్పలు పెడితేనేగా, నేను ఆ ఆశ్రమంలో చేరింది."

"మేము సూడలేదు సరే, నీ కూతుళ్ళనూ!, నిను సూస్తే, మేము, డబ్బులిత్తామన్నాముగా కానీ! నువు నీ కూతుళ్ళు, ఏడ, కట్టపడతారోని వాళ్ల కాడికి పోక ఆశ్రమానికి, పోయావు. ఇందులో మా తప్పేమిలేదన్నారు" కోడళ్ళు. "అద్గదీ!" అనీ, దానికి కొడుకులు వంత పాడారు.

"సానా, బాగుంది! మీరు సెప్పటం. ఇల్లు, పొలం మీకివ్వటం. నేనెల్లి! కూతుళ్ల, కాడ వుండటం. నేను వాళ్ల, కాడ, వుండను. వాళ్ళు బంగారం, పెట్టినా సరే. ఆస్తులు, మీకునూ! నాకు తిండి పెట్టేది వాల్లా ఏమి! నాయం."

"నీకాడున్న, బంగారం, నీ కూతుల్లకే, ఇచ్చి, ఆడనే, వుండమన్నాముగా మేమేమన్నా, అడిగామా!" కోడళ్ళు ఎంతో ఉదారంగా అక్కడున్న జనాల వైపు చూస్తూ, అన్నారు .

"నా కాడుంది, ఒక్క పుస్తెల తాడే మా ఆయనకు, రోగం వచ్చినప్పుడు మీ మొగుళ్ళు ఒక్కపైసా కూడా, ఇయ్యక, పోతే, నా పుస్తెల తాడమ్మి , బాగుచేయించా. అది మీకు, ఆనాడే సెప్పానంది" శాంతమ్మ.

"మేమూ! కొంత డబ్బులు నాన్న, రోగం నికి,వేసుకుండాముగా" అన్నాడు, చిన్న, కొడుకు. "ఏడ, ఏసుకుండారు. వాడు డబ్బు తీయలేదని నువ్వు,నువు తీయలేదని వాడు, మీ ఇద్దరినీ సూసి మీ అన్నా! డబ్బులేడ తీసారు.

మీ నాయన శవాన్ని ఇంటికి తెచ్చిన కాడినుండి, డబ్బులేసుకుని, పెద్ద దినం, సేసి వూరంతా,బోజనాలు, పెట్టించారు, మేమంత, బాగా మా నాయనకు, కర్చు పెట్టామో అనీ! జనాలకి, సూపటానికి, ఇంకా సెప్పాలంటే, ఒక మడిసి, తిండి కర్చు తగ్గినదనుకొని సేసినట్లుగా వుండది.

బతికినప్పుడు, నాయన్ను, సూడని, మీరూ! సచ్చాక, గనంగా, దినబంతి సేయమని ఎవరేడ్చారురా!మిమ్మలను. నేను మీ నాన్నకు, సమాధి కట్టమంటే, ఇక మాకాడ, డబ్బులేవంటే! నా కాడ కూరలమ్మిన డబ్బులుంటే ఇత్తే.., ఆటితో కట్టారు. అట్లా నేను, ఆయనకు సమాధి, కట్టించినా. ఇల్లూ, రెండెకరాల పొలం మిచ్చిన నాయన్నే, సరిగా, చూడని మీరూ రేపు నన్ను, తగలేస్తారనే, నమ్మకం లేదు.

నాకు, మనువైన కాడి నుండి, ఏనాడూ, సుకపడ్డది లేదు. మా ఆయన, తాగి పండుకుంటే, రెక్కల, ముక్కలు చేసుకుని, ఇంటిని పోసించా. ఈళ్ళను, సదువు కోండిరా అని బళ్లకి పంపితే పోకుండా నాతో పొలం పనులకు, వచ్చేవారు. మా పొలంలో పన్లు, లేకపోతే, రాయుడు, పొలంలో కూడా పనిచేసా. ఈ రాయుడు వాల్లమ్మ గంగది నాది, ఒకే వూరవటం వల్ల బాగుండేవాళ్లము ఇద్దరం.

"శాంతా, నువు మా ఇంటికి, పనికొచ్చినా! మనది, ఒకేవూరంటూ గంగ,

# సాహితి సామ్రాట్ కథలు

# నాకు సమాధి కట్టండి

సూసిసూడకుండా బియ్యం, సరుకులు, ఇచ్చేది. కాసేపు మా రాయుడిని, సూసుకో అంటూ నా సేతుల్లో పెట్టేది. మా ఇంటికి తెత్తే మా పిల్లలతో, ఆడేవాడు. మా పెద్దాడి వయసోడే ఈ రాయుడు"అంటే రాయుడు, "పిన్నమ్మ వాళ్ల పిల్లలతో పాటు నన్ను చూసేది నాకు అమ్మతో సమానమన్నాడు."

"పాడి సేసి, అందరిల్లలో పాలు పోసినా. ఆ వచ్చిన డబ్బుల్ని, వడ్డికిచ్చి సంపాదించా. ఆ డబ్బులతో, పిల్లలకు, లగ్గం చేసినా. కూరలమ్మినా, ఇల్లు పొలం, అమ్మకుండా ఆడపిల్లలను, బయటకు, పోనీకుండా మేనల్లులకు, ఇచ్చి చేసా. మా ఆయన తాగి వచ్చినప్పుడల్లా, ఇళ్ళమ్మమని, గోలసేసి, నేను ఇనక పోతే, గొడ్డును బాదినట్లు బాదేవాడు, అయినా, ఇంట్లో నుండి నేను యాడికి, పోలేదు.

అదే ఒక, మగాడు పెళ్ళాం చనిపోతే పిల్లలను,పెంచలేక ఇంకో మనవు సేసుకుంటాడు. మరి, మేము ఆడాళ్ళం మొగుడు, తాగుబోతయినా!, వాడితో యేగుతూనే, పిల్లలను, సాకుతాము. మాకు మొగుడు పోయినా, ఇంకో మనువు సేసుకోకుండా, పిల్లల కోసం బతికితే, మాకు సివరాకరికి ఒక ముద్ద కూడా దక్కదు.

మా ఆయన్ను, నేనే సూసి సాగనంపినా. నన్ను, సాగనంపటానికి, వంతులేసుకోవటం ఏమి! దర్మం. వీళ్లయ్య, వీళ్ళను తలసి సూసి సాకింది లేదు. నేను కూడా, వీళ్ళ అయ్యతో వంతులేసుకని చూడకుండా ఉంటే, వీళ్ళు, ఇంతోల్లు అయ్యేవారా! ఇపుడు మటుకు, మాఅయ్య ఇట్లా, సేసేవాడు, అట్లా వుండేవాడని ఓ కబుర్లు, సెపుతారు. అంతేగానీ, ఆశ్రమములో పడున్న తల్లినీ! నా గూర్చి, అనుకునేవాడే లేడు.

నా కొంగుపట్టుకు, తిరిగిన వీళ్లు తల్లికి తిండి పెట్టలేనంతగా సానా మారారు.ఒక తల్లి, పదిమంది, పిల్లలను, తన కట్టంతో పెంచుతుంది. అదే తల్లికి, పదిమంది, పిల్లలు ఎందుకెయ్యటం లేదు ముద్ద. అందుకే మీ బుద్దుల, మీద నమ్మకం పోయింది. నాతో ఆశ్రమంలో వున్న నా స్నేయితురాలు, వీరమ్మ,పోతే, వాల్ల వాల్లేవరూ రాలేదు. తగలెయ్యటానికి. డాక్టరుగారు ఆశ్రమంలోని వారు, ఆమెకు,, దినం, చేసారు.

వీరమ్మకు డబ్బులేదు, గనుక వాళ్ళెవరూ, రాలేదు. నాకు, అందరున్నారు, అయినా నన్ను తగలేత్తారని గ్యారంటీ లేదు. నాకు తెలవక, అడుగుతాను పోతూ! డబ్బులిస్తేనే, అమ్మాఅయ్యల్ను, సూసే పిల్లలున్నంత కాలం ఈ దేసం ఏమి బాగుపడుద్ది, వానలు ఎందుకు కురుత్తాయి. అదేదో దేసంలో తప్పు, సేస్తే వురి తీత్తారంటా! అమ్మాఅయ్యకు, బువ్వ పెట్టని వాళ్లకు, ఇట్లాంటి సిచ్చలు యేత్తే బాగుండు. నాలా! పతి తల్లి పంచాయితీలకు తిరగడం సయుదు.

చెడ్డ పిల్లలుంటారంట, కానీ చెడ్డ తల్లులు వుండరనేది మాయమ్మ. మా యమ్మకు, మా అన్నలు బువ్వ పెట్టకపోతే, నేనే తెచ్చి సూసినా. అమ్మను సూత్తే ఆ పున్నెము, ఏడికి పోదులే అనుకొన్నా. మరి ఇది కలికాలం అంటగా, నీతీ, నాయము వుండవని గుళ్ళో పూజారిగారు సెప్పారులే. నాలాగా, పతి ఇంట్లో ఒక ముసలి, అమ్మాఅయ్య, ఉంటారు, వాళ్లకు, నాకు పట్టిన గతి పట్టకూడదనే ఈ సోదంతా! సెప్పటం.

ఇదివరకు బస్తీల్లో ఈ వృద్ధాశ్రమాలు, వుండేయని విన్నా. ఇవి వూల్లకి కూడా, ఇట్టా, పాకుతాయనుకోలేదు, పల్లెల్లో, పేమలు వుంటాయంటారు. అపుడొచ్చినా కరోనా, లాగా, పేమా, దయ జాలి లేని ఈ రోగాలు అందరికీ, అంటుకున్నాయి. ఈ పేమలు, దయ జాలి వుండే మందు, ఒకటి వత్తే బాగుండనగానే అక్కడున్న వాళ్ళు, తెలియకుండానే, చప్పట్లు కొట్టారు. ముసలివాళ్ళ కళ్ల నుండి, నీళ్ళు కారుతున్నాయి

సాహితి సామ్రాట్ కథలు

# నాకు సమాధి కట్టండి



శాంతమ్మ మాటలకు.

నేను, నా పిల్లలకు పొలంమిచ్చినా, ఇల్లిచ్చినా. మొన్న నాకు జొరమొచ్చి ఫోన్ చేస్తే, ఈ నా కొడుకులు, ఫోన్ తీయలేదు. ఒకేలా నేను పోయానని, ఫోన్ చేసినా వీళ్ళు, ఫోనెత్తుతారనే నమ్మకం లేకనే, ఈడకు వచ్చినా! నాయము కోసము. ఎందుకంటే నేను, వట్టిపోయిన గొడ్డును గనక, వట్టిపోయిన గొడ్డును, కబేలాకు తోల్తారు. కానీ! ఇక్కడ, మేమే, ఆశ్రమాలకు, వెలతాము. అదీ! తేడా మాకు గొడ్డుకు.

మా ఆయన, మా అత్తను సూడకన్నాడు. మా అన్నలుండి సూసుకోకపోతే, మనమెందుకు!? సూడాలన్నాడు. నేను ఆయనకు, దొబ్బులు పెట్టినా,! ఇపుడు మీయమ్మను, సూడటానికి వొంతులేసుకుంటే, రేపు నిన్ను నన్ను, సూడటానికి, కూడా వంతులేసుకుంటారు మన, పిల్లలు. ఆమె తినే ఒక ముద్ద మనకాడ లేకపోలేదన్నాను. "నీ సావు నువ్వు సావు, నాకే పని సెప్పకు" అన్నాడు వీల్ల అయ్య.

అట్టాగే, మా ఆయనతో పోరుకులాడి మా అత్తను, సూసినా. ఇది సూసి నా కొడుకులు, నన్ను సూత్తారనుకొన్నా, కాని, అది వాళ్ళలో ఇసుమంత కానరాకనే, ఆశ్రమంలో చేరినా. నేను, సత్తే ఆశ్రమం వాళ్ళు దీనికెవ్వరూ లేరని! జాలి తలచి తగలేత్తారు. అది నా కిట్టం లేదు, వాళ్ళు నాకు, ముద్ద, పెడుతున్నారు. ఇప్పటికే నేను వాళ్ళకి రుణపడున్నా! కొడుకులకు ఆస్తులూ! తగలేసే కర్చులు, ఆశ్రమం వాల్లకా. ఇది చూసి, అందరు కొడుకులు, వాళ్ళ, తల్లులను, ఈ ఆశ్రమాల కాడ వదిలేత్తారనే, బాధతో నేనిట్టా సేయటం తప్పా! సెప్పండి. నే సెప్పేది తప్పైతే, ఈడనే ఈ సెట్టుకు కట్టి కొట్టండి. తన రకతమాంసాలు, ఇచ్చి పెంచిన కన్న తల్లికి, ఎవరు ముద్ద పెట్టకపోయినా, పర్లేదుకాని అనాద శవాలగా మాత్రం, పోనియ్యబాకండి ఇదే నా ఇన్నపం.

మా ఆయన, సమాధి పక్కనే, నా సమాధి కట్టమంటున్నా. నాకు, దినవారాలు, సేయకపోయినా పరవాలేదు. కనీసం, ఈ సమాధిలోనైనా, నా శవాన్ని పడేసి, పైన బండేయ్యండి. కట్టెలు కొనే కర్చు తప్పుతది నాకొడుకులకు. దానికి, ఇక్కడున్న మీరందరూ! సాచ్చాలు. నాది, పెద్ద ఫోటోలు ఈది సివరెట్టి దండలు వేయమాకండి. ఆ ఖర్చుతో ఆశ్రమంలో ఉన్నోళ్లకు, ఒకపూట భోజనం పెట్టండి, అది సాలు నాకనీ!" కన్నీళ్లతో వేడుకుంది పంచాయితీ పెద్దలను, శాంతమ్మ.

ఇప్పటినుండే, నీగొయ్యి నువ్వే, ఎందుకు. తవ్వుకోవటం ఇంకో పదేళ్ళు నువ్వు, బతికావనుకో, అపుడు, సూడచ్చుగా ఆ గొయ్యి, యవ్వారం, ఇంకో పెద్దమనిషి పుల్లయ్య, పొగాకు కాడను, చీలుస్తూ, వెటకారంగా అన్నాడు.

"పుల్లయ్యా! అంత ఎటకారమొద్దులే, నా కన్నా! నీకే అవసరం గొయ్యి. నువ్వు మీ అమ్మను, ఎంత బాగా, సూసావో!, నాకు మా బాగా తెలుసు. నిన్నెంత, బాగా నీ కొడుకులు, సూత్తారో! చూద్దాము" అంది శాంతమ్మ.

శాంతమ్మ కొడుకుల వైపు చూస్తూ, "మీ అమ్మ కోరిక తీర్చండి, ఆ గొయ్యేదో తవ్వి" కోపంగా అన్నాడు పుల్లయ్య. "పుల్లయ్యా! నువ్వు ఆపంటూ మీ పిల్లల చేత,నీకు ఇపుడు, సమాధి, కట్టించాలి అంతేగా పిన్నమ్మ!" అన్నాడు రాయుడు.

"అంతే! ఈ కాగితాల మీద, రాపించి మా కొడుకుల సేత, వేలిముద్రలను ఏపించనీ! కాగితాలు, తీసిచ్చింది రాయుడుకు. వాటి మీద సాచ్చి సంతకంగా, నువ్వు వుండమాకు. మనూర్లోనే అడుక్కుతినే, ఈ బిచ్చపతి, సేత వేలిముద్ర, ఏపించు. ఎందుకంటే, నీ మాదిరి కాకుండా, తను అడుక్కొచింది, తన తల్లికి పెడుతున్నాడు. నువ్వు, మీ అమ్మకు, ముద్దెయ్యకపోతే, మీ మామయ్య, సూత్తున్నాడు. ఆయన

# నాకు సమాధి కట్టండి

చేత ఇంకో సొచ్చి, సంతకం పెట్టించు.

నాకిప్పుడు, డెబ్బైఏళ్లు మా అమ్మ, ఈ వయసులోనే సనిపోయింది. ఎవరికి తెలుసు! ఆమె సాలోచ్చి నేను రేపే, పోతానేమో! మొన్న సచ్చిన, వీరమ్మ సందేలవరకు బానేవుంది. ఆ రేతిరి నాతో, మాటాడింది కూడా! తెల్లారేసరికి, లేదు. వాన రాకడ పానం పోకడ, ఎవరికి! తెలుసు. ఆ వీరమ్మ, సావే నేనిట్లా సేయటానికి, వూతమిచ్చింది. వచ్చే వారమే మొదలెట్టండి, నా సమాధి పనులని" చెప్పింది శాంతమ్మ

"అమ్మా! మమ్మలని ఇంత పెద్ద చేసి మా పెళ్ళిళ్ళు, మేనబావలకే ఇచ్చి చేసినావు. వాళ్ళు నిను సూత్తే, ఏమనరు. ఇపుడైనా మా కాడికి రామ్మా, అన్న కూతుళ్లతో! మీరు సూసినా, మీ మొగుళ్ళ ముకాల్లో మీ కొడుకులు, సూడకపోతే, మేము సూసామనేమాట నా కొడుకులకు రాకూడదనే, నేను ఆశ్రమంలో సేరాను. మీరు, మీ అత్తల్ను సూత్తే నన్ను సూసినట్టే" అంది శాంతమ్మ.

ఆ మాటలకు అక్కడందరూ! శాంతమ్మ, కొడుకుల,ముఖాల్లోకి చూస్తుంటే తలలు దించుకున్నారు కొడుకులు. పెద్దకొడుకు కొడుకు ప్రశాంతు, "నానమ్మ నిన్ను నేను చూసుకొంటాను నా దగ్గరికి రా" అన్నాడు.

"లేదులే రా మనవడా! కాటికి, కాలు జాపుకున్న, నన్ను, ఆ బస్తి తీసుకెళ్ళి యాడ ఇబ్బంది, పడతావు. ఆమాట అన్నావు, సాలురా! మీ అయ్యను, అమ్మను సరిగా సూసుకుంటే నన్ను సూసుకొన్నట్లే,"అంది శాంతమ్మ.

"ఈ వూళ్ళో, పెద్ద మదుసులను, నేను కోరేది ఒకటే. పతి ఏటా, వినాయక సవితి, సీరామనవమి, సేత్తున్నారుగా! వాటికి, గనంగా డబ్బులు కర్చు పెడుతుండారే! ఆ డబ్బులతో ఈ ఊరిలో ముసలమ్మలకు అన్నం పెడితే, ఆ తల్లుల కళ్ళలో మెరిసే సంతోసాల దీయనలు, మీకు సీరామరచ్చ.

అందరూ! ఆలోసించండి నే సెప్పిన దాని గూర్చి. అపుడు నాలాగా! ఏ తల్లి బాధ పడదంది" కళ్లనీళ్ల తుడుచుకుంటూ! శాంతమ్మ

కల్లా కపటం లేని, మడిసి శాంతమ్మ, ఉన్నదున్నట్లు సెప్పుద్ది. ఒకటే మాట,మీద వుంటది. ఎవరిని కట్టపెట్టే మడిసి కాదనుకున్నారు, అక్కడకు వచ్చిన అందరూ.

ఆశ్రమంలో కూడా ఎంతో పద్దతిగా వుండేది. వంటమనిషి వున్నా కూరలు కోసిచ్చేది. అందరూ!తలా ఒక పని సేత్తే, అందరికీ, కట్టముండదనేది. ఖాళీ ప్లాస్టికు డబ్బాల్లో మట్టిపోసి, కూరగాయలు పండించేది. తనను చూసి మిగతావాళ్ళు కూడా, పనులు చేయటం ఆరంభించారు.

శాంతమ్మ అన్నట్లుగానే, ఒక వారం రోజులకు, చనిపోయింది. ఆమె, చెప్పినట్లే సమాధి కట్టారు పిల్లలు, ఊరివాళ్ళు కలిసి.

శాంతమ్మ, చెప్పినట్లుగా ఆ వూరిలో ఎవరు! ఇంట్లో ముసలి తల్లితండ్రులకు, అన్నం పెట్టకపోయినా శిక్ష పడేట్లుగా చేసారు పంచాయితీ పెద్దలు. రాయుడు తన తల్లిని ఇంటికి తెచ్చుకుని చూసుకోసాగాడు. ఊళ్లో ఉన్న ముసలమ్మలు శాంతమ్మకు ప్రతిరోజూ దణ్ణం పెట్టుకుని ముద్ద తింటున్నారు, ఇదంతా నీ చలవేనంటూ.!

ఉత్తమ పంచాయితీగా ఎన్నికైంది శాంతమ్మ వూరు. ఒక తల్లి దీవెన్లుంటే, ఏ ఊరు బాగుపడదు! చెప్పండి. పంచాయితీ ఆఫీస్లో శాంతమ్మ ఫోటో పెట్టారు, ఆ ఫోటోలో శాంతమ్మ, తను సాధించిన విజయానికి పొంగిపోతూ, అక్కడికి వచ్చిపోయేవాళ్ళను, చూస్తూ నవ్వుతున్నట్లుగా ఉంది.

సమాప్తం

సాహితి సామ్రాట్ కథలు

# మాతంగి గోత్రస్య

కథ



పెనుమాకరత్నాకర్

నాకు ఈమధ్యే అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం మండలం బి.బి.సి. తెలుగు ఛానల్ వీడియో జర్నలిస్టుగా బదిలీ అయింది. దీన్ని బదిలీ అనేకంటే ఒక ఎసైన్‌మెంట్ కోసం పంపారనొచ్చు. ఇంతకు ముందు నేను ఖమ్మంలో పనిచేసినోణ్ణి. నా పనితనం మా పైనోళ్ళకి నచ్చి రాష్ట్రమంతా గగ్గోలు పెడుతున్న ఒక సంఘటన మీద సమగ్రంగా ఒక నివేదిక తయారు చేయటానికి నన్ను నియమించారు. బహుశా ఇది పూర్తవగానే నన్ను వేరే చోటికి మార్చొచ్చు.

ఆ పనిమీదే అమలాపురంలో అందాక గడియార స్థంభం కాడ ఆర్.ఎల్.గ్రాండ్ అనే లాడ్జిలో రూమ్ తీసుకుని నాక్కావాల్సిన సమాచారం సేకరిస్తున్నాను.

సాహితి సామ్రాట్ కథలు

# మాతంగి గోత్రస్య



ముందు కొన్ని గుడుల్లోకెళ్ళి భక్తులతో మాట్లాడి ఆళ్ళ వివరాలు సేకరించాను. ఆయా గుడుల్లో ఎక్కడైనా కులవివక్ష ఉందేమోనని పరిశీలించటానికి ఈ ప్రయత్నం.

అసలేం జరిగిందంటే ఈమధ్యే ఐ.పోలవరం మండలానికి తహసీల్దార్‌గా బదిలీ మీదొచ్చిన కటకం ధర్మరాజు భార్యా సమేతంగా ఎదుర్లంక దాటాక వచ్చే కరవాలకు లంకలోని శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరీ సమేత రాజరాజేశ్వర స్వామి వారి గుడిలో ప్రధమ అభిషేకం చేయించుకోవాలని తెల్లవారుజామునే వచ్చాడట సిబ్బందితో సహా! ఆయన కంటే ముందే ఆయన సిబ్బంది ఎళ్ళి ఆలయ ప్రధాన అర్చకులు కాగిత శివ సుబ్రహ్మణ్యం గారికి చెబితే ఆయన కొత్తగా ఒచ్చిన అర్చకుడు కొడమంచిలి భీమశంకరానికి పురమాయించారట.

గుడి ఎదురుగా ఉన్న గణపతి పూజా సామాగ్రి అని బోర్డు రాసున్న కొట్లోంచి అభిషేకానికి కావాల్సిన పంచామృతాలు, కొబ్బరికాయలు, తమలపాకులు, బెల్లం ముక్క, వక్క, హారతి కర్పూరం, విభూది, వట్టివేళ్ళు, గంధం, సెంటు, లావెండర్, రోజ్ వాటర్, పసుపు, కుంకుమ, అగరబత్తి అన్ని స్వయంగా కొనుక్కున్నారు. గుడి లోపలికెళ్ళగానే ఈశాన్యం మూల కుళాయి దగ్గర కాళ్ళు, చేతులు, తల కళ్ళు కడుక్కుని విభూది, గంధం బొట్టెట్టుకుని పట్టుపంచె కట్టుకుని అభిషేకానికి సిద్ధపడ్డారు ధర్మరాజు జంట. ఆయన్ని ఆళ్ళావిడిని అలా చూసినోళ్ళకి ఆళ్ళు ఏ బ్రామ్మలో అనుకుంటారు తప్ప, ఆళ్ళ అసలు కులం ఎవరూ పసిగట్టలేరు. కౌంటర్ లోకెళ్ళి ప్రథమ అభిషేకం టికెట్ కొనుక్కొచ్చాడు అటెండర్ కోలా రామయ్య. ఆఫీస్ సబార్డినేట్ నామారపు ఆనందరావు అర్చకుడిని మాటాడి భార్య భర్తలిద్దరూ కూర్చోటానికి దర్భతో చేసిన చాప, పూజా ద్రవ్యాలు తీసుకోటానికి ఇత్తడి పళ్ళాలు, ఆచమనం చెయ్యటానికి రాగి చెంబు, చెంచాలు అన్నీ తెచ్చి పెట్టాడు.

ప్రధానార్చకులు కాగిత శివసుబ్రమణ్యం గారు రాలేకపోవటంతో ఆరోజుకి పూజా కార్యక్రమాలన్ని కొడమంచిలి భీమశంకరమే చేస్తున్నాడు. అతనే వచ్చి పూజ ప్రారంభించటానికి ముందు ఆచమనం చేయించి పూజ ప్రారంభించి గోత్ర నామాలడిగినపుడు కటకం ధర్మరాజు తమ గోత్రం "మాతంగి" అని చెప్పటంతో భీమశంకరం మొఖంలో రంగులు మారాయి. గణపతి పూజ ఆ తర్వాత ఏకదార రుద్రాభిషేకం తూతూ మంత్రంగా కానిచ్చేసేడు. మంత్రాలు కూడా సగం చెప్పకుండానే అభిషేకం అయింది అనిపించేడు. ఇవేమీ తెలీని ధర్మరాజు పూజ అయ్యేక నిత్యాన్నదాన పథకానికి పదివేలు విరాళం ఇచ్చి తీర్థ ప్రసాదాలు పుచ్చుకుని తృప్తిగా చండీశ్వర స్వామిని దర్శించుకుని ఇంటికొచ్చేరు.

ఇది జరిగిన రోజు కటకం ధర్మరాజు గుడినించి వెళ్ళిపోయేక అతని గురించి అతని కులం గురించి తెలుసుకుంటే అతడు దళితుడని వీరభద్రస్వామికి ఆరోజు ప్రధమ అభిషేకం దళితుడితో జరగటం మైల అని ఆలయ సిబ్బందికి అనిపించి గుడిని కడిగేసి, ఆ తర్వాత గోపంచకంతోనూ, గౌతమీ నదిలోంచి తెచ్చిన గంగాజలంతోనూ గుడి అంతా ప్రోక్షణం చేసారు. ఈ విషయం ముందు ఊరంతా ఆ తర్వాత యూట్యూబ్ పుణ్యమాని రాష్ట్రమంతా పాకింది. ఇంతంటే అంత చేసే యూట్యూబ్ ఓళ్ళు కావాల్సినదానికంటే ఎక్కువే మసాలా కలిపి రకరకాల తంబ్‌నెయిల్స్ పెట్టి ఈ విషయాన్ని వైరల్ చేసేసారు. పాపం అభిషేకం చేసిన భీమశంకరం కనబడకుండా పారిపోయేడు. రాత్రికి రాత్రే ఆ గుడి, ఆ తహసీల్దారు పాపులర్ అయిపోయేరు.

మామూలుగా అయితే తహసీల్దారు ధర్మరాజు అంత వివాదాస్పదమైనోడు కాదు కాబట్టి అతని పేరు ఆఫీసులో

# మాతంగి గోత్రస్య



పన్చేసినోళ్ళకి తప్ప సామాన్యులకే తెలవదు. అలాంటిదిప్పుడు రాష్ట్రమంతలా మార్మోగిపోతుంది. అతనికి మద్దతుగా దళిత సంఘాలు ర్యాలీలు చేస్తున్నాయ్, ఇదే అదును అని కొన్ని చానళ్ళు చర్చలు నిర్వహిస్తున్నాయి. అందరూ ఆ గుడి అర్చకులని అరెస్టు చేయాలంటూ గోల చేస్తున్నారు. నిజానికి ఈ ఎసైన్‌మెంట్ నాకివ్వటానికి కూడా ఒక ప్రత్యేక కారణమేంటంటే నేను దళితుడినే ముఖ్యంగా ధర్మరాజు గారి ఉపకులం మాదిగ, నాది అదే! అందుకే దీన్ని మరింత రాజేసి మా చానల్‌కి ఓ మూడు శాతం టి.ఆర్.పి. పెంచుతాననేమో మాఓళ్ళు నాకప్పగించారు దీన్ని. నేను కూడా ముందుగానే నిర్ణయించుకున్నాను ఏమాత్రం నిజమని తెలిసినా ఆ ఆలయ అర్చకులని అరెస్టు చేసేదాక వొదలకూడదని దీనికి మరింత మసాలా దట్టించాలని.

తాసిల్దార్ గారికి ఫోన్ చేస్తే ఆయన "వివరాలు ఆఫీసులో వద్దు ఇంటికి రండి ఏ ఇబ్బంది లేకుండా మనసు విప్పి మాటాడుకుందాం మీ దగ్గరేమీ దాచను" అన్నారు. ఆయనలా మాటాడటానికి కారణం "నేను మీ కులము సార్" అంటూ నా పూర్తి పేరు చెబితే మా ఇంటి పేరోళ్ళు ఆయనకి బంధువులేనంటూ, ఆప్యాయంగా మాటాడేరు. "మజ్జానం భోజనానికి రండి ఇంట్లోనే చేద్దిరి గాని" అంటూ పిలిచేరు. ఆయన ఆప్యాయతకి ఆనందమేసింది. ఆయన చెప్పిన అడ్రస్ ప్రకారం కారేసుకుని ముమ్మిడివరం లోని గొల్లపుంత, చాకలిపేట, ఆచంటోరి వీధి దాటుకుని రాజులుండే రామరాజునగర్‌లో రెండతస్థుల సిమెంట్ కలర్, బ్లూ కలర్ లతో ఆల్టెక్ చేసిన డాబా దగ్గర కారాపి లోపలికెళ్ళాను. అక్కడికెళ్ళేసరికి కింద ఒక హాలు పార్కింగుకి స్థలం ఉండి పైకెళ్ళగానికి మెట్లున్నాయ్. పైకెళ్ళాళని అర్ధమై మెట్లెక్కుతుంటే ఆ మెట్లమీద కూర్చుని ఓ పన్నెండేళ్ళ వయసు పిల్ల మాసిపోయిన బట్టలతో జుట్టు చెరిగిపోయి చెమటతో బట్టలు తడిసిపోయి ఉంది. లోతు గిన్నెలో అన్నమేసుకుని తింటంది. అప్పటికి టైమ్ మజ్జానం మూడవుతుంది. నేను వేరే పనులవల్ల భోజనానికి లేటుగా వస్తానని ముందే చెప్పేను, ధర్మరాజు గారు సరేనన్నారు.

ఆ పిల్ల నన్ను చూసి గిన్ని పక్కనెట్టి కంగారుగా లేచి నిలబడిరది బయింబయింగా. నాకు ఆ అమ్మాయిని చూసి జాలేసింది. "ఎవరమ్మా నువ్వు ఎందుకంత కంగారు పడుతున్నావు?" అనడిగాను. "అయ్యగారు నేను ఈ ఇంటి పనిమనిషిని అయ్యిగారు మీరొత్తారని చెప్పేరు. మీరు తినేసి ఎల్లిపోయేక నన్ను కూడు తినమన్నారు. పొద్దుటినించి ఏమీ తినక కళ్ళు తిరుగుతుంటే ఆగలేక తినేత్తున్నాను. మీరింక రారు అనుకున్నానండి సెమించండి సార్" అంది. "ఏం పర్లేదులే నేను చెబుతానులే మీ అయ్యగారికి, సరే కానీ ఇంట్లో కూర్చుని తినొచ్చుకదా ఇలా మెట్ల మీద కూచ్చుని తింటమేంటి?" అనడిగితే "అమ్మగారు ఇక్కడే కూకుని తినాలని చెప్పేరు నేను పనిలో జాయనయ్యి రొండేళ్ళైంది ఇప్పటిదాకా ఎప్పుడు ఇంట్లో కూకుని తినలేదు సార్" అంది. "అదేంటి ఆయన ఈ ఊరొచ్చి మూడు నెల్లే అయిందికదా, నువ్వు రెండేళ్ళ నించీ పన్జేత్తాన్నానంటున్నావంటే?" "అంటే మా అయ్యకి జబ్బు చేసినపుడు మాయమ్మ అయ్యిగారి దగ్గర ఇరవై వేలు తీసకుంది అది తీరాలంటే ఉంకో ఏడాది పన్జేయిలంట సార్ అందుకే ఇక్కడ పన్జేత్తన్నాను" అని చెప్పింది. "నీ పేరేం పేరమ్మా" అనడిగితే ఆ పిల్ల తన పేరు "పల్లేటి సీతాలని ఆళ్ళ నాన్న ఖమ్మంలో ఉన్నపుడు ధర్మరాజు గారి ఆఫీసెదురుగా చెప్పులు కుట్టీవోడని అలా అయ్యిగారు పరిచయిమని చెప్పింది". అప్పుడర్ధమైంది నాకు ఆ పిల్ల కూడా మా కులమే అని. "నిన్ను అయ్యిగారు అమ్మగారూ బాగా చూసుకుంటారా?" అనడిగితే "బాగానే చూసుకుంటారని" చెప్పింది. ఆ పిల్లని పరిశీలింతే చేతుల మీద తట్లు చూసి అడిగితే "ఇందాక సామాన్లు కడిగాక సామాన్లు సద్దుతుంటే పింగాణి కప్పు కిందపడి పగిలిందని

# మాతంగి గోత్రస్య



అమ్మగారు కొట్టారని'' నసుగుతా చెప్పింది. చెబితే మళ్ళీ ఏ ప్రమాదం ముంచుకొత్తదో అని భయపడతా ''సరే భోజనం చెయ్యి నేనెళ్ళి మీ అయ్యిగారితో మాటాడి వత్తాను'' అంట వెళ్ళాను. నన్ను చూసి లోపలికి ఆహ్వానించాడు ధర్మరాజు. ''ముందు భోజనం చెయ్యండి తర్వాత మాటాడుకుందాం'' అంటా భోజనం వడ్డించింది ఆళ్ళావిడ ఇంతలో ''సీతాలు ఎక్కడ చచ్చావే'' అంటా అరుపులు ఆ పిల్ల కంగారుగా చెయ్యి లంగాకు తుడుకుంటూ భయపడతా వచ్చి నించుంది. ''తర్వాత తిందిగాని అన్నాను ఆగలేక పోయావే దొంగముండా'' అంటా తిట్లు లంకించుకుంది. నేనంతా అసహనంగా గమనిస్తున్నాను. నేను భోజనం చేస్తుంటే ఆ రోజు గుడిలో ఏం జరిగిందో అంతా వివరంగా చెప్పేడు ధర్మరాజు. నాకు తెలిసింది అతను చెప్పింది ఒక్కటే! ఏ మార్పు లేదు. అంతా అయ్యేక ''ఈ పిల్లెవరు సార్'' అనడిగేను ''మా బంధువులమ్మాయ్ తల్లి తండ్రి లేకపోతే మనము పెంచుతున్నాం'' అంటా ఆ పిల్ల జీవితం ఉద్ధరిత్తున్నట్టు చెప్పేడు.

అంతా అయ్యాక ''సార్ మీకు జరిగిన అవమానం కోసం మన కుల సంఘాలన్నీ ఆ అర్చకులని అరెస్ట్ చేయాలని కులవివక్షకి వ్యతిరేకంగా పోరాటం చేత్తన్నాయ్ కానీ మీరు మన కులంలోనే పేదోడైనోడి కూతురిని చైల్డ్ లేబర్, బాండెడ్ లేబర్‌గా కొనుక్కున్నారు ఇవన్నీ పక్కనెడితే ఆ పిల్ల కూడా మన కులమే వర్ణ వ్యవస్థ మీద పోరాటం చేస్తున్న మీరు వర్ణ వ్యవస్థకి ఆజ్యం పోస్తున్నారు. నేను మీ దగ్గరకి రాకముందే పూర్తిగా మీ గురించి తెలుసుకునే వచ్చాను. ఆ పిల్లతో మాట్లాడి సీక్రెట్‌గా వీడియో కూడా తీసాను'' అంటా జేబులోంచి పెన్ కెమెరా చూపించేను. ''ఇక్కడికి రాకముందు నేనూ కులాభిమానంతోటే మీకు జరిగిన అవమానాన్ని హైలైట్ చేద్దామనే వచ్చేను. కానీ ఆ పిల్ల గురించి తెలిసాక, చూసాక అసలు అరెస్ట్ చేయాల్సింది ఆ అర్చకులైన అర్చకుల్ని కాదు మిమ్మల్ని అని అర్థమైంది. ఆ అమ్మాయిని నాతో పంపించేసి ఆ గుడి విషయం మీకేమీ అవమానం జరగలేదని సమస్య ఇక్కడితో ఆపెయ్యమని చెప్పండి. నేను ఆ వార్త టెలికాస్ట్ చేస్తాను. లేదంటే మీ ఇష్టం తర్వాత ఏమైనా జరగొచ్చు'' అంటా ముక్తాయించాను.

మొత్తం విన్న ధర్మరాజు గారు ఆళ్ళావిడ నేను చెప్పిన దానికి ఒప్పుకున్నారు. వాళ్ళ అభ్యర్థనతో కూడిన వార్త టెలికాస్ట్ చేసారు టి.వి.చానళ్ళు. సమస్య స్విచ్ఛాఫ్ చేసినట్టు టక్‌మని ఆగిపోయింది. సీతాలుని తీసుకుని ఆళ్ళింటికెళ్ళ. ఆళ్ళ అమ్మ నాన్న అడిగినట్టే ఆ పిల్లని ''గురుకులం''లో జాయిన్ చేసాను. ఈ పని నాకెంతో వృత్తి సంతృప్తినిచ్చింది. వర్ణ వ్యవస్థ గురించి పోరాటాలు చేసే పెద్దలు అంతర్గతంగా కింద కులాల్లో బుసలు కొడుతున్న వర్ణ వివక్ష గురించి కూడా పట్టించుకుంటే చాలామంది జీవితాలు బాగుపడతాయ్.

★★★★

సాహితి
సామ్రాట్
కథలు

# ఇళావని

కథ



రాజులపల్లి ప్రతాప్ రెడ్డి

గోదావరీ నదీ తీరాన , పైఠాన్ నగరానికి సమీపం లో వున్న కర్పసిపురం నివాసి ఇళ ఒక తెలుగు తరుణి. ప్రతిష్ఠానపురం శాతవాహనుల రాజధానిగా వున్న నాటినుండో, అంతకు ముందే వందల ఏళ్ల క్రిందటి నుండో తర తరాలుగా అక్కడే నివసించే తెలుగు రైతు కుటుంబపు ఆడ బిడ్డ. పత్తి పండించే ఆమె కుటుంబానికి తిండికి లోటు లేదు గానీ, వారు గొప్ప ధనవంతులేమీ కాదు. ఆమని కాలం ; పత్తి తీసే సమయం. కొన్ని వారాల్లో పైఠాన్ నుండి బంగారు , ఇతర వస్తువులతో పత్తిని , ధాన్యాలను ఇచ్చిపుచ్చుకోవడానికి టోకు వ్యాపారులు, కొనుగోలుదారులు వచ్చే రోజులు. అంతలోగా పత్తి ముడియాలు సిద్ధంగా ఉంచాలి. పత్తి తీసే పని వేగంగా సాగుతోంది .

కానీ ఇళ పొలం లో లేదు . గోదావరి ఒడ్డున కూర్చొని వుంది.

“విసుగొచ్చేసింది “ – తనలో తానే బిగ్గరగానే గొణుక్కుంటోంది .

# ఇళావని



ఆమె మనసు లో చెదురుమదురు గా కదులుతున్న ఆలోచనలకు ప్రతిబింబమా అన్నట్లు , ఆమె చిక్కటి కురులను కదిలిస్తూ గాలి జోరుగా వీచింది. ఆలోచనలో మునిగి వున్న ఆమె కుడివైపు నుండి ఓ చేయి ఆమె కళ్ళను మూసే ప్రయత్నం చేసింది. క్షణం లో జాగ్రత్తపడ్డ ఇళ తన ఎడమ వైపుకు పల్టీ కొడుతూ , ఆ చేతిని పట్టుకుని లాఘవంగా, గట్టిగా ముందుకు లాగింది. సాము, గరిడీ నేర్చిన ఆమెకు ఇలాంటివి వెన్నతో పెట్టిన విద్యలే. ఆ ఒడుపుకు దభేలున ఇసుకపై ముందుకు పడ్డాడో యువకుడు ;

“భళా ! ఇళా !! నువ్వు నేర్చిన యుద్ధవిద్యలేవీ వృథా పోలేదు సుమా “– అని బిగ్గరగా నవ్వాడు ఆ యువకుడు .

“ ఓహ్ విక్రమ్ ! ఎప్పుడొచ్చావు ?” – ఆశ్చర్య పోయింది ఇళ.

“ ఇప్పుడే ; పొలం లో నీవులేకపోతే నిన్ను వెదుక్కుంటూ వచ్చా . ఎకిమీడు పని పై పైఠాన్ కు వచ్చా “ – ఇంకా నవ్వుతూనే జవాబు చెప్పాడతను .

విక్రమ్ రాయగఢ్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ రాజసౌధం లో పని చేస్తాడు . అతను ఇళ కు బావ ; కర్పసిపురం వాడే .

“రాజసౌధం లో మీరు అన్ని వసతులూ అనుభవిస్తారు . కానీ, సామాన్య ప్రజలు ... ముఖ్యంగా ఆడవాళ్ళ కష్టాలు పట్టించుకోరు. మగవాళ్ళకెంతైనా ఆడవాళ్లంటే అలుసే !” – మూతి త్రిప్పింది ఇళ .

“ అబ్బే ! అలాంటిదేమీ లేదు .... “– అతను ఇంకా ఏదో చెప్పబోతుండగానే కలుగ జేసికుంది ఇళ .

“ఏం జేశారు మీరు ? శివాజీ మహారాజ్ స్వరాజ్యానికి సమరం ప్రకటిస్తే , ఆడవాళ్లు ఎన్ని కలలు కన్నారు . ఆయన పట్టాభిషేకంతో వారి ఆకాంక్షలు రెట్టింపయ్యాయి . ఇప్పటికి ఐదేళ్లయినా స్వాతంత్ర్యం మగవాళ్లకే ! మాకు రెండో దర్జీ నే . కూలి , ఆస్తి , సంఘం లో హోదా , మత పరమైన పూజాపునస్కారాల్లో కూడా వివక్షే ! చాలా సార్లు , బానిసల కంటే హీనం. కుటుంబానికి , సమాజానికి మా విధేయతను , కృషిని , సహాయ సంపత్తిని – ఎవ్వరూ పట్టించుకోరు . మా స్థితి ని మెరుగు పరచడానికి ఎవ్వరూ , ఏమీ చెయ్యరు .” – ఆమె మాటల్లో కోపం ప్రస్ఫుటిస్తోంది.

“ నీ మాటలు నిజమే గానీ , మేమంతా రాజాస్థానం లో అర్భకులం ; ఏ అష్ట ప్రధానో లేదా మహారాజా గారో ఉత్తర్వు జారీ చేస్తే తప్ప , ఇలాంటి విషయాలు కొలిక్కి రావ్ “– సమాధాన పరచపోయాడతడు .

“రాజు గారి దృష్టికి మీరెందుకు తేకూడదు “– ప్రశ్నించింది ఇళ .

“ అది అలా జరగదు “– అన్నాడతడు

“ మరి మా కష్టాలెలా తెలుస్తాయి రాజు గారికి”– అమాయికంగానే అడిగింది ఇళ .

“ ఓ అవకాశం వుంది ; గోప్యంగా ఉంచాలి సుమా !”– అంటూ దగ్గరకి పిలిచి ఇళ చెవిలో తగ్గు స్వరం లో ఏదో చెప్పాడు .

“ విన్నవించుకో !”– సలహా ఇచ్చాడు విక్రమ్ .

“ ఉహు ! అలా కుదర్దు .... ఇంకేదైనా భిన్నంగా ఆలోచించాలి . “– అడ్డంగా తల ఊపింది ఇళ .

“ ఉగాదికి పదిహేను రోజులున్నాయంతే . ఏం చేస్తావో తెలియదు . వెధవ పనులేమీ చెయ్యొద్దు . మొదటే నీకు సాహసమెక్కువ . రాజరికంతో చెలగాటం కత్తిమీద సాములాంటిది . తప్పు జరిగిందో తలే పోతుంది . “–అన్నాడతడు .

కానీ , ఇళ ధైర్యం కోల్పోలేదు . వాళ్లిద్దరూ మాట్లాడుకుంటూ అతని గుర్రం వైపు వెళుతుంటే , దగ్గిరి పొలాలలో పనిచేసే ఆడవాళ్లు పాడే పాట వీనుల విందుగా వినిపిస్తోంది .....

**సాహితి సామ్రాట్ కథలు**

# ఇళావని

"తల్లి యమున సుడులు తిరిగె వేగంగా ,

తమకమున రాధ జుంకీలూగె మెల్లంగా

తటిలో, కృష్ణ గన్న త్రుటిలో రాధకు తన్మయత్వం ,

దరిలో, దరిదాపుల రాధ జూసి కృష్ణునికి పారవశ్యం

గోపాలుడు గోవని – గోవృషభపు పొదుగు వెదికె,

చెలువపు చెలి చెలగున వొట్టి కుండ వెన్నజిలికె

పెల్లుబికే ప్రేమ గోదారి దరి, దారి తప్పిరిద్దరూ – ఈ సరణి,

అల జనార్దన గురువు ఇల దొరికిన ఏకనాథుని భక్తి భావ కరణి"

★★★

సూర్యుడింకా కొండ దిగలేదు . నీరెండ నిండుగుంది . గూళ్లకు చేరుకునే గువ్వల కువకువలు ఎక్కువవుతున్నాయి . దూరాన్నుండి గుర్రాల సకిలింపులు వినిపిస్తున్నాయ్ . సంజె హంగుల్లో శిబిరాలు రంగు సంతరించుకున్నాయి .

శిబిరాల నడుమ "హిందూ హృదయ సామ్రాజ్య నేత , హైందవ స్వరాజ్య నిర్మాత, మహామాత జిజియా మాతా సంజాత , క్షత్రియ కులవంత సింహాసనాధీశ్వర , మహారాజాధిరాజ, యోగిరాజ , శ్రీమంత శివాజీ మహారాజా – జయహో ! విజయహో!!" వంది మాగధుల విజయ స్తుతి ప్రతిధ్వనిస్తోంది .

భల్లారులు , చోప్దారులు , ప్రతీహారులు తలలు వంచి 'ముజ్రా' సలుపుతూ " మహారాజా విజయ్ అసో ( మహారాజుకు విజయం )" అంటూ జయ ,జయ ధ్వానాలు చేశారు. శుభ్రంగా వున్న కొల్హాపూర్ జోళ్ళు, తళ , తళ ఒరలో మెరుస్తూ , నడుమున వేలాడుతున్న తుల్జా భవాని ప్రసాదిత ఖడ్గం హుందాగా వాళ్ళను దాటి వెళ్లడమే వాళ్లకు కన్పించింది.

శివాజీ మహారాజు దర్బారులో ప్రవేశించాడు . ఆయన చుట్టూ అయన అంగ రక్షకులు జీవా మహాలే , సర్వ సైన్యాధిపతి హంబిర్రావు మోహితే, ఆయన దళపతి దర్యాఖాన్, పీష్వా ఇతర ముఖ్య అతిథులున్నారు. జీవా మహాలే వెనుకే విక్రం కూడా వున్నాడు .

కలశాలు మోసుకుని వస్తూ, మంత్రాలు వల్లిస్తూ పురోహితులు , పూలు , చందనం , పూజా సామాగ్రి తరలిస్తున్న సేవకులు ఒక ప్రక్కగా ఒదగగా , శివాజీ ఓ పెద్ద తెర ముందు నిలబడ్డాడు. తెరను మెల్లిగా క్రిందికి దించారు . వాద్యకారులు కొమ్ములు పూరించారు ; కాహళికులు బిగ్గరగా బాకాలు ఊదారు . తెర వెనుక క్రమేణా తన ఏడు చేతుల్లో ఆయుధాలు , ఎనిమిదవ చేతిలో తను ఖండించిన మహిషాసురుని తలను పట్టుకున్న, భయం రేకెత్తించే రీతిలో బీభత్సంగా తుల్జా భవాని విగ్రహం కనిపించింది. కోపంతో వెలికి వస్తున్నాయా అన్నట్లు దేవి వెండి కళ్ళు తళ, తళ మెరుస్తున్నాయి . తెర క్రిందికి దించినప్పుడు, భవానీ దేవి నడుం స్థాయి లో జిజా మాత చిత్రపటం కనిపించింది .

"జై తుల్జా, జై అంబా , జై భవానీ ...... జై జిజియా మాతా ! " జయకారాలు మిన్నంటాయి .

తుల్జా భవానీ, జిజియా మాత లిద్దరికీ శివాజీ పూలు సమర్పించాడు. ఒక వృద్ధ పురోహితుడు కూడా ఇద్దరికీ పూలు అర్పించాడు. మిగతా పురోహితులు మంత్రాలు చదువుతుండగా , ఆ వృద్ధ పురోహితున్ని ఓ సింహాసనం పై ఆశీనుని చేశారు.

ఇంకాస్త ఎత్తులో శివాజీ తన సింహాసనాన్ని అధిష్టించాడు . శివాజీ సైగతో ఓ ఉన్నతాధికారి రాజ శాసనాన్ని చదవసాగాడు.

" జంబూ ద్వీపే , భరత ఖండే , భరత వర్షే , గోదావరి తీరే , ప్రతిష్ఠానపురే, రాజ్యాభిషేక శకే, సిద్దార్థి నామ సంవత్సరే , చైత్ర మాసే , రవి వారే

# ఇళావని

, గుడి పడ్వా శుభ సందర్భే , శ్రీ శాహాజీ సుపుత్ర , మహారాజాధిరాజ , యోగిరాజ , శ్రీమంత ఛత్రపతి శివాజీ మహారాజ్ ముద్రతో అధీకృతం చేయబడిన ఈ ఫర్మానా ఏమనగా , వారే తమ స్వహస్తాలతో సమగ్ర విద్య పారంగతుడూ , ఈ ప్రాంతపు ప్రసిద్ధ పురోహితుడూ అయిన శ్రీ కవ్లే పండితుని మరాఠా సామ్రాజ్యపు ఆస్థాన పురోహితుని గా నియమిస్తూ , అభిషక్తుని చేస్తున్నారు.”

ఇంతలో మిగతా పురోహితులు మంత్రాలు చదువుతూ శివాజీ మీద , కవ్లే మీద పవిత్ర జలాన్ని చల్లారు. శివాజీ లేచి నిలబడి నారికేళంతో వున్న కలశాన్ని , పసుపు, కుంకుమ , కదళీ ఫలం , తమలపాకులూ, వక్కలూ వున్న వెండి పాత్రతో కవ్లే కి సమర్పించాడు. బంగారు జరీ వున్న ఓ పట్టు శాలువాను కూడా ఆయనకు కప్పాడు .

కవ్లే వినమ్రంగా వాటిని స్వీకరించి , కుడి చేతి నెత్తి “ అమ్మ తుల్జా భవాని నీకు జయం చేకూర్చుగాక మహారాజా !” అని ఆశీర్వదించాడు .

శివాజీ ఆయనకు కైమోడ్చి నమస్కరించాడు.

పిదప అక్కడ చేరిన పౌరుల వైపు తిరిగి , వారిని ఉద్దేశించి ఇలా అన్నాడు .

“నా ప్రియ పౌరులారా ! అమ్మ భవాని ఆశీర్వాదం వల్ల అంతా సుభిక్షమే నని విశ్వసిస్తాను. జల్నా వెళుతూ నేను పైథాన్ లో ఆగాను. పైథాన్– ఆంధ్ర శాతవాహనుల కాలం నుండి– ఎన్నో ఏళ్లుగా పవిత్ర మోక్ష తీర్థం; నా హృదయానికి చాలా దగ్గరయింది కూడా . మనందరి చే గౌరవించబడే పండితుడూ , జ్ఞానీ ఐన శ్రీ కవ్లే పండితుని విద్వత్తు ను గుర్తిస్తూ మన హిందూ సామ్రాజ్యపు ఆస్థాన పురోహితుని గా నియమించాం. ఇది పైథాన్ ప్రతిభకే సమ్మానం.

“ జై ఆయీ తుల్జా భవాని , జై హైందవీ స్వరాజ్ , బోలా భవాని మాతేచ ఉదో, ఉదో “– పిలుపు నిచ్చాడు శివాజీ.

ప్రజలు జేజేలు కొట్టారు.

విక్రమ్ ఇళ కోసం వెదికాడు. ఆమె ఎక్కడా కనిపించలేదు. ఆమె పథకమేమిటో తెలియలేదు. ఎప్పుడొస్తుంది ? ఏం చేయబోతోంది ?? సభ ముగియ బోతోంది. అశాంతి అలుముకొంది అతణ్ణి .

సంబరాలలో భాగంగా అక్కడే ఏర్పాటు చేసిన వేదిక . శివాజీ తో సహా అందరూ వేదిక ముందు , సముచిత స్థానాల్లో ఆసీనులయ్యారు.

తెర ముందు , ఒక సూత్రధారుడు రాజుకు సవినయంగా ‘ముఝురా’ చేస్తూ , ఓ నృత్య నాటిక ప్రారంభమౌతుందని ప్రకటించాడు.

వినాయకునికి , సరస్వతికి వందనార్పణ ముగియగానే , మెల్లిగా తెర తీయబడింది. దివటీల తో వేదిక ప్రకాశవంతంగా కనిపిస్తోంది.

ముసుగుతో ముఖాలు కప్పుకున్న కొందరు తరుణులు నృత్త భంగిమలో శిల్పాల లాగా నిల్చొని వున్నారు . ఇరు వైపులా వాద్య విద్వాంసులు , గాయకులు , సంగీతస్రష్టలు కనిపించారు. సాంప్రదాయ సంగీతం మంద్ర స్థాయిలో ప్రారంభం కాగానే , దానికనుగుణంగా వృత్తాకారం లో నాట్యం చేస్తూ ఆ తరుణులు మెల్లిగా వారి మేలి ముసుగులు తొలగించారు.

ఓహ్ ! ముఖ్య నటీమణి ఇంకెవరో గాదు ; అక్షరాలా ఇళ. విక్రమ్ ఆశర్యపోయాడు ; అతడి కుతూహలం మరింత ఎక్కువైయ్యింది.

ఇళ వేదికలో, ముందుకొచ్చి శివాజీ మహారాజ్ కు వినమ్రంగా ‘ముఝురా’ చేసింది . కవ్లే మొహం మీద ఓ దరహాసం మెరిసింది .

లావణి సాంప్రదాయ రీతి లో యువతులు పాట పాడుతూ, నాట్యం చేయసాగారు .

# ఇళావని

"జయహో , జయ జయహో రాజా
శివాజీ – జన నాయకా !

జయహో మేరు కీర్తి సాంద్ర ,
హైందవీ స్వరాజ్య వైతాళికా !!

మహిళకు గౌరవం, మన సమ
సమాజ ఘన సంప్రదాయం;

ఘోష , లోప , మైత్రేయి , గార్గి –
సుజన పాండితీ గరిమ ప్రదేశం,

సంస్కృతీ, చరిత ల వారసత్వ
వేదిక – మన భారత దేశం ॥
జయహో॥

తల్లి పేరునే మేళవించి, తా
గారవించె సార్వభౌముడు ,

తొల్లి భరతవర్ష సామ్రాట్
చంద్రగుప్త మౌర్యుడు ;

ప్రతిష్ఠానమునకే ప్రతిష్ఠ కూర్చిన
అలనాటి శాతవాహనులు ,

అమ్మపేరునే ముందుగ దాల్చిన
శ్రీ గౌతమీ పుత్ర , శ్రీ వాసిష్ఠీ పుత్ర –
మన ధన్య జనులు ॥జయహో॥

మమ్మేలే ఎకిమీడా ! ఎదురులేని
మా రేడా ! !!

సుస్థిర , సుభిక్ష , సురాజ్య గీత
గాత్రుడా ! !!

జీజా మాయి పుత్రుడా , తుల్జా
మాతా అనుగ్రహపాత్రుడా !!

సర్వ సమాన న్యాయ అభి నేత్రుడా
!!

పాట ఒక్క క్షణం పాటు ఆగింది .
సంగీతం విషాదాన్ని సూచిస్తోంది
. గాయనీమణుల గొంతులు
గద్గదమయ్యాయ్.

శత్రువీరుల గుండెలలోనే
కొలువుదీరినావా ?

అమ్మలక్కల ఆక్రందనలు నీ నెలవు
చేరలేవా ??

అతివల బదుకు పశువులకన్నా అతి
హీనమాయె;

పురుషుల ముందు బానిస పగిది,
భవిత క్షీణమాయె ॥జయహో॥

నేసే ఆమె హస్తకౌశలం – మెచ్చిరి
దూరపు రోమనులు,

నేతల దాచిన పైకము సైతము
–తాగిరి తీరపు దమనులు

బంగరు జరి నే మించిన కుశలత
– ఆమె ఘన నైపుణి,

రంగరు చీరెల నాణ్యత మెచ్చిరి
ఎల్లరు – ఈ జనావని ॥జయహో॥

మండుటెండలో పత్తిని తీసే వనిత,
జన్మ ప్రదాత !!

తీరని బాధను నుదుటే వ్రాసెను
తరుణికి పురుష విధాత !

తనలో సగమని జగతికే చాటే
మహాదేవదేవుడు ,

అందుకె ఆమెకు సగమే దొరికెను
మహి లో కూలి ఇపుడు

కని, పెంచెనే కడివెడు పిల్లల, కంటికి
రెప్పల ఇంటిని కాచే ఇల్లాలు ,

పరువే కరువై , పాట్లకు గురియై ,
బదుకే బరువై –గతి లేని పేదరాలు
॥జయహో॥

అల్లన సాగే యానపు వడిలో ,
అలుపు లేని నెచ్చెలీ

తల్లీ , చెల్లీ , పాలవెల్లి – ఆమె క
ల్యాణ కల్పవల్లీ;

మరి ఎందుకు ఈ పురుష వివక్ష?

ఇదేనా సురాజ్య పోరాటపు భిక్ష
!!!??? ॥జయహో॥"

ఆటా , పాటా సాగుతుండగానే , ఓ దృశ్యం అందరినీ ఆకర్షించింది . నాట్యగత్తెకతె ఒక పెద్ద చిత్రపటాన్ని పట్టుకుని వేదిక ముందు వైపున నిల్చున్నది . ఆ చిత్రం లో తుల్జా భవాని , జీజా మాత ల ముందు శివాజీ ప్రార్థన చేస్తున్నాడు . పీక్కుపోయిన కళ్ళనుండి నెత్తురు కారుతుంటే , పాలిపోయిన మొహం తో , చిరిగిన దుస్తుల్లో , శృంఖలాలలో బంధించబడిన ఓ మహిళ , శివాజీ కాళ్ళను

సాహితి సామ్రాట్ కథలు

# ఇళావని

బతిమాలుతున్నట్లు గట్టిగా పట్టుకుని వుంది . జిజాబాయి ఆమె వైపు దీనంగా , జాలిగా చూస్తోంది . భవానీ మాత ఎనిమిది చేతులూ , ఆమె వైపే వేలు చూపిస్తున్నాయి . శివాజీ మాత్రం భక్తి తో కళ్ళు మూసికొని ప్రార్థన చేస్తున్నాడు

పాట కొనసాగింది ....

"కళ్ళు మూసి , అమ్మపూజలో మునిగిన అవనీ జన నాయకా !

కళ్ళు తెరిచి ఈ అమ్మల గోడు ఇక వినవా మా ఏలిక

మహిళల పట్ల ఈ వివక్ష , చాలు , చాలు, చాలిక

కట్టడి జేసి , కైయూత నిచ్చి కరుణతో కాపాడవా మమ్మిక "

బృందగానం ఉచ్ఛ స్థాయిలో ఆ చరణాన్ని మరో సారి పాడింది. చిత్రపటం పట్టుకున్న నటి ఇంకాస్త ముందుకు వచ్చి , దివటీల కాంతిలో అందరికీ మరింత స్పష్టంగా కనబడేటట్లు పట్టుకుంది. శివాజీ చలించిపోయాడు గాని , కోపాన్ని అదమాయించుకున్నాడు. కోపం, విసుగు ఇంకా ఎన్నో రకాల ఆవేశాలతో ముప్పిరిగొన్న ఆయన ఉచ్ఛ్వాస, నిశ్వాసాల జోరు పెరగడం తో , తన జిరేటోప్ లోని తురాయి వణికింది; ముత్యాలసరాలు కదిలాయ్. సర్వ సైన్యాధిపతి హంబిరావు మొహితే సింహాసనం లో ఇబ్బందిగా కదిలాడు . రాజు ప్రక్కనే వున్న జీవా మహాలే ఒరనుండి కత్తి దూయబోయాడు. ఓర్పు వహించమన్నట్లు చేత్తో సైగ చేశాడు శివాజీ.

డోలు శబ్దం మరింత వేగాన్ని పుంజుకుంది. ఓ నాట్యగత్తె ఒక చిన్న గంట వాయిస్తూ దేవి కి వృత్తాకారం లో కర్పూర హారతిని ఇచ్చింది.

బృంద గానం మరింత ఉత్సాహంగా సాగింది.

"తల్లి దేవి అండదండలే ధరణీపతి కైదండలు కాగా

సమతా భావం, సమ ధీ ధర్మం మెండుగ నిండగా

దేశమంతటా ఇక సమ సమాజమే ధ్యేయంగా

ఇల మా రాజు పాలన నూరేళ్లు నడువ న్యాయంగా

జయం , జయం నీకు ఛత్రపతీ !

విజయం నీకు హైందవ సామ్రాజ్య మహీ పతీ !! ||జయహో ||

గీతం, సంగీతం ఊర్ధ్వ స్థాయి నందుకుంటుండగా , శివాజీ ని స్తుతిస్తూ నటీమణులు ఒక్కపాటున సమతుల్యంగా , గిర,గిరా తిరుగుతుండగా నృత్య నాటికకు తెర పడింది .

శివాజీ మహారాజ్ కోపం తో ఊగిపోతున్నాడు. ఒరలోంచి కత్తి దూసి ఆజ్ఞాపించాడు ఆయన – "బంధించండి "

మోహితే , మహాలే ఇద్దరూ కత్తులు దూస్తూ వేదికవైపుకు లంఘించబోయారు . వెలుపలికి వచ్చిన ఇళ ని శ్చేష్టితయై, రాయిలాగా నిలబడిపోయింది.

చూస్తున్న విక్రమ్ ఎద దడ, దడ లాడింది. చేయి కత్తి మీదకు వెళ్లినా రాజభక్తి కట్టి వేసింది.

"నాట్యగత్తెలను కాదు..... " కోపం తో మందలించాడు శివాజీ

అందరూ ఆశ్చర్యపోయారు.

"........ఈ ప్రాంతపు అధికారులను"– ఉరిమాడు రాజు .

"నాట్యగత్తెలను ప్రవేశపెట్టండి " – వెంటనే ఆదేశించాడు మహారాజు.

నాట్యగత్తెలు గుమికూడుతుండగా, ఇళ ను ఉద్దేశించి గంభీరంగా అడిగాడు శివాజీ "ఎవరు నువ్వు?"

"ఇప్పుడు మీరు చూపింది నిజమేనా?"

జవాబు అనుకోని వైపు నుండి

# ఇళావని

వచ్చింది .."మహారాజా ! ఆమె కర్పసిపురం కు చెందిన తెలుగు రైతు – శైలేంద్ర కన్నంవార్ సుపుత్రి; పేరు ఇళ; చదువు,సంధ్యలే గాక బహుముఖ ప్రజ్ఞాశాలి. "– అన్నారు కవ్లే పండితుడు .

"ఓహ్!...... కానీ అది నిజమా !? " – రాజు గొంతులో అసహనం తొణికిసలాడింది.

"దురదృష్టవశాత్తూ ... నిజమే మహారాజా!" –నిట్టూర్పు విడిచాడు రాజ పురోహితుడు .

అంతలో , పైఠాన్ కు చెందిన దేశముఖ్ , దేశపాండే, కర్పసిపురం తదితర గ్రామాలకు చెందిన పాటిల్, కులకర్ణీ లు కూడా ప్రవేశబెట్టబడ్డారు.

"ఇవ్వాల్టి నుండి లింగ వివక్ష రద్దు; సమానమైన పని, సమానమైన వేతనం "– ఆదేశించాడు శివాజీ .

"మన్నించండి , మహా ప్రభూ"– మోకాళ్ళ పై కూర్చొని దళపతి దర్యాఖాన్ అభ్యర్థించాడు. "అంతే కాదు ప్రభూ ! కుల , మత , భాష ,పక్షాల కతీతంగా – అని ఆదేశంచవలసిందిగా ప్రార్థన మహారాజా ! "

"శహభాష్ దర్యా ! చక్కగా చెప్పావు. అవును, కుల , మత, భాష, పక్షాల కతీతంగా స్త్రీ, పురుష భేదం లేకుండా అందరూ సమానులే ! స్త్రీలను అన్ని రకాలా సరిసమంగా గౌరవించాలి . విచక్షణ ను సహించబోము. అధికారులు సదా తమ చెవులు, కళ్ళూ తెరచి వుంచుకొని గమనించాలి . అలాంటి దేమైనా ఉంటే యంత్రాంగం దృష్టి కి తేవాలి. లేదంటే సామాన్యుల కష్టాలు ఎలా తెలుస్తాయ్? ఇలాంటి తప్పు పద్ధతులు మా దృష్టికి ఎలా వస్తాయ్ ?? కర్పసిపురం యువతి ఇళ ను , ఆమె బృందాన్ని అభినందిస్తున్నాం. స్త్రీల కష్టాలు స్త్రీలకే బాగా అర్థమవుతాయ్. ఇళ ను త్వరలోనే మరో శాసనం ద్వారా పైఠాన్ ప్రాంతపు స్త్రీ సంక్షేమాధికారిగా నియమించబోతున్నాం. "

కవ్లే పండితుడు అంగీకార పూర్వకంగా తలా ఊపాడు . విక్రమ్ ముఖం వికసించింది.

" స్త్రీలను క్షోభ పెట్టే వారెవరైనా కఠినంగా శిక్షింప బడతారు . ఈ ఆదేశాలను కార్యనిర్వహణ లో పెట్టని వారు , ఉల్లంఘించే వారి పదవులే గాదు, తలలు కూడా పోయే అవకాశముంది ; తప్పు చేసే వాళ్ళ తలల గతి కూడా అంతే ! జాగ్రత్త !" – పైఠాన్ అధికారులను సూటిగా చూస్తూ, చేయెత్తి చెప్పాడు శివాజీ .

కరతాళధ్వనులతో , ప్రజలు గొంతెత్తి కీర్తించారు.... " శివాజీ మహారాజ్ కు జై "!

ఇళ ముఖం ప్రకాశవంతమైంది; ఆమె చప్పున శివాజీ కాళ్ళ మీద పడింది . ఆయన ఆమె భుజాల్ని పట్టుకొని, నిలబడేందుకు ఆసరా నిస్తూ

" నేటి నుండి ఇదే చట్టం. ఈ ఫర్మాన్ ను ఇప్పుడే , ఇక్కడే మా రాజముద్ర తో అధికృతం చేస్తున్నాం "– అని ఆదేశించాడు.

ఎవరో గాయకుడి గొంతు ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించింది .

" ప్రతిపత్చంద్ర లేఖేవ
వర్ధిష్ణు విశ్వవందితా !
శాహసూనోశ్శివస్యైషా ముద్రా
భద్రాయ రాజతే "

(వెన్నెల పక్షపు, ప్రథమ దినపు ప్రవర్ధమాన చంద్రునిలాగా ప్రభాస భాసమై శ్రీ శాహాజీ సుతుడు , శివాజీ మహారాజ్ రాజముద్రిక ప్రకాశించి శుభ శకునాలను కల్గించుగాక; ప్రపంచ నీరాజనమును శాసించుగాక ! ").

సాధువొకడు ఉత్సాహం తో దిక్కులు పిక్కటిల్లేలా శంఖం ఊదాడు.

తల్లి తుల్జా భవాని ప్రాంగణపు గంటలు నిరాటంకంగా " గణ, గణ, గణ " మ్రోగసాగాయ్.

సమాప్తం

# నమ్మకాలు- నిజాలు

## జ్వరాలూ –పత్యాలూ

పత్యమంటే ఒక మనిషికి వచ్చిన జబ్బుకు, వారు తీసుకునే చికిత్సకు వ్యతిరేక ఫలితాలనిచ్చే పదార్థాలు తీసుకోకుండా, అనుకూలంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడమే. మనదేశంలో పురాతన కాలం నుంచీ ఉన్న ఆయుర్వేదమూ, ఇంకా ఇతర ప్రత్యామ్నాయ వైద్య విధానాలలో ఈ పత్యానికి ప్రధాన స్థానమిచ్చినట్టు కనపడుతుంది. అందుకే మన దేశంలో పత్యాలెక్కువ.ఆధునిక వైద్య విధానంలో ఏవో కొన్ని జబ్బులకు తప్ప దాదాపు కఠినమైన పత్యాలు లేవనే చెప్పాలి.

విదేశాల సంగతి పెద్దగా తెలీదు కానీ మన దేశంలో ఈ పత్యాల గురించి ప్రజలలో చాలా అపోహలున్నాయి. అవి ఏ స్థాయిలో ఉంటాయంటే ఒక్కోసారి రోగి పత్యమేమీ లేదు అన్న డాక్టర్ని అనుమానంగా చూడటం, అతన్ని సమాధానపరచడానికి డాక్టర్ నానా యాతనా పడటం కద్దు.అందుకే డాక్టర్‌కి రోగనిర్ధారణ చెయ్యడమూ, దానికి తగిన చికిత్స చేయడమూ, రోగికి తన జబ్బుగురించి చక్కని అవగాహన కల్పించడమూ ఒక ఎత్తయితే ,రోగిని సంతృప్తి పరచే పత్యాలు చెప్పడం ఇంకో ఎత్తు. సంతృప్తిపరచే అని ఎందుకంటున్నానంటే మనదేశంలో రోగీ, అతని చుట్టుపక్కల వాళ్లూ కూడి డాక్టర్ సామర్థ్యాన్ని చికిత్స ఇవ్వడంలోనే కాక, పత్యాలు చెప్పడాన్ని బట్టి కూడా అంచనా వేయడానికి ప్రయత్నిస్తారు. అందుకే కొంతమంది డాక్టర్లు ప్రమాదం కలిగించని తేలికపాటి ఒకటి రెండు పత్యాలు చెపుతూ వుంటారు.మరి ఆధునిక వైద్య విధానం అసలు ఏం చెబుతోంది అంటే శరీర ధర్మాన్ని అనుసరించి ఆహారం తీసుకోమని... అంటే ఉదాహరణకి రోగికి దాహం వేస్తోంది అంటే, శరీరంలో నీరు తక్కువయింది, అడుగుతోంది అని అర్థం. ఆకలి వేస్తోంది అంటే జీర్ణశక్తి బాగానే ఉంది, ఆహారం అవసరం అని అర్థం.

**జ్వరాలూ-పత్యాలూ**

సాధారణంగా వచ్చే జ్వరాలకి పత్యమంటూ ప్రత్యేకంగా ఉండదు. ఆకలి బాగుంటే భోజనం చేయవచ్చు, అంతగా ఆకలి లేకపోతే, తేలికగా జీర్ణమయ్యే పదార్థాలు పాలూ,రొట్టే లేదా మజ్జిగన్నం, కాఫీ, బిస్కట్ వగైరాలు తినవచ్చు.

కానీ టైఫాయిడ్ జ్వరంలో మాత్రం తప్పనిసరిగా ఆహారం విషయంలో కొన్ని జాగ్రత్తలు పాటించమంటాం. ఎందుకంటే కలుషితమైన నీటివల్లా, కలుషితాహారం వలన శరీరంలో ప్రవేశించిన టైఫాయిడ్ సూక్ష్మజీవులు ఆహారపు పేగు గోడలలోని లింఫాటిక్ టిష్యూలో కాపురమేర్పరుచుకుంటాయి. రోగి ఘన పదార్థాలు తీసుకోవడం వలన, అవి వృద్ధి పొంది జ్వరం తగ్గకుండా ఇబ్బంది పెడుతుంది.

అందుకే టైఫాయిడ్ తగ్గుముఖం పట్టే వరకూ కాచి చల్లార్చిన నీళ్లు, తేలికగా జీర్ణమయ్యే ద్రవ పదార్థాలూ, జావలూ తాగమంటాం. జ్వరం తగ్గిన ఇరవై నాలుగు గంటల తర్వాత ఘన పదార్థాలూ, కూరా అన్నం తినమని చెబుతూ ఉంటాం.జ్వరం తగ్గి పత్యం పెట్టాక రోగిని నిద్ర పోనివ్వకుండా నానా హింసా పెట్టేస్తుంటారు చాలామంది. జ్వరం తగ్గి కోలుకునే దశలో శరీరం ఎక్కువ విశ్రాంతి కోరుకుంటుంది కాబట్టి రోగిని నిద్రపోనివ్వడంలో తప్పులేదు.

**ఆపరేషన్లూ - పత్యాలూ**

ఇక ఆపరేషన్ జరిగిన వాళ్లల్లో అయితే అది జరిగి ఆర్నెల్లయినా

# నమ్మకాలు- నిజాలు

పత్యాల విషయంలో పెట్టే ఇబ్బంది అంతా, ఇంతా కాదు. కందిపప్పూ, పెసరపప్పూ, శెనగపప్పూ, శెనగపిండీ ఇవేమీ తిన కూడదనీ తింటే కుట్లకు చీము పడుతుందనీ భయపెడతారు. నిజానికి పప్పులలో ప్రోటీన్లుంటాయి. అవి శరీరానికి ఎంతో అవసరం. చీము పట్టడానికి కారణం, శారీరక అపరిశుభ్రత, పరిసరాల అపరిశుభ్రతా, ఆపరేషన్ పరికరాలు సరిగా స్టెరిలైజ్ చేయకపోవడం, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటం, షుగర్ ఉండటం, ఇంకా కొన్ని ఇతర అంశాలు కారణమవుతాయి. కానీ, తినే వస్తువుల వల్ల చీము తయారవదు. చీము పట్టే వస్తువులంటూ ఉండవు.

**గర్భిణులూ -పత్యాలూ**

గర్భిణులలో పత్యాల పట్ల ఉండే అపోహలకు అంతే లేదు.

కొబ్బరి నీళ్లు తాగితే పుట్టబోయే పిల్లలకి జుట్టు రాదనీ, తలకాయ కొబ్బరి బొండంలా తయారవుతుందనీ. బొప్పాయి తింటే అబార్షన్ అవుతుందనీ. నువ్వులుండలు తింటే వేడనీ. వంకాయ తింటే వాతమనీ. బీరకాయ, సొరకాయ నెమ్ము చేస్తాయనీ. కొబ్బరి తింటే దగ్గొస్తుందనీ... ఇలా ఉంటాయి. ఇవన్నీ నిరాధారమైన అపోహలని వేరే చెప్పక్కరలేదు. ఆమెకు కావలసింది అన్ని రకాలయిన ఆహార పదార్థాలూ కలిసిన పరిశుభ్రమైన సమతులాహారం.

కాన్పు నెప్పులు మొదలవగానే తలస్నానం చేయించి, ఆమె ఏదికోరితే అది పెట్టాలని మాంసాహారం లాంటివి తినిపించి తీసుకొస్తారు.ఇక చూడాలి ఆమె పాట్లూ, మా పాట్లూ. కానుపు నెప్పుల తీవ్రతకి చాలాసార్లు తిన్నదరక్క వాంతి అయిపోయి హైరానా అవడం. మామూలు కానుపయితే కొంతవరకూ నయమే. ఆపరేషన్ చెయ్యవలసి వస్తే మత్తిచ్చే సమయంలో ఆహార పదార్థాలు ఊపిరితిత్తులలోకి వెళ్లిపోయి పేషెంట్ ప్రాణాలు కోల్పోయే పరిస్థితి కూడా వస్తుంది. దీనినే "ఆస్పిరేషన్ న్యూమోనియా"అంటారు. కాబట్టి కానుపు సమయంలో సాధ్యమయినంత వరకూ తేలికపాటి ద్రవాహారం ఇస్తే మంచిది.

**బాలింతలూ - పత్యాలూ**

ఇక బాలింతరాళ్లలో పెట్టే కఠిన పత్యాల సంగతి సరేసరి. చాలా కూరగాయలను పత్యం పేరుతో తిననివ్వరు. కారప్పొడీ, నెయ్యీ, వెల్లుల్లీ విస్తారంగా వాడి మజ్జిగా, పెరుగూ ఇవ్వకుండా, ఎంత దాహమేసి నాలుక పీక్కున్నా మంచినీళ్లు చిన్న, చిన్న గ్లాసులతో కొలిచి ఇస్తారు. దాని వలన డీహైడ్రేషనూ, యూరిన్ ఇన్‌ఫెక్షన్ లాంటి కాంప్లికేషన్ల బారిన పడతారు.

పాశ్చాత్య దేశాలలో ఇంత అన్యాయం లేదనుకుంటా. ప్రసవం కాగానే చక్కని బలవర్ధకమయిన ఆహారం ఇస్తారు.

నిజానికి బిడ్డకు పాలివ్వాలంటే బాలింతరాలికి కావలసింది సమతులాహారం... అంటే పాలూ, పండ్లూ, ప్రోటీన్లూ సమృద్ధిగా ఉండే ఆహారం.

**పచ్చకామెర్లూ - పత్యాలూ**

పచ్చ కామెర్లు అనేది కాలేయానికేదైనా సమస్య వచ్చినపుడు బయటకు కనిపించే లక్షణం. అంటే కాలేయానికి సంబంధించిన ఏ వ్యాధి వచ్చినా మనకు బయటకు కనిపించే లక్షణం పచ్చకామెర్లు. ఇది రక్తంలో బిల్ రుబిన్ అనే పదార్థం స్థాయిని మించి ఉండటం వలన వచ్చే జబ్బు. ఈ స్థాయిని కాలేయం నియంత్రిస్తూ ఉంటుంది, బిల్ రుబిన్ స్థాయి పెరిగినపుడు, ఒళ్లంతా పచ్చబడటం, కళ్లు పచ్చబడటం, మూత్రం పచ్చగా రావడంతో బాటు, ఆకలి లేకపోవడం, జీర్ణశక్తి తగ్గడం, నీరసం, నిస్త్రాణ లాంటి లక్షణాలుంటాయి.

# నమ్మకాలు- నిజాలు

కాలేయ వ్యాధులకు అనేక కారణాలున్నాయి. జన్యుపరమైన లోపాల నుంచీ కేన్సర్ వరకూ లివర్ వ్యాధికి కారణమవవచ్చు.

వాటిలో సాధారణంగా మనం చూసేవి, అప్పుడే పుట్టిన బిడ్డలో రక్తం మారి కొత్త రక్తం ఏర్పడేటప్పుడు వచ్చే "ఫిజియొలాజికల్ జాండిస్" ఒకటి. ఇది బిడ్డ పుట్టిన మూడు నాలుగు రోజులకు మొదలయి, వారం రోజులకు దానంతట అదే తగ్గు ముఖం పడుతుంది.సాధారణంగా ఏ చికిత్సా అవసరం వుండదు. అరుదుగా బిల్ రుబిన్ స్థాయి పెరిగితే పిల్లల డాక్టర్లు ఫోటోథెరపీ ఇస్తారు లేకుంటే కాసేపు పొద్దుటే వచ్చే లేత ఎండలో బిడ్డను ఉంచితే సరిపోతుంది.

ఇంకా కొన్ని జన్యు పరమైన లోపాలు, పిత్తాశయంలో వచ్చే రాళ్లూ, ఆల్కహాలూ, కొన్ని రకాల మందులూ, ఇన్ఫెక్షన్లూ, కేన్సర్లూ, అనేక రకాల కారణాల వలన కామెర్లు వస్తాయి. సాధారణంగా కామెర్లు కలగ జేసేది హెపటైటిస్ ఏ,బీ వైరస్‌లు.హెపటైటిస్ ఏ – కలుషిత నీరు, ఆహారం వలనా వస్తుంది. సాధారణంగా దానంతట అదే తగ్గి పోతుంది. రోగి నీరస పడకుండా సపోర్టివ్ థెరపీ ఇవ్వాలంతే.

హెపటైటిస్ బి – ప్రాణాంతకమైన వ్యాధి. కలుషిత రక్తం ద్వారానూ, ఇంజెక్షన్ సూదుల ద్వారా, శారీరక సంబంధాల ద్వారా వ్యాపిస్తుంది. ఒకసారి వచ్చాక నివారణ ఉండదు. ఉపశాంతిగా మందులు వాడగలం. వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేసుకోవాలి. ఇంకా హెపటైటిస్ సి,డి,ఇ అనేవి కూడా ప్రమాదకరమైన వ్యాధులే .కామెర్లకి ఇన్ని రకాల కారణాలుండగా అవేమీ తెలుసుకోకుండా ఒళ్లు పచ్చబడగానే, నాటుమందులనీ, వాతలేయించుకోవడమనీ, పత్యాలనీ రోగిని నానా హైరానా పెట్టేస్తూ ఉంటారు.

కొన్ని ప్రాంతాలలో నానా విధాలైన ఆకుపసర్లు మింగించడంతో పాటు, విరేచనాలకి ఆముదం తాగించడం, మణికట్టుమీద ఒక ఇనప రింగుతో కాల్చి వాతలు పెట్టి దానిమీద ఏదో గుడ్డవేసి, ఆపైన నూనె పోసి, పప్పు పదార్థాలవీ పెట్టి, ఆ గాయం చీము పడితే ఆ చీము ద్వారా లోపలున్న కామెర్ల వ్యాధి బయటకు పోతుందని భావిస్తారు.

ఇదంతా చాలా అనాగరికమైన, ప్రమాదకరమైన వ్యవహారం. అసలే కాలేయం బలహీనంగా ఉండి జీర్ణశక్తీ, వ్యాధి నిరోధక శక్తీ తక్కువగా ఉండటం వలన అనేక కాంప్లికేషన్ల బారిన పడే ప్రమాదం వుంది. పైగా ఈ వాతల వలన ధనుర్వాతం కూడా రావచ్చు.

కామెర్లు వచ్చి తగ్గిన చాలా కాలం వరకూ స్త్రీ పత్యం అనే పేరుతో దాంపత్య జీవితానికి దూరంగా వుంచుతారు. హెపటైటిస్ ఏ, బీ కామెర్లు ముఖ్యంగా బీ రకం కామెర్లు దాంపత్య సంబంధాల వలన ఒకరి నుంచి ఒకరికి సోకుతాయి కాబట్టి, జీవిత భాగస్వామి రక్తంలో ఆ సూక్ష్మజీవులు అప్పటికే ప్రవేశించాయో లేదో పరీక్షించి, ఆ సూక్ష్మజీవులు రక్తంలో లేకపోతే టీకాలు ఇచ్చి జబ్బువచ్చిన రోగి జీవిత భాగస్వామినీ, ఇంట్లో ఉండే వారందరినీ వ్యాధి సోకకుండా కాపాడవచ్చు. ఇప్పుడు బిడ్డ పుట్టిన వెంటనే హెపటైటిస్ బి టీకాలు వేసి జీవితకాల రక్షణ కలిపిస్తున్నారు. ఇది శుభ పరిణామం.


కామెర్లు కనపడగానే భయపడకుండా డాక్టర్ వద్దకు వెళ్లి ఏ రకమైన కామెర్లో నిర్ధారించుకుని, సాధారణ రకాలయితే దానికి తగిన తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలూ, విశ్రాంతీ తీసుకుంటూ, రక్తంలో బిల్ రుబిన్ శాతం తగ్గుముఖం పట్టగానే మామూలు ఆహారం తీసుకుంటూ, సాధారణ జీవితం గడపొచ్చు.చాలా వ్యాధులకి కారణం కలుషితమైన నీరూ, ఆహారం, అపరిశుభ్రమైన అలవాట్లూ, పరిసరాలూ కాబట్టి వాటికి దూరంగా ఉండాలి.

?★★★

కరెంట అఫైర్స్

# "ఎన్నికల బాండ్లు అంటే ఏమిటి?



కొండేటి వీణ

ఎన్నికల బాండ్లు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ సుప్రీంకోర్టు తాజాగా తీర్పును వెలువరించింది. ఈ క్రమంలోనే అసలు ఎన్నికల బాండ్లు అంటే ఏంటి. వాటిని ఎవరు విడుదల చేస్తారు. ఆ ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు ఎలా విరాళాలు సేకరిస్తాయి. అసలు ఈ ఎన్నికల బాండ్లు కొనుగోలు చేయడం ఎలా. ఈ ఎన్నికల బాండ్ల జారీని సుప్రీంకోర్టు ఎందుకు రాజ్యాంగ విరుద్ధం అని తీర్పునిచ్చింది. అనే విషయాలు తెలుసుకుందాం.

# ఎన్నికల బాండ్లు అంటే ఏంటి




ప్రస్తుతం దేశంలో ఎన్నికల బాండ్లు లేదా ఎలక్టోరల్ బాండ్లు లేదా ఈ-బాండ్ల గురించి చర్చ జరుగుతోంది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం నేడు.. ఎన్నికల బాండ్లు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని తేల్చింది. ఈ క్రమంలోనే ఎలక్టోరల్ బాండ్లు జారీ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఈ ఎలక్టోరల్ బాండ్లు అంటే ఏంటి అని ప్రజల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎలక్షన్ బాండ్ అంటే కరెన్సీ నోటులా రాయబడిన ఒక బాండ్ పేపర్ మాత్రమే. మన దేశానికి చెందిన వ్యక్తులు గానీ.. సంస్థలు గానీ దేశంలోని వివిధ రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడానికి ఈ ఎన్నికల బాండ్లను ఉపయోగిస్తారు

ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని 2017-2018 ఆర్థిక సంవత్సరంలో అప్పటి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ.. బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో దీన్ని తొలిసారిగా ప్రవేశ పెట్టారు. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చేందుకు ఈ ఎలక్టోరల్ బాండ్స్ పథకాన్ని తీసుకుచ్చారు. ఇక మొదటిసారి ఈ బాండ్ల అమ్మకాలు 2018 మార్చి 1 వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు జరిగాయి. ఈ ఎలక్టోరల్ బాండ్లపై బ్యాంకులు ఎలాంటి వడ్డీ చెల్లించవు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు




ఎలక్టోరల్ బాండ్లను జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ మొదటి 10 రోజుల్లో బ్యాంకులు జారీ చేయగా.. పార్టీలకు విరాళాలు ఇచ్చే వారు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఈ ఎలక్టోరల్ బాండ్లు రూ.1000, రూ.10 వేలు, రూ.1 లక్ష, రూ. 1 కోటి రూపంలో ఉంటాయి. ఈ ఎలక్టోరల్ బాండ్లు దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఇక ఎలక్టోరల్ బాండ్లను కేవైసీ ధృవీకరించిన ఖాతాదారులకు మాత్రమే కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించారు. ఈ ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసిన తేదీ నుంచి 15 రోజులలోపు ఖాతాదారులు.. వాటిని తమకు నచ్చిన పార్టీకి అందజేయాల్సి ఉంటుంది. అయితే ఈ ఎన్నికల బాండ్లపై.. ఎవరు కొనుగోలు చేశారనేది మాత్రం ఉండదు. ఆ వివరాలన్నీ బ్యాంకు వద్ద సీక్రెట్‌గా ఉంటాయి.

ప్రజలతోపాటు సంస్థలు కూడా ఈ బాండ్లను కొనుగోలుచేసి రాజకీయ పార్టీలకు విరాళంగా అందించొచ్చు. ఆ పార్టీలు 15 రోజుల్లోగా వీటిని బ్యాంకులో జమచేసి డబ్బులను పొందే వీలుంటుంది. అయితే, కేవలం గత పార్లమెంటు లేదా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఒక శాతం కంటే ఎక్కువ ఓట్లు పొందిన రిజిస్టర్ అయిన రాజకీయ పార్టీలే ఈ బాండ్లను పొందేలా నిబంధనలు తీసుకొచ్చారు.

19 విడతల్లో మొత్తంగా 1.15 బిలియన్ డాలర్ల (రూ. 9,407

# “ఎన్నికల బాండ్లు అంటే “




కోట్లు) విలువైన ఎన్నికల బాండ్లను విక్రయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి చెందిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దీని నుంచి ఎక్కువ లబ్ధి పొందినట్లు తెలుస్తోంది. 2019-20లో నాలుగింట మూడొంతుల నిధులు బీజేపీకే దక్కాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు దక్కింది కేవలం తొమ్మిది శాతమే.ఏడు జాతీయ పార్టీలు కలిపి తమ ఆదాయంలో 62 శాతాన్ని 2019-20లో ఈ ఎన్నికల బాండ్ల ద్వారా సంపాదించాయని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) తెలిపింది

ఈ ఎన్నికల బాండ్ల పథకం కింద చేసే విరాళాలు జమ చేసే వారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఉంటుంది. విరాళాలు ఇచ్చే వారి వివరాల్ని బ్యాంకులు, రాజకీయ పార్టీలు రహస్యంగా ఉంచుతాయి. ఒక వ్యక్తి లేదా సంస్థ ఎలాంటి పరిమితి లేకుండా ఎన్ని బాండ్లు అయినా కొనుగోలు చేసే వెసులుబాటు ఉంటుంది. ఈ పథకంలోని నిబంధనల ప్రకారం.. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 29A కింద రిజిస్టర్ చేయబడిన రాజకీయ పార్టీలు మాత్రమే ఈ ఎలక్టోరల్ బాండ్లను స్వీకరించేందుకు అర్హత ఉంటుంది గత 6 ఏళ్లలో ఈ ఎలక్టోరల్ బాండ్లు విక్రయించడం ద్వారా అన్ని రాజకీయ పార్టీలకు కలిపి మొత్తం రూ.16437 కోట్లు సమకూరాయి. ఇందులో అత్యధికంగా బీజేపీకే రూ.10117 కోట్లు రావడం సంచలనంగా మారింది. అయితే అధికారంలో ఉన్న పార్టీకి అత్యధికంగా విరాళాలు వస్తున్నాయని రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఈ ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్ రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయని సీపీఎం, కాంగ్రెస్ సహా మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. ఇది సమాచార హక్కును ఉల్లంఘిస్తుందని.. అవినీతిని ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు..

రాజకీయ పార్టీలకు నల్ల ధనం చేరకుండా అడ్డుకునేందుకు, పార్టీల ఆదాయ మార్గాల్లో పారదర్శకత కోసం ఈ బాండ్లను ప్రభుత్వం తీసుకొచ్చింది. అయితే, ఇప్పుడు పూర్తి విరుద్ధంగా ఈ బాండ్లు మారాయని విమర్శకులు అంటున్నారు. ఈ బాండ్ల చుట్టూ గోప్యత సంకెళ్లు ఉన్నాయని వారు విమర్శిస్తున్నారు.

అసలు ఈ బాండ్లు ఎవరు కొంటున్నారు? ఎవరికి వీటిని ఇస్తున్నారు? లాంటి వివరాలను ప్రజల ముందు ఉంచడం లేదు, అందుకే వీటిని రాజ్యాంగ విరుద్ధమైనవని విమర్శలు వస్తున్నాయని ఏడీఆర్ విశ్లేషించింది.“అదే సమయంలో ఇక్కడ పూర్తిగా గోప్యత ఉందని అనుకోవడానికి వీల్లేదు. ప్రభుత్వ బ్యాంకుల దగ్గర అటు బాండ్లు కొంటున్నవారు, ఇటు తీసుకుంటున్న వారు.. ఇద్దరి వివరాలూ ఉంటున్నాయి. అంటే ప్రభుత్వం కావాలంటే ఈ వివరాలను తమకు అనుకూలంగా ఉపయోగించుకోవచ్చు. లేదా విరాళాలు ఇచ్చే వారిని ప్రభావితం కూడా చేయొచ్చు” అని కొందరు విమర్శకులు



అభిప్రాయపడుతున్నారు.

'ఎన్నికల బాండ్లతో ఓ అపారదర్శక విధానాన్ని ప్రభుత్వం చట్టబద్ధం చేసింది''అని వాషింగ్టన్‌కు చెందిన కార్నెగీ ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్‌కు చెందిన మిలన్ వైష్ణవ్ వ్యాఖ్యానించారు.'దాతలు ఎంత మొత్తంలోనైనా తమకు నచ్చిన పార్టీకి విరాళాలు అందించుకోవచ్చు. ఇక్కడ ఏ వర్గమూ తమ వివరాలు బయటకు వెల్లడించాల్సిన అవసరం లేదు. దీన్ని పారదర్శక విధానంగా చెబుతున్నారు. నిజానికి ఇది పారదర్శకత అనే పదానికి కొత్త నిర్వచనంగా చూడొచ్చు.

రాజకీయ పార్టీల ఆదాయ మార్గాల్లో పారదర్శకత అవసరమనే అంశంతో అందరూ ఏకీభవిస్తున్నారు. ఎన్నికలు నానాటికీ చాలా ఖరీదైనవిగా మారుతున్నాయి. వీటికి చాలా వరకు ప్రైవేటు విరాళాలే ఆధారం. 2019 సార్వత్రిక ఎన్నికల ఖర్చు దాదాపు 7 బిలియన్ డాలర్లు (రూ.5,72,59 కోట్లు)గా అంచనాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత అంత మొత్తంలో ఎన్నికల కోసం ఖర్చు చేస్తోంది ఇక్కడే.

నానాటికీ ఇక్కడ ఓటు హక్కు పొందుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. 2019 ఎన్నికల్లో 90 కోట్ల మంది ఓటు హక్కు కోసం రిజిస్టర్ చేసుకున్నారు. 1952లో ఇది కేవలం 4 లక్షలు మాత్రమే. అంటే ఓటర్లకు చేరువయ్యేందుకు అభ్యర్థులు మరింత ఎక్కువ మొత్తాన్ని ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. చాలాచోట్ల మూడంచెల వ్యవస్థ (గ్రామ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం) అమలులో ఉంది. అంటే ఇక్కడ మూడంచెల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. రాజకీయ పార్టీలు ఏటా ఎన్నికల సంఘానికి తమ ఆదాయం, ఖర్చుల వివరాలు సమర్పిస్తుంటాయి. ఇక్కడ ''అన్‌నోన్ సోర్సెస్'' పేరుతో ఒక ఆప్షన్ ఉంటుంది. దీని కిందే బాండ్ల వివరాలను కూడా చూపిస్తుంటారు. అయితే, 70 శాతం వరకు ఆదాయం ఇలానే వస్తోందని ఏడీఆర్ చెబుతోంది. ఈ బాండ్లతో ఇప్పటివరకు తీసుకొచ్చిన సంస్కరణలు దశాబ్దాల వెనక్కి వెళ్లిపోయాయి.

రాజకీయ పార్టీల ఆదాయ మార్గాలు పారదర్శకంగా మారాలి. ఆ దిశగా పడిన చర్యలుగానే ఈ బాండ్లను చూడాలి. ఇంకా మరికొన్ని సంస్కరణలు కూడా అవసరం. మరింత పారదర్శకత కూడా ఉండాలి .ముఖ్యంగా తెల్ల ధనంతోనే ఈ బాండ్లను కొనేలా చూడాలి. అదే సమయంలో తెల్లధనంతో ఈ బాండ్లు కొని థర్డ్ పార్టీకి నల్లధనంపై అమ్మకుండా చర్యలు తీసుకోగలిగితే కొంత వరకు పారదర్శకత సాధ్యమయినట్టే .ఏది ఎమైనా రాజకీయ పార్టీల ఆదాయ మార్గాల సంస్కరణ అనే మార్గం చాలా సుదీర్ఘమైనది. ఎన్నో సవాళ్లతో కూడుకున్నది.ఇరంతరం సంస్కరణలు కొనసాగుతునీ ఉండాలి అప్పుడే కొంతైనా ఎన్నికల ఖర్చులో పారదర్శకత సాధ్యమౌతుంది

★★★★

## మనకు తెలియని

## తెలుగు




## శిశుర్వేత్తి పశుర్వేత్తివేత్తి గానరసం ఫణిః
## కో వేత్తి కవితా తత్త్వంశివో జానాతి వా నవా

శిశువులు, పశువులు, పాములకు కూడా సంగీతం అర్ధం అవుతుంది. కానీ కవిత్వంలోని తత్త్వాన్ని ఈశ్వరుడైనా అర్ధం చేసుకోగలడా అని ఈ శ్లోకానికి కొందరు అర్ధం చెబుతారు.

కానీ అసలు అర్ధం మాత్రం శిశువు అంటే కుమారస్వామి – ఆయన సామవేద ప్రియుడు, ఓంకారానికి వ్యాఖ్యానకర్త కదా, పశువు అంటే నందీశ్వరుడు – ఢమరుక శబ్దం ఆయనకి తప్ప ఎవరికి పూర్తిగా అర్ధం అవుతుంది, ఫణి అంటే శేషుడు – విష్ణువు చేతిలోని శంఖ నాదమే ఆ పరమాత్మను మోయడానికి శేషుడికి శక్తినిస్తోంది అని కొందరు అంటారు. అందుకే వారికి మాత్రమే గానంలోని అసలైన రసం అందుతుంది, కానీ కవి ఉద్దేశించిన తత్త్వం ఈశ్వరుడికైనా అర్ధం అవుతుంది అని చెప్పలేము అని కొందరు వ్యాఖ్యానించారు. ఎవరు వ్యాఖ్యానించినది తీసుకున్నా సంగీతం ప్రపంచ భాష అని, అందులో రససిద్ధి అంతటి స్థానంలో నిలబెడుతుంది అని అర్ధం.

మరి కొన్ని తెలుగు పదాలు :
విమానము, ప్లేన్–మిన్నేగి;సైకిల్–ఇగ్గాను;మోటారు బైక్–మర ఇగ్గాను;రిక్షా –ముగ్గాను;పుస్తకం–నోయి, పొత్తము;కేలండరు–నాడు చూపిక;ప్లైఓవర్–పైదారి, ఎగువట్టడి;టెలిఫోన్–తొలిపలుకి;రేడియో–మిన్నులువు మనిషి, మానవుడు–మానిషి, మాసి;ప్రేమ–నెనరు, కూరిమి, వలపు;సిగరెట్టె–లిచుట్ట;బీడి–ఆకుచుట్ట;సీటు–ఇరవు; మసాలా–కలపోపు;బిరియాని–కలగలుబువ్వ;వెజ్ బిరియాని–కలగురబువ్వ;కూల్డ్రింక్–చలుకుడివెన; మాంసం–చియ్య, పొల;హోటల్–కూటిల్లు, తిండిల్లు;లాడ్జి–విడిదిల్లు;హాస్టల్–నాన్ వెజ్;చదువరిల్లు–పొలక

ఫోటోగ్రఫి

# సహజ కాంతితో ఛాయాచిత్రీకరణ

## పార్ట్ -2

మూడో కన్ను



**తమ్మ శ్రీనివాస రెడ్డి**

### అవుట్డోర్ ఫోటోగ్రాఫ్ల కోసం రోజులో ఉత్తమ సమయం :

చిత్రాలను తీయడానికి రోజు ,సమయం కూడా ఒక ప్రధాన అంశం. సాధారణంగా ఉత్తమ షాట్లు తెల్లవారుజామున లేదా సంధ్యా సమయంలో తీయబడతాయి, ఎందుకంటే కాంతి వెచ్చగా మరియు బంగారు రంగులో ఉన్నప్పుడు ఇది మీ విషయాన్ని ప్రతిబింబించడానికి మరియు దానికి సహజమైన రూపాన్ని ఇవ్వడానికి సహాయపడుతుంది. చిత్రాలు తీయడానికి మరొక మంచి సమయం వర్షం పడిన తర్వాత. వెలుతురు వర్షం నుండి బౌన్స్ అవుతుంది మరియు తేమ యొక్క రంగులు మరియు కాంట్రాస్ట్ మీ సబ్జెక్ట్ను అద్భుతంగా కనిపించేలా చేస్తాయి.

### క్లోజప్ల కోసం జూమ్ ఉపయోగించడం :

జూమ్ దూరంగా ఉన్న విషయాలు చిత్రాలను తీయడానికి మంచిది మరియు పువ్వుల వంటి వస్తువులను దగ్గరగా చేయడానికి కూడా మంచిది. జూమ్ని ఉపయోగించడం వల్ల కొన్నిసార్లు మీ ఫోటోలు వక్రీకరించబడతాయి, అయితే జూమ్ని ఉపయోగిస్తున్నప్పుడు మీరు సబ్జెక్ట్పై దృష్టి కేంద్రీకరించారని మరియుఅది అస్పష్టంగా లేదని నిర్ధారించుకోవడానికి ప్రయత్నించండి. చిత్రం బ్లర్ అవుట్ అయితే, అది బ్లర్ అయ్యే వరకు జూమ్ అవుట్ చేయండి. అలాగే, 50 మిమీ లేదా అంతకంటే ఎక్కువ మైనర్ నుండి తీసుకోకుండా ఉండండి, ఎందుకంటే అది చిత్రాన్ని వక్రీకరిస్తుంది మరియు విషయం పూర్తిగా కనిపించేలా చేస్తుంది లేదా తల వాపుగా కనిపిస్తుంది. అయినప్పటికీ, చాలా పోర్ట్రెయిట్లు 100-200 మిమీ ఫోకల్ లెంగ్త్ మధ్య ఉంటాయి. కాబట్టి, మీ షఉట్ సమయంలో తదనుగుణంగా దాన్ని సర్దుబాటు చేయడానికి ప్రయత్నించండి

## మూడో కన్ను

మరియు ఫోటోలను బ్లర్ చేయకుండా చూసుకోండి.

మీరు డిజిటల్ కెమెరాను ఉపయోగిస్తుంటే, మీ కెమెరా మీరు ఉపయోగించేందుకు అనేక సెట్టింగ్లతో వస్తుందని కూడా మీరు కనుగొనవచ్చు. ఈ విభిన్న ఫంక్షన్లతో పట్టు సాధించడానికి ఉత్తమ మార్గం వాటిని ప్రయత్నించడం మరియు వాటిని పరీక్షించడం! కొన్ని ఫంక్షన్లు అవుట్డోర్ చిత్రాలకు గొప్పవి మరియు కదిలే చిత్రాల షాట్లను తీయడానికి గొప్ప సాంకేతికతలు కూడా ఉన్నాయి. నాకు ఇష్టమైన ఫంక్షన్ హై-స్పీడ్ బర్స్ట్. స్కేయర్ వంటి కదిలే వస్తువును పట్టుకోవడానికి ఇది గొప్ప మార్గం. మీరు షట్టర్ బటన్ ను నొక్కి ఉంచినప్పుడు మల్టిపుల్ ఇమేజస్ ఫంక్షన్ ఏమి చేస్తుంది, ఇది బహుళచిత్రాల శ్రేణిని ఒకదాని తర్వాత ఒకటి తీసుకుంటుంది కాబట్టి మీరు వాటి ద్వారా తిరిగి వెళ్లి మీ కదిలేవస్తువులో ఉత్తమమైనదాన్ని ఎంచుకోవచ్చు. మీ సబ్జెక్ట్ కదులుతున్నట్లుగా చూడటానికి కూడా అవి మిమ్మల్ని అనుమతిస్తాయి కాబట్టి మీరు దానిని ఉత్తమ సమయంలో కూడా సంగ్రహించవచ్చు.

ప్రజలకు తెలియని క్షణం యొక్క సారాంశాన్ని సంగ్రహించడానికి ప్రయత్నించండి, ఎందుకంటే ఇది అందమైన ఫోటోగ్రాఫ్ను తయారు చేయగలదు కాబట్టి మీరు బహిరంగ ఛాయాచిత్రాలను తీయడం గురించి మరింత ప్రయత్నించండి.

సృజనాత్మకంగా ఉండాలి. అవుట్డోర్ ఫోటోగ్రఫీలో, మీరు సృజనాత్మకంగా ఉండాలి. మీరు మీ పనిని బాగా ప్రదర్శిస్తున్నారని నిర్ధారించుకోవడం. మీరు వందల కొద్దీ ఫోటోలు తీయడం ద్వారా బిజీగా ఉన్న రోజును పూర్తి చేసిన తర్వాత, తదుపరి దశ ఏమిటని మీరు అనుకుంటున్నారు? వాటిని సవరించడమే సమాధానం. మీరు కోరుకున్న ఫోటోలు రాకుంటే, మీరు ఫోటో ఎడిటింగ్ సాధనాలను ఉపయోగించడంలో సమర్థవంతంగా ఉండాలి. దానితో పాటు, మీరు షఉట్ కోసం బయట ఉన్నప్పుడు, మీరు ఫోటోకు ఏ లైటింగ్ ఎక్కువగా సరిపోతుందో, మీరు ఏ ఫోకల్ లెంగ్త్ ఉపయోగించాలి, షట్టర్ స్పీడ్ను సరిచేయడం మొదలైనవాటి గురించి ఆలోచించాలి. జంతువులు మరియు ఇతర సహజ మూలకాల కారణంగా మీరు త్వరగా ఉండాలి. మీరు పోజుల కోసం వేచి ఉండరు! బహిరంగ ఫోటోగ్రఫీ లో కొన్ని ప్రయోజనాలు :

* అవుట్డోర్ ఫోటోగ్రఫీకి సహజ కాంతి మాత్రమే అవసరం. మీరు మరింత కాంతిని సృష్టించడానికి భారీ కృత్రిమ మెరుపు పరికరాలను తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. సహజ సూర్యకాంతి కూడా ఉత్తమ ఫిల్టర్లలో ఒకటి. ఇది మీ ఛాయాచిత్రాలను చాలా ప్రకాశవంతంగా మరియు తాజాగా కనిపించేలా చేస్తుంది.

మీకు అనేక నేపథ్య ఎంపికలు అందుబాటులో ఉంటాయి. థీమ్ ఆధారంగా, మీరు మీ నేపథ్యాన్ని ఎంచుకోవచ్చు. మీరు ఎడారి లేదా పొడి పర్వత ప్రాంతంలో బీచ్ లేదా మొటైన నేపథ్యం ద్వారా ప్రశాంతమైన నీలి జలాల కోసం వెళ్ళవచ్చు.

o మీరు మీ ఛాయాచిత్రాల ద్వారా వాస్తవిక సందేశాలను ప్రదర్శించాలనుకుంటే, మీరు అలా చేయవచ్చు. ఉదాహరణకు, మీరు బాల కార్మికులపై మీ అభిప్రాయాలను ముందుకు తీసుకురాబోతున్నట్లయితే, తక్కువ వయస్సు గల పిల్లలు చట్టవిరుద్ధంగా కనీస మూల వేతనం కంటే తక్కువతో పని చేసే ప్రాంతాలు, కంపెనీలను మీరు సందర్శించవచ్చు.

o ప్రకృతితో పని చేయడం అంటే సీజన్ మారినప్పుడు ఆ థీమ్ యొక్క కొత్త పోర్ట్రెయిట్ను రూపొందించడానికి మీరు విస్తృత శ్రేణి ఆలోచనలను పొందవచ్చు. అది హిమపాతం, శీతాకాలంలో చనిపోయిన చెట్లు లేదా వసంతకాలంలో పచ్చగా మరియు అందమైన పువ్వులను

## మూడో కన్ను




సంగ్రహించండి. ఇది మీ పనిని చాలా బహుముఖంగా చేస్తుంది.
అవసరమైన దాన్ని ప్యాక్ చేయండి : అవుట్డోర్ ఫోటోగ్రఫీ చేస్తున్నప్పుడు, షూట్కు ముందు మీ బ్యాగ్లను ప్యాక్ చేయడానికి మీరు చేయవలసిన పనుల జాబితాను సిద్ధంగా ఉంచుకున్నారని నిర్ధారించుకోవాలి. అవుట్డోర్ ఫోటోగ్రఫీకి ఇది చాలా అవసరం ఎందుకంటే మీరు బయట ఎంతసేపు ఉండాలనే దానిపై మీకు ఎలాంటి క్లూ లేదు. మీరు రోజు కోసం తగినంత నీరు మరియు ఆహారాన్ని ప్యాక్ చేసేలా చూసుకోండి. వివిధ రకాల లెన్స్, త్రిపాద వంటి పరికరాల (స్టాండ్ / ముక్కాలిపీట) యొక్క అన్ని కెమెరా ముక్కలను ప్యాక్ చేయండి. మీరు ఏ వీక్షణను చూస్తారో మరియు ఖచ్చితమైన ఫోటో తీయాలని మీకు ఎప్పటికీ తెలియదు కాబట్టి, మీకు కొన్ని నిర్దిష్ట పరికరాలు అవసరం. అదనంగా, గొడుగు మరియు జాకెట్లను కూడా తీసుకెళ్లండి, ఎందుకంటే ఎవరూ వాతావరణాన్ని విశ్వసించలేరు!

ం మరింత ప్రాక్టీస్ చేయండి : "సాధన మనిషిని పరిపూర్ణుడిని చేస్తుంది". ఈ మాట ఎప్పుడూ తప్పు కాదు. మీరు ఎంత ఎక్కువ ప్రాక్టీస్ చేస్తే, మీరు మరింత నేర్చుకుంటారు మరియు అనుభవాన్ని పొందుతారు. అత్యుత్తమ అవుట్డోర్ ఫోటోగ్రాఫర్లు చాలా ప్రాక్టీస్ మరియు హార్డ్ వర్క్ చేసిన తర్వాత నిర్దిష్ట స్థాయికి చేరుకున్నారు. అవుట్డోర్ ఫోటోగ్రఫీలో గొప్పదనం ఏమిటంటే, మీరు ఎప్పుడైనా బయటకు వెళ్లి షాట్లను క్యాప్చర్ చేయడం ప్రారంభించవచ్చు. అందువల్ల, ఈ రంగంలో మరింతరాణించడానికి, కొత్త మరియు విభిన్న పద్ధతులను ఉపయోగించి అనేక ఫోటోలను తీయండి. వాటిని సవరించడానికి మీ ఎడిటింగ్ నైపుణ్యాలను ఉపయోగించండి. ఈ ప్రక్రియను కొనసాగించండి మరియు ఒక రోజు మీరు నిజమైన ప్రొఫెషనల్ అవుతారు.
అవుట్డోర్ ఫోటోగ్రఫీకి చాలా శాఖలు ఉన్నాయి. మీరు ఈ వృత్తిని పూర్తిగా ఆక్రమించిన తర్వాత, మీరు మరింత నిర్దిష్టమైన అవుట్డోర్ ఫోటోగ్రఫీని సులభంగా మార్చుకోవచ్చు. ఇందులో వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీ, అవుట్డోర్ ఈవెంట్స్ ఫోటోగ్రఫీ, ల్యాండ్స్కేప్ ఫోటోగ్రఫీ మొదలైనవి ఉన్నాయి. అందువల్ల, ఈ ఉపాయాలు మీ అవుట్డోర్ ఫోటోగ్రఫీ నైపుణ్యాలను పెంచుకోవడంలో మీకు సహాయపడతాయి మరియు మీరు ఈ రంగంలో ప్రకాశవంతంగా మెరుస్తూ ఉంటారు .

# ...యువత తెలుసుకో
# నిన్ను నువ్వు మలుచుకో

## కలలు కనండి



**తమ కలలను ఎవ్వరైతే గట్టిగా నమ్ముతారో వారిదే ఈ ప్రపంచం - రూజ్వెల్ట్**

ఈ ప్రపంచానికి కలలు కనేవారి అవసరం ఎంతుందో, క్రియాశీలుర అవసరం ఎంతుందో, అంతకంటే ఎక్కువ తమ కలలను నెరవేర్చుకునే వారి అవసరం వుంది. కలలు ఆకాశంలో నక్షత్రాల్లాంటివి. వాటిని మనం తాకలేం, కాని వాటిని ఆధారం చేసుకుని ప్రయాణం చేస్తూ నీ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నిజమైన జీవితాన్ని జీవించగల, ఆస్వాదించగల ధైర్యం ఎవ్వరికైతే వుందో వారే కలలు కనగలరు. ప్రపంచ విజేతలందరూ గొప్ప స్వాప్నికులే. కలలు కనటం అంటే నిన్ను నీవు మేల్కొల్పటమే. చాలామంది వారి కలలను నమ్మరు, గౌరవించరు. అంటే వారిలో వున్న అంతర్గత శక్తిని వారు విస్మరిస్తున్నారు. మనిషి తనకున్న శక్తి యుక్తులతో అన్ని రంగాలలో రాణిస్తున్నాడు. కాని, తనను తాను తెలుసుకోలేకపోతున్నాడు.



నీవు జీవించావంటే నీకొక గుర్తింపు ఉండాలి. నీవు వున్నా లేకున్నా పరిసరాలు నిన్ను మరువకూడదు. నీవు ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా పరిగణింపబడాలంటే, నేడే నీ కలలను సాకారం చేసుకోవడానికి సమాయుత్తంకండి.

ప్రతిరోజు ఒక కలగా, నీ అందమైన కోరికలను, కలలను సాకారం చేసుకునే దిశగా నీ దినచర్యలు మొదలుపెట్టు.

నీ చుట్టూవున్న చాలామంది నీ కలలను చూసి నవ్వుతారు. వారి స్వీయ అనుభవాలలోనుంచి వాటిని కొట్టిపారేస్తారు. నిన్ను నిరుత్సాహ పరచటానికి ప్రయత్నిస్తారు.

వారి అనుభవాలు నీవి కావు. వారి కష్టాలను, నష్టాలను నీకు అన్వయించుకోనవసరం లేదు. చాలామంది తాము గీసుకున్న చట్రంలోనే ఇమిడిపోవాలనుకునే పిరికివారు. ఆ చట్రం తమకు భద్రత కల్పిస్తుందని భ్రమిస్తారు. కాని నీ కలలను నిజం చేసుకోవాలంటే ఆ ఇనుప చట్రాలు, స్వార్థపు సంకెళ్ళను తెంచుకుని నూతనంగా ఆలోచించటం మొదలుపెట్టు.

ప్రపంచానికి నువ్వెవరో తెలియాలంటే నీలోని సృజనాత్మకతను మేలుకొలుపు, ఉన్నతంగా ఆలోచించు, పెద్ద పెద్ద కలలు కను, వాటిని నెరవేర్చుకో.

భవిష్యత్తును ఊహించగల సామర్థ్యం గొప్ప ఆలోచనలతో అంకురార్పణ జరుగుతుంది. అప్పుడే నీవు నాయకుడవు కాగలవు. పెద్ద కలలను కనటానికి మొదటగా అడ్డొచ్చేది భయం. అసలు కలలుకనే ధైర్యమే ఉంటే, మరి కొంచెం ధైర్యం కూడగట్టుకుని, ఏకంగా పెద్ద కలలు కనవచ్చు. మీకు బలమైన కలవుంటే ప్రపంచంలోని అన్ని శక్తులు కూడగట్టుకొని ఆ కల నిజం చేసుకునేలా చేస్తాయి.

ఈనాటి విజేతలందరు సామాన్య కుటుంబాల నుంచి వచ్చినవారే. అయితే వీరందరికి పెద్ద కలలు కనే ధైర్యం ఉంది. ఆ కలలను వెంటాడే ఓపిక, పట్టుదల ఉన్నాయి. ఆ కలలు ఓ రోజున తప్పక నిజమవుతాయి అనే విశ్వాసం ఉంది.

కల అంటే నా ఉద్దేశ్యంలో ఓ నిర్దిష్టమైన గమ్యం. నేటి విజేతలందరు నిన్న కలలుకని, అదే దిశలో పయనించి గమ్యాన్ని చేరుకున్నవారే. విజేతలు కళ్ళు తెరిచి కలలు గంటారు. అంటే పగటి కలలకు, నెరవేర్చుకోవాల్సిన కలలు ఎంతో తేడా వుంది. ఒక ప్రొఫెసర్ సినిమా స్టార్ని అవ్వాలను కోవటం పగటి కల. ఎందుకంటే అతని ముఖ్యావతారానికి, కలలకు ఏమాత్రం సంబంధం లేదు. అలాకాకుండా వైస్ ఛాన్సలర్ కావాలను కోవడం నెరవేర్చుకోవాల్సిన కల అవుతుంది.

పాదాలు భూమి మీద, ఆశలు ఆకాశంలో విహరిస్తుంటే మీరు తప్పక విజేతలవుతారు. వయస్సుతో నిమిత్తం లేకుండా గొప్ప కలలు కనడం వాటిని సాకారం చేసుకోవడానికే భగవంతుడు మనకి సహజ సంపదల నిచ్చాడు. వాటిని మనం ఎలా ఉపయోగించుకుంటామనే దానిమీదే మన భవిష్యత్తు ఆధారపడి వుంటుంది.

ఆదిశంకరాచార్యుడు చెప్పినట్లు, మన ప్రపంచ పరిధి, మన మనస్సులోనే వుంటుంది. మన మనస్సే మన కలలను నియంత్రిస్తుంది. ఒకసారి మన కలలను, కోరికలను నియంత్రించుకున్న పరిధిలో నుంచి బయటకు తెస్తే, ఎన్నో కొత్త అవకాశాలు. జీవితం ఒక అద్భుత ప్రయాణంగా, నిత్య నూతనంగా మారిపోతుంది

కలలు నిజం కావాలంటే, అవి గాఢమైనవిగా వుండాలి. అవి మన మనసులో చాలాకాలం, నిలిచిపోవాలి, మనలో జీర్ణించుకుపోవాలి. అంతర్లీనంగా వున్న కల నిరంతరం, తనను నిజం చేసుకోవడానికి అవకాశాల కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఏదైన అవకాశం రాగానే, మనసును

ఆదారికి మళ్ళిస్తుంది. అప్పుడు
కలలు తప్పక నిజమౌతాయి.
ఈ ప్రక్రియ అంతా మనకు
తెలియకుండా, ఏ బ్రహ్మాండమైన
ప్రయత్నం లేకుండా జరిగిపోతుంది.
మీకు బలమైన కోరకలుంటే,
ప్రపంచంలోని ఏ శక్తి నీ కలలను
భగ్నం చేయలేదు.
చాలామంది తమ కలలమీద
విశ్వాసంలేని వాళ్ళు. తమ
కలలు కోరికలు తక్షణమే
తీరాలనుకుంటారు. ఒక కలను
గట్టిగా పట్టుకుని ఉండడం ఎంతో
శ్రమతోను, కాలాన్ని వృధా
చేయడంగా భావిస్తున్నారు తప్ప
దాని సాకారం చేసుకునే మార్గంలో
ప్రయాణిస్తున్నామనుకోవట్లేదు.
అందువల్ల కలలను వదిలి,
వెంటనే లభించిన దానితో
తృప్తిచెందుతున్నారు. అప్పుడు
నిరాశ మీ వెన్నంటే వుంటుంది.
కలల్లో గొప్పతనం ఏమిటంటే అవి
నిజమౌతాయి. నిజం చేసుకునే శక్తి
ప్రతి వ్యక్తిలోను వుంది.
“★★

# కవిత్వమంటే

రంగు పూల పైన విశాల నేత్రాల పైనా
సమున్నత శిఖరాల పైన నిర్మల తటాకాల పైన
అల్లిబిల్లి అక్షరాల అల్లికలు కాదు కవిత్వమంటే

ప్రేయసి సౌందర్యం పైనా కోమల్ హృదయాల పైనా
ప్రేమికుల విరహం పైన కాముకుల కోరికల పైనా
పసందైన పదాల కూర్పులు కాదు కైతకమంటే


అష్టావధానాలు భువనవిజయాలు
ముషాయరీలు రుబాయీలు గజాలియత్తు
వినిపించే కాలక్షేపపు కబుర్లు కాదు కవన విజయమంటే

సంస్కృతి సంప్రదాయాలు విశ్వాసాలు
నమ్మకాలు దెబ్బ తినకుండా ఒక్కొక్క పదం త్రాసులో
ఆచితూచి యోచించి చెప్పేది కాదు కపిత్వమంటే

అణచివేత వేతలు అసమానతలు
అంటరాని తనాలు ఆధిపత్యపు ధోరణులను
నిలదీసే నిప్పుకణికే నిజమైన కవిత్వం

ఆవేదనతో ఆవిరౌతున్న కన్నీటి బొట్లు
కష్టాలకు కరిగిపోతున్న చెంత చుక్కల గురించి
గొంతెత్తే అక్షర ఘర్జనలే కవిత్వమంటే

గాయాలపై ఆరని నెత్తుటి చారికలు
గుండెల్లో చల్లారని ఆక్రోశ పు మంటల పై
చిలకరించే పన్నిటి జల్లే కవిత్వమంటే



# ఊడలమర్రి ఉపన్యాసాలు

## రాజకీయ

## సభలు శిబిరాలు



‘భేతాళా, భేతాళా..’ అంటూ అరుచుకుంటూ వస్తోన్న సీనియర్ దెయ్యాని, మర్రిచెట్టు మొదట్లోనే అడ్డుకుందో పిల్లదెయ్యం. ‘అయ్యగారు నిద్రపోతున్నారు’ కాలు అడ్డం పెట్టింది పిల్ల దెయ్యం.

“తెలుసులేవోయ్. నేనొచ్చానని చెప్పు. లేచి కూర్చుంటారు భేతాళుడు. అయినా నిన్నటిదాకా నువ్వులేవే? ఎక్కడి నుంచి వచ్చావే? వివరం అడిగింది సీనియర్ దెయ్యం.

‘ఒకరోజు గాడిదలు, ఒకరోజు దున్నలు, ఇలా రోజుకో జంతువుల గుంపు వచ్చి నిద్రాభంగం చేస్తున్నారని నన్ను నిన్ననే కాపలా పెట్టారు’ తనరాక గురించి వివరించింది పి.దె.

భేతాళ భారతం

# ఊడలమర్రి ఉపన్యాసాలు



'సరిసరి, ఈ సోదంతా నాకెందుకు అర్థంటుగా భేతాకుడిని నిద్రలేవకపోతే కొంపలంటుకునే అదే సమాధులంటుకునే ప్రమాదముంది' చెట్టుపైకి వెళ్లబోయింది .

పైకెక్కుతున్న సి.దే.న్ని కిందకు లాగుతూ, ముందు ఆ కొంపలు మునిగే విషయమేదో నాకు చెప్పు, ఆ తర్వాత అది అంత ముఖ్యమైతే నేను అయ్యగారికి చెప్పుతాను" అంది ..

ఇదేక్కడి గొడవరాబాబు, ముందొచ్చిన చెవులకన్నా వెనుకవచ్చిన కొమ్ములు వాడి అన్నట్లు, జీనీ గాడి గొడవకన్నా నీ గొడవ ఎక్కువగా 'ఉందే' విసుక్కుంది సీ.. దే.'

వాళ్లిద్దరి వాదనలతో నిద్రాభంగమైన భేతాళుడు 'ఏమిది గోదవ అంటూ చెట్టుదిగి వచ్చాడు.

భేతాళా రేపటితో జీవీ తన పాలన పూర్తిచేసుకోబోతున్నాడు' చెవిలో గొణిగింది .

అయితే ఏంటి, ఇదేనా నువ్వు అర్జంటుగా చెప్పాలని ఇందాకటి నుండి తొందర పెడుతున్న విషయం ఈసారి విసుక్కుంది.
'మీ అందరికి విస్సుగ్గానే ఉంటుంది కానీ అవతల జీనీ పాలనను అందరూ మెచ్చుకుంటే మనం చెక్కభజన చేసుకోవాల్సిందే' భయపడుతూ చెప్పింది సీ.దే

'అంతా దాకా రానిస్తే నా పొలిటికల్ అనుభవం ఎందుకు? భరోసా ఇచ్చాడు భేతాళుడు.

పొలిటిక్స్ లో ణా అంతవాడు లేడనే ఇక్కడిదాకా తెచ్చావు. ఇప్పుడేం చెయ్యబోతున్నావో చెప్పు ఈసారి సీ.దే విస్సుగుంది.

జీనీ 100 రోజుల పాలన రోజు మనం శరణార్థి శిబిరాన్ని ప్రారంభిస్తాం. రహస్యం చెప్పాడు బేతాళుడు.

'శరణార్థి శిబిరాలా, అవి ఇప్పుడెందుకు? ఓ పదిరోజుల ముందు ఏర్పాటు చేసుంటే వరద బాధితులు తలదాచుకోవటానికి 'ఉపయోగపడేవి' పి దే తన అనుమానాన్ని బయటపెట్టింది.

'అంత మంచి మనస్సు మన భేతాళుడికెక్కడ ఉంది, అదే ఉందుంటే మనకు ఈ తిప్పలెందుకుండేవి' గొణిగింది సీ.దె.

శరణార్థి శిబిరాలు, వరద బాధితులతో, తుపాను బాధితులతో కాదు. జీనీ బాధితులకు' తేల్చిచెప్పాడు భేతాళుడు.

జీనీ బాధితులా? నోరెళ్లబెట్టాయి అక్కడున్న దెయ్యాలన్నీ,

'అవును మీరు విన్నది నిజమే.

మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీ వాళ్ళు చేసిన దాడులు, దౌర్జన్యాలకు బలైన వారికోసం ఏర్పాటు చేస్తున్నాం. ఈ శిబిరాలను' మరింత లోతుగా వివరించాడు. బేతాళుడు.

మొన్నటి ఎన్నికల్లో ఓడిపోతున్నామని తెలిసి మనవాళ్లే కదా బూతుల్లో దౌర్జన్యాలు, దాడులకు దిగింది. వాళ్లెటూ గెలుస్తామనే ధీమాతో, ఏమి చెయ్యకుండా మిన్నకుండిపోయారు' ఆడిగింది సీ దే

"నీతోవచ్చిన తంటానే ఇది రాజకీయాలు తెలియకపోతే ఏలా. బురద చల్లితే కానీ, మన గురించి జనం చెప్పుకోరు"

. అది ఎందుకు తెలియదు. మొన్నటికి మొన్న జూనియర్ ఆర్టిస్టులను తీసుకొన్ని వరదలను జీనీనే సృష్టించాడని నాటకాలాడిస్తే వాళ్లని కాస్త పట్టుకుని నాలుగు తగిలిస్తే అసలు నిజాలు కక్కగానే, మని పరువు కాస్త గంగలో కలిసింది. ఇవేగా మీ అపార అనుభవం" చేసినవన్నీ వెధవపనులేనంటు ఎత్తి చూపింది సీ.దె.

'అది మా సొంత తెలివితేటలు కావు, మా కుమారరత్నానివి మురిసిపోయాడు భేతాళుడు.

'మీదగ్గరకే వస్తున్నా, నిన్నటికి

# భేతాళ భారతం

# ఊడలమర్రి ఉపన్యాసాలు

నిన్నప్రాజెక్టులు పుర్తికాలేదని బురద చల్లారు . చివరకేమయ్యింది. వాళ్లను పట్టుకుని నాలుగు తగిలిస్తే అది మన ఘనకార్యమే అని వెల్లడయ్యింది. ఇలా ప్రతిసారీ పిచ్చి పనులు చేసి దొరికిపోయి పరువు పోగొట్టుకోవటం సిగ్గుగాలేదు నిలదీసింది సీ.దే

'అ సిగ్గే ఉంటే అసలు రాజకీయాల్లోకే రాకపోనుగా " సత్యం పలికింది.

'పాత గొడవలన్నీ ఇప్పుడు తవ్వి ఉపయోగం లేదు. ప్రస్తుతం నేను చెప్పినట్లు చెయ్యండి. రాష్ట్రం మొత్తంమీద గ్రామాల్లో రాజకీయ కక్షలు, గొడవల్లో గాయపడిన వాళ్లను మన మర్రిచెట్టు దగ్గరున్న స్మశానానికి తీసుకురండి. అక్కడ వారికి పునరావాస కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం' ఇప్పటికింతే అన్నాడు. భేతాళుడు.

'ఎన్నిసార్లు చెప్పాలి.. మనవాళ్ళు ఎవరు గాయపడలేదని' విసుక్కుంది

'అయితే రాష్ట్రంలోని అసుపత్రులన్నీ తిరిగి రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని పదోపరకో ఇచ్చి ఇక్కడికి తీసుకురండి' ఆదేశించాడు. భేతాళుడు.

భేతాళుడు వరమ మూర్ఖుడు, ఒకసారిచెబితే అది పాటించి తీరాల్సిందే. దేశాకుడి. అనుచర దెయ్యాలన్నీ రాష్ట్రం నలుమూలాల ఉన్న ఆసుపత్రుల మీదపడి గాయపడ్డవారినందరిని బస్సుల్లో మర్రిచెట్టు దగ్గర ఏర్పాటుచేసిన శరణార్థి శిబిరానికి చేర్చేటప్పటికి తలప్రాణం తోకకొచ్చింది.

పునరావాస శిబిరం ప్రత్యర్థుల దాడిలో (అక్కడి నుండి రోడ్డు ప్రయాణాల్లో గాయపడ్డవారితో కిటకిటలాడటం చూసి ఉన్ని తని పోయాడు భేతాకుడు. వెంటనే తన ఆస్థాన.. పచ్చమీరియాను పిలిపించమని ఆదేశాలు జారీ చేశారు. మీడియావాళ్లు రాగానే శిబిరంలోని శరణార్థులతో ముఖాముఖి కార్యక్రమం మొదలెట్టాడు భేతాళుడు.

నమ్మినబంటు దున్నపోతు దెయ్యం. దాని ఆకారం తెగబలిసి ఉండటంతో అంతా పేరుతో పిలవటం అలవాటుగా మారింది.

మొట్టమొదటగా ఒక దెయ్యాన్ని స్టేజిమీదకు తీసుకొచ్చారు. పరామర్శించటానికి

'చెప్పమ్మా ఏం జరిగింది ప్రశ్నించింది సి .దే

. ఆ ఆడదెయ్యం ఏం చెప్పుతుందోనని మీడియా తమ కెమెరాలను సిద్ధం చేశాయి. భేతాళుడు కూడా ఆమెవంకే మాస్తున్నాడు

"ఏముందయ్యా చెప్పటానికి, రోజుకు నాలుగొందలిచ్చి రెండుపూటలా భోజనం పెడతాం అని తీసుకొచ్చి ఇక్కడ పడేశారు. వచ్చిన తర్వాత మా గురించి పట్టించుకునే వాళ్ళే లేదు. కనీసం మా ముఖాన కాఫీ నీళ్లు పోసిన వాళ్లు లేరు గడగడా చెప్పుకుపోతోంది. ఆడ దెయ్యం.

అది సరేనమ్మా ఈ దెబ్బ లేమిటి,కట్లేమిటి ?' ఆమె వాక్ప్రవాహానికి అడ్డుతగిలింది. సి .దే

'నాకేం తెలుసు కట్టుకోమని ఇచ్చారు కట్టుకున్నాను విప్పమంటే విప్పిస్తాను' అంటూ మీడియా ముందే తన కట్లన్నీ విప్పేసింది.

ఆవిడతో లాభం లేదనుకుని ఓ అరవైయేళ్ల ముసలి దెయ్యాన్ని పైకి తీసుకొచ్చారు. ప్రశ్నలగటానికి

"చెప్పయ్యా అసలేం జరిగింది' ప్రశ్నించింది దు.దె "ఏముంది చెప్పటానికి, నాలుగురోజుల్నుంచి చుక్కముందు లేదు. ఓ చికెను ముక్కలేదు. రోజుతో మందు సీసా, బిరియాని ప్యాకెట్ని అని చెప్పి, తీరా ఇక్కడకు

# భేతాళ భారతం

తీసుకొచ్చిన తర్వాత మా ముఖాన పులిహోర. పొట్లాలు కొట్టారు. ఎవ్వరికికావాలండి పులిహోర ప్యాలెట్లు, మీరు పడుకోండి కట్టు కట్టుకుని మంచంపై కదలకుండా నాలుగురోజులు తెలుస్తుంది. ఎంత కష్టమో అరుస్తూనే ఉంది.

'ఆపండి అంటూ' పెద్దగా ఇరిచాడు భేతాళుడు. 'ఏమిటీ అర్ధంపర్ధంలేని ముఖా ముఖీ. వీళ్లకు ముందుగా చెప్ప లేదా మీడియా ముందు ఏం చెప్పాలో, ఎలా 'చెప్పాలో' చిందులు తొక్కాడు. భేతాళుడు.

అంతా బాగానే ట్రైనింగ్ ఇచ్చాం ప్రభూ విన్నవించుకుంది దు.దె.

'అంతా బాగుంటే మరి ఇలా జరుగుతుందేమిటి?' అసహనం ప్రదర్శించాడు భేతాళుడు

'ఏముంది మహాప్రభో ప్రతిదాంట్లో మనవాళ్లు సగానికి సగం మింగేయటం అలవాటే కదా. అలవాటు ఇక్కడ కూడా మానుకోలేక, చేతివాటం ప్రదర్శించారు. పునరావాస శిబిరంలో వారికి అందాల్సిన పుద్దు, బెద్దు, మందు, ముక్క అన్నీ మనవాళ్లు నాకేశారు. శిబిరంలోని వాళ్ల మొఖాన మాత్రం పులిహోర పొట్లాలు కొట్టారు. కదుపుమండి వాళ్లు అసలు నిజం కక్కేశారు. మన పరువు మరోసారి మున్సిపాలిటి కాలువలో కలిసింది' వివరంగా తమవారి ఘనతను చాటిచెప్పింది సి . దే

మరోసారి తన పాచిక పారనందుకు చింతిస్తూ మర్రిచెట్టుపైకి ఎగిరిపోయాడు భేతాళుడు.

★★★★

మన
కథా
నాయకులు

# మహా కవుల మానస పుత్రులు

## బుడుగు

బుడుగు, ముళ్ళపూడి వెంకటరమణ వ్రాసిన ఒక హాస్య రచన. బుడుగు పాత్ర సృష్టికి ప్రసిద్ధ ఆంగ్ల కార్టూను డెనిస్ – ది మెనేస్ స్ఫూర్తి అని అంటుంటారు. ఇది ఎంత నిజమో తెలియదు కాని ముళ్ళపూడి వెంకట రమణను చిన్నప్పుడు “బుడుగు” అని పిలిచేవారట. డెనిస్, బుడుగు పాత్రలలోనూ, వారి పరిజనాలలోనూ సాపత్యం ఉన్నదనుకొన్నా బుడుగు పరివారం, ఆలోచనలు, భాష అన్నీ పక్కా తెలుగు వాతావరణమే. ఆలోచించి చూస్తే డెనిస్ కంటే బుడుగు పాత్ర విస్తృతి ఎక్కువ. ముళ్ళపూడి వ్రాతలు, బాపు బొమ్మల ద్వారా హాస్యపూర్వకంగా బుడుగు అనే పిల్లవాని భాష, అల్లరి, ఆలోచనలు, ప్రవర్తన ఈ పుస్తకంలో చెప్పబడ్డాయి. తెలుగు సాహిత్యంలో ఈ తరహా పుస్తకాలలో ప్రసిద్ధమైంది ఇదొక్కటే అనవచ్చును. ముళ్లపూడి తన కళ్లతో చూసిన ప్రపంచాన్ని హాస్యంతో వర్ణించారు బుడుగు సృష్టిలో బాపు పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. పత్రికలో వచ్చిన బుడుగు బొమ్మలే కాకుండా బుడుగు పుస్తకం ఒకో ప్రచురణలో ఒకోలాగా చిత్రిస్తూ క్రొత్తదనం మెయింటెయిన్ చేశాడు.

ఆరుద్ర చెప్పినట్లుగా ముళ్ళపూడి వెంకటరమణ "బుడుగు వెంకటరమణ"గా అయ్యాడంటే ముళ్ళపూడి సృష్టించిన పాత్రలన్నింటిలోనూ బుడుగు ఎంత ప్రసిద్ధమయ్యాడో తెలుస్తుంది. నవంబర్ 1956 నుండి ఏప్రిల్ 1957 వరకు ఆంధ్ర పత్రిక వార పత్రికలో సీరియల్‌గా వచ్చింది. అప్పుడు రచయిత అసలు తన పేరు వేసుకోలేదు. చివరికి అందరి బలవంతం వల్ల "ఇది వ్రాసి



పెట్టినవాడు – ఫలానా, బొమ్మలు వేసిపెట్టినవాడు – ఫలానా" అని ఆఖరు సంచికలో వేశారు. అప్పుడు వీక్లీ సీరియల్‌కు పెట్టిన పేరు బుడుగు – చిచ్చర పిడుగు 24.4.1957లో బుడుగు స్కూల్లో





చేరడానికి, అల్లరి మానేయడానికి నిశ్చయించుకోవడంతో సీరియల్ ఆగిపోయింది. నాలుగేళ్ళ తరువాత "వురేయ్, మళ్ళీ నేనే" అని పాఠకులను అలరిస్తూ వచ్చాడు.

బుడుగు కుటుంబంలో అతని తల్లిదండ్రులు రాధ , గోపాలం, అతని అమ్మమ్మ బామ్మ మరియు అతని అవివాహిత మేనమామ బాబాయిఉంటారు . అతని పొరుగువారిలో లావుపాటి పక్కింటి పిన్నిగారు , ఆమె భర్త మరియు బుడుగు స్నేహితురాలు సి గాన పసూనాంబ.బుడుగు మాట్లాడే మాటలు, ఆలోచనలు అనుక్షణం మనల్ని నవ్విస్తాయి . ప్రతి విషయంలోనూ బుడుగుకు ఒక అభిప్రాయం ఉంటుంది.

బుడుగు తన స్వంత కథను, ఆత్మకథను వివరించాడు. బుడుగు తన దైనందిన జీవితాన్ని, ప్రపంచాన్ని చూసే విధానాన్ని మనకు వివరిస్తాడు. ఏడేళ్ల పిల్లవాడు తన జీవితం గురించి

# మహా కవుల మానస పుత్రులు

హాస్యాస్పదంగా మాట్లాడటం ప్రారంభించినప్పుడు చాల తమాషాగా ఉంటుంది

. తల్లిదండ్రులకు బుడుగు ఒక్కడే సంతానం. అతని మేనమామ (బుడుగు తండ్రికి తమ్ముడు) మరియు అతని కిటికీ-అమ్మమ్మ అతనితో పాటు ఇంట్లో ఉంటారు. తన ఇంటికి బోధించడానికి వచ్చిన తన ట్యూషన్ టీచర్లను భయపెట్టడానికి ప్రయత్నించినప్పుడు అతని ఉల్లాసకరమైన చర్యలు వస్తాయి. అతను ఇంకా పాఠశాలలో చేరలేదు. చాలా సార్లు అతను తన ట్యూషన్ టీచర్లతో చిలిపి ఆడతాడు, వారు అతని తండ్రి (మిస్టర్ గోపాలం)కి ఫిర్యాదు చేసినప్పుడు, అతని అమ్మమ్మ అతనిని రక్షించడానికి వస్తుంది. నిజానికి అతను ట్యూషన్ టీచర్లతో ఎలా వ్యవహరించాలో ఇతర పిల్లలకు కూడా చిట్కాలు ఇస్తుంటాడు .

రైలు ప్రయాణంలో మద్రాసు వెళ్ళేటప్పుడు, అతనికి సి గానా పెసునాంబ అనే అమ్మాయి తన ప్రేమను కనుగొంటుంది. ఆమె అతనికంటే కాస్త పెద్దది. ఆమె వయస్సు దాదాపు 10 సంవత్సరాలు. కానీ బుడుగు ప్రయాణంలో ఆమెతో సంభాషణ చేస్తాడు. ప్రయాణంలో అతను తన చిన్నతనంలో నేర్చుకున్న అన్ని "బుడుగు భాషలు", (డిటెక్టివ్ కోడ్ భాషలు) గురించి ఆమె నేర్చుకునేలా చేస్తుంది.


బుడుగు తరచుగా తనను తాను పెద్దవాడిగా భావించుకుంటాడు పెద్దల ముందు తన అభిప్రాయాలను చూపించడానికి ప్రయత్నిస్తాడు, అవి చదవడానికి , ఊహించుకోవడానికి తమాషాగా , ఉల్లాసంగా ఉంటాయి. వాటిలో కొన్ని ...

నా అంతవాడు నేను. నన్ను ఎవరూ కొట్టకూడదు. నేను నిఝంగా పెద్దవాడినే అనుకో. ఐతే వాళ్ళే నన్ను కుర్రకుంకా అంటారుగా. అందుకని కొట్టకూడదు.
సిగరెట్లు తెల్లగా ఉంటాయిలే. వీటిని బాబాయిలాంటి కుర్రవాళ్ళు కాలుస్తారు. .. మరి నేను పెద్దవాడినిగా. అందుకనే కాలవను. నేను ఇంఖా పెద్దవాణ్ణయ్యాకా జెటకా బండియేనా రైలింజనేనా తోలుతానుగా. అందుకని బీడీలు దాస్తాననుకో. అప్పుడు చెవులో పెట్టుకోవాలిగా. బీడీలు బామ్మ వత్తుల పెట్టెలో దాస్తే భద్రంగా ఉంటాయి...

అగరొత్తులు నల్లగా ఉంటాయి. వాటిని గోడమీద గుచ్చి కాలుస్తారు. సిగరెట్లేమో నోట్లో గుచ్చి కాలుస్తారు. ధైర్యం అంటే పోలీసుతో మాట్లాడ్డం. ధైర్యం అంటే సుబ్బలష్మితో మాట్లాడ్డం అని కూడా అర్థం అట. ఇలా అని బాబాయి చెప్పాడు.

డికెష్టివురావు అంటే నాకు తెలీదు. బాబాయికీ తెలీదు. వాడికి కూడా తెలీదట. డికెష్టివురావుకు పెద్ద మీసాలున్నాయి. డికెష్టింగ్ చేసేప్పుడు అవి పెట్టుకోవాలట. అప్పుడు టుపాకీ కూడా పట్టుకోవాలట.

బళ్ళోకెళ్ళకుండా ఉండాలంటే చొక్కా ఇప్పేసి ముందుగా ఎండలో నించోవాలి. అప్పుడు వీపుమీద పొట్టమీద జొరం వచ్చేస్తుంది. అప్పుడు పరిగేరుకుని అమ్మదగ్గిరికెళ్ళి గబగబా చూడూ బళ్ళోకెళ్ళద్దని చెప్పూ అనాలి. లాపోతే జెరం చల్లారిపోతుంది. బామ్మకి చెప్పేస్తే చాలు. .. కడుపునెప్పి మంచిది కాదు ఎందుకంటే పకోడీలు చేసుకొని



## మహా కవుల మానస పుత్రులు




మనకు పెట్టకుండా తినేస్తారు. అందుకని తలనొప్పి అన్నిటికన్నా మంచిది. ఇది కూడా బామ్మకే చెప్పాలి.

అయిసు ఫ్రూటువాడిని పిలిచి ముందుగా రెండు ఎంగిలి చేసెయ్యాలి. అప్పుడు అమ్మ కొనిపెడుతుంది. తరువాత ప్రైవేటు చెబుతుందనుకో. ఈ పెరపంచకంలో ప్రైవేటు లేకుండా మనకి ఏం రాదుగదా మరి? ఒక మేష్టారేమో చెవి కుడివైపుకు మెలిపెడతాడు. ఇంకో కొన్నాళ్ళకి కొత్తవాడొస్తాడు కదా? వాడేమో ఎడమవైపుకి మెలిపెడతాడు. ఇలా అవుతే చెవి పాడైపోదూ? అందుకని ఎటేపు మెలెట్టాలో కొత్తమేష్టరు ముందుగా పాతమేష్టరును కనుక్కొని రావాలి.


ఈ పెద్దవాళ్ళు ఒకోసారి అబద్ధం చెబితే తిడతారు. ఒకోసారి నిఝం చెబితే కూడా ప్రైవేటు చెప్పేస్తారు. చంపడానికి ఇప్పుడు రాచ్చసులు అయిపోయారట. అందుకని మనం పదమూడో ఎక్కం, సిబి పాఠం ఇవన్నీ చదూకోవాలట. అవన్నీ వచ్చేస్తే రాచ్చసులు చచ్చిపోతారట. మనం బాగా చదూకుని పృది కాణీలో, వంద కాణీలో తెచ్చినా రాచ్చసులు చచ్చిపోతారట. లాపోతే సీగాన పెసూనాంబనిచ్చి పెళ్ళి చైరన్నమాట. ఇలాగని మా రాద చెప్పింది. రాధంటే అమ్మలే.

"ప్రైవేటు చెప్పడం" – లౌలెట్రు వ్రాసినపుడు రెండుజళ్ళ సీత నాన్న బాబాయికి ప్రైవేటు చెబుతాడు. ఒకోసారి నాన్న అమ్మకు ప్రైవేటు చెబుతాడు.

“అనుభవం” : టెంకిజెల్లలు, మొట్టికాయలు తినడం

బుడుగు పాత్ర ఆ రోజుల్లో మన పొరుగువారి నుండి వచ్చిన సగటు అమాయకమైన, ఇంకా తెలివైన పిల్లవాడిని గుర్తుచేస్తుంది .. ఇప్పటి జనరేషన్‌లో అలాంటి అమాయకత్వం దొరకడం చాలా కష్టం. అయినప్పటికీ, పిల్లలు వారు పెరిగే వాతావరణం నుండి ఇన్‌పుట్‌లను తీసుకుంటారు కాబట్టి చుట్టుపక్కల వాతావరణం చాలా ఘోరంగా కల్తీ అయినప్పుడు, పిల్లలు అమాయకులుగా ఉండాలని ఆశించడం ఒక అపోహే అవుతుంది.

★★★



టెక్నాలజీ

# Google–జెమినీ

పి. దేవకాంత్

Google Ai ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(Ai) సాయంతో వాడే టూల్ గూగుల్ బార్డ్. గత ఏడాదే ఇది ప్రారంభించబడింది. అయితే దీని పేరును గూగుల్ జెమినిగా మార్చింది. ఆండ్రాయిడ్ యూజర్లు గూగుల్ అసిస్టెంట్‌ను ఎలా వాడుతున్నారో అదే విధంగా జెమిని టూల్‌ను డిఫాల్ట్ అసిస్టెంట్‌గా వాడుకోవచ్చని ఆ కంపెనీ ప్రకటించింది.

Google Ai చాట్ GPTకి పోటీగా Google Gemini మరింత అధునాత AI టెక్నాలజీ సేవలను అందిస్తుందని ప్రముఖ సెర్చ్ ఇంజిన్ కంపెనీ గూగుల్ ప్రకటించింది. ఈ చాట్ బాట్‌లో Ai సేవలు ఉచితంగానే అందుబాటులో ఉన్నాయి. మీ స్మార్ట్‌ఫోన్‌లో సైడ్ బటన్‌ను క్లిక్ చేయడం ద్వారా "Ok Google" అని చెప్పడం ద్వారా Gemini Ai అసిస్టెంటుగా మొదలుపెట్టొచ్చు. ఇది ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ యూజర్ల స్క్రీన్‌పై ఓవర్‌లేగా పని చేస్తుందని ఆ కంపెనీ ప్రతినిధులు ప్రకటించారు. అంటే Google Gemini యూజర్లు ప్రస్తుతం ఫోన్లో ఏయే పనులు చేయొచ్చు.. ఏ యాప్స్ రన్ అవుతున్నాయి.. లేదా వారు ఏ కథనాలను చదువుతున్నారు.. వేటిని చూస్తున్నారనే విషయాలను “ట్రాక్” చేయొచ్చు. కాబట్టి మీకు ఏదైనా విషయంపై సందేహాలుగా వెంటనే Geminiని అడగొచ్చు.

అంతేకాదు మీ ఇంట్లో ఉండే ఏదైనా మొక్కను ఫోటో తీసి, అది ఎలాంటి మొక్క, దాన్ని ఎలా పెంచాలి.. ఏ విధంగా దాన్ని సంరక్షించాలనే వివరాలను Google Geminiని అడగొచ్చు. ఈ మొక్కకు సంబంధించి నిర్వహణ, పోషణ, నీటిపారుదల షెడ్యూల్, ఉత్తమ కాంతి కోసం మొక్కను ఎక్కడ ఉంచాలి వంటి వివరాలను డెవలప్ చేయడానికి అవసరమైన ఎరువుల వివరాలను సైతం మీకు Gemini మీకు తెలియజేస్తుంది. యాపిల్ యూజర్ల కోసం రాబోయే రోజుల్లో Google AI గూగుల్ యాప్‌కి సపోర్ట్ చేయనుంది. అయితే ప్రస్తుతం ఈ ఫీచర్లు USలోని ఆండ్రాయిడ్, యాపిల్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.


Google జెమిని అడ్వాన్స్‌కు సబ్ స్క్రిప్షన్ పొందిన యూజర్లు 2TB Google One క్లౌడ్ స్టోరేజీతో పాటు అద్భుతమైన Ai ప్రయోజనాలు పొందుతారు. గూగుల్ క్లెయిమ్ చేసినట్లుగా, జెమిని అనేక కొత్త ఫీచర్లను జోడించింది. అందుకే దీనికి జెమిని అడ్వాన్స్ అల్ట్రా 1.0 అని పేరు పెట్టారు. గూగుల్ జెమినిలో మొత్తం మూడు వర్షన్లు ఉన్నాయి. అందులో ఒకటి అల్ట్రా, ప్రో, నానో. ఈ మూడు వర్షన్లు ఒకదానికొకటి భిన్నంగా ఉంటాయి. జెమిని కోడింగ్, లాజికల్ రీజనింగ్, టెక్స్ట్ కోడ్, ఆడియో, వీడియో, ఫోటోలతో పాటు క్లిష్టమైన పనులను ఇది చాలా సులభంగా చేయగలదు. జెమిని యూజర్లు ప్రాంప్ట్‌లు లేదా సూచనల ఆధారంగా కచ్చితమైన సమాధానాలు ఇవ్వగలదు. ఈ టూల్ మీకు ట్యూటర్‌గా కూడా పని చేస్తుంది.

కాని దురదృష్ట వశాత్తూ , జెమినీ ఇస్తున్న సమాధానాలు . జవాబులు నమ్మబుద్ధిగా లేకపోవటం తో పెద్దఎత్తున యుజర్లు నిరసన తెలపటం తో google జెమినీ ని తత్కాలికంగా ఆపివేసింది . అందులో పనిచేస్తున్న వాళ్ళకు ఉద్వాసన కుడా చెప్పింది .

★★★

కార్టూన్ కార్నర్

# నవ్వండి ప్లీజ్





## నవ్వటం ఒక యోగం ,

నవ్వలేక పోవటం ఒక రోగం , తరువాత మీ ఇష్టం

శ్రీనివాస్ కార్టూన్లు

















# జీవన చిత్రాలు

## కుమారి ఆంటీ



సామాజిక మాధ్యమాల పుణ్యమా అని ఈ రోజుల్లో సామాన్యులకు కుడా విపరీతమైన గుర్తింపు లభిస్తోంది . ఈ గుర్తింపు ఒకోసారి మంచి చేస్తే , మరో సారి చెడు కుడా చేస్తుంది. ఇందుకు ఉదాహరణే ఇటివల తెలంగాణా ఎన్నికల్లో నిలబడ్డ బర్రెలక్క. ఎన్నికల్లో గెలిచేస్తుంది అన్నంతగా హైప్ తెచ్చింది సోషల్ మీడియా, దానితో ప్రధాన ప్రత్యర్థి పార్టీలనుండి అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది . అటువంటి సంఘటనే ఈ మధ్య హైదరాబాదులో చోటు చేసుకుంది .ఇప్పుడు హైదరాబాదులో కుమారి అంటీ అంటే తెలియని వారు లేరు.

ఏపీలోని గుడివాడకు చెందిన దాసరి సాయి కుమారి.. 2011లో స్ట్రీట్‌ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఐటీసీ కోహినూర్ హోటల్ ఎదురుగా ఆమె తన స్ట్రీట్‌ఫుడ్ బిజినెస్‌ను ఏర్పాటు చేశారు. రుచికరమైన వెజ్, నాన్‌వెజ్ వంటకాలను అందిస్తూ మంచి పేరు సంపాదించారు. తొలుత 5 కేజీల రైస్‌తో ప్రారంభమైన కుమారి ఫుడ్ బిజినెస్.. ప్రస్తుతం రోజుకు క్వింటా (100 కేజీలు)కు పైగా అమ్ముడుపోయే స్థాయికి చేరింది. కొందరు యూట్యూబ్ ఫుడ్ వ్లాగర్స్ వరుసగా ఆమెపై వీడియోలు చేయడంతో పాటు సెలబ్రెటీలు కూడా ఆమె వద్ద భోజనం చేయటంతో ఒక్కసారిగా కుమారి ఆంటీ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చారు.

కుమారి ఆంటీ ఫుడ్ బిజినెస్ మధ్యాహ్నం 12 గంటలకు ఓపెన్ అయి.. 3 గంటలకు క్లోజ్ అవుతుంది. వెజ్ విషయానికి వస్తే.. వైట్ రైస్, బగారా రైస్, గోంగూర రైస్, టమాటా రైస్, లెమన్ రైస్, జీరా రైస్ గోబీ రైస్, పెరుగన్నం వంటి రైస్ ఐటెమ్స్ దొరుకుతాయి. ఇక చాలా మంది ఇష్టపడే నాన్‌వెజ్‌కు వచ్చే సరికి చికెన్ కర్రీ, చికెన్ ఫ్రై, లివర్ కర్రీ, బోటీ కర్రీ, మటన్ లివర్, మటన్ హెడ్, మటన్ కర్రీ, ఫిష్ కర్రీ, ఫిష్ ఫ్రై, ప్రాన్స్ కర్రీని సేల్ చేస్తారు చికెన్ కర్రీ, చికెన్ ఫ్రై, బోటీ కర్రీ, ఫిష్ కర్రీ, ఫిష్ ఫ్రైలలో ఏదో ఒక కర్రీతో ప్లేటు తీసుకుంటే రూ.100 అని కుమారి తెలిపారు. నాన్ వెజ్‌లో రెండు కర్రీలు తీసుకుంటే ప్లేటు రూ.150, మూడు తీసుకుంటే రూ.200 అలా ఐటెమ్‌ను బట్టి రేటు ఉంటుంది. రోజుకు 6– 7 వందల మంది తమ దగ్గర ఫుడ్ తింటారూ . 600 వందల మంది కస్టమర్స్‌కు యావరేజ్ 10 రూపాయలు లెక్కన వేసుకున్నా.. రోజుకు 6,000 మిగులుతాయి . అదే నెలకు చూసుకుంటే.. 1.8 లక్షల వరకు లాభం వచ్చే అవకాశం ఉంటుంది.

ఆమె వంట అంతా ఇంట్లోనే సిద్ధం చేసుకుని పన్నెండు గంటల కల్లా వచ్చేస్తుంటారు. వంటల్లోకి

కావలసిన మసాలా దినుసులు అన్నీ ఆమె స్వయంగా ఇంట్లోనే చేసుకుంటారు. ఇంట్లో వాళ్లంతా కలిసి తలో చెయ్యి వేసుకుని వంట పూర్తి చేస్తారు. అందుకే వారి వంటకి అంత డిమాండ్. కుమారి ఆంటీ అందించే రుచికరమైన ఆహారాన్ని తినేందుకు హైదరాబాద్ నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి సైతం ఫుడ్ లవర్స్ తరలివస్తున్నారు. కుమారి ఫుడ్స్ గురించి యూట్యూబ్, సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని మరి వెళ్తున్నారు

సెలబ్రెటీలు కూడా తక్కువ బడ్జెట్‌తో అద్భుతమైన ఫుడ్‌ను ఆమె అందిస్తోందని ప్రశంసిస్తున్నారు. రెస్టారెంట్లకు మించి టేస్ట్ ఉందని చెబుతున్నారు. పెద్దఎత్తున వస్తున్న ఫుడ్‌లవర్స్‌తో కుమారి ఫుడ్ సెంటర్ నిత్యం రష్‌గానే ఉంటుంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు మించి కుమారి ఆంటీ సంపాదిస్తుండంతో సోషల్ మీడియాలో ఆమె వైరల్‌గా మారారు. చాలా మంది నెటిజన్లు ఆమెతో తమ జీవితాన్ని పోల్చుకుంటూ ఫన్నీగా కామెంట్స్, మీమ్స్ చేస్తున్నారు. ఇంత చదువు చదివి రూ.20 –30 వేలకు పనిచేయడం కన్నా, ఆమెలాగా ఫుడ్‌కోర్టు పెట్టుకుంటే లైఫ్‌లో సెటిల్ అవ్వవచ్చని అంటున్నారు వీళ్ళు .

యూట్యూబ్‌లో ఫేమస్ మారిన స్ట్రీట్ ఫుడ్ కుమారి ఆంటీపై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. "ఏంటీ.. ఫేమస్ అయితే కేసులు పెడతారా..?" అని డౌటనుమానం వచ్చిందా. నిజానికి ఆమె ఫేమస్ కావటమే ఇక్కడ అసలు సమస్య. అదేలా అంటే.. ప్రస్తుతం స్ట్రీట్ ఫుడ్ కారణంగా కుమారి ఆంటీ.. సోషల్ మీడియాలో తెగ ట్రెండింగ్ అవుతూ సెన్సేషన్‌గా మారిపోయింది. దీంతో.. యువత అంతా ఆంటీ దగ్గర బోజనం చేసేందుకు ఎగబడిపోతున్నారు. ఫలితంగా.. రద్దీ ఎక్కువైపోయి, రోడ్డుపైనే వాహనాలు పార్క్ చేస్తున్నారు. దీంతో.. ఆ మార్గంలో ఫుల్ ట్రాఫిక్ జాం అవుతోంది. ఇది కాస్త ఇప్పుడు పోలీసులకు తలనొప్పిగా మారింది. ఇంకేముంది.. ట్రాఫిక్ జాంకు కారణమైన కుమారి ఆంటీపై పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ జం కారణంగా కుమారీ ఆంటీకి చెందిన ఫుడ్ బిజినెస్ ను ఇటీవల హైద్రాబాద్ పోలీసులు మూసివేయించారు. అయితే ఈ విషయం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. కుమారీ ఆంటీ గతంలో ఎక్కడ ఫుడ్ బిజినెస్ నిర్వహించారో అదే చోట ఫుడ్ బిజినెస్ నిర్వహించుకొనేందుకు రేవంత్ రెడ్డి అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో కుమారీ ఆంటీ తిరిగి తన ఫుడ్ బిజినెస్ ను ప్రారంభించారు. కుమారీ ఫుడ్ బిజినెస్ మూసివేత అంశం రాజకీయంగా రచ్చకు కూడ కారణమైంది. కుమారీ ఆంటీ ఫుడ్ బిజినెస్ విషయమై సోషల్ మీడియాలో వచ్చిన మాటలు, వ్యాఖ్యలను దృష్టిలో ఉంచుకొని డీజే పాట ఒకటి సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోకి వచ్చింది. ఓవర్ నైట్ పాపులారిటీ తీసుకు రావడమే కాక రోజురోజుకి కుమారి ఆంటీకి క్రేజ్ పెరుగుతుండడంతో ఆమెతో ప్రముఖ టీవీ ఛానళ్లు ప్రత్యేక షోలు ఏర్పాటు చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

★★★

సాహితి సామ్రాట్ కథలు

# మానవత్వపు సౌరభాలు !..

కథ



K.v.సుమలత

చందమామలా గుండ్రని ముఖం, చెంపకు చేరడేసి కళ్ళు, పెదవులపై చెరగని చిరునవ్వు, ముఖంలో లక్ష్మీకళ తాండవిస్తున్న రోహిణి ఫోటో సెల్ ఫోన్లో చూస్తున్న కార్తీక్ కి చూపు తిప్పుకోవాలనిపించడం లేదు.

అటుగా వచ్చిన సావిత్రి కొడుకు ఫోన్లో కోడలి ఫోటో చూస్తుండటం గమనించింది. కొత్తగా పెళ్లయినవాడు కదా విరహ వేదన అని మనసులో నవ్వుకుంది.

“ఇంకెన్ని రోజులులే! మరో వారం రోజుల్లో కోడలు కాపురానికి వచ్చేస్తుంది నాన్నా! అప్పుడు ఫోటోలో కాకుండా రోజూ ఎదురుగానే చూసుకోవచ్చు” నవ్వుతూ అన్నది సావిత్రి.

తల్లి మాటలతో స్పృహలోకి వచ్చిన కార్తీక్ సిగ్గుపడ్డాడు.

సాహితి సామ్రాట్ కథలు

# మానవత్వపు సౌరభాలు !..

"అమ్మా! ఇంకా పడుకోకుండా బట్టలు కుడుతున్నావు. హాల్లో చాలా వేడిగా ఉంది, చెమటలు పట్టేస్తున్నాయి. ఆపేసి లోపలకు వెళ్లి పడుకో" అన్నాడు కార్తీక్.

"అందుకే ఆపేస్తున్నాను" అంటూ లేచి కుట్టిన బట్టలు అలమరలో సర్ది కారుతున్న చెమటలు తుడుచుకుంటూ బెడ్ రూమ్ లోకి వెళ్ళి ఏ సి వేసుకుని పడుకుంది సావిత్రి.

కాసేపటికి సావిత్రి ఒంటి మీద చెమటంతాపోయి, ఒళ్లంతా చల్లబడి ప్రాణానికి హాయిగా అనిపించింది. మూసుకున్న కళ్ళ వెనుక గతం మెదిలింది.

★★★★★

సావిత్రి భర్త సుందరం కొబ్బరిబొండాలు బండి మీద పెట్టుకొని ఊరంతా తిరుగుతూ వ్యాపారం చేసేవాడు. వాళ్ళ పెళ్ళైన ఏడాదిలోనే సావిత్రి గర్భం దాల్చింది. సావిత్రి చాలా బలహీనంగా ఉండటం వలన ఆరోగ్యంగా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలని డాక్టర్లు చెప్పారు. ఖరీదైన మందులు కూడా వాడాలని సూచించారు. సుందరంకి భార్యంటే అమితమైన ప్రేమ. ఆమె కోసం మండే అగ్నిగోళం లాంటి ఎండలను కూడా లెక్కచేయకుండా వ్యాపారం చేసాడు. రోహిణీ కార్తె ఎండల్లో తీవ్రమైన వడదెబ్బ తగిలి బండి దగ్గరే కళ్ళుతిరిగి పడిపోయాడు. చుట్టు ప్రక్కల ఉన్న జనం గుమిగూడి గబ గబ ఆస్పత్రికి తీసుకెళ్లినా అతడు దక్కలేదు. ఆ వార్తకు సావిత్రి గుండె పగిలి పోయినా కడుపులో ఉన్న శిశువు భర్త ప్రేమకు ప్రతిరూపమని ప్రాణాలు ఉగ్గబట్టుకొని నిలబడింది. తనకు వచ్చిన కుట్టుపనినే జీవనాధారంగా మార్చుకొని కార్తీక్ కి తల్లి, తండ్రి తానే అయి పెంచింది.

కార్తీక్ డిగ్రీ పూర్తి కాగానే ఒక చిరుద్యోగిగా ఆస్పత్రిలో రిసెప్షనిస్ట్ పని చేస్తూ తల్లి కష్టంలో పాలుపంచుకున్నాడు. మంచి అబ్బాయని ఆ నోటా ఈ నోటా విన్న బంధువుల నుండి రోహిణి తల్లిదండ్రులు పిల్లను ఇస్తామని సావిత్రిని అడిగారు. పిల్ల బాగుండటంతో కానీ కట్నం ఇవ్వలేరని తెలిసినా కార్తీక్ కి కూడా అమ్మాయి నచ్చడంతో ఈడు జోడు బాగుందని పెళ్లికి ఒప్పుకుంది సావిత్రి.

కార్తిక్, రోహిణిల పెళ్లి ఫిబ్రవరి నెలలో జరిగింది. అమ్మాయిని కాపురానికి మూడవ నెల వచ్చాక మే నెలలో పంపుతామని వియ్యల వాళ్ళంటే సరేనంది సావిత్రి.

★★★★★

కోడలితో గుస గుసగా మాట్లాడుతూ ముసి ముసి నవ్వులు నవ్వుతున్న కార్తీక్ మాటలు చిన్నగా వినిపిస్తుంటే గతం నుండి బయటకు వచ్చింది సావిత్రి.

కార్తీక్ పెళ్ళయినప్పటి నుండి ఆమె మనసులో ఒక సమస్య మెదులుతుంది. ఇప్పుడు వాళ్ళుంటున్నది సింగిల్ బెడ్ రూమ్ పోర్షన్. దానికి అద్దె ఆరు వేలు, అంటే దాదాపు కార్తీక్ కి వచ్చే పదిహేను వేల రూపాయల జీతంలో సగం దానికే పోతుంది. సావిత్రి బట్టలు కుట్టగా వచ్చిన డబ్బులు వేన్నీళ్ళకు చన్నీళ్లు తోడయినట్లు ఇబ్బందులు లేకుండానే ఇల్లు గడుస్తుంది.

గత ఏడాది వేసవి కాలంలో సావిత్రికి ఎండ వేడి తట్టుకోలేక ఆయాసం వచ్చింది. డాక్టర్ సలహాతో కార్తీక్ వాయిదాల పద్ధతిలో డబ్బులు కట్టేలా ఏ సి కొన్నాడు. అప్పటి నుండి తల్లి కొడుకులు అదే గదిలో పడుకుంటున్నారు.

'వారం రోజుల్లో కోడలు వస్తుంది. ఈ గది కోడలికి ఇచ్చి తను బయట పడుకోవాలి, ఎండలు చూస్తే భయంకరంగా ఉన్నాయి. ఇంకో ఏ సి కొనే పరిస్థితి తమది కాదు. కార్తీక్ తన మీద ప్రేమతో గదిలో పడుకోమంటాడేమో! అప్పుడు

# మానవత్వపు సౌరభాలు !..

కోడలు ఏమనుకుంటుంది? అసలే కొత్తగా పెళ్లయిన జంట... వాళ్ల మధ్యలో నేనెలా పడుకుంటాను? ఏమిటి చేయడం?...' కళ్ళు మూసుకుందే కానీ ఆలోచనలతో నిద్ర రావడం లేదు సావిత్రికి.

ఫోన్ పెట్టేసి వచ్చి కార్తీక్ పడుకున్నాడు. మనసులో మెదిలే ఆలోచనలు అతడిని నిద్రపోనివ్వడం లేదు.

రోహిణి వస్తుందన్న విషయం ఎంత ఆనందాన్నిస్తుందో, ఆమె వచ్చాక పడుకోవడం విషయంలో ఏర్పడే ఇబ్బంది స్థిమితంగా ఉండనివ్వడం లేదు.

'రోహిణి రాగానే అమ్మ హాల్లో పడుకుంటాను అంటుంది. కానీ ఇంత ఉక్కపోత వాతావరణం అమ్మకు అసలు సరిపడదు. చిన్నప్పటి నుండీ నన్ను చాలా కష్టపడి పెంచింది. ఇప్పుడు తను చల్లగా, హాయిగా భార్యతో కలిసి ఏ సి లో పడుకొని, అమ్మను హాల్లో వేడిగా పడుకోమనడం అసలు నచ్చడం లేదు. పోనీ ఈ విషయం రోహిణితో చెప్తే అమ్మను, నన్ను అపార్థం చేసుకుంటుందేమో!' మనసులో బాధ పడుతున్నాడు కార్తీక్.

★★★★★

మండే వేసవిలో చల్లని వెన్నెలలా సారె తీసుకొని అత్తగారింట్లో అడుగుపెట్టింది రోహిణి. వస్తూ వస్తూ కార్తీక్ కి ఇష్టమైన రసం మామిడి కాయల బుట్ట కూడా తెచ్చింది.

"అత్తయ్య గారు! చల్ల మిరపకాయలు, మినప వడియాలు, పెసర వడియాలు మనకోసం అమ్మ పంపింది" అని సావిత్రికి డబ్బాలు ఇచ్చింది రోహిణి.

"అపుడే మా వాడి ఇష్టాలు తెలుసుకున్నావా? వాడికి ఇంట్లో పట్టిన వడియాలు ఇష్టమని వేసవి రాగానే పట్టేదాన్ని. ఈ సారి ఎండలకు భయపడి ఇంకా పట్టలేదు" అంది సావిత్రి.

"మీకు ఎండలు పడటం లేదని ఆయన ఒకసారి మాటల్లో చెప్పారు. అందుకే అమ్మ, నేను కలిసి అక్కడే పట్టాము" నవ్వుతూ అంది రోహిణి.

కోడలి మాటలు విన్న సావిత్రి మనసు ఆనందానికి లోనైంది.

"మామిడి కాయలు రసం తీసి ఫ్రిజ్ లో పెట్టమ్మా! వాడికి చల్లగా ఉంటే ఇష్టం" రోహిణితో అంది సావిత్రి.

"సరే నండి" అని రోహిణి వంటగది లోకి వెళ్ళింది.

రాత్రయింది... సావిత్రి వీధిలో మల్లెపూలు అమ్మే అబ్బాయి దగ్గర రెండు మూరలు కొని కోడలి తలలో తురిమింది. ఉదయం భార్యను చూసిన నుండి కార్తీక్ మనసంతా ఆమె చుట్టే తిరుగుతుంది. మల్లె పూల సువాసన అతడిని ఇంకా రెచ్చగొడుతుంది.

కానీ అదే సమయంలో చెమటలు తుడుచుకుంటూ హాల్లో పక్క వేసుకుంటున్న తల్లిని చూస్తే మనసు తరుక్కుపోతుందతడికి. ఏమీ చేయలేక నిస్సహాయంగా కాసేపు బాధ పడ్డాడు.

"కార్తీక్! ఎందుకలా కూర్చున్నావు?" అన్న తల్లి మాటలకు లేచి తన కోసం ఎదురు చూస్తున్న భార్యను చేరాడు.

★★★★★

రోహిణి కార్తె ఎండలు భానుడి ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. రాత్రంతా చెమటలతో తడిసి ముద్దయిపోతుంది సావిత్రి. ఎండాకాలం పెళ్లిళ్ల సీజన్ కావడంతో కుట్టాల్సిన బట్టలు కూడా ఎక్కువగా ఉంటున్నాయి. పగలు కాసేపు కొడుకు లేని సమయంలో నైనా ఏ సి గదిలో పడుకోవడానికి కూడా కుదరడం లేదు. పగలు పని, రాత్రి నిద్ర లేకపోవడం వల్ల సావిత్రి చాలా

# మానవత్వపు సౌరభాలు !..

నీరసంగా కనిపిస్తుంది. కార్తీక్ అది గమనించాడు.

“అమ్మా! నువ్వు కూడా మాతో పాటు గదిలో పడుకో! నిద్ర సరిపోక నీ ముఖం పీక్కుపోయింది” తల్లితో అన్నాడు కార్తీక్.

“ష్! కోడలు వింటుంది ! ఇంకెన్నాళ్ళు? ఈ కార్తె మారితే వర్షాలు మొదలవుతాయి” మెల్లిగా జవాబిచ్చింది సావిత్రి.

మౌనంగా అక్కడ నుండి వెళ్ళిపోయాడు కార్తీక్.

“అత్తయ్య గారు! మీరు నీరసంగా కనిపిస్తున్నారు. వంట పని,ఇంటి పని నాకు వదిలేయండి. అలాగే మీరు కుట్టే బట్టలకు నేను చేతి పని కూడా చేస్తాను...” అన్నది రోహిణి ఒక రోజు.

“నీ కెందుకమ్మా అపుడే అన్ని పనులు? కొత్త కోడలివి” నీరసంగానే వారించింది సావిత్రి.

అయినా రోహిణి వినకుండా అత్తగారికి సహాయం చేసేది.

“ఏవండీ! మీతో ఒక మాట చెప్పాలి...” రాత్రికి కార్తీక్ తో మెల్లిగా అంది రోహిణి.

“మొహమాటం లేకుండా చెప్పు!” అని దగ్గరకు లాక్కున్నాడు కార్తీక్.

“నాకు చిన్నప్పటి నుండి కూలర్ అలవాటు. ఏ సి వల్ల రాత్రంతా నిద్ర పట్టడం లేదు. దానితో చాలా నీరసం వస్తుంది. మా అమ్మమ్మ నేను కాపురానికి వచ్చేటప్పుడు ఏదైనా ఒక వస్తువు కొనుక్కోమని ఐదు వేలు ఇచ్చింది. వాటితో చిన్న కూలర్ కొనుక్కుందాం. ఏ సి హాల్లో బిగిస్తే అత్తయ్యకు చల్లగా ఉంటుంది” అన్నది రోహిణి.

ఆ మాటలకు తుళ్ళిపడి రోహిణి ముఖం వైపు పరీక్షగా చూస్తూ “నిజంగానే అంటున్నావా?” అన్నాడు కార్తీక్.

“మనస్ఫూర్తిగానే అంటున్నాను” అన్నది రోహిణి. ఆమె ముఖంలో నిజాయతీ స్పష్టంగా కనిపిస్తుంది.
.

అలా చేస్తే ఒక దెబ్బకు రెండు సమస్యలు తీరతాయి. ఆనందంగా రోహిణిని గట్టిగా పట్టుకొని ఊపేసాడు.

“మీ అమ్మమ్మ ఇచ్చినవి నువ్వే ఉంచుకో రోహిణీ! కూలర్కి డబ్బులు ఎలాగోలా నేనే ఏర్పాటు చేసుకుంటాను” అన్నాడు కార్తీక్.

“ఇది నా స్వార్థమే అనుకోండి! మా అమ్మమ్మ డబ్బులతో కొంటే ఆ గాలి చల్లగా, అమ్మమ్మ ప్రేమలా మనల్ని సేద తీరుస్తుంది. మళ్లీ వేరే ఏర్పాటు కోసం ఆలస్యం చేయకుండా రేపే కొనండి” అన్నది రోహిణి.

మరుసటి రోజు కూలర్ కొన్నాడు కార్తీక్. ఏ సి మెకానిక్ ని వెంట బెట్టుకొని వచ్చి రూమ్లోని ఏ సి హాల్లో పెట్టించాడు. కూలర్ రూంలో కిటికీ దగ్గర పెట్టించాడు.

“ఇదేం పని కార్తీక్? కోడలు ఏమనుకుంటుంది?” అని సావిత్రి కొడుకుని కోపడింది.

“అమ్మా! రోహిణికి ఏ సి గాలి పడదంట... పాపం నా కోసం పది రోజులు ఇబ్బంది పడింది. ఇప్పుడు తనకు కూలర్, నీకు ఏ సి... ఇక నాకు దిగులు ఉండదు” ప్రశాంతంగా అన్నాడు కార్తీక్.

కొడుకు తన పట్ల చూపించే ప్రేమకు సావిత్రి తల్లి మనసు పొంగి పోయింది.

ఆదివారం రోహిణి తమ్ముడు శివ మిట్ట మధ్యాహ్నం వేళ లేత ముంజెలు తీసుకొని వచ్చాడు.

“అక్కకి ముంజెలంటే ఇష్టం, అమ్మ ఇచ్చి రమ్మంది అత్తయ్య గారు!” సావిత్రితో అన్నాడు శివ.

“శివ మంచి ఎండలో వచ్చాడు రోహిణీ! ఏ సి ఆన్ చేసి కొబ్బరి

# మానవత్వపు సౌరభాలు !..



బొండాం కొట్టిచ్చి భోజనం ఏర్పాట్లు చూడమ్మా" మిషన్ కుడుతూ అన్నది సావిత్రి.

"అలాగే అత్తయ్య గారు!" అన్నది రోహిణి.

కార్తీక్ కొబ్బరి బొండాం కొట్టి శివకు ఇచ్చాడు, రోహిణి వంటగది లోకి వెళ్ళింది.

"మా అక్క ఏ సి వదిలిపెడుతుందా బావగారు? ఉదయం పదకొండు గంటల నుండి సాయంత్రం వరకు ఏ సి ఆన్ లోనే ఉంచేది. మళ్లీ రాత్రి తొమ్మిది గంటల నుండి ఆన్ చేసేది. కరెంటు బిల్లు వచ్చిన రోజు మా నాన్నగారితో పెద్ద యుద్ధమే!" పక పక నవ్వుతూ అన్నాడు శివ.

"శివా! శివా!" అంటూ తమ్ముడుని మాట్లాడనివ్వకుండా రోహిణి ఎంత వారించినా శివ ఆపలేదు.

ఆ మాటలకు కార్తీక్, సావిత్రి ముఖాముఖాలు చూసుకున్నారు. రోహిణి తలదించుకుంది.

"నేనేదైనా తప్పుగా మాట్లాడానా?" తెల్లబోయాడు శివ.

"లేదు... నిజం చెప్పావు" కోడలిని చూస్తూ అన్నది సావిత్రి.

"ఎందుకలా అబద్ధం చెప్పావు రోహిణి? నాకేమీ అర్థం కావడంలేదు" అన్నాడు కార్తీక్.

"నా కోసం!..." అన్నది సావిత్రి మిషన్ దగ్గర నుండి లేచి కోడలి తల నిమురుతూ.

"అవునత్తయ్య గారు! మీరిద్దరూ నా కోసం ఆలోచించారు. మీరు గదిలోకి వచ్చి ఏ సి లో పడుకోరు, మీరిక్కడ వేడిలో పడుకుంటే ఆయన బాధ పడుతున్నారు కానీ నాకేమీ చెప్పడం లేదు. మీ ఆరోగ్యం పాడవుతున్నా పట్టించుకోవడం లేదు. మీ ఇద్దరూ నాకు చెప్పకపోయినా నేనే అర్థం చేసుకున్నాను. అందుకని ఓ అబద్ధం ఆడాల్సి వచ్చింది" అన్నది రోహిణి.

రోహిణి ఔదార్యానికి అక్కడ ఎవరికీ మాటలు రాలేదు. ప్రేమ ఉన్న చోట పేదరికం కూడా పెన్నిధిగా మారుతుందన్నది ఒప్పుకోవాల్సిన సత్యం!...

★★★★★

మిస్టరీ

# కులధార – రాజస్థాన్



రాజస్థాన్‌లోని కుల్‌ధారా అనే గ్రామం దెయ్యాల బారిన పడుతుందని చెబుతారు. ఈ పట్టణంలో భయంకరమైన దుష్ట ప్రకాశం ఉంది. పురాణాల ప్రకారం, శతాబ్దాలుగా ఇక్కడ నివసించిన నివాసితులు రాత్రిపూట అదృశ్యమయ్యారు. 1800ల నుండి ఈ గ్రామం నిర్జనమైపోయింది.

కథ ప్రకారం, కులధార గ్రామంలో మొదట్లో చాలా సంపన్నులు, పాలివాల్ బ్రాహ్మణులు నివసించేవారు. సలీం సింగ్ అనే మంత్రి ఉన్నారని, అతను గ్రామస్థుడి కుమార్తెతో ప్రేమలో పడ్డాడని కథలు చెబుతున్నాయి. తనను ఈ అమ్మాయిని పెళ్లి చేసుకోనివ్వకుంటే అకారణంగా ఎక్కువ పన్నులు వేస్తానని గ్రామస్తులందరినీ బెదిరించాడు.మంత్రి దౌర్జన్యం నుంచి బాలికను, తమను కాపాడుకునేందుకు కులధార గ్రామస్థులు గ్రామాన్ని వదిలి వేరే చోటికి వెళ్లిపోయారు. వారు వెళ్ళినప్పుడు వారు గ్రామాన్ని శపించారని, దాని కారణంగా ఈ ప్రాంతంలో ఎవరూ నివసించరని చెబుతారు.

జైసల్మేర్ కు పశ్చిమాన 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న 300 సంవత్సరాల కంటే పురాతనమైన ఈ గ్రామం ఒకప్పుడు పాలివాల్ బ్రాహ్మణులచే స్థాపించబడిన సంతోషకరమైన మరియు సంపన్న గ్రామం. ఒక ప్రాచీన కధనం ప్రకారం... జైసల్మేర్ లో సలీం సింగ్ అనే ఓ దుష్ట దివాన్ కుల్ధర గ్రామ అధిపతి (ముఖియా) కుమార్తెపై చెడు దృష్టిని కలిగి ఉంటాడు. ఆ దివాన్ ఆమెను వివాహం చేసుకునేందుకు తనకు అప్పగించాలని, లేకపోతే పర్యవసానాలను గ్రామస్తులందరూ ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తాడు. ఆ తరువాత సుమారు 85 గ్రామాల అధిపతులందరూ ఆ రాత్రి గుమిగూడి వారి గౌరవాన్ని కాపాడటానికి గ్రామాన్ని విడిచిపెట్టాలని నిర్ణయించుకుంటారు. వారు బయలు దేరే ముందు ఆ స్థలంలో తరువాత ఎవరూ నివసించలేరని శపిస్తారు. ఇప్పటి వరకూ కుల్ధర గ్రామం మనుషులు లేని ఎడారిగా ఉంది. ఇక్కడికి సమీప ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల ప్రకారం కుల్ధర ఇప్పుడు దెయ్యాలు, ఆత్మలచే వెంటాడబడుతుందని నమ్ముతారు.



ఈ ఫోటో కనిపిస్తున్న ద్వారం చాలా ప్రాచీనమైనదిగా కనిపిస్తుంది కదూ. అవును.. ఇది శపించబడిన కుల్దర గ్రామానికి ప్రధాన ద్వారం. ఈ ద్వారం గుండానే గ్రామంలోకి సందర్శకులు ప్రవేశించాల్సి ఉంటుంది. దీని కోసం ప్రభుత్వం కొంత ప్రవేశ రుసుమును కూడా విధించింది. మీరు కాలినడక ద్వారా సందర్శించాలనుకుంటే రూ.10లు, లేదా మీ వాహనాన్ని లోపలికి తీసుకువెళ్లాలని అనుకుంటే రూ.50లు చెల్లించాలి.

కుల్దరలో చాలా సంవత్సరాల క్రితం ప్రజలు నివసించేవారన్న విషయం మీకు తెలిసిందే. దీనికి చిహ్నంగా అనేక శిథిలమైన పురాతన భవనాలు, గృహాలు సందర్శకులకు ఇక్కడ కనిపిస్తాయి. అయితే ఈ ప్రాంతానికి రోజు రోజుకూ పెరుగుతున్న పర్యాటక ఆదరణ దృష్ట్యా రాజస్థాన్ ప్రభుత్వం ఇక్కడ కొన్ని పాత ఇళ్లను పునరుద్ధరించడానికి తీవ్రంగా కృషి చేస్తుంది.

ప్రవేశ రుసుము చెల్లించి కుల్దర గ్రామ అన్వేషణకు వెళ్లే సందర్శకులకు అక్కడ ఓ వృద్ధుడు కనిపిస్తాడు. ఇతను ఎక్కువగా ఒకప్పుడు ఆ గ్రామ అధిపతి అయిన ముఖియా ఇంటి వాకిలిపై కూర్చుని ఉంటాడు. అక్కడికి వచ్చే పర్యాటకులకు కుల్దర గ్రామ చరిత్రను వివరించడంతో పాటు ముఖియా ఇంటి లోపలికి వెళ్లి స్వయంగా ఆ ఇంటిని అన్వేషించాలని కోరుతాడు. పర్యటకులకు ఇక్కడి ప్రాచీన భవనాలను సందర్శించడం ఒక ప్రత్యేక అనుభవంగా మిగిలిపోతుంది.

కుల్దర గ్రామ అన్వేషణకు వచ్చే పర్యాటకులు తప్పకుండా అక్కడ బాగా ప్రాచుర్యం ఉన్న కథ గురించి తప్పకుండా తెలుసుకుంటారు. పైన మీరు ఇప్పటికే ఆ కథ గురించి చదివి ఉంటారు. ఇది నిజం అని నిరూపించే విధంగా గ్రామంలో ఆ దుష్ట దివాన్ ఆశ పడ్డ అమ్మాయి యొక్క తండ్రి ముఖియా ఇల్లు కనిపిస్తుంది. ఆ ఇంటి లోపల ఒక మెట్ల మార్గం ఉంది. వీటిని పరిశీలిస్తున్నప్పుడు మీ ఆలోచనల్లో ఆ కథ మెదులుతూ ఉంటుంది. కుల్దర గ్రామానికి మరింత పర్యాటక ఆకర్షణ తీసుకువచ్చే విధంగా ఇక్కడ అనేక నిర్మాణ పనులను చేపడుతుంటారు. సూర్యాస్తమయం తరువాత ఈ గ్రామంలో ప్రవేశించడానిక అనుమతి లేనందున పగటిపూట కార్మికులు శ్రమిస్తుంటారు. సందర్శకులకు కూడా ఇక్కడ పగటి పూట మాత్రమే ప్రవేశం ఉంటుంది

★★★

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్



క్రైం సీరియల్



కొండగుంట వెంకటేష్.

తను చూస్తుంది కలో నిజమో అర్ధంకాలేదు ప్రభకు. మందుకు వెళ్ళి చూసింది. నిజమే. అక్కడ మూడు ఫోటోలు ఉన్నాయి. వాటిలో సుయోధనరావు ఫోటో మీద మాత్రం ఇంటుమార్కు ఉంది. అది చిక్కగా. కింద ఇంగ్లీష్ లో మిషన్ కంప్లీటెడ్ అని రాసుంది.

దాని అర్ధం ఏమిటి?

అసలు ఈ మూడు ఫోటోలు ఇక్కడ ఎందుకు ఉన్నాయి. వాళ్ళకు రవికు ఏమిటి సంబంధం? ఒక విషయం మాత్రం స్పష్టంగా ఆమెకు అర్ధమైంది. సుయోధనరావును చంపింది రవి. అందులో సందేహం లేదు. లేకపోతే ఆయన ఫోటో ఇక్కడ ఉండదు. దాని మీద ఇంటు మార్కు

క్రైం
సీరియల్

# డెత్ మెసేజ్

## జరిగిన కథ

పోలీసు డిపార్ట్మెంటు లో పనిచేసిన సుయోధనరావు ను ఎవరో అనుసరిస్తూ ఉంటారు .అవినాష్, కుసమలు ఒకరిని ఒకరు ఇష్టపడతారు. సుయోధనరావును వెంటాడుతున్న వ్యక్తే అవినాష్ ని కుడా అనుసరిస్తూ ఉంటాడు. సుయోధన రావు్, ఒక కుటుంబాని అన్యాయం చెయ్యటంతో అ కుటుంబం లోని వాళ్లు ఆత్మహత్య చేసుకుంటారు . అ కుటుంబం లోని వారసుడు అతని మీద పగబడతాడు. కుసుమకు అతడు ఫోన్ చేసి బెదిరిస్తుంటాడు.సాగర్ భార్య ప్రమీల ఫోన్ చేస్తే సుయోధన రావు అక్కడికి వెళతాడు. అక్కడ సాగర్ చచ్చిపడి ఉంటాడు .ఫ్యామిలీ డాక్టర్ ప్రకాష్ కి ప్రమీలకి సంబంధం ఉండనే అనుమానం తో ప్రకాష్ తో గొడవ పడతాడు సాగర్. కోపం లో ప్రకాష్ సాగర్ని చంపేస్తాడు . ప్రకాష్ కోసం సుయోధన రావు వెళితే అతను కనిపించుడు. చివరకు అతను చచ్చి శవమై తేలతాడు .కాని చనిపోయింది ప్రకాష్ కాదు సాగర్ అని తెలుసుకుంటాడు సుయోధన రావు .సుయోధన రావుకు బెదిరింపు లేఖ వస్తుంది.రవి

తన తండ్రిని చంపినా సుయోధన రావును చంపాలని నిర్ణయించుకుంటాడు .సుయోధనరావు జాగింగ్ చేసే టప్పుడు రవి అతన్ని కాల్చి చంపుతాడు. పోలీసులు దర్యాప్తు మొదలు పెడతారు.

ఇక చదవండి

వెయ్యడు. అంటే రవి హంతకుడన్న మాట. ఒక్కసారిగా చేదు మాత్ర మింగినట్టుగా అనుభూతి చెందింది ప్రభ.

మంచివాడని బాగా చదువుకున్నవాడని ఇష్టపడింది. ప్రేమించింది. పెళ్ళిచేసుకోవాలనుకుంది. స్త్రీ సహజమైన సిగ్గు విడిచి అతనికి ప్రపోజ్ చెయ్యాలనుకుంది. ఆమె అనుకుంది ఒకటి. జరిగింది ఇంకోకటి. అంతా తారుమారైంది. ఒక వేళ అనుమానంగా ఉంటే భరించేది. పెళ్ళిచేసుకునేది. కాని ఆమెది అనుమానం కాదు. ఖచ్చితమైన నిర్ణయం. అతనే సుయోధనరావును హత్యచేశాడని అర్ధమవుతోంది. ఆయన తన స్నేహితురాలికి కాబోయే మామగారు. అవినాష్ కన్న తండ్రి. అలాంటి మనిషిని ఆమె ఎలా పెళ్ళిచేసుకుంటుంది. అది ఆత్మద్రోహం మాత్రమే కాదు. స్నేహద్రోహం కూడా.

కొన్ని క్షణాలపాటు షాక్ తో బిగుసుకుపోయింది ప్రభ. తరువాత కర్తవ్యం గుర్తుకువచ్చింది. మెల్లగా తలుపులు యధాప్రకారం వేసింది. వచ్చి హాలులో కూర్చుంది. నిజానికి క్షణం కూడా అక్కడ ఉండాలనిపించటం లేదు. వెంటనే వెళ్ళిపోవాలనుకంది. కాని రవికు అనుమానం వస్తుంది. తన గురించి తెలిసిపోయిందని అనుకుంటాడు. తరువాత తనని విడిచిపెట్టడు. ఖచ్చితంగా చంపటానికి ప్రయత్నిస్తాడు. అందుకే ఏం తెలియనట్టు కూర్చుంది. రిమోట్ తో టీవీ ఆన్ చేసింది. ఏదో తెలుగు సీరియల్ వస్తుంది. తలతోకలేదు. ఏం అర్ధంకావటం లేదు. లోపల మాత్రం భయంభయంగానే ఉంది. రవిని ఎలా

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

ఎదురుకోవాలి. ముందులా మాములుగా ఉండగలదా.

బైక్ ఇంటిముందు ఆగింది. రవి దిగి లోపలికి వెళ్ళాడు. హాలులో కూర్చుని ఉంది ప్రభ. టీవి చూస్తోంది. సైడ్ ఫోజులో ఆమె భంగిమ చాల అందంగా ఆకర్షణీయంగా ఉంది. పైగా గ్రేస్ ఫుల్ గా ఉంది.

"హల్లో"అన్నాడు లోపలికి వస్తూ.

ప్రభ బలవంతంగా నవ్వు తెచ్చుకుని"హల్లో" అంది.

"ఆలస్యమైనందుకు సారీ. అనుకోకుండ ఒక పని పడింది. అది పూర్తిచేసేసరికి ఈ వేళ

అయింది"అన్నాడు అపాలజటిక్ గా.

"ఏం ఫర్వాలేదు. టైం పాస్ కు టీవి ఉందికదా. చూస్తూ కూర్చున్నాను."

"ఒక్క నిమిషం ఉండండి. రిఫ్రెష్ అయి కాఫీ తీసుకువస్తాను"అని హడావిడిగా లోపలికి వెళ్ళాడు.

అతనికి కొంచం కూడా అనుమానం కలగలేదు. మాములుగానే ప్రవర్తిస్తున్నాడు. అయిన ప్రభలో మాత్రం భయంపోలేదు. గుండెలు రాకేట్ వేగంతో కొట్టుకుంటున్నాయి. చేతులు కాళ్ళు చల్లబడ్డాయి. ఆమె ఎదురుగా ఉన్నది మాములు వ్యక్తి కాదు. ఒక మనిషిని దారుణంగా హత్యచేసిన హంతకుడు. ఆ విషయం ఆమెకు తెలిసిందని తెలిస్తే ఊరుకోడు. చంపేస్తాడు. ఒక హత్యచేసినవాడికి ఇంకో హత్యచెయ్యటం కష్టంకాదు. భయం కాదు. తన రహస్యం కాపాడుకోవటానికి ఏమైన చేస్తాడు. ఎవరిని అయిన చంపుతాడు. దానికి ప్రేమించిన అమ్మాయి అతీతురాలు కాదు.

నవ్వుతూ కాఫీ తీసుకువచ్చాడు రవి. కాఫీ తీసుకుంటు అతని కేసి చూసింది. అతని మొహంలో ఏ భావం వ్యక్తం కావటం లేదు. చాల మాములుగా ఉంది. మొహంలో కాని శరీరంలో కాని ఉద్వేకం కాని అలజడి కాని తెలియటం లేదు. బహుశా అతనికి తెలిసి ఉండదు. తెలిసి ఉంటే ఊరుకోడు. ఆమె మీద దాడిచేసేవాడు. లేదా ఉద్వేకంతో కంపించిపోయేవాడు. ఆ లక్షణం అతని మొహంలో కనిపించేది. లేదా శరీరంలో కనిపించేది.

"కాఫీ చాల బాగుంది"అంది తాగి.

"కాఫీ చెయ్యటంలో నన్ను మించినవాళ్ళు లేరు"అన్నాడు అతను నవ్వుతూ. ఆ నవ్వులో కొంచం కూడా కల్మషం లేదు. చాల స్వచ్ఛంగా చిన్న పిల్లవాడు నవ్వినట్టుగా ఉంది.

"ఉన్నట్టుండి వచ్చారు. ఏమిటి విషయం? అడిగాడు.

"ఆఫీసులో ఒక గంటసేపు ఓటి చేశాను. ఇంటికి వెళుతుంటే మద్యలో వర్షం వచ్చింది. వర్షం తగ్గేవరకు మీ ఇంట్లో దలదాచుకుందామని వచ్చాను. మీరు లేరు"అంది.

"నేను కూడా ఒక గంట ఓటి చేశాను. ఈ రోజు మనం ఇద్దరం ఎక్కవ సేపు పనిచేశాం"

"ఇక నేను బయలుదేరుతాను"అంది లేచి

"అప్పుడేనా. ఇంకా కొంచంసేపు ఉంటారనుకున్నాను."

"నాకు ఉండాలనే ఉంది. కాని ఇంట్లో కొంచం పని ఉంది. మళ్ళి ఎప్పుడైన తీరికచేసుకుని వస్తాను."

నిరుత్సాహంగా చూశాడు. "సరే మీ ఇష్టం. మిమ్మల్ని బలవంతం పెట్టటం నాకు ఇష్టంలేదు"

"ప్లీజ్ దయచేసి కోపం తెచ్చుకోకండి. పోని మనం ఆదివారం కలుసుకుందాం. ఎక్కడికైన లాంగ్

# డెత్ మెసేజ్

ట్రిప్ కు వెళదాం”.

అతని మొహంలో మళ్ళీ కళ వచ్చింది.

“ఎక్సలెంట్ ఐడియా. అలాగే. ఎక్కడికి వెళదాం? “

అది తరువాత డిసైడ్ చేద్దాం. ప్రస్తుతానికి నేను వెళతాను”అని బ్యాగ్ తీసుకుంది.

పదండి”అని తను కూడా లేచాడు.

ఇద్దరు పక్కపక్కన నడుస్తూ గేటు వైపు వెళ్ళారు.

అప్రయత్నంగా ప్రభ శరీరం జలధరించింది. మెల్లగా పక్కకు తిరిగి చూసింది. రవి ముందుకు చూస్తున్నాడు. అతను మాములుగానే ఉన్నాడు.

ఇద్దరు గేటు దగ్గరకు చేరుకున్నారు.

వర్షం పూర్తిగా వెలిసింది. ఆకాశం స్వచ్చంగా మారిపోయింది. సన్నగా చినుకులు మాత్రం పడుతున్నాయి.

ప్రభ స్కూటి మీద కూర్చుని స్టార్ట్ చేసింది. రవి నవ్వుతూ చెయ్యి ఊపాడు. ఆమె జవాబుగా నవ్వింది.

తరువాత స్కూటి ముందుకు దూసుకుపోయింది.

★★★

గదిలో మంచం మీద కూర్చుంది ప్రభ. ఆమె మనస్సు మనస్సులో లేదు. డైలామాతో ఊగిపోతుంది. ఏం నిర్ణయం తీసుకోవాలో అర్థంకాలేదు. అంతా అందరగోళంగా అగమ్యగోచరంగా ఉంది. జరిగింది మాములు విషయం కాదు. ఆమె మనస్సుని శరీరాన్ని అతలకుతలం చేసింది. ఒక వైపు భయం కలుగుతోంది. ఇంకో వైపు బాధ కలుగుతోంది. ఆ సంఘటన జరిగి రెండు రోజులు గడిచాయి. అయిన ఇంకా మరిచిపోలేకపోతుంది. అతను కాల్ చేస్తాడని కాచుకుంది. కాని రవి దగ్గరనుంచి ఒక్క కాల్ కూడా రాలేదు. ఆమె కాల్ చేసింది. అవుట్ ఆఫ్ కవరేజ్ ఏరియా అని వచ్చింది. బహుశా ఊరికి వెళ్ళి ఉంటాడని సర్దుకుంది. ఆమె ముందు ఒక పెద్ద ప్రశ్న కదులుతోంది. అది కుసుమ విషయం. ఆ విషయం ఆమెకు చెప్పాలా వద్దా తెలియటం లేదు. అలాగని ఊరికే ఉండలేకపోతుంది.

ఎంత సేపు కూర్చుందో తెలియదు. టైం పదిగంటలు కావస్తోంది. రేపు ఆఫీసుసెలవు. అందువల్ల ఆలస్యంగా నిద్రపోయిన ఫర్వాలేదు. టీవీ ఆన్ చేసి కూర్చుంది. అందులో ఏదో ప్రకటన వస్తోంది.

“హెచ్చరిక, నగరంలో ఒక కిడ్నాపర్ తిరుగుతున్నాడు. అతను ఒంటరిగా ఉన్న అందమైన పెళ్ళి కాని అమ్మాయిలను కిడ్నాప్ చేస్తున్నాడు. ఇంతవరకు ముగ్గురిని కిడ్నాప్ చేశాడు. వాళ్ళ ఆచూకి తెలుసుకోవటానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఒంటరిగా ఉంటున్న అమ్మాయిలు స్త్రీలు చాల జాగ్రర్తగా ఉండాలి. అపరిచితులతో మాట్లాడవద్దు. ఇంట్లోకి రానివ్వద్దు. రాత్రివేళ తలుపులు గట్టిగా గడియవేసి పడుకోండి. ఎవరిమీద అయిన అనుమానం వస్తే ఈ కింద నెంబర్ కు వెంటనే కాల్ చెయ్యండి. ఆ కిడ్నాపర్ పేరు రాకా.

కమీషనర్ ఆఫ్ హైద్రాబాద్ అని కింద సెల్ నెంబర్ ఉంది. ఎందుకైన మంచిదని ఆ నెంబర్ నోట్ చేసుకుంది ప్రభ.

★★★

రాజమండ్రి

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

కళింగనగర్ పోలీస్ స్టేషన్ లో కూర్చుని ఉన్నాడు ఇన్స్ పెక్టర్. పదిరోజులు ఆఫీసుకు సెలవు పెట్టాడు. తన సొంత ఊరుకు వెళ్ళాడు. ఆ ఊరు బద్రక్. అక్కడ అతనికి కొంత పొలం ఆస్తి ఉంది. వాటివల్లకొంచం సమస్యలు వచ్చాయి. అవి ఒక కొలిక్కి తెచ్చేసరికి పదిరోజులు పట్టింది. టేబుల్ మీద కొన్ని పెండింగ్ ఫైల్స్ ఉన్నాయి. వాటి పక్కనే పదిరోజుల న్యూస్ పేపర్స్

ఉన్నాయి. అందులోంచి ఒక పేపర్ తీసి చూశాడు.

ఫ్రండ్ పేజిలో ఒక ఫోటో వేశారు. అది సుయోధనరావు ఫోటో. దాని కింద ఆయన హత్య వివరాలు

ఉన్నాయి. ఒక్కసారిగా నిటారు అయ్యాడు ఇన్స్ పెక్టర్. దాదాపు కొన్ని సంవత్సరాలకుముందు ముందు జరిగిన విషయం గుర్తుకువచ్చింది. ఆ రోజు మాములుగా ఇన్స్ పెక్టర్ స్టేషన్ లో ఉన్నాడు. ఒక కేసు తాలుకు ఫైలు చూస్తున్నాడు.

ఇంతలో ఒక కాని స్టెబుల్ వచ్చి"సార్ మీ కోసం ఎవరో వచ్చారు"అన్నాడు.

"ఎవరు? పేరేమిటి? అడిగాడు.

"చెప్పలేదు. మీతోనే మాట్లాడాలని చెప్పాడు."

"సరే పంపించు" అన్నాడు.

క్షణం తరువాత ఒక వ్యక్తి లోపలికి వచ్చాడు. సిక్కులా ఉన్నాడు. జీన్స్ టీషర్ట్ వేసుకున్నాడు. "నా పేరు సురజిత్ సింగ్. విజయవాడలో నాకు ఆటోమొబైల్స్ స్పేర్ దుకాణం ఉంది"అన్నాడు.

"నాకు ఒక చిన్న సమాచారం కావాలి. అందుకే ఇంత దూరం వచ్చాను"అన్నాడు.

"చెప్పండి." "సమాచారామా ఏమిటది? "సుయోధనరావు గారు ఇక్కడ ఆఫీసర్ గా పనిచేశారని తెలిసింది. ఇప్పుడు ఆయన ఎక్కడ

ఉన్నాడు. మీకు తెలుసా."
"మీరు ఎందుకు ఆయన గురించి అడుగుతున్నారు. ఆయన ఒక పోలీస్ ఆఫీసర్. ఆయనకు మీకు ఏమిటి సంబంధం."

"నేను ఆయనకు బాగా కావల్సినవాడిని. వాళ్ళ కుటుంబంలో ఒక అమ్మాయిని నేను ప్రేమించి పెళ్ళిచేసుకున్నాను. అప్పుడు సుయోధనరావు గారు మా పెళ్ళికి కూడా వచ్చారు. ఆ టైంలో

తను ఇక్కడ పనిచేస్తున్నానని చెప్పారు. తన ఫోన్ నెంబర్ అడ్రస్సు కూడా ఇచ్చారు. కాని ఇప్పుడు అది కనిపించలేదు. అందుకే స్టేషన్ కు వచ్చాను."

"అలాగా సుయోధనరావు గారు ఇక్కడ లేరు." అన్నాడు ఇన్స్ పెక్టర్.

"ఎక్కడకి వెళ్ళారు. ఎక్కడ ఉన్నారు? ఆత్రంగా అడిగాడు అతను.

"అయనకు ఇక్కడనుంచి మచిలీపట్నం ట్రాన్స్ ఫర్ అయింది. ఇప్పుడు ఆయన అక్కడే

ఉన్నారు."

"చాల థ్యాంక్స్ సార్. ఆయన ఫోన్ నెంబర్ ఉందా?

" అతను నిరుత్సాహంగా చూసి"సరే సార్ నేను వెళ్ళి కనుక్కుంటాను. మీకు చాల థ్యాంక్స్"అని చెప్పి ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు. తరువాత ఆ వ్యక్తి కనిపించలేదు. కనీసం అతని ఫోన్ నెంబర్ కూడా ఇన్స్ పెక్టర్ తీసుకోలేదు. ఇప్పుడు సుయోధనరావు దారుణంగా హత్యచెయ్యబడ్డాడు. ఆ వ్యక్తికి ఈ హత్యకు సంబంధం ఉందని తోచింది ఇన్స్ పెక్టర్ కు. అందుకే వెంటనే భైరవలంకలో

ఉన్న ప్రతాప్ కు కాల్ చేశాడు. "నేను రాజమండ్రీనుంచి

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

మాట్లాడుతున్నాను. సుయోధనరావు గారి హత్య విషయం ఇప్పుడే చూశాను. అందుకే మీకు కాల్ చేశాను."అన్నాడు.

"చెప్పండి"అన్నాడు ప్రతాప్.

ఇన్స్ పెక్టర్ సురజిత్ సింగ్ గురించి అంతా వివరంగా చెప్పాడు.

"ఆ రోజు నాకు అనుమానం రాలేదు. అంతా నిజమే చెప్తున్నాడని అనుకున్నాను. అందుకే వివరాలు తెలుసుకోలేదు. ఇప్పుడు ఆలోచిస్తే అతనికి సుయోధనరావు హత్యకు సంబంధం ఉందని అనుమానంగా ఉంది. అందుకే మీకు కాల్ చేశాను"

ఆ వ్యక్తి ఫోటో ఉందా" ఉద్వేకంగా అడిగాడు ప్రతాప్,

" "లేదు"అన్నాడు ఇన్స్ పెక్టర్.

గాలి తీసిన బెలున్ లా అయింది ప్రతాప్ పరిస్థితి.

"కాని ఆ వ్యక్తి మొహం నాకు బాగా గుర్తుంది. అతను ఒక సిక్కు. మా అర్టిస్ తో బొమ్మ గీయించి

మీకు పంపిస్తాను."

" గుడ్ ఐడియా వెంటనే పంపించండి. కేసుకు ఎంతో ఉపయోగపడుతుంది"అన్నాడు ప్రతాప్. తరువాత తిన్నగా మర్చురికి వెళ్ళాడు. అప్పుడే డాక్టర్ పని ముగించుకుని వస్తున్నాడు.

"ఇదిగో మా రిపోర్ట్. హంతకుడు రెండుసార్లు కాల్చాడు. గుండ్లు రెండు చాతిలో దిగబడ్డాయి. ఆ గుండ్లు నాటుతుపాకులనుంచి వచ్చాయి. అంటే హంతకుడు నాటు తుపాకులు ఉపయోగించాడని తెలుస్తుంది"అన్నాడు డాక్టర్.

చాల మంచి సమాచారం ఇచ్చారు. ఆ గుండ్లు మీ దగ్గర ఉన్నాయా" అడిగాడు ప్రతాప్. " "ఉన్నాయి రండి ఇస్తాను" అని లోపలికి వెళ్ళాడు. ఒకచిన్న పెట్టెలో గుండ్లు ఉన్నాయి. వాటిని పరీక్షగా చూశాడు. డాక్టర్ చెప్పింది నిజమే. అవి

నాటుతుపాకుల నుంచి వచ్చిన గుండ్లు. మాములు గుండ్లకు వీటికి తేడా ఉంది. మాములు గుండ్లకు నెంబరింగ్ ఉంటుంది. నాటు గుండ్లకు అది ఉండదు. అందువల్ల అవి ఎవరు అమ్మారో తెలుసుకోలేం. అయిన ఇబ్బంది లేదు. ఈ తుపాకులు ఎవరు అమ్ముతున్నారో పోలీసుల దగ్గర రికార్డ్ ఉంది. కాకపోతే ఈ రికార్డ్ చాల పెద్దది. వాళ్ళలో ఈ గుండ్లు

ఎవరుఅమ్మారో తెలుసుకోవటం చాల కష్టం. గుండ్లు తీసుకుని తన స్టేషన్ చేరుకున్నాడు. ఫైలు తీసి రికార్డ్స్ తీశాడు.

భైరవంక చుట్టుపక్కల ఏరియాలో చాలమంది నాటుతుపాకులు అమ్ముతున్నారు. దాదాపు ఇరవైమంది పోలీసుల రికార్డ్స్ లో ఉన్నారు. కాని వాళ్ళు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో తెలియదు. కొంతమంది జైలులో ఉన్నారు. మరికొంతమంది అండర్ గ్రౌండ్ లోకి వెళ్ళిపోయారు. అయిన వ్యాపారం మాత్రం ఆగిపోలేదు. అది యధాప్రకారం సాగిపోతుంది. వాళ్ళఅనుచరులు దాన్ని కొనసాగిస్తున్నారు. ఈ రికార్డ్స్ చూడటానికి చాల సమయం పడుతుంది. అందుకే ప్రతాప్ భార్యకు కాల్ చేశాడు.

"నేను ఈ రోజు ఆలస్యంగా వస్తున్నాను. నా కోసం ఎదురుచూడకు. నువ్వు పెందళాడే భోజనం చేసి పడుకో"అన్నాడు.

ఆవిడ నవ్వి"అలాగే ఇది కొత్తకాదుకదా. సుయోధనరావు కేసు చూస్తున్నారు కదూ" అంది ఆమె. "అవును. డిపార్ట్ మెంట్ నుంచి చాల వత్తిడివస్తోంది.

క్రైం
సీరియల్

# డెత్ మెసేజ్




ఇంకో వైపు మీడియావాళ్ళు ప్రశ్నల మీద ప్రశ్నలు వేస్తున్నారు. వాళ్ళకు జవాబు చెప్పలేక చస్తున్నాను. సరే ఈ పరిస్థితి ఎప్పుడు ఉండేదే. నువ్వు మాత్రం భోజనం చేసి పడుకో"అన్నాడు.

తరువాత సెల్ పక్కన పెట్టి ఫైలు అందుకున్నాడు.]

★★★

అవినాష్ మొహంలో రక్తం చిమ్ముకుంటు వచ్చింది. పిడికిళ్ళు ఆవేశంగా బిగుసుకున్నాయి.

కోపంతో కుతకుతలాడిపోయాడు. అది ఒక్క క్షణం మాత్రమే. వెంటనే తేరుకున్నాడు. కళ్ళు

మూసుకుని మంచం మీద కూర్చున్నాడు. మెసెంజర్ మాట్లాడిన మాటలు గుర్తుచేసుకుంటున్నాడు అతను. తండ్రిని చంపింది కాకుండ తల్లి మీద గురిపెట్టాడు. ఆ క్షణంలో అయిన ఆమె ప్రాణాలకు ముప్పురావచ్చు. భయంతో విలవిలలాడిపోయాడు అవినాష్. వెంటనే ప్రతాప్ కు కాల్ చెయ్యబోయాడు. కాని తరువాత ఆపేశాడు. డైరక్టుగా వెళ్ళి మాట్లాడితే బాగుంటుంది. అంతకంటే ముందు కుసుమకు ఈ విషయం చెప్పాలి. తల్లితో ఆ మెసెంజర్ ఊరుకోడు.

కుసుమను కూడా టార్గెట్ చెయ్యవచ్చు.

ఈ లోగా ఆమెను అలర్ట్ చెయ్యాలి. అందుకే ముందు కుసుమకు కాల్ చేశాడు.

"చెప్పు అవినాష్ ఏమిటి విషయం?అంది కుసుమ.

అంతా వివరంగా చెప్పాడు. ఆ మాటలు వింటున్న కుసుమ శరీరం చలబడిపోయింది.

మంచులో కూరుకుపోతున్నట్టుగా ఫీలయింది.

"మైగాడ్. ఇప్పుడు నువ్వు ఏం చెయ్యబోతున్నావు" అడిగింది.

"పోలీస్ స్టేషన్ కు వెళుతున్నాను. నువ్వు కూడా వస్తావా. కొంచం ధైర్యంగా

ఉంటుంది"అన్నాడు అవినాష్.

"వస్తాను. ఇప్పుడు నేను ఎక్కడికి రావాలి?

"మీ ఇంటికి వచ్చి పికప్ చేసుకుంటాను. ఈ విషయం మీ వాళ్ళతో కూడా చెప్పు" అన్నాడు. గబగబ బట్టలు మార్చుకుని కిందికి వచ్చాడు. బెడ్ రూంలోకి వెళ్ళి చూశాడు. తల్లి గాఢంగా నిద్రపోతుంది. గంట ముందే ఆమెకు నిద్రమాత్రలు ఇచ్చాడు.

ఇంట్లో ఇద్దరు పనివాళ్ళు బలంగా దృఢంగా ఉన్నారు.

వాళ్ళను తల్లి ని జాగ్రర్తగా చూసుకోమని చెప్పాడు. తరువాత కారులో కూర్చుని స్టార్ట్ చేశాడు. పావుగంటలో కుసుమ ఇంటికి చేరుకున్నాడు. అప్పటికి ఆమె సిద్ధంగా ఉంది. గేటు దగ్గర నిలబడిఉంది. వెనుక ప్రసాద్ రావు రాజీ ఉన్నారు. ఇద్దరు చాల కంగారుగా భయంగా ఉన్నారు. ఇప్పటికే సుయోధనరావు మరణం వాళ్ళను అతలాకుతలం చేసింది. పెళ్ళిని వాయిదా వేసింది. ఇప్పుడు భారతికి ప్రమాధం వచ్చింది. ఈ పరిణామం ఎక్కడికి దారితీస్తుందో వాళ్ళకు తెలియటం లేదు. కూతురి పెళ్ళి అవుతుందా లేదా అన్న సందిగ్ధంలో ఉన్నారు. ఇద్దరు.

కారులో కూర్చుంది కుసుమ. కారు వేగంగా పోలీస్ స్టేషన్ వైపు పరుగులు తీసింది. రోడ్డు మీద పెద్దగా ట్రాఫిక్ లేదు. తొందరగా కారు పోలీస్ స్టేషన్ ముందు ఆగింది. ఇద్దరు కారుదిగిలోపలికి వెళ్ళారు. వాళ్ళ అదృష్టంకొద్ది ప్రతాప్ ఇంకా స్టేషన్ లో ఉన్నాడు. టీ తాగుతూ ఏదో ఫైలు చూస్తున్నాడు.

ఇద్దర్ని నవ్వుతూ పలకరించాడు.

(ఇంకా ఉంది )

మధుర గీతాలు

# ఆ పాత మధురాలు..





దీకొండ చంద్రకళ

చిత్రం:అమ్మ చెప్పింది
సంగీతం : కీరవాణి
సాహిత్యం: సుద్దాల అశోక తేజ
పాడిన వాళ్ళు: ప్రణవి
దర్శకత్వం : గుణ్ణం గంగరాజు

## అమ్మగా కోరుకుంటున్నా .....

సుమతి అంతర్జాల మాసపత్రిక మొదటి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలతో తప్పక వినాల్సిన ఈ ఆపాతమధుర వినాల్సిన పాట

2006 లో విడుదలైన అమ్మ చెప్పింది చిత్రంలో సుద్దాల అశోక్ తేజ గారు రచించిన పాట ఇది. కీరవాణి సంగీతంలో,ప్రణవి గళంలో అమ్మతనం మాధుర్యం చిలికించిన పాట ఇది.

ప్రతి అమ్మ ఏం కోరుకుంటుంది... తన పిల్లలు ఎక్కడున్నా క్షేమంగా,సంతోషంగా నిండు నూరేళ్లు జీవించాలని తప్ప!

అదే పల్లవిగా...
అమ్మగా కోరుకుంటున్నా
కోరికే పాడుకుంటున్నా(2)
నూరేళ్లు జరపాలని నువు
పుట్టినరోజుని(2)

చంద్రునికి వన్నె తగ్గే కృష్ణపక్షం ఉన్నా, ప్రతి నెల ఒకే కళ గా తన బిడ్డ పాలనవ్వుతో వెలిగిపోవాలని,తారలే అక్షతలు చల్లగా, తల్లి దీవెనలే హారతులుగా మొదటి చరణంలో పొందుపరిచారు కవి.

కలతలెరుగని లోకంలో
కాలమాగిపోతే
వన్నె తగ్గని చంద్రునిలా నువ్వు
వెలుగుతుంటే
ప్రతీ నెల ఒకే కళ నీ పాలనవ్వుతో
తారలే నీకు అక్షితలై తల్లి దీవెనలు
హారతులై
నూరేళ్లు జరపాలని నువు
పుట్టినరోజుని

హ్యాపీ బర్త్డే టు యు
హ్యాపీ బర్త్డే టు యు
హ్యాపీ బర్త్డే చిన్ని కన్నా
హ్యాపీ బర్త్డే టు యు అంటూ.

ఎదురుచూడని,దాచివుంచిన కానుకలతో తన కొడుకును సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తూ, జీవితాన్ని తీర్చిదిద్దుతుంది.తన జీవితాన్నే కానుకగా ఇస్తుంది అమ్మ.ఆ కొడుకు మానసికంగా పరిపక్వత లేనివాడైనా,అవిటివాడైనా అమ్మకు గారాల కొడుకే కదా! ఆ కొడుకే తనకో పెద్ద కానుక రెండవ చరణంలో ఈ సత్యాన్నే చేర్చారు కవి.

ఎదురుచూడని కానుకలే దాచి
ఉంచానురా

మధుర గీతాలు

# ఆ పాత మధురాలు

మలుపు మలుపులో జీవితమే నీకు
ఇచ్చేనురా
నువ్వే కదా ఈ అమ్మకి ఒక పెద్ద
కానుక
నీకు ఏమివ్వగలనంట నేను
ఆశించడం తప్ప
నూరేళ్లు జరపాలని నువు
పుట్టినరోజుని
హ్యాపీ బర్త్డే టు యు
హ్యాపీ బర్త్డే టు యు
హ్యాపీ బర్త్డే చిన్ని కన్నా
హ్యాపీ బర్త్డే టు యు

ఇదే బాణీలో 1965 లో విడుదలైన ఫర్జ్ హిందీ చిత్రం లోని ఈ పాట వినండి...రఫీ గారి గాత్రంలో.ఆనంద్ భక్షీ సాహిత్యం అందించగా,లక్ష్మీకాంత్-ప్యారేలాల్ సంగీతం కూర్చారు.కాకుంటే ఇది ప్రేమికుడు తన ప్రియురాలైన సునీత పై పాడిన పాట.

బాణీ మొత్తం ఒకేలా ఉన్నా, కీరవాణి గారు కనీసం ఈ పాటను ప్రేరణగా తీసుకున్నానని కృతజ్ఞతలు కూడా తెలియజేసారో, లేదో తెలియదు.

ఏదేమైనా,ఇంత మధురమైన బాణీని ఈ తరం వారికి అందించినందుకు మనం వారికి ధన్యవాదాలు చెబుదాం.




हैप्पी बर्थडे टू यु हैप्पी बर्थडे टू यु
हैप्पी बर्थडे टू यु सुनीता हैप्पी बर्थडे टू यु
www.hindilyrics4u.com www.hindilyrics4u.com
बार बार दिन यह आये, बार बार दिल यह गाये
तू जिये हज़ारों साल, यह मेरी आरज़ू है
हैप्पी बर्थडे टू यु हैप्पी बर्थडे टू यु
हैप्पी बर्थडे टू यु सुनीता हैप्पी बर्थडे टू यु
www.hindilyrics4u.com www.hindilyrics4u.com
बेकरार होके दामन थाम लूँ मैं किसका
बेकरार होके दामन थाम लूँ मैं किसका
क्या मिसाल दूँ मैं तेरी नाम लूँ मैं किसका
नहीं नहीं ऐसा हसीं, कोई नहीं है
जिस पे यह नज़र रुक जाये बेमिसाल जो कहलाये
तू जिये हज़ारों साल यह मेरी आरज़ू है
हैप्पी बर्थडे टू यु हैप्पी बर्थडे टू यु
हैप्पी बर्थडे टू यु सुनीता हैप्पी बर्थडे टू यु
www.hindilyrics4u.com www.hindilyrics4u.com
औरों की तरह कुछ मैं भी तोहफ़ा ले आता
मैं तेरी हसीं महफ़िल में फूल ले के आता
जिन्हें कहा उसे चाहा फूलों की ज़रूरत
जो पहर खुद कहलाये हर कली का दिल धड़काये
तू जिये हज़ारों साल यह मेरी आरज़ू है
हैप्पी बर्थडे टू यु हैप्पी बर्थडे टू यु
हैप्पी बर्थडे टू यु सुनीता हैप्पी बर्थडे टू यु

ఓ
మంచి
పుస్తకం

## చదవాల్సిన పుస్తకం

# లజ్జ






పద్మావతి రాంభక్త

ఈ మధ్య నేను చదివిన పుస్తకం తస్లీమా నస్రీన్ రాసిన “లజ్జ”. ఎప్పటి నుండో చదవాలనుకుని చదవలేకపోయిన నవల. ఈ నవలను వల్లంపాటి వెంకటసుబ్బయ్యగారు అనువాదం చేసారు. పుస్తకం మొదటి పేజీలో రచయిత్రి ఈ నవలను ఎలా ఎందుకు ఎప్పుడు రాసారో చెప్పారు. 1992 డిసెంబరు 6న అయోధ్యలో బాబ్రీమసీదు విధ్వంసం జరిగిన వెంటనే ఆమె ఈ నవలను ఏడు రోజులలో రాసానని చెప్పారు. బంగ్లాదేశ్ లోని అధికసంఖ్యాంకులైన ముస్లిములు అల్పసంఖ్యాకులైన హిందువులను ఎలా వేటాడడం చాలా దురదృష్టకరమైన విషయం.

## ఓ మంచి పుస్తకం








"లజ్జ" మన సామూహిక పరాజయానికి సంబంధించిన సాక్ష్యపత్రం అని ఆమె రాసారు. ఈ నవల 1993 ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ లో ప్రచురించబడింది. ఐదు నెలల తరువాత ప్రభుత్వం దానిని నిషేధించేలోగా 60,000 ప్రతులు ఖర్చు అయ్యాయి. ఈ నవల మతసామరస్యాన్ని చెడగొడుతూ ఉందన్న కుంటి సాకుతో ప్రభుత్వం దానిని నిషేధించింది. అదే సంవత్సరం సెప్టెంబర్ లో ఒక మతోన్మాద సంస్థ ఆమెకు వ్యతిరేకంగా ఒక " ఫత్వా" జారీ చేసి, ఆమెను చంపిన వారికి బహుమతి కూడా ప్రకటించింది. ఇంకా ఎన్నో ఆమెకు వ్యతిరేకంగా జరిగినా ఆమె కృతనిశ్చయాన్ని సడలించలేకపోయాయి. ముప్పై లక్షల ప్రాణాలను త్యాగం చేసి పాకిస్తాన్ వద్ద నుండి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నాక, మత అతివాదానికి దాసోహమంటే త్యాగానికి అర్థం లేకుండా పోతుంది అన్నారు ఆమె. మత దురంహంకార జాడ్యం బంగ్లాదేశ్ కు మాత్రమే పరిమితం కాదు. మనం దాంతో ప్రతి దశలోనూ పోరాడాలి, పోరాటంలో ప్రాణాలు పోయినా పరవాలేదు అని ఆమె అనుకున్నారు. సురంజన్, అతడి చెల్లెలు నీలాంజన, తండ్రి సుధామయ్, తల్లి కిరణ్మయి ఒక అద్దె ఇంట్లో నివాసముంటారు. 1990 సంవత్సరం అక్టోబర్ 30వ తేదీన కమాల్ అనే స్నేహితుడు పరుగుపరుగున వచ్చి సురంజన్ నీ, కుటుంబసభ్యులను తన ఇంటికి తీసుకెళ్ళాడు. కారణం – అదే ఇంట్లో ఉంటే వాళ్ళకు ప్రమాదం. కమాల్ ఇంట్లో మంచి భోజనం, కంటి నిండా నిద్ర ఉన్నా సురంజన్ ఆనందంగా లేడు. 'తన ఇంటి నుండి పారిపోయి కమాల్ ఇంట్లో ఎందుకు తలదాచుకోవాలి? కమాల్ కు అలాంటి అవసరం ఎప్పుడూ ఎందుకు కలగలేదు? కమాల్ లాగే బంగ్లాదేశ్ తనకూ సొంత దేశం కదా? అది తన దేశమే అయినా తన హక్కులు హరించబడుతున్నట్టు ఎందుకు అనిపిస్తోంది?' ఇలా అతడు ఆలోచిస్తూ బాధపడుతూ ఉంటాడు. 1992 బాబ్రీమసీదును కూలదోయడాన్ని సవివరంగా సి.ఎన్.ఎన్. టీవీ చూపించింది. టెలివిజన్ ఆ విధ్వంస దృశ్యాలను మళ్ళీ మళ్ళీ చూపిస్తూ ఉంటే సురంజన్ కుటుంబ సభ్యులు చూసి భయపడ్డారు. ఈ బాధలన్నీ పడలేక చాలా మంది దేశం విడిచి వలస పోయారు. సురంజన్ వాళ్ళు సొంత ఇంటిని అమ్ముకుని మరొక చోట అద్దెకు వచ్చారు. ఇటువంటి అల్లర్లు జరిగిన ప్రతిసారి భయంభయంగా ముస్లిం స్నేహితుల ఇళ్ళలో దాక్కోవడం సురంజన్ కు నచ్చదు. ఇలా జరుగుతుంది కథ. ప్రపంచంలో మతాల కారణంగా జరిగే మారణహోమాలలో ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారో తలచుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది.

ఓ
మంచి
పుస్తకం




ఇటువంటి సంఘటనల ఆధారంగా రచయిత్రి నవలలోని కథను అల్లారు. ప్రపంచమంతా ఈ వికృతత్వాన్ని తెలుసుకోవాలని ఆమె అభిలాష. తస్లీమా వైద్యశాస్త్రంలో పట్టభద్రురాలై, అక్కడ ప్రభుత్వ ఆస్పత్రులలో కొన్ని సంవత్సరాలు డాక్టర్ గా పని చేసారు. కవిత్వంతో తన సాహిత్య జీవితాన్ని ఆరంభించి కొన్నాళ్ళు పత్రికలలో సాహిత్యపరమైన ఫీచర్లు, వ్యాసాలు, నవలలూ మొదలైనవి రాసి ప్రచురించారు. బంగ్లాదేశ్ లేని ప్రముఖ పత్రికలన్నీ ఆమె రచనలు ప్రచురించేవి. పదమూడు రోజుల్లో జరిగిన అనేక సంఘటనల సమాహారం "లజ్జ" నవల. 1993 సెప్టెంబర్ లో బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ నవలను నిషేధించింది. ఈ నవల వల్ల ఆమెకు అంతర్జాతీయ ఖ్యాతి లభించింది. తమదైన దేశాన్ని, పుట్టిన భూమిని వదలి మరొక దేశానికి పోయి వలసదారుల్లా బ్రతుకును వెళ్ళదీయడం ఎంత దారుణం, మరెంత దుఃఖపూరితం. ఇటువంటి నవలలు చదివితే మనసు భారమవుతుంది, కళ్ళు చెమరుస్తాయి. కానీ మన చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకోవడం మన కర్తవ్యం కదా!!

★★★






చూడాల్సిన సినిమా

ఆణిముత్యాలు

# భ్రమయుగం

**మళయాళ చిత్రం**





**ఈదర శ్రీవిద్య**

సరికొత్త కథ, భిన్నమైన పాత్రలు చేయాలంటే మమ్ముట్టి తర్వాతే ఎవరైనా. కథ, పాత్ర నచ్చిందా.. గే క్యారెక్టర్ చేయడానికి కూడా వెనకాడడు. తనకు కావాల్సింది మంచి సినిమా.. తనలోని నటుడుని సంతృప్తి పరిచే క్యారెక్టర్ వస్తే.. ఇక ఏం ఆలోచించడు. తన నట విశ్వరూపం చూపిస్తాడు. తాజాగా మమ్ముట్టి ప్రధాన పాత్రలో వచ్చిన భ్రమయుగం సినిమా కూడా ఇదే కోవకు చెందినదే.

# ఆణిముత్యాలు

నేటి కాలంలో సినిమా మేకింగ్ అంటే అత్యాధునిక టెక్నాలజీ, గ్రాఫిక్స్ కచ్చితం అన్నట్లుగా మారింది పరిస్థితి. ఇలాంటి కాలంలో భ్రమయుగం సినిమాతో దేశంలో ఏ స్టార్ హీరో చేయని ప్రయోగం చేశాడు మాలీవుడ్ మెగాస్టార్ మమ్ముట్టి. మూడే మూడు పాత్రలతో, బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్‌లో మమ్ముట్టి రగ్గడ్ లుక్‌లో కనిపించి ప్రేక్షకులను మాయ చేశాడు. ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. మమ్ముట్టికి మరో సారి నేషనల్ అవార్డ్ పక్కా అంటున్నారు ఈ సినిమా చూసిన ప్రేక్షకులు. మమ్ముట్టి ఇందులో నట విశ్వరూపం చూపించారు. ముఖ్యంగా ఎక్కడా మమ్ముట్టి కనిపించకుండా కేవలం చేసిన పాత్రే కనిపిస్తుంది . ఇక ప్రేక్షకుల్ని ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకు వెళ్లి థియేటర్లో నుంచి బయటికి వచ్చేటప్పుడు ఒక ట్రాన్స్‌లోకి నెట్టేసింది భ్రమయుగం. ముఖ్యంగా మమ్ముట్టి 73 ఏళ్ల వయసులో ఇంత వెరైటీ కాన్సెప్ట్‌లతో ఈ రేంజ్ యాక్టింగ్‌తో మమ్ముట్టి కనిపించడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.



భూతకాలం సినిమా ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ సదాశివన్.. భ్రమయుగం సినిమాకు డైరెక్టర్. తెలుగులో తప్ప మిగతా భాషల్లో విడుదలైన ఈ సినిమా.. పాజిటివ్ టాక్ తెచ్చుకోవడమే కాక.. కలెక్షన్ల విషయంలో కూడా దూసుకుపోతుంది. ఇక కేరళ బాక్సాఫీస్ వద్ద భ్రమయుగం 3 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. గల్ఫ్ దేశాల్లోనూ సత్తా చాటుతోంది. అక్కడ ఏకంగా తొలి రోజు 3.3 కోట్ల కలెక్షన్లు వసూలు చేసింది.

కేవలం మూడు పాత్రలతో రెండున్నర గంటల పాటు ఈ సినిమాను నడిపించారు. అందులోనూ ఈ కాలంలో బ్లాక్ అండ్ వైట్ ఫార్మాట్‌లో సినిమా తీసి పెద్ద సాహసం చేశారు మమ్ముట్టి. ఇక స్టార్ హీరో హోదాను పక్కన పెట్టి ఇలాంటి పాత్రను మమ్ముట్టి చేయడం చూసి ఆడియన్స్ కూడా అవాక్కయ్యారు. సినిమా మొత్తం ఒక్కటే కాస్ట్యూమ్‌లో కనిపించారు మమ్ముట్టి. కానీ వీటన్నింటినీ తన నటన, స్టోరీతో కనిపించకుండా చేశారు మమ్ముకా స్టార్ స్టేటస్, ఇమేజ్ పక్కనపెట్టి సినిమాలు చేయడం సులభం కాదు. బోలెడు లెక్కలు, ఆలోచనలు ఉంటాయి. ఆ బ్యారియర్ బ్రేక్ చేసిన హీరో మమ్ముట్టి. 'కాదల్ ది కోర్'లో గే రోల్ చేయడం అంటే మాటలా? ఆ సినిమా ఒక్కటే కాదు... 'రోర్‌షాక్'లోనూ వైవిధ్యమైన సన్నివేశాలు చేశారు. ఒకవైపు కమర్షియల్, మరోవైపు డిఫరెంట్ కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తున్నారు.

చూడాల్సిన సినిమా

# ఆణిముత్యాలు

ఇరుది సుట్రు' (తెలుగులో 'గురు'గా రీమేక్ చేశారు), 'విక్రమ్ వేద', 'మండేలా' వంటి కంటెంట్ రిచ్ ఫిలిమ్స్ ప్రొడ్యూస్ చేసిన వై నాట్ స్టూడియోస్, హారర్ థ్రిల్లర్ ప్రొడ్యూస్ చేయడం కోసం ఏర్పాటు చేసిన నైట్ షిఫ్ట్ స్టూడియోస్ కలిసి మమ్ముట్టి 'భ్రమయుగం' చిత్రాన్ని నిర్మించాయి. 'భూతకాలం' ఫేమ్ రాహుల్ సదాశివన్ దర్శకత్వం వహించారు. చక్రవర్తి రామచంద్ర, ఎస్.శశికాంత్ నిర్మాతలు.

తేవన్ (అర్జున్ అశోకన్) జానపద గాయకుడు. తక్కువ కులానికి (పానన్) చెందినవాడు. తల్లి దగ్గరకు వెళుతూ అడవిలో తప్పిపోతాడు. ఆకలితో తిరిగి తిరిగి చివరకు ఓ పాడుబడ్డ ఇంటికి చేరుకుంటాడు. అందులో ఇద్దరు మాత్రమే ఉంటారు. ఒకరు వంటవాడు (సిద్ధార్థ్ భరతన్). మరొకరు యజమాని కుడుమోన్ పొట్టి (మమ్ముట్టి). తక్కువ కులానికి చెందిన వాడని తక్కువ చేయకుండా, ఇంటికి వచ్చిన అతిథి అంటూ తేవన్‌ను తనతో పాటు సమానంగా చూస్తాడు.అయితే... తనను కుడుమోన్ పొట్టి ట్రాప్ చేశారని తక్కువ సమయంలోనే తేవన్ తెలుసుకుంటాడు. ఆ ఇంటి నుంచి పారిపోవాలని ప్రయత్నిస్తాడు. అయితే... తాంత్రిక విద్యలతో అతడు మళ్లీ ఇంటికి వచ్చేలా చేస్తాడు కుడుమోన్ పొట్టి. అసలు అతని నేపథ్యం ఏమిటి? అతని గురించి తెలిసి వంటవాడు ఆ ఇంటిలో ఎందుకు ఉన్నాడు? చివరకు ఏమైంది? ఆ ఇంటి నుంచి తేవన్ తప్పించుకున్నాడా? లేదా? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. భ్రమయుగం'లోకి వెళ్లిన తర్వాత అంత సులభంగా బయటకు రాలేం. సినిమాలో ప్రతి మాటలో, దృశ్యంలో ఓ అర్థం ఉంటుంది. ఆ కాలంలో కులవివక్ష చర్చించిన తీరు సూటిగా, ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా ఉంటుంది. క్రిస్టో జేవియర్ స్వరపరిచిన ప్రతి పాట వినసొంపుగా ఉంది. నేపథ్య సంగీతం సినిమాలో లీనం చేస్తుంది. నిర్మాణ విలువలు ఉన్నత స్థాయిలో ఉన్నాయి. బ్లాక్ అండ్ వైట్ ఫార్మాటులో ఇంత అందంగా సినిమా తీయవచ్చా? అనేలా షెహనాద్ జలాల్ కెమెరా వర్క్ అబ్బుర పరుస్తుంది. ఎడిటింగ్ నీట్‌గా ఉంది. థగా చూస్తే ఈ సినిమా చాలా చిన్నది. క్లుప్తంగా చెప్పాలంటే... పాడుబడ్డ భవంతి, తాంత్రిక విద్యలు నేర్చిన ఓ మాయగాడి నుంచి ఓ యువకుడు ఎలా భయపడ్డాడు? అనేది కథ. అందులో కులవివక్ష, అధికారం కోసం మనిషి ఎలా మారతాడు? అనేది చక్కగా చెప్పారు. ఈ సినిమా థ్రిల్ ఇస్తుంది గానీ అంతగా భయపెట్టదు.

★★★

కబుర్లు

# క్రాస్ రోడ్స్ కబుర్లు

**జి .అనుదీప్**

కృష్ణరాయబారం–చింతామణి



తెలుగు నాటక రచన ఆవిర్భావానికి దేశంలో విశ్వవిద్యాలయాల ఏర్పాటు చేయడం ప్రధాన కారణమని చెప్పవచ్చు. 1857లో ముంబై, చెన్నై మహానగరాలలో భారత దేశంలోని మూడు ప్రధాన విశ్వ విద్యాలయాల అంకురార్పణ జరగడంతో ఆంగ్ల విద్యావ్యాప్తి శీఘ్రగతిని పురోగమించింది. ఇది దేశభాషలలో పండితులపై ప్రభావాన్ని చూపింది. వీరు తమ భాషలో లేని సాహిత్య ప్రక్రియలను క్రొత్తగా అవతరింపజేయడానికి పూనుకున్నారు. ఈవిధంగా తెలుగుదేశంలో ఆధునిక నాటక రచన ప్రదర్శనలకు దారితీసినవారు పాఠశాలల్లో, కళాశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులు, ప్రధానంగా పండితులు. అటువంటివారిలో కోరాడ రామచంద్రశాస్త్రి, కొక్కొండ వెంకటరత్నం పంతులు, పరవస్తు వెంకట రంగాచార్యులు, వావిలాల వాసుదేవశాస్త్రి ఆధునిక తెలుగు నాటక రచనా ప్రారంభ విషయాన ప్రథములు.

# కృష్ణరాయబారం–చింతామణి

కందుకూరి వీరేశలింగం, కొండుభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమ కవి, వడ్డాది సుబ్బారాయుడు ఆధునిక తెలుగు నాటక ప్రదర్శనారంభ విషయంలో ప్రథములు ఆధునిక నాటక రచన 1860 ప్రాంతాల్లో ఆరంభంకాగా నాటక ప్రదర్శన మాత్రం 1880 లో ప్రారంభమయ్యింది. ఆధునిక కాలంలో వెలువడిన తొలి తెలుగు నాటకం "మంజరీ




మధుకరీయము". దీనిని కోరాడ రామచంద్రశాస్త్రి 1860 ప్రాంతాల్లో రచించాడు. ముద్రణ మాత్రం 1908లో జరిగింది. సంస్కృతంలోనుంచి నాటక లక్షణాలను అనుసరించి తెలుగులో వెలువడిన స్వతంత్ర రచన ఇది. అదేవిధంగా 'ఆంధ్రా జాన్సన్ 'గా సుప్రసిద్ధులైన కొక్కొండ వెంకటరత్నం పంతులు 1871 ప్రారంభంలో ఆంధ్రుడైన వారణాశి ధర్మసూరి సంస్కృతంలో రచించిన "నరకాసుర విజయము" అనే వ్యాయోగమును ఆంధ్రీకరించాడు. ఇది 1872 లో ప్రకటితమయింది. అదే విధంగా రిఫార్మర్ పండిట్ అని ప్రసిద్ధికెక్కిన పరవస్తు వెంకట రంగాచార్యులు 1872 ప్రాంతాల్లో కాళిదాసు రచించిన "అభిజ్ఞాన శాకుంతలము"ను ఆంధ్రీకరించడం జరిగింది. ఇదిలావుంటే వావిలాల వాసుదేవశాస్త్రి ఆంగ్ల నాటక ఆంధ్రీకరణకు మార్గం వేశాడు. జూలియస్ సీజర్ నాటకాన్ని "సీజరు చరిత్రము" అను పేరుతో 1874 లో ఆసాంతం తేటగీతిలో ఆంధ్రీకరించాడు. ఇది 1876 లో ప్రకటితమయింది. తెలుగులో పద్య నాటకాన్ని, విషాదాంత నాటకాన్ని రచించినవారిలో వాసుదేవశాస్త్రి ప్రథముడు.

ఆధునిక నాటక రచనకు ఆద్యులు వారైతే, ఆధునిక నాటక ప్రదర్శన ఆరంభ దశకు కందుకూరి వీరేశలింగం పంతులు, కొండుభొట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమకవి, వడ్డాది సుబ్బారాయుడులు రూపకర్తలు. ప్రముఖ హాస్య రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం 1989లో నాటక రచన ఆరంభం చేశారు. వీరి నాటకాలలో "గయోపాఖ్యానం" సుప్రసిద్ధమైనది 1887లో ప్రకటితమైన గురజాడ అప్పారావుగారి "కన్యాశుల్కం" వ్యావహారిక భాషలో రచించబడ్డ అత్యుత్తమైన నాటకం. 1892 ఆగస్టులో విజయనగరంలోని జగన్నాధ విలాసినీ నాటక సమాజం వారు దీనిని ప్రథమంగా విజయవంతంగా ప్రదర్శించారు. వ్యావహారిక భాషలో ఓ కొత్త మలుపు తెచ్చిన నాటకమిది.

కబుర్లు

# కృష్ణరాయబారం-చింతామణి



శ్రీ కాళ్లకూరి నారాయణరావుగారు, మహాకవి.

ఇప్పుడు సినిమాలకు క్రేజ్ ఉన్నట్లే ఒకప్పుడు నాటకాలకు విపరీతమైన ఆదరణ ఉండేది. స్టేజ్‌పై నాటకాలు వేస్తుంటే ప్రేక్షకుల ఈలలు చప్పట్లు మార్మోగేవి.పౌరాణికాలతో పాటూ సామాజిక సమస్యలపైనా నాటకాలు ఉండేవి. గురజాడ అప్పారావు రాసిన కన్యాశుల్కం, కాళ్లకూరి నారాయణ రావు రాసిన చింతామణి, వరవిక్రయం.. బలిజేపల్లి లక్ష్మీకాంతం రాసిన సత్య హరిశ్చంద్ర.. ఇలా జాబితా పెద్దదే. పౌరాణిక నాటకాల్లో శ్రీ కృష్ణ రాయబారం ఎంతగా ప్రసిద్ధి పొందినదో , సాంఘిక నాటకాల్లో చింతామణి అంత ఆపేరు తెచ్చుకుంది .20వ దశాబ్దంలోని మూడవ దశకంలోని సామాజిక సమస్యల ఆధారంగా అప్పటి కవి కాళ్లకూరి నారాయణరావు రచించిన చింతామణి నాటకం ఊరూరా నేటికీ ప్రదర్శితమవుతూనే ఉంది. ఇది వేశ్యావృత్తి దురాచారాన్ని ఖండించే నాటకం. ఈ నాటకం లీలాశుకచరిత్ర ఆధారంగా రచించబడినది. కాళ్లకూరి నారాయణ రావు నాటి జీవన స్థితిగతులను కళ్లకు కట్టారు. నైతిక జీవనం గురించి చెప్పారు. కేవలం చెప్పి ఊరుకోలేదు. ఆయన స్వయంగా ఆ వృత్తికి చెందిన మహిళను వివాహం చేసుకుని ఆదర్శంగా నిలిచారు. ఆయన స్వయంగా సంస్కర్త. ఇలాంటివి ఇంకెన్నో నాటకాలు ఆయన రాశాడు.

సమాజంలోని వ్యసనాలను ఎత్తి చూపుతూ, నైతిక విలువలు బోధించే సందేశంతో పాటూ రసవత్తరంగా ఉండేలా నాటకాలు రాసేవారు. అలాంటి సాంఘిక నాటకాల్లో తెలుగునాట విశేష ఆదరణ పొందినవాటిలో చింతామణి కూడా ఒకటి.

చింతామణి ఒక వేశ్య పేరు. వేశ్యలపై మోజుతో కుటుంబాలు ఎలా దెబ్బతింటున్నాయి, చదువుకున్న వారు కూడా ఎలా దిగజారిపోతున్నారు, ఆస్తులు ఎలా కరిగిపోతాయి వంటి అంశాలతో చింతామణి కథ నడుస్తుంది.

చింతామణి వేశ్య. ఆమె తల్లి శ్రీ హరి,చెల్లి చిత్ర. భవాని శంకరుడనే నియోగ బ్రాహ్మణుడు, సుబ్బిశెట్టి అనే వ్యాపారి ఆమె విటులు.ఆమె వారి ఆస్తి నంతా అపహరిస్తుంది. భవాని శంకరం ద్వారా అతని స్నేహితుడు, ధనవంతుడు, శీలవంతుడు, విద్యావంతుడు బిల్వమంగళుని ఆకర్షిస్తుంది. బిల్వమంగళుడు, ఆమె వలలో పడి భార్యను, వార్ధక్యంతో అనారోగ్యం పాలైన తండ్రిని కూడా నిర్లక్ష్యం చేస్తాడు. ఒక రోజు బాగా వర్షం పడుతున్న వేళ బిల్వమంగళుడు అర్ధరాత్రి నీటిలో తేలివచ్చిన ఒక దుంగ ఆధారంతో వాగు దాటి చింతామణి గృహం చేరుకొని తలుపులు వేసి ఉంటే గోడమీద వ్రేలాడుతున్న తాడు సాయంతో ఇంట్లో ప్రవేశిస్తాడు. దీపం తెచ్చి చూస్తే అది తాడు కాదు పాము. అదే విధంగా వాగు దాటడానికి సహకరించింది దుంగ కాదు బిల్వమంగళుని భార్య రాధ శవం. భర్త వాగు దాటడానికి పడవని పిలిచే ప్రయత్నంలో వాగులో పడి మరణిస్తుంది రాధ. బిల్వమంగళునికి తనపై ఉన్న వ్యామోహానికి విస్తుపోతుంది. బిల్వమంగళునిలో పరివర్తన వస్తుంది. ఆ రాత్రి చింతామణికి శ్రీకృష్ణుడు కనబడతాడు. దానితో ఆమెలో వైరాగ్యం కలిగి సన్యసిస్తుంది.బిల్వమంగళుడు కూడా సోమదేవ మహర్షి పిలుపువల్ల ప్రభావితుడై ఆశ్రమ స్వీకారం చేసి అనంతర కాలంలో లీలాశుక యోగీంద్రుడుగా మారి శ్రీ కృష్ణ కర్ణామృతం అనే సంస్కృత గ్రంథాన్ని రాస్తాడు.

ఈ నాటకాన్ని మొదటిసారిగా బందరులోని రామమోహన నాటకసంఘము వారు ప్రదర్శించిరి. 1923 నాల్గవ

# కృష్ణరాయబారం–చింతామణి

కూర్చునాటికే సుమారు 446 సార్లు ఈ నాటకం ఆంధ్రరాష్ట్రమంతటా ప్రదర్శించబడినది అత్యంత ప్రాచుర్యం పొందిన చింతామణి నాటకం తమ మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందని, దీనిపై నిషేధం విధించాలని ఆర్య వైశ్య సంఘం నేతల డిమాండ్ మేరకు స్పందించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ నాటక ప్రదర్శనపై జనవరి, 2022లో నిషేధం విధించింది.ఈ నిర్ణయం వల్ల పలువురు ఉపాధి కోల్పోయారని, నాటకాన్ని నిషేధించడం వాక్స్వేచ్ఛను హరించడమేనని రఘురామ కృష్ణంరాజు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులపై స్టే విధించేందుకు 2022 జూన్ 24న నిరాకరించింది.

నాటకాన్ని రక్తి కట్టించడానికో, లేక ఆదరణ తగ్గుతోన్న క్రమంలో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికో కానీ చాలా నాటక సమాజాల వారు చింతామణిలో కొన్ని సీన్లను తిరగ రాశారు. ముఖ్యంగా సుబ్బిశెట్టి పాత్రను కాస్త అడల్ట్ కామెడీ పాత్రగా మలిచారు.చింతామణి, ఆమె తల్లి శ్రీహరి (శ్రీహరి అనేది స్త్రీ పాత్ర పేరే), సుబ్బిశెట్టి ఇలా.. వీరి మధ్య అసలైన నాటకంలో లేని కొన్ని మాటలు, సన్నివేశాలు సృష్టించి దాని ద్వారా మరింత మంది ప్రేక్షకులను రప్పించేలా చేయడం మొదలుపెట్టారు. ఈ తంతు మొదలై కూడా దశాబ్దాలు గడుస్తోంది.




రానురాను సుబ్బిశెట్టి పాత్ర మరీ శృతిమించుతోందని భావించిన వైశ్య కుల సంఘాలు తరచూ ఆ పాత్ర చిత్రణపై అభ్యంతరం చెప్పేవి. వారి అభ్యంతరాలు పరిగణించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకంగా నాటకాన్నే నిషేధించింది.అయితే ఒక పాత్ర విషయంలో సమస్య ఉంటే మొత్తం నాటకాన్నే నిషేధించడం సరికాదని నాటక రంగ అభిమానుల మాట. నాటకాలకు ఎంత ఆదరణ తగ్గినా ఇప్పటికీ గ్రామాల్లో జరిగే ఉత్సవాల్లోనూ, కొన్ని నగరాల్లోని ఆడిటోరియంలలో ఈ నాటకాలు ప్రదర్శితమవుతూనే ఉన్నాయి.నూటికో కోటికో ఒకసారి టికెట్ కొని నాటకాలు చూసే వారు ఉన్నారు. ఈ పరిస్థితుల్లో చాలా నాటక సమాజాలను బతికించే చింతామణిని నిషేధించడాన్ని ఆ రంగం వారు అంగీకరించలేకపోతున్నారు.

'ప్రభుత్వ నిర్ణయం చిటికిన వేలుకు దెబ్బ తగిలితే చేయి తీసేయమన్నట్టుంది. ఆ పాత్రలో లోపం ఉంటే మార్చమని అడగవచ్చు. కన్యాశుల్కంలో బ్రాహ్మణుల గురించి ఎంతో రాశారు. ఇప్పుడు కన్యాశుల్కాన్ని నిషేధిస్తారా? కాటికాపరిగా భార్యను అమ్మేశాడు కాబట్టి రాజుల మనోభావాల సమస్య వస్తుందని హరిశ్చంద్ర నాటకాన్ని నిషేధిస్తారా? ఇప్పటి సినిమాలు, మరీ ముఖ్యంగా జబర్దస్త్ కంటే ఎక్కువ చింతామణిలో ఏమీ లేదు. ఇలా నిషేధిస్తూ పోతే ఏ రచయితా ఏమీ రాయలేదు.

★★★

యూత్ సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

## సీరియల్



యలమర్తి అనూరాధ

"ధృతి గురించి అడగటం మాత్రం మర్చిపోవుగా?"
"ఎలా మర్చిపోతాను? అది నాకు కూతురు లెక్క"
" దానికి సంబంధాలు చూడాలనుకుంటున్నాము. నీ వంతు నువ్వు చూడాలి"
"అది నువ్వు చెప్పాలా? నాకు ఎప్పటినుంచో ఒక కుటుంబం మనసులో ఉంది. ఆ అబ్బాయి అయితే మన ధృతికి చక్కగా సరిపోతాడు"
"ఇక్కడెనా? అమెరికానా?"
" ఇక్కడే .అమెరికా వాడైతే ధృతి చేసుకోదని నాకు తెలుసుగా"
" ఆ(! అదే గుర్తుందో లేదో అని"
"దానికి ఎలాంటి వాడు కావాలనుకుంటుందో అలాంటి వాడినే తీసుకొస్తాను .ఆ బాధ్యత నాకు వదిలేయ్"

యూత్ సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

## జరిగిన కథ

ధృతి ఇంజనీరింగ్ కాలేజిలో చేరుతుంది.కాలేజిలో తన మొదటి రోజు అనుభవాలాను తన తల్లి, అన్నలతో పంచుకుంటుంది ధృతి. కాలేజిలో ధృతి కి ప్రవాహ పరిచయం అవుతుంది.పక్కింటి ప్రభాకర్ కూతురు సరసు కనిపించకుండా పోతుంది. సరసు ఒక ఆటో డ్రైవర్ తొ వెళ్లిందని తెలిసి ప్రభాకర్ దంపతులు బాధపడతారు . తిరిగి వచ్చిన సరసును ఆమె బావ బర్వవ్ కిచ్చి పెళ్లిచేస్తారు . ధృతి కి సామ్రాట్ , కృపాల్ , బాంధవ్ స్నేహితులవుతారు . వారి ఆరుగురి స్నేహం మరింత బలపడుతుంది . పని మనిషి గంగ లంకేబిందలు కోసం ఒ స్వామిజిని ఆశ్రయిస్తుంది . ప్రవాహ , అనన్య పబ్బుకు వెళతారు . ఆ అలవాటు మనుకోమని సలహా ఇస్తుంది ధృతి.ధృతి చిన్నాన్న కూతురు హర్షిత ప్రేమ వివాహం చేసుకుంటుంది .కాని కట్నంకోసం వేధించటం తో ఇంటికి తిరిగి వచ్చేస్తుంది . ధృతి కృపాల్ కి మరింత దగ్గరవుతుంది .కాలేజిలో అందరు కలసి బొంబాయి టూర్ కి వెళ్లి వస్తారు . ధృతికి సంబంధాలు చూడటం ప్రారంభించాడు ధర్మతేజ. **ఇక చదవండి**

"ఏమో బయట అబ్బాయిలను చూస్తుంటే భయం వేస్తోంది .ఎక్కడ మోసపోతామేమోనని కంగారుగా ఉంది"

" నిజమే మధూ !బయట చాలా మోసాలే జరుగుతున్నాయి. అయినవాళ్లే అన్యాయంగా అంట కడుతున్న వాటిని కూడా మనం వింటూనే ఉన్నాం. అలాంటప్పుడు ఆడపిల్లలు తల్లిదండ్రులుగా ఆమాత్రం భయం ఉండటం సహజమే"

ఏదోలా ఆ భగవంతుడు నాకు మంచి అల్లుడ్ని ప్రసాదిస్తే నాకు అంతకంటే మరేమీ అక్కర్లేదు"

" ఏమీ బెంగపడకు. నేను అనుకున్న వాళ్ళు వాళ్ళ అబ్బాయికి ఎప్పుడు చేద్దాం అనుకుంటున్నారో కనుక్కొని అప్పుడు మీకు చెప్తాను .

"అలాగే"

" అన్నయ్య ఎలా ఉన్నారు?"

"ఈమధ్య మా మరిది కూతురికి ఇలాగే పెళ్లి సమస్య వస్తే కాస్త డీలపడ్డారు. ఇప్పుడు బాగానే ఉన్నారు..మానసికంగా నలిగిపోయిన ఆ అమ్మాయిని బాగుచేసి వాళ్ళింటికి పంపాం "

"మీరు అసలు ఏదైనా చేయకపోతే అనుకోవాలి. మీ భార్యాభర్తలు ఇద్దరూ ఎప్పుడూ ఎవరికి సహాయం చేద్దామా అనే పనిలోనే ఉంటారుగా"

"నువ్వు మరీ స్నేహా! అంత సేవా కార్యక్రమాలు మేమేం చేస్తున్నామని"

"అవేంటో నాకు తెలుసులే"

"అమ్మా!" అనే ధృతి పిలుపుతో "సరే ఉంటానే. మళ్లీ మాట్లాడుకుందాం" అని ఫోన్ పెట్టేసింది మధురిమ.

★ ★ ★

పేపర్ మడిచి టీపాయ్ మీద పెడుతున్న ధర్మతేజను చూడగానే ఏదో విచారంగా కనిపించాడు మధురిమకు .ఎంతో బాధ అతని కన్నుల్లో సుడులు తిరుగుతోందని గ్రహించింది.

"ఏమైంది?అలా ఉన్నారే?"

లాలనగా అతని చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంటూ అడిగింది.

"లోకం చాలా మారిపోతోంది మధూ!"

"అర్థమైంది అది ఉపోద్ఘాతం మాత్రమే అని. లోపల హాలాహలమే ఉన్నట్లుంది.దాన్ని బయట పెట్టేస్తే కానీ అతనికి శాంతి ఉండదని గ్రహించింది.

"చెప్పండి. ఏం జరిగింది?"

"రాజమండ్రి దగ్గర కడియం లో నా

యూత్ సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

స్నేహితుడు రాజీవ్ అని ఉన్నాడని చెప్పానుగా"

"అవును అతనికి ఆరోగ్యం ఏమన్నా బాగోలేదా?"

"ఆరోగ్యం అయితే ఈ వయసులో అని సర్దుకుపోయేవాడిని.విధి వాడి మానసిక ఆనందం మీదే దెబ్బ కొట్టింది"

"అయ్యో!'అంది బాధగా.

"కొడుకు పెళ్లి చేసి నెల కూడా కాలేదు. పిల్ల ఇంటర్మీడియట్ చదువుకుందన్నా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవటానికి ఆ చదువు చాలు అని పెద్ద మనసుతో ఒప్పుకున్నందుకు ఆ పిల్ల వాళ్లకి ఇప్పుడు చుక్కలు చూపిస్తుందట"

"అవునా(?ఇప్పుడు ఆడపిల్లల ప్రవర్తనలే మారిపోయాయి. ఏమీ చేయలేని పరిస్థితి. సమానత్వం సమానత్వం అనుకున్నాము. అవి వచ్చాక లోకమే తలక్రిందులు అవుతోంది"

"అలానే ఉంది"

" అసలు మీకు ఈ విషయం ఎలా తెలిసింది ఇదంతా?"

"ఆ ఊరు నుంచి వచ్చిన అతను దారిలో తగిలాడు .చూచాయిగా విషయాన్ని అందించాడు.ప్రాణ స్నేహితుడు క్లాస్మేట్ కూడా కదా వాడు. అందుకే పలకరించా"

"అవును కదా కష్టంలో ఉన్నప్పుడే కదా స్నేహితులు ఓదార్పు కావాల్సింది"

"హలో అన్నాను లేదో భోరుమన్నాడు మగవాడినన్న విషయం కూడా మరిచిపోయి"

"బాధలో ఉన్నప్పుడు మగ ఆడ తేడా ఏముంది? దుఃఖం ఎవరికైనా ఒకటే .కాకపోతే ఆడవాళ్లు బయటపడతారు. మగవాళ్ళు లోపల దాచుకొని కుమిలిపోతారు"

"అవును. అన్నాళ్ళ నుంచీ బిగబెట్టి ఉన్నాడేమో ఆనకట్ట తెగిన నీటి వరదలా ఘొల్లుమన్నాడు"

"అయిపోయిందిరా ధర్మా! ప్రేమ నిలయంలా ఉన్న మా ఇల్లు విషాదనిలయంలా మారిపోయింది" అనటంతో అసలు విషయం చెప్పరా. ఏదో ఒకటి చూడవచ్చు అన్నా ఆ ఉధృతి తగ్గదే.

"లేదురా.పరిస్థితి మన చేయి దాటిపోయింది. ఆ అమ్మాయి నా కొడుకుతో వేరు కాపురం పెట్టించాలని పట్టుబడుతోంది. లేకుంటే విడాకులే అని కచ్చితంగా చెప్పేసి వెళ్ళిపోయింది" అన్నాడు.

"అంత దారుణమా? వేరు కాపురం వద్దంటే విడాకులు దాకా వెళ్ళిపోతుందా?"

"ఏమిటో ఇప్పటి పిల్లలకు సర్దుబాటు అన్నమాట గుర్తు ఉండటం లేదు. అదేమన్నా అంటే అవతలి వారే సర్దుకోవాలి అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. పోనీ వాళ్ళ అమ్మానాన్నతోనన్నా ఆ విషయం చెప్పించవచ్చుగా"

"అదీ అయిందట మధూ. తండ్రి లేదు తల్లి ఉంది కానీ గట్టిగా ఏదైనా చెప్తే ఎక్కడ ఆత్మహత్య చేసుకుని తనకు దూరం అవుతుందో అని భయపడుతోందట. అతిగారా బం చేసి నేనే దాన్ని ఇలా తయారు చేసుకున్నానని కుమిలిపోతోందట ఆవిడ కూడా"

"కూతురి కాపురం కూలిపోతుంటే తల్లికి కాక ఇంకెవరికి బాధ ఉంటుంది?"

"ఇంతా చేస్తే ఇంకో ట్విస్ట్ ఉంది ఇక్కడ .ఆమెకు ఈ పిల్ల కన్నకూతురు కాదట. ఆ విషయం ఆ పిల్లకు కూడా తెలియకుండా పెంచిందట"

"అరే పెళ్లికి ముందే ఇలాంటివన్నీ మాట్లాడుకోవాల్సింది"

"ఆ(! అన్నీ చెప్పారట. మాది కిరాణా కొట్టు .తరతరాలుగా దాని మీదే మేమంతా జీవిస్తున్నాం .సరదాగా మా అబ్బాయిని బీటెక్ చదివించాం కానీ వాడు నన్ను వదిలి వెళ్ళడు. ఈ వయసులో సాయంగా నా దగ్గరే ఉంటాడు అని కూడా చెప్పారట అప్పుడు ఒప్పుకొని ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారు"

"అంటే వేరు కాపురం అనే ప్రసక్తే లేదని చూచాయిగా చెప్పేసినట్లేగా"

"అదే కదా వారి బాధ.అసలు అలాంటి కోరిక ఉన్నప్పుడు ఈ సంబంధమే చూసుకోకూడదు. ఇంకా పైగా హైదరాబాదులో కాపురం పెట్టాలని అమ్మాయి కోరిక అట .కనీసం మేము విడిగా పై అంతస్తులో ఉంటాం అంటుంది ఉంటావంటుందట"

"వీళ్లంతా బంధాలు అనుబంధాలతో ముడిపడ్డ వాళ్ళే .ఆ మాటకి భూకంపం వచ్చినంత బాధపడి ఉంటారు"

# పరుగులు తీసే నీ వయసునకు ..!

“అందరికీ అది పైనే కదా అనిపిస్తుంది ధర్మా!కానీ నా కొడుకు అలా ఒక్కసారి పైకి వెళ్ళినా భరించే స్థితిలో లేవు మా ముసలి ప్రాణాలని నీకు తెలుసుగా. మేము ఒకరిని విడిచి ఒకరం అసలు ఉండలేమని. ఎవరు ఎ క్కడికి వెళ్లినా ప్రాణం లేని మనుషుల్లాగా ఉంటాము వాళ్ళు ఇల్లు చేరే దాకా. అసలా అమ్మాయికి ఈ బంధాలు విలువే తెలీదు. ఎంతసేపూ సెల్ చేతిలో ఉంటుంది. అది బోర్ కొడితే టీవీలో సినిమాలు. అదే జీవితం. అందుకే మమ్మల్ని విడగొట్టాలని తాపత్రయపడుతోంది”

“ఎవరైనా పెద్దవాళ్లతో లేకపోతే స్నేహితురాళ్ళతో చెప్పిస్తే మారుతుందేమో” అన్న మధు మాటలకు అడ్డుపడుతూ “

“అదీ అయ్యిందట. కౌన్సిలింగ్ కి తీసుకు వెళ్తే వాళ్ళు ఏముంది పైనేగా విడిగా ఉండనివ్వండి మీకు ఏ బాధ ఉండదు అన్నారట పెద్ద మనుషులు”

“లోకం అలానే ఉంది మంచిని కడిగేస్తూ చెడుకు పట్టం కడుతున్నారు”

“పోనీ ఏ సైక్రియాటిస్ట్ కో చూపిద్దాం అంటే నేనేమన్నా పిచ్చిదాన్నా అని పిచ్చిది అయిపోతుంది అని వాళ్ళ అమ్మ గోలట”

“ ఏమిటో కొన్ని జీవితాలు ఇంతే. ప్రశాంతంగా పారే నదిలో గులకలరాయి వేసినట్లు కలకలం రేగి అల్లకల్లోలం సృష్టిస్తాయి”అంది బాధగా.

“వాళ్లంతా తిండి తిప్పలు మానేసి కుమిలిపోతున్నారట. ఆ అమ్మాయి అయినా అలాంటి ఉద్దేశం ఉన్నప్పుడు హైదరాబాదులో ఉద్యోగం చేసే ఏ సాఫ్ట్వేర్నో సెలెక్ట్ చేసుకుంటే పోయేదిగా .వీళ్ళకి ఇంత రంపపుకోత ఉండేది కాదు” అంది మధురిమ ఆలోచిస్తూనే

“వాళ్ల బాధంతా అదే. కట్నం కూడా వద్దు అన్నారట. వాళ్లే వాళ్ళ అమ్మాయికి 10 లక్షలు బంగారం పెట్టుకున్నారట. మంచి వాళ్లకే కష్టాలన్నీ అనిపిస్తూ ఉంటుంది. ఒక్కసారి వేరు కాపురం పెడతానంటేనే కాపురానికి వస్తానని తెగేసి చెప్పేసిందట.వీళ్లు మాకు ఉన్నది ఒకే ఒక్క కొడుకు. మేము ఒప్పుకోమంటున్నారు కానీ పిల్లవాడు భవిష్యత్తు గురించి భయపడుతున్నారు. ఇది అయితే మరొక దాంతో బెదిరిస్తుందేమోనని ఏ గృహహింస చట్టంలోనూ ఇరికిస్తే అందరం జైలు పాలవుతామని అదో బెడద” అని వాపోయాడు నా రాజీవ్ .

“ఆలోచిస్తే ఏదో ఒకటి తట్టకపోదు. మీరు మీ స్నేహితుని బాధను తగ్గించడం పోయి పెంచినట్లు ఉన్నారే”

“నిజమే ఈ విషయం తెలిసిన అప్పటినుంచే వాడికన్నా నాకే ఎక్కువ బాధగా ఉంది. రేపు ఆ కష్టం మన అమ్మాయికి వస్తే..”

“మన ధృతి అలా ఎప్పటికీ చేయదు. ఈ కాలంలో ఉండాల్సిన పిల్లలా మనం పెంచలేదు. ఎదుటివారికి తగ్గట్టుగా తన్నుతాను మలుచుకునే నైపుణ్యం ఉంది దాని దగ్గర. మీరు లేనిపోని ఊహించుకొని బాధపడకండి . ఆరోగ్యం దెబ్బతింటుంది. మెత్తగా చెబుతున్నట్లే ఉన్నా అందులో గట్టి బెదిరింపుని కూడా మిళితం చేసింది. లేదంటే అందరూ బాధలు తనవే అని కుమిలిపోయే మనస్తత్వం తన భర్తదని కాపురం కి వచ్చిన రోజే గ్రహించింది. ఇన్నాళ్లు కాపురం చేశాక అది మరింత బాగా అర్థం చేసుకుంది. ఇలాంటి మనస్తత్వం ఉన్న వాళ్ళని గాజు బొమ్మను చూసుకున్నట్లు చూసుకోవాలి అనుకుంది మనసులో. అతని మనసును మరో పక్కకు తిప్పాలని టీవీ చూడండి కాసేపు.జబర్దస్త్ వస్తుందిగా”

“లేదు మధు .నేను వెళ్లి పడుకుంటాను. నా మనసేం బాగోలేదు”అని అంటూనే లోపలికి వెళ్ళిపోయాడు. ఏకాంతమే అతన్ని అనునయించాలి. ఏమిటో భగవంతుని రాతలు. రచయితలు తమ ఇష్టం వచ్చినట్లు కథలు రాసినట్లు బ్రహ్మ ఒకరికి వచ్చిన కష్టాన్ని మరొకరికి లేకుండా ఇలా ఎన్ని కష్టాలను సృష్టిస్తున్నాడు అని తలుచుకుంటుంటే చాలా విచిత్రంగానే అనిపిస్తుంది అనుకుంటూ వంటిల్లు సర్దే కార్యక్రమంలో పడింది మధురిమ.

★ ★ ★

యూత్ సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

ధ్రుతీ!ధ్రుతీ!
ప్రవాహ గొంతు హాల్లోంచి వినిపించడంతో ఆత్రంగా పరుగు లాంటి నడకతో వచ్చేసింది "హాయ్ ప్రవా! ఏమిటి ఇలా ఉరుములేని పిడుగులా ప్రత్యక్షమయ్యావు?"
" పెళ్లి నిశ్చయమైంది . శుభలేఖ ఇచ్చి వెళ్దామని"
" ఎవరు? ఏం చేస్తుంటారు?"
" డాడీ స్నేహితుడు కొడుకే. బిజినెస్. అమెరికాలో పీజీ చేశాడు"
" ఓ ! నీకు తెలిసిన అతనే అన్న మాట .ఇంకేం?" అంది ధ్రుతి.
"తెలుసంటే తెలుసు అంతే"
"అదేమిటి మీ ఇద్దరూ మాట్లాడుకోలేదా? ఇదంతా మామూలే కదా ఈ రోజుల్లో"
"చెప్పాగా మా ఇంట్లో ఇవేమీ ఉండవు. అమ్మ నిర్ణయిస్తుంది .డాడీ ఆమోదిస్తారు"
" జీవితం నీది కదే"
" అది ఎప్పుడూ నా చేతుల్లో లేదు. ఇప్పుడు ఇక ఉండదు"అంది విరక్తిగా
"అదేమిటే పెళ్లైనా నీకు స్వేచ్ఛనిస్తుందని ఊహించాను"
"ఏదీ మన చేతుల్లో లేదు ధ్రుతీ. సరే ఇంకా చాలామందికి ఇవ్వాలి. అమ్మ నాన్నకు కూడా చెప్పేసి వెళ్తాను" అనటంతో
"అంతా పెరట్లో ఉన్నారు.పద" అని తీసుకెళ్లింది.
అందరికీ హాయ్ చెప్పి విషయం వివరంగా చెప్పి ఇక బయలుదేరుతానమ్మా అంది ప్రవాహ.
" కాస్త కాఫీ తాగి వెళ్ళు" అంది మధురిమ.
"లేదమ్మా. మళ్లీ వచ్చినప్పుడే అన్నీ .వస్తా. పెళ్లికి అందరూ తప్పకుండా రండి. మీ అందరి కోసం ఎదురు చూస్తుంటాను" అని చెప్పి వెళ్ళిపోయింది సుడిగాలిలా.

దానికలా చెప్పింది కానీ అమ్మానాన్న తెచ్చిన సంబంధాన్ని సంబంధాన్ని తను మాత్రం కాదనగలదా? అని తన మనసును తనే ప్రశ్నించుకుంది ధ్రుతి. 8

★ ★ ★

ప్రవాహ శుభలేఖ అందడంతో స్నేహితులంతా గ్రూప్కాల్ లో కలిశారు. పెళ్లికి ఎలా వెళ్లాలి ఎక్కడ కలవాలి అన్నది కబుర్లు ముచ్చట్లు తో పాటు చర్చించుకున్నారు .దాంతోపాటు తనకు ఏమీ బహుమతి ఇవ్వాలి ఎంతలో ఇద్దాం అని కూడా మాట్లాడుకున్నారు. బంగారపు ఉంగరం అందరం కలిసి ఇద్దామని చివరకు తేల్చారు. మళ్ళీ దాన్ని ఎప్పుడు ఎవరు ఎలా కొనాలి అన్నది కూడా అనుకున్నారు.

ప్రవాహ తర్వాత ఎవరు పెళ్లి పీటలు మీదకి ఎక్కబోతున్నారు అన్న చర్చ కూడా జరిగింది పనిలో పనిగా.
కొన్నాళ్ళు ఆగి చేసుకుంటేనే కొంచెం జీవితం మీద అవగాహన వస్తుంది .కాస్త డబ్బు జమ చేసుకోవచ్చు అని కొందరు, కొన్ని సామాన్లు కొనుక్కోవచ్చని మరికొందరు అనుకున్నారు.
ప్రమోషన్ వచ్చాక చేసుకుంటే అమ్మాయిలు కూడా ఇష్టపడతారని కృపాల్ జోక్ పేల్చటంతో అందరూ హాయిగా నవ్వేశారు.
ఆడపిల్లలు మామూలు జీతాలకు అయితే పడటం లేదు .నెలకొక లక్ష దాకా అనుకుంటున్నారని ఈమధ్య ఇతరుల అనుభవాల ద్వారా తెలుసుకున్నానని భార్గవ్ అన్నాడు.
మరి అతను తన దృష్టి అంతా చదువు మీద పెడుతున్నాడు.
అడపాద అడపా సమయాన్ని అనన్యకి కేటాయిస్తున్నాడు. స్నేహితుడి మీద నమ్మకమే అతన్ని అక్కడ స్థిమితంగా చదువు మీద దృష్టి పెట్టనిస్తోంది అన్నది అతని ప్రతి మాటలో స్పష్టమవుతోంది .
తత్కాల్లో బుక్ చేసుకుని వస్తాను" అన్నాడు భాంధవ్.
సి ఆర్ అమ్మాయిల వేట కొనసాగుతూనే ఉంది. ఏదో ఒక అపార్ట్మెంట్ కొంటే గాని తనకు పెళ్లి అవ్వదు అని స్థిర నిశ్చయానికి వచ్చేసాడు. అలా అనుకున్నాక అతను చూసిన మొదటి సంబంధం వారే మళ్లీ పచ్చ జెండా ఊపేట్లు ఉన్నారని మంచి కబురుని ఆలస్యంగా చెప్పి అందరితో అక్షింతలు వేయించుకున్నాడు. అంటే తదుపరి వివాహం సి ఆర్ దే అన్నమాట అని గట్టిగా అరిచి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు అంతా .ఆ తర్వాత అందరూ శుభరాత్రి

యూత్ సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

చెప్పుకున్నారు.

★ ★ ★

ప్రవాహ పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది. ఇద్దరూ ధనవంతులే కావటంతో ఆర్భాటం ఎక్కువగానే ఉంది .ఇక అక్కడ లేని ఆహార పదార్థం లేదు .ఐదు గంటల నుంచి ఫలహారాలు ప్రారంభమయ్యాయి. రకరకాల చాట్స్, దోసెలు ,ఇడ్లీ ,వడ , గారె, పెసరట్టు, ఉప్మా ఉన్నాయి .ఏది కావాలంటే అది తినవచ్చు కానీ మనిషికున్నది చిన్ని బొజ్జేగా .

మరో వైపు స్వీట్స్ గులాబ్ జామ్, జున్ను, బాసంతి ,ఐస్క్రీమ్ మొదలైనవి .మరో పక్క భోజనాలు. అన్ని రకాల బిర్యానిలు. ఇంకోవైపు ఆంధ్ర ఆహారం.

కొన్ని ఎకరాల పొలంలో ఇలా ఇంక ఎవరూ చేయరేమో అన్నంత ఘనంగా చేశారు. స్నేహితులంతా ఒక దగ్గర చేరారు. కృపాల్ అయితే పండుగ చేసుకున్నాడు.

కడుపునిండా పట్టించాడు.

పెళ్ళికొడుకు పెళ్ళికూతురు ఫోటోషూట్ చూడటమే కాకుండా వచ్చిన వాళ్ళందరికీ ఫోటో తీసి ఒక కాపీ ఇచ్చారు బహుమతిగా. స్నేహితులందరూ కలిసి ఒక ఫోటో తీసుకున్నారు.

ప్రవాహ ప్రారంభించింది తర్వాత ఎవరో పేటల మీదకి ఎక్కేది అని అంతా అనుకున్నారు మళ్లీ. ఏది ఎప్పుడు ఎలా జరుగుతుందో ఎవరు చెప్పలేరుగా. భవిష్యత్తు అంతా ఓ మిస్టరీ. డిటెక్టివ్ లా శోధిస్తూ సాధిస్తూ వెళ్ళటమే మన పని అని ధృతి అంటే అందరూ పకపకా నవ్వేశారు. మరి అందులో పాత్రధారులు వీరేగా .అందరూ కలిసి తెచ్చిన బహుమతిని నూతన వధూవరులకు అందజేసి శుభాకాంక్షలు చెప్పి వెళ్ళిపోవాలనుకుంటునే వెళ్లలేక మరో గంట అందరూ కబుర్లతో కాలక్షేపం చేసి అప్పుడు అంతా బాయ్ చెప్పుకున్నారు.

ధ్రుతి మధురిమ వాళ్ళతో ఇంటికి వచ్చేసింది. ఎవరిళ్లకు వాళ్లు వెళ్లిపోయినా చాలా రోజుల తర్వాత స్నేహితులతో గడిపిన ఆనందం వారందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసింది.

★ ★ ★

స్నేహ ప్రియ అవతల వారిని సంప్రదించి వారికి ధ్రుతీగురించి అంతా చెప్పి వారిని ఒప్పించాక పెళ్లి చూపులు ఏర్పాటు చేశారు. పెళ్లికొడుకు "ధ్రువ" చాలా హుషారుగా ఉన్నాడు. అందరికీ బాగా నచ్చేసాడు. తమలో ఒకరిగా కలిసిపోతాడు అనిపించింది ఇంట్లో అందరికీ. అదే కదా ఎవరన్నా కోరుకునేది. ఎవరికీ ఏ అనుమానాలు రాలేదు. అదీ స్నేహం మీద ఉన్న సద్భావం వల్లనే. పేర్లు కూడా కలుస్తున్నాయి అనుకున్నారు కానీ చూస్తున్న పరిస్థితులను బట్టి కాస్త సమయం తీసుకుని నిశ్చయించుకుందాం అనుకున్నారు. .ఈ లోపు అబ్బాయి గురించి పూర్తిగా తెలుసుకోవాలని పెద్దలూ ,అవగాహన కల్పించుకునే వీలు కుదురుతుంది అని చిన్నవాళ్లు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. ధ్రుతిని పిలిచి తన ఇష్టం తెలుసుకున్నాకే ఈ నిర్ణయం జరిగింది.


మీ ఇష్టం అన్న ధృతి మాటకు అడ్డు తగిలారు ధర్మతేజ మధురిమ" నీ ఇష్టం లేకుండా నీ పెళ్లి చేసే ప్రసక్తే లేదు. నువ్వు ఎవరినన్నా ప్రేమిస్తున్నా చెప్పు అతనికి ఇచ్చి పెళ్లి చేస్తాం. మా పరువు పోతుందని మేము బాధ పడతామని నీ బంగారు భవిష్యత్తును పణంగా పెడతానంటే మాత్రం మేము ఒప్పుకోము" అని ఖచ్చితంగాచెప్పేసారు .

వాళ్ళు అంత తన గురించి ఆలోచిస్తుంటే తను ఆమాత్రం వాళ్ల గురించి ఆలోచించ లేకపోతే ఇక తన జీవితం కి విలువ ఏముంది? అందరూ ప్రేమించి పెళ్లి చేసుకుంటే తను పాత తరం వాళ్ళలా పెళ్లి చేసుకున్నాక అతని ప్రేమిస్తుంది. ఇది ఇంకా బాగుంటుందని మనసులో అనుకొని నవ్వేసింది. దాన్నే అంగీకారంగా అనుకోని నవ్వుతో కాదు నోటి మాటతో చెప్పాలి అని చెప్పించుకొని మరీ బయటికి వచ్చి అందరూ అందరితో మాట్లాడుకున్నారు. ఇద్దరికీ ఆ ఒప్పందం ఆమోదయోగ్యమైంది.

(ఇంకా ఉంది )

కార్టూన్ కార్నర్

# నవ్వండి ప్లీజ్ !






నాగిశట్టి కార్టూన్లు

## నవ్వటం ఒక యోగం ,


నవ్వలేక పోవటం ఒక రోగం , తరువాత మీ ఇష్టం











సాహితి సామ్రాట్ కథలు

# సరసకు రామాకు

సరసమైన కథ



L. శ్రీ విజయ దుర్గ

రెండు నెలలుగా ఎంత ఊరించావో తెలుసా! ఇప్పటికీకలిగిందా నామీద దయ. ఈ రోజు నా పంట పండింది. నిన్ను నా భాహువుల్లో బందించి నీ అధరాలలోని మాదురాన్ని జుర్రుకుంటూ నీ అణువు అణువునీ నాలో ఏకం చేసుకుంటాను. అంటూ తన కళ్ళముందు స్లీవ్ లెస్ లోనెక్ బ్లౌజ్ లో పల్చటినెట్టెడ్ సారీతన పరువాలని బహిర్గతం చేస్తూ ఉంటేఎంతో ఆబగా తనని చుట్టేయాలని ఉవ్వి ల్లూ రాడు మదన్.

మదన్ ని ఇంకా కవ్వి ంచాలన్నట్టుగా అతనికికాస్తదూరంగానేచంద్రవంక లాంటితన నడుము కనపడేలాగా వయ్యా రంగా నిలబడిఅతని వైపేకొంటెగా చూస్తూ కవ్వి ంచింది. ఆరతి.

# సరసకు రామాకు

‘ఈ విరహాన్ని నేను ఓపలేను. త్వరగా నా కౌగిలిలో చేరు’ అని అర్థిస్తున్నట్టుగా ఉన్న మదన్ ఆకలి చూపులకిఆరతి పెద్దగా నవ్వు తూ... అతని ముందుకు వెళ్లి కాస్తదూరంగానేమంచం పైన ఒక పక్కగా కూర్చు ని, “ఎందుకు సార్! మీకు ఇంత కోరిక కలుగుతుంది. పతీ్ర ఆడదిమీ సొంతం కావాలని ఎందుకు అనుకుంటారు? అందరూ ఇలానేఉంటారా? లేక మీరు పత్ర్యేకమా?” అని కొంటెగా అడిగింది.

చేతికిఅందేంత దగ్గరలో ఉన్న పండుని కొరకనివ్వకుండా ఊరిస్తూ ... తన సహనాన్ని పరీక్షిస్తున్న ఆరతి మీద కోపం వస్తున్నా ... ఆ కోపాన్ని పద్రర్శించకుండా, “ఎందుకు ఉండరు? పతీ్ర మగవాడు తనకిఅందివచ్చి న అందాన్ని అందుకోవాలనేచూస్తాడు. అందాలను ఆరాధించాలి అనుకోని వాళ్ళు ఎవరు చెప్పు ? ఆ అవకాశం కుదరక కొంతమంది సత్పు రుషులు లాగా మాట్లాడుతారు. కానీ, అవకాశం చెక్కితేఅందరూ భామదాసులే! అంతెందుకు నువ్వే చూడు ఉద్యోగం జాయిన్ అయిన కొత్తలో ఎలా ఉండేదానివి! ఇప్పు డు చూడు నా ముందు వడ్డించిన విస్తరిలా పరిచి ఉన్నా వు. కానీ, ఇంకా నన్ను ఆరగించనివ్వడం లేదు.” అంటూ తన చేతిని ముందుకు చాపి, ఏ ఆచ్చా ధనాలేని ఆరతి భుజం మీద చెయ్యి



వేసిగట్టిగా నొక్కు తూ... తమకంగా తన మీదకిలాక్కు న్నా డు.

ఆరతి మదన్ చర్యను గమనించి, బలవంతంగా మదన్ చేతిని తన భుజం మీద నుంచి తీసిపక్కకు పెట్టి, “ఆగండి. ఆగండి.. అప్పు డేతొందరపడితేఎలా? నాకు కొన్ని సందేహాలు ఉన్నా యి? ముందు అవి తీరాలి.” అంది.

“నీ సందేహాలన్నీ నేను తీరుస్తానుగా!” అంటూ మదన్ తనలో మదనుడు రేపుతున్న జ్వా లను ఆపతరం కాక, ఆకలితో ఉన్న పులిలా అమాంతం ఆరతి రెండు భుజాలూ పట్టుకుని, మంచం పైవెనక్కి పడేసితన మీదికిచేరిపోయాడు.

ఆరతి అణువు అణువునూ తడుముతూ... ఆరతి వారిస్తున్నా ... పతీ్రఘటిస్తున్నా ... పట్టించుకోకుండా తన కోరికను తీర్చు కోవాలనేకాంక్షతో ఆరతి పరువాలను తన కౌగిలిలో బంధించి, తనలో రేగిన మధన జ్వా లను కొద్దిగా శాంత పరుచుకున్నా డు.

పశువులా తన మీద పడితన బలాన్ని పద్రర్శిస్తున్న మదన్ చర్యను ఆపాలని ఎంత పయ్ర త్ని ంచినా... ఆరతి తరం కాలేక, అతన్ని శారీరక బలంతో ఎదుర్కో వాలి అనేఆలోచననికిస్వస్తిపలికి, తన బుద్ధిబలానికిపదును పెడుతూ... అతని రాక్షస కౌగిలిలో నలిగిపోతూ రెండు నెలల నుంచి అతను తన పట్లపవ్రర్తించిన తీరుని జ్ఞాపకం తెచ్చు కుంటూ... కళ్ళల్లోకిచేరిన కన్నీ టిని స్వేచ్ఛగా విడిచిపెట్టింది.

★★★

సాహితి సామ్రాట్ కథలు

# సరసకు రామాకు



ఆరతి మధ్యతరగతి అమ్మాయి అవ్వడం, తండ్రి చిన్నతనంలోనేచనిపోవడంతో, తల్లి ఎంతో కష్టపడిఆరతిని చదివించి పెద్దచేసింది. తల్లి కష్టాన్ని గుర్తించిన ఆరతి శ్రద్ధగా చదివి క్యాంపస్ ఇంటర్వ్యూ లోని జాబ్ సంపాదించి, మదన్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్న ఏ.ఎల్ సొల్యూషన్ లో ప్రాజెక్ట్ మేనేజర్ గా జాయిన్ అయ్యింది.

తన పేరుని సార్ధకత్వం చేసుకోవాలి అన్నట్టుగా... మదన్ తన కింద ఉద్యోగం చేసేపతీ ఆడదితన సొంతం అన్నట్టుగా పతీ ఒక్కరూ తన కౌగిలిలో నలిగిపోవాలని, తనకిస్వర్గపు అంచులు చూపించాలనీ, అందరినీ వక్రదృష్టితోనేచూస్తూ ... వారికిఉన్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని డబ్బు ఎరవేస్తూ ... లేదా! వేరేవిధంగానైనా వాళ్లను లోబరచుకుని తన కోరిక తీర్చు కుని ఆనందిస్తూ ఉన్నాడు.

ఉద్యోగంలో చేరిన మొదటిరోజునేఆరతి అందచందాలకు తనలోని మన్మధుడు నిదలేవగా.. తనని ఎలాగైనా సొంతం చేసుకోవాలని అనుకున్నాడు. వర్క్ పేరు చెప్పి ఆరతిని తన క్యాబిన్లోకిపిలుచుకుని మాటలతోనేతన మనసులోని కోరికలు తెలియజేస్తూ ఉంటూ... రెండు నెలల తర్వాత తనకొక అవకాశం ఇవ్వాలని తనని కోరుతూ... భుజం మీద చెయ్యి వేసితన మనసులో కోరికను అంతా బయటపెట్టాడు. ఆరతి నుంచి ఎటువంటిసమాధానం రాకపోయేసరికి మౌనం అర్ధాంగీకారంగా అనుకుని, తన చేతిని కిందికిజరుపుతూ... ఆరతి లేత నడుము పైపట్టును బిగించాడు.

ఎంతో మంచివాడు అనుకున్న మదన్ తన పట్లఅలాంటికోరికతో ఉన్నాడు అని తెలుసుకుని కొయ్య బారిపోయిన ఆరతి! మదన్ చర్యకిఅసహ్యపడిమదన్ ని దూరంగా తోసి, తన బలమంతా చేతిలోకితెచ్చు కుని మదన్ చంపన గట్టిగా కొట్టి, అక్కడినుంచి పరుగున బయటికివచ్చి , తన ప్లేసులో కూర్చు ని కన్నీరు మున్నీ రుగా ఏడ్చింది.

తన పక్క సీట్లో ఉన్న సౌమ్య! ఆరతి ఎందుకు ఏడుస్తుందో, అర్ధం చేసుకుని తనకు దగ్గరగా వచ్చి , "ఎందుకు ఆరతి మన మేనేజర్ ఏమైనా నీతో మొరటుగా బిహేవ్ చేశారా? ఆయన అంతే, అసలు సున్నితత్వం ఉండదు. ఒక్కసారి అలవాటు పడితేనువ్వే ఆయన్ని వదలవు." అంది.

అప్పటివరకూ మదన్ మీద అసహ్యంతో తన మీద చెయ్యి వేసాడు అని బాధపడిన ఆరతి, సౌమ్య మాటలకి ఆశ్చర్యపోయి తన వైపు చూసింది.

"మన ఆఫీసులో ఉన్న పతీ ఆడపిల్లమన సార్ చేతుల్లో స్వర్గం చూసినదే! కాబట్టినువ్వేమీ ఇబ్బందిపడకుండా మిగిలిన వాళ్ళు ఏమంటారు అని అనుకోకుండా... ఒక్కసారిసార్ తో గడుపిచూడు. నీ లైఫ్ స్టైల్ ఏం మారిపోతుంది. ఆయనకనచ్చి నట్టుగా నువ్వు ఉంటేయూస్ అండ్ త్రోలా నిన్ను ఒక్కసారివాడిపడేయకుండా ఎప్పటికీఅతనితో ఉండేలాగా చేసుకుంటాడు. నీ ఫిగర్ కిఆ మాతంర్వాల్యూ ఉందిలే," అని వంకరగా నవ్వు తూ తన ప్లేస్ కివెళ్ళి పోయింది.

మదన్ తనతో బిహేవ్ చేసిన విధానం కంటేసౌమ్య మాటలు ఇంకా చిరాకుని తెప్పించాయి.

'ఏంటిది? ఏమనుకుంటున్నారు వీళ్లంతా! వీళ్ళ ఎవరికీవాల్యూస్ ఎథిక్స్ లేవా? ఆడదంటేఅంగట్లో బొమ్మా ! ఉద్యోగానికిఅని బయటికివస్తేవీళ్ళు పవ్రర్తించేవిధానం ఇదేనా? లేదు. నేను ఎప్పటికీఇతని చేతికిచిక్క కూడదు.' అని నిర్ణయించుకుని తన వర్క్ కంప్లీట్ చేసుకుని ఇంటికిబయలుదేరింది.

# సరసకు రామాకు

ఆటో దిగిఇంటికినడిచి వెలుతూ... ఇంటిమలుపులో, ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసిబిగుసుకుపోయింది.

మదన్ తన కారుకిజారిగిలబడికాలేజీ యూనిఫామ్ లో ఉన్న తన చెల్లెలు కావ్య భుజం పైచేయి వేసినవ్వు తూ మాట్లాడుతూ, తన వైపు ఓరకంట చూస్తుండం ఆరతి కంటపడింది.

అంతేకాళ్ళ కింద భూమి కనిపించినట్లుగా నిర్ఘాంతపోయింది. తనను లొంగదీసుకునేందుకు చెల్లెలిని వాడుకునున్నాడని ఆరతికిస్పష్టంగా అర్థమైంది. అలా జరగకూడదు, ఎలాగైనా వాడికిబుద్ధిచెప్పి, ఇంకా జన్మలో ఏ ఆడదాని జోలికి వెళ్ళనివ్వకుండా చేయాలని, ఆ క్షణమేనిర్ణయించుకుంది.

తర్వాత రోజు ఆఫీస్ కివెళ్ళగానేసరాసరిమదన్ రూమ్ కివెళ్లి, "సారీ" అని చెప్పి తలదించుకుంది.

మదన్ ఆరతిని పట్టించుకోకుండా తన వర్క్ ఎక్స్ప్లెయిన్ చేసి, "టు అవర్స్ లో ఆ వర్క్ కంప్లీట్ చేసిపట్టుకుని రా!" అన్నాడు.

ఆరతికిమదన్ తన మీద రివెంజ్ ప్లాన్ చేశాడేమో! అని తన రూట్లోనేవెళ్లి తనకిబుద్ధిచెప్పాలని, తనేచనువుగా మదన్ చైర్ దగ్గరికివెళ్లి తను చెంప దెబ్బ కొట్టిన చెంప పైన చేయి వేసినిమురుతూ...

"ఏంటిసార్! నా మీద ఇంకా కోపం పోలేదా! నిన్న మీరంటేఏంటో తెలియక అలా చేయి చేసుకున్నాను. అయినా ఎవరైనా అలా మనసులోని కోరికను బయట పెట్టకుండా... తమ చేతికిపని కల్పిస్తారా! చూడండినా నడుము ఇక్కడ ఎలా కందిపోయిందో! మీ రాక్షసపట్టుకి" అంటూ తన చుడిదార్ కొద్దిగా పక్కకు జరిపిచూపించింది.

రెండు నెలలుగా అందీఅందకుండా ఊరిస్తున్న ఆరతి తన అందాలను తన ముందు పరచడానికిసిద్ధం అవ్వడంతో, మదన్ తనకు దగ్గరగా వచ్చిన ఆరతిని అమాంతం తన ఒడిలోకితీసుకుని, తన కౌగిలిలో బంధించాడు. ఆరతికిఒళ్లంతా గొంగళి పురుగులు పాకినంత కంపరంగా అనిపించినా... తప్పక అదిభరించి,

"సార్! ఇదిఆఫీస్! మర్చిపోయినట్టున్నారు." అని మత్తుగా పలుకుతూ... మదన్ నుంచి బలవంతంగా దూరం జరిగింద.ి

"నేను ఎవరివిషయంలోనూ ఇంత ఎక్కువ టైం తీసుకోలేదు. నువ్వే నన్ను ఊరించి ఉడికించావు. ఇవాళ నిన్ను వదిలి లేదు." అన్నాడు.

"అలా అంటేఎలా సార్! ఇవాళ మీకు ఒక ఇంపార్టెంట్ మీటింగ్ ఉందిమర్చిపోయారా!" అంది.

"ఓహ్! అదొకటిఉందికదా! సరేఇవాళ ఈవెనింగ్ మన కలయిక. నీకు ఒక అడస్ర్ షేర్ చేస్తాను. అందంగా రెడీఅయ్యి అక్కడికివచ్చేయ్!" అని ఆరతి నడుము పట్టుకుని దగ్గరగా లాక్కుని చెప్పాడు.

ఉడుం పట్టు లాంటిమధన్ పట్టును ఆరతి బలవంతంగా విడిపించుకుంటూ... "ఈ మదనుడి కోరికను తీర్చడానికిఆ రతీదేవిలా మీ ముందుకు వస్తానుగా..." అని చెప్పి, తన ప్లేస్ కివచ్చి, కళ్ళల్లోకివచ్చిన నీటిచెమ్మని తడుచుకుని, అధైర్య పడకుండా... ఈరోజుతో ఎలాగైనా బుద్ధిచెప్పి, మరిఏ ఆడదాని వైపు కన్నెత్తి చూడకుండా చేయాలని నిర్ణరించుకుంది.

★★★

జ్ఞాపకాలలో మునిగిపోయిన ఆరతికితన పైపడిపశుత్వంతో రెచ్చిపోతూ హద్దులు దాటడానికిప్రయత్నించిన మదన్ ని ఒక్కసారిగా పక్కకు తోసింది. తనకిఅడ్డు చెప్పడంతో, అహం దెబ్బతిన్న మదన్ బలవంతంగా ఆరతి రెండు భుజాలు పట్టుకుని,

# సరసకు రామాకు




"నువ్వే కావాలని నా పొందులోకివచ్చి , నన్ను ఇలా దూరం పెట్టాలనుకోవడం నీకు ఏమైనా న్యా యంగా ఉందా!" అన్నాడు.

ఆరతి తనని తాను కంట్రోల్ చేసుకుంటూ... బలవంతంగా.. తన పెదవుల పైకిచిరునవ్వు ను తీసుకుని వచ్చి , మదన్ కిపక్కగా జరిపి, మదన్ గుండెల పైతన తలను ఉంచి, తన కుడిచేతి వేలితో మదన్ ముఖం పైరాస్తూ ... "నాకు ఒక చిన్న సందేహం వచ్చి ందితీరుస్తారా!" అంది.

"అందుకేగా నేనున్నది. చెప్పు ఏమిటినీ సందేహం" అంటూ ఆరతి రెండు భుజాలు పట్టుకుని, తన మీదికిఇంకా లాక్కు న్నాడు.

ఆరతి లేచి కూర్చు ని "మీరు ఆఫీసులో ఉన్న పతి్ర అమ్మా యిని మీ పక్కకు తెచ్చు కున్నా రు. కదా!" అంది.

"అవును. అందాన్ని ఆరాధించాలి సొంతం చేసుకోవాలి. అనుకున్న వాడిని కాబట్టే, నా చేతికిఅందిన అందాలను అందుకున్నా ను." అన్నాడు.

"అంటేపతి్ర ఆఫీసులోనూ... బాస్ తన కింద పనిచేసేపతి్ర ఆడదీఅతని కోరికలను తీర్చా ల్సి ందేనా!" అంది.

"అంతేగా మరి. మగాడు ఉన్నదిఆడదాని అందాలను పొందడానికే, ఆడదితన అందాలని ఇంకా అందంగా మగాడికి అందించడానిక"అన్నాడు.

"అంటేమీ ఉద్దేశంలో ఉద్యోగం చేసేపతి్ర ఆడది, తన బాస్ కింద నలిగిపోతుంది. అంతేగా" అంది. ఆరతి మీద కోరికతో ఉన్న మదన్! "అవును ఉద్యోగం చేసేపతి్ర ఆడదీతన బాస్ కిఅన్ని అర్పించాల్సిందే" అన్నాడు.

"అవునా! అంటే, మీ భార్య కూడా మీ పెళ్లికిముందు ఎస్ ఆర్ సొల్యూ షన్లోజాబ్ చేసేవారు అని తెలిసింది. అంటేఎస్ ఆర్ సొల్యూ షన్ మేనేజింగ్ డైరెక్టర్ తో మీ వైఫ్ కూడా బాగానేఎంజాయ్ చేసినట్టు ఉన్నా రు. అతను మీకంటేరసికుడు అంట కదా!" అంది.

ఆ మాటతో చంప చెల్లుమనట్టు అయ్యి , ఆరతి నుంచి దూరం జరిగిఏమీ మాట్లాడకుండా కూర్చుని పోయాడు.

"ఏం సార్! ఏమి మాట్లాడరు? మీరు అన్నదేగా అందులో తప్పేముంది. మీ దృష్టిలో ఉద్యోగం చేసేపతి్ర ఆడదితన బాస్ కింద నలగాల్సి ం, అలా అయితే, మీ ఆవిడ ఒకప్పు డు నలిగింది. రేపు మీ అమ్మా యి కూడా అదేచేస్తుందిగా! ఇందులో అంతగా మీరు ఇబ్బందిపడాల్సిందేఏముంది? రండిసార్! ఇంకా టైం వేస్ట్ చేస్తారు ఎందుకు?" అని కవ్వి ంపుగా అంది.

ఆరతి మాటలకిమదన్ కిచెంపన చెల్లుమనట్టు అనిపించింది. నిజాన్ని అర్ధం చేసుకుని, ఆరతి స్ధానంలో తను కూతురు కనపడగానే, తను చేస్తున్న తప్పు అర్ధం అయ్యి ంది. పైకిలేచి నిలబడిఆరతి ముందుకు వచ్చి , "నన్ను క్షమించు" అని చేతులు జోడించి నమస్కా రం చేసిఅక్కడినుంచి వెళ్ళి పోయాడు.

మదన్ లో మార్పు రావడంతో, ఆరతి తృప్తిగా నిట్టూ ర్పు విడిచి, తన అంగాన్ని బహిర్గతం చేస్తున్న తన ఒంటిమీద బట్టలను సరిచేసుకుని, వాటిని అక్కడేవిడిచిపెట్టినిండుగా బట్టలు వేసుకుని, విజయ గర్వంతో కూడిన చిరునవ్వు ని పెదవుల పైకితెచ్చు కుని, గుండెల నిండా ఆత్మవిశ్వా సంతో ఆ గదినుంచి బయటికిఅడుగు పెట్టింది.

★★★సమాప్తం★★★

దసరా
కవితల పోటి
లో
గెలుపొందిన
కవిత

# ఋతువును ముద్దాడని శైశవం

దాకరపు బాబూరావు.

అల్లరి ఋతువై సీతాకోక చిలుకల్లా అమ్మా నాన్నల కలల ముంగిట్లో వాలాల్సిన బాల్యం
ఇప్పుడు ఎక్కడ చూసినా ఋతువును ముద్దాడని శైశవమై
కాన్వెంట్ కుండీల్లో బోన్సాయ్ మొక్కలా విద్యా అంటు కట్టుకుంటోంది...
దారెంటా రాలిపడే తురాయి పూలమొగ్గల్ని ఏరుకుని
కోడిపుంజుల ఆటలు ఆడుకునే సరదా ప్రపంచంతెలియని పంజరంలాంటి హాస్టల్లోకం
ఉదయాస్తమయాల పొద్దు తెలియని
హోమ్ వర్క్ మగ్గాన్నిఆడిస్తూ అదనపు క్లాసుల టైం టేబుల్ మీద
ఆ లేత శరీరాల్ని చదువుల నేత నేస్తూనే ఉంటాయి.
అమ్మా నాన్నలు ఆశించే భవిష్యత్ బరువుని భుజాన వ్రేలాడుతున్న పుస్తకాల సంచిలో
శిలువలా మోస్తూ...
టాబుల్లో డౌన్లోడ్ అయిన ఆన్లైన్ గేముల వెంట అప్పుడప్పుడూ దౌడు తీసే పసి
ప్రాయపుఅల్ప సంతోషం,
నిరంతరం కురిసే ఆ చదువుల వర్షం ఎంతకూ ఆరని ర్యాంకుల తేమగా
మిగిలిపోతుందే గానీ
ఏ పసి మనసు మడినీ ఆనందంగా తడపదు.
హృదయమంతా పరచుకున్న ఏకాకితనాన్ని దూర పరచుకోవడానికి సామూహిక
మంత్రవిద్యను అభ్యాసం చేస్తున్న బాలయోగులు వాళ్ళు.
ఆరుద్ర పురుగులు పరచే ఎర్రని ముఖమల్ వస్త్రాల మెత్తదనాన్ని ఇప్పుడు ఏ పెద
బాలశిక్ష వాళ్లకు పరిచయం చేస్తుందీ...?
ఇచ్చిన సెలవుల్లో కూడా ఆటపాటల పైరు వెయ్యకుండాకొత్త సిలబస్ నాట్లు వేసే
ఆసాముల వాణిజ్య సాగులోబాల్యం ఒక పెట్టుబడి విత్తనం...పట్టుకుందామని
సీతాకోక చిలుకల వెంట స్వేచ్ఛగా పరుగెత్తనివ్వని ఆంక్షల విజిల్స్ మధ్య కలల దారం
తెగిపోయిన గాలిపటం ఇప్పటి పసిప్రాయం...
ఇప్పుడు ఏ చదువుల చెట్టును చూసినా...అమ్మా నాన్నల కోసం ఐ ఐ టీ
కోసమో...!అత్యుత్తమ ప్యాకేజీల క్యాంపస్ సెలక్షన్ కాపు కోసమో...!రేయింబవళ్ళు
బలవంతంగా వేళ్ళానుకుంటున్న విద్యా కాండాలే తప్పా...

అమాయక ఋతువును ముద్దాడే ఏ శైశవమూ కనిపించదు...!!!

సాహితి సామ్రాట్ కథలు

# "సైకో కిల్లర్ "

క్రైం కథ






పద్మావతి దివాకర్ల

గాంధీనగర్ రెండవ వీధిలో పోలీస్ జీప్ ఆగింది. అందులోంచి దిగిన ఇన్స్పెక్టర్ ప్రశాంత్ తిన్నగా జనం గుమిగూడిన ఇంటిలోకి ప్రవేశించాడు. ఒంటరిగా ఆ ఇంట్లో ఉంటున్న పాతికేళ్ళ యువతిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపాడు హంతకుడు. ఇన్స్పెక్టర్ ప్రశాంత్ ఆమెని నిశితంగా చూసాడు. రాత్రి పదకొండు పన్నెండు గంటల మధ్య హత్య జరిగి ఉంటుందని అంచనా వేసాడు ప్రశాంత్ ఆమెని చూస్తూనే, అయితే పోస్ట్మార్టం తర్వాతే సరైన సమయం తెలుస్తుందని భావించాడు. చాలాసేపు హంతకుడితో పెనుగులాడినట్లు కనపడుతోంది. శరీరంలో చాలాచోట్ల కత్తిపోట్లు కనిపించాయి. హత్య చెయ్యడానికి ఉపయోగించిన కత్తి అక్కడే వదిలేసాడు హంతకుడు. తన అనుమానం నిజమైతే వేలిముద్రలు ఆ కత్తిపై దొరకవు, గ్లౌసైనా వాడి ఉంటాడు, లేకపోతే తన వేలిముద్రలైనా తుడిచేసి ఉంటాడు. దీర్ఘంగా నిట్టూర్చి, తన క్లూస్ టీం వైపు చూసాడు పని కానివ్వండంటూ. వాళ్ళు రంగంలోకి దిగారు.

# "సైకో కిల్లర్ "

ఆమె పడున్న మంచం చుట్టుపక్కల చూసాడు ఏమైనా క్లూస్ దొరుకుతాయేమోనని. ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ పోయినట్లు లేదు. దొంగతనం కోసం ఈ హత్య జరగలేదని ఊహించాడు.

ఎప్పటిలాగే ఇది కూడా ఆ సైకో పనేనని సులభంగా గుర్తించాడు ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్. ఈ సైకో ఎవడోగానీ తన కంటికి కునుకు లేకుండా చేస్తున్నాడు. ఇప్పటికే నగరంలో అరడజను హత్యలు చేసాడు. తను ఎలాగైనా వాణ్ణి పట్టుకోవాలి, లేకపోతే ఇప్పటికే తన మీద పై అధికారులు మండిపడుతున్నారు. తన అసమర్థతని ఎత్తిచూపుతున్నారు. తను త్వరగా హంతకుణ్ణి పట్టుకోకపోతే తన పరిస్థితెలా ఉంటుందో ఊహించుకోవడం కష్టంగా ఉంది, ఏ మారుమూల ప్రాంతానికో బదిలీ చేసెయొచ్చు. తనని ఇంత ముప్పతిప్పలు పెట్టిన హంతుకుణ్ణి త్వరలో పట్టుకొని న్యాయస్థానానికి అప్పగించాలి. టివిల్లోనూ, పేపర్లలోనూ ఈ సీరియల్ హత్యల గురించి రోజూ రకరకాల కథనాలు ప్రసారమవుతున్నాయి. పోలీసు శాఖ అసమర్థతని వేలెత్తి చూపుతున్నారు. చర్చా వేదికల్లో దుమ్మెత్తి పోస్తున్నారు. మరోవంక రాజకీయకోణాలు కూడా వెతుకుతున్నారు కొందరు విలేకరులు. త్వరగా ఆ హంతకుణ్ణి పట్టుకుంటేనే గాని, ఈ వివాదాలు ముగియవు.

ఆ ఇంటి పక్కనే ఉన్న ఇంటి యజమానిని కానిస్టేబుల్ కనకరాజుచేత పిలిపించాడు. రెండు నిమిషాల తర్వాత ఓ వ్యక్తి వచ్చి ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్‌కి నమస్కరించాడు.

"నేనండి ఈ ఇంటి ఓనర్ని. నా పేరు రామనాథం." అని తనని తాను పరిచయం చేసుకున్నాడా వ్యక్తి.

అతనివైపు తేరిపార చూసాడు ప్రశాంత్. ఆ వ్యక్తికి యాభై ఏళ్ళ పైన వయసు ఉంటుంది. కాస్త లావుగా ఉన్నాడు. అతన్ని చూస్తూ, "ఈమె పేరు ఏమిటి? ఎన్నాళ్ళై ఇక్కడ ఉంటోందామె?" అనీ అడిగాడు.

"ఆమె పేరు వసంత. ఏడాదిగా ఇక్కడ ఉంటోంది. ఈ దగ్గరే ఉన్న ఓ ప్రైవేటు సంస్థలో ఆమె పని చేస్తోంది. భర్త నుంచి విడాకులు తీసుకొని ఒంటరిగా ఉందామె. ఈ మధ్యే మళ్ళీ త్వరలో పెళ్ళి చేసుకోబోతున్నట్లు మా ఆవిడతో చెప్పింది. ఇంతలోనే ఈ ఘోరం జరిగింది." అన్నాడతను.

"ఆమె ఇంటికి మగవాళ్ళెవరైనా వచ్చేవారా, ఐ మీన్ ఆమెని పెళ్ళి చేసుకోబోయే వ్యక్తి గానీ ఇక్కడికి వచ్చేవాడా?" అడిగాడు.

"లేదు, నేనెప్పుడూ అతన్ని చూడలేదు. మా ఆవిడ చెప్తే తెలిసింది, అతని పేరు గిరీష్ అని. ఆమె కూడా అతన్ని చూడలేదు. బహుశా, ఆమె బయట అతన్ని కలుస్తుందేమో? సాధారణంగా ఇంటికి ఎవరూ వచ్చేవారు కాదు." అన్నాడు.

"నిన్న ఎవరైనా ఆమె ఇంటికి వచ్చారా?" అని అడిగాడు.

"లేదు. నిన్న ఆమె ఆఫీసుకు కూడా వెళ్ళలేదు. సెలవు తీసుకున్నట్లు చెప్పింది. తను పెళ్ళి చేసుకోబోయే గిరీష్‌ని కలవాలని చెప్పింది మా ఆవిడతో." అన్నాడు.

"ఆమెకి చుట్టాలు కాని బంధువులు ఎవరైనా ఉన్నారా?"

"ఆమె ఎప్పుడూ వాళ్ళ గురించి చెప్పలేదు. మాటల వరసలో తనకెవరో దూరపు బంధువులు తప్ప దగ్గర బంధువులెవరూ లేరని చెప్పింది." జవాబిచ్చాడతను.

"ఆమె మాజీ భర్త ఈ మధ్యన ఎప్పుడైనా ఇక్కడికి వచ్చాడా?" అడిగాడు ప్రశాంత్.

"లేదు. ఆమె నుండి విడాకులు తీసుకున్న తర్వాత అతను కలకత్తా వెళ్ళిపోయాడుట." అన్నాడు.

మరేం ప్రశ్నలు వేయాలో బోధపడలేదు ఇన్స్‌పెక్టర్ ప్రశాంత్‌కి.

# “సైకో కిల్లర్ “

ఇంటి ఓనర్ భార్య పార్వతమ్మను కూడా ఇంచుమించు అవే ప్రశ్నలు వేసాడు. ఆమె కూడా భర్త చెప్పినవే చెప్పింది కానీ కొత్త విషయలేమీ చెప్పలేదు. సైంటిఫిక్ టీం తమ పని పూర్తి చేసుకొని వెళ్ళారు. ఇన్స్పెక్టర్ ప్రశాంత్ బాడీని పోస్ట్ మార్టం కోసం తరలించాడు. తనూ ఆలోచనలతో తల మునకలౌతూ జీపెక్కాడు.

స్టేషన్లో తన సీట్లో కూర్చొని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు ఇన్స్పెక్టర్ ప్రశాంత్. ఇప్పటికి అరడజను హత్యలు జరిగాయి. దాదాపు అందరూ భర్తలతో ఏవో గొడవలు పడి విడాకులు తీసుకొని ఒంటరిగా నివశిస్తున్నవారే. ఫైల్స్ అన్నీ దగ్గర పెట్టుకొని నిశితంగా పరిశీలించసాగాడు. అన్ని హత్యలూ ఒకే మాదిరిగా జరిగినవే. వసంత్ భర్త కలకత్తాలో ఉన్నాడు. అతనామెని హత్య చెయ్యలేదని స్పష్టమవుతోంది. అలాగే మిగతా కేసుల్లో కూడా, మాజీ భర్తల హస్తమేమైనా ఉందేమోనని మొదట అనుమానించి విచారించాడు, కానీ అందరికీ బలమైన ఎలిబీ ఉండటంతో వాళ్ళని అనుమానించడానికి ఎలాంటి కారణం కనిపించలేదు. మరైతే ఈ హత్యలన్నీ ఎవరు చేస్తున్నట్లు? ఆ సీరియల్ కిల్లర్కి ఎందుకు వాళ్ళపైన అంత కక్ష? ఒకొక్క ఫైలూ తిరగేసి అందులోని ముఖ్యాంశాలు విడివిడిగా ఓ చోట రాసుకున్నాడు. తను రాసుకున్నది మరో సారి చదివాడు. అప్పుడు అందులో కామన్ మేటర్ కొట్టొచ్చినట్లు కనిపించింది. అదేమిటంటే, హత్యకు గురైన ప్రతీ యువతి



విడాకులు తీసుకున్న తర్వాత మళ్ళీ పెళ్ళి చేసుకోవడానికి సిద్ధమవడం, ఈ లోగా వాళ్ళ హత్య జరగడం కామన్గా అందరి విషయంలోనూ జరిగింది. ఒకే వ్యక్తి వాళ్ళని పెళ్ళాడటానికి వల వెయ్యలేదు కదా! వాళ్ళని ప్రేమించినట్లు నటించి వాళ్ళ వెంటపడి, ఆ తర్వాత తీరుబడిగా వాళ్ళని హత్య చెయ్యలేదు కదా! హత్యకు గురైన వసంత ఇల్లు కూడా క్షుణ్ణంగా వెదికాడు. అలమరాలు అన్నీ వెతికాడు. ఆల్బం దొరికింది, కానీ ఏ ఆధారం దొరకలేదు. దిండు కిందున్న సెల్ ఫోన్ మాత్రం దొరికింది. అందులో వసంతకి వచ్చిన ఫోన్ కాల్ వివరాలన్నీ నోట్ చేసుకున్నాడు. పలుమార్లు ఆమె ఒకే నంబర్కి ఫోన్ చెయ్యడం గుర్తించి ఆ నంబర్ ట్రేస్ చెయ్యమని కానిస్టేబుల్ కనకరాజుకి చెప్పాడు.

అలాగే ఇంతకు ముందు హత్యకు గురైన యువతుల కాల్ డేటా కూడా క్షుణ్ణంగా పరిశీలించిన మీదట కొద్దిగా అవగాహన కలిగింది. వసంత ఈ మధ్య తనకు తారసపడ గిరీష్ కి చాలా సార్లు ఫోన్ చేసింది. బహుశా ఆ వ్యక్తినే పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకొని ఉంటుందని ఊహించాడు ప్రశాంత్. ఇంతకు ముందు హత్యకి గురైన యువతుల వివరాలు చూసాడు. రెండు నెలల కిందట హత్యకు గురైన వనజ నుంచి కిందటి వారం హతురాలైన సుమతి వరకూ అందరూ వివాహం చేసుకోవడానికి నిర్ణయించుకొన్న యువకుల పేర్లు చూసాడు. వనజను వివాహం చేసుకోవాలనుకున్న వ్యక్తి పేరు మనోజ్, అలాగే సుమతిని పెళ్ళి చేసుకోవాలనుకున్న వ్యక్తి పేరు సుశాంత్. అలా ఏ ఒక్క పేరు

**సాహితి సామ్రాట్ కథలు**

# "సైకో కిల్లర్ "

మిగతా పేర్లతో కలవలేదు. వాళ్ళందరూ వేరువేరు వ్యక్తులా, లేక ఒకే వ్యక్తా! హత్యలు జరిగిన విధానం చూస్తూంటే పేర్లు మార్చుకొని ఆ యువతులకి ఎరవేసి, పెళ్ళి చేసుకోవడానికి సిద్ధపడినట్లు నటిస్తూ తుదముట్టిస్తున్నాడేమో అన్న సందేహం కలిగింది ప్రశాంత్‌కి. ఎవరి సెల్ ఫోనుల్లోనూ, ఇంట్లోనూ ఆ వ్యక్తి ఫోటో కూడా దొరకలేదు. సిసిటివిలో కూడా చిక్కకుండా జాగ్రత్తపడ్డాడా వ్యక్తి. ఆ యువతులందర్నీ గోప్యంగా కలుసుకొని, వలలో వేసుకొని, ఎవరూ చూడనప్పుడు ఇంట్లో ప్రవేశించి హత్య చేస్తూ ఉంటాడని ఊహించాడు ప్రశాంత్.

ఆ హంతకుడు ఇంటి వద్ద కానీ, ఆఫీసు వద్ద కానీ ఎవరి కంటా పడటం లేదు. అయినా తన సందేహ నివృత్తి కోసం వాసంతి పని చేస్తున్న ఆఫీసుకి వెళ్ళి అక్కడ వాకబు చేసాడు. సీసీటివి ఫుటేజ్ పరిశీలించాడు. కానీ ఏ ఆధారం దొరకలేదు. ఎంత ప్లాన్డ్‌గా చేసినా తప్పు చేసిన వ్యక్తి ఎక్కడో అక్కడ దొరికిపోతాడన్న ఒకే ఒక సిద్ధాంతాన్ని నమ్ముకున్న ప్రశాంత్ తన ఆలోచనలకి మరింత పదునుపెట్టాడు. మరో హత్య చెయ్యకుండా ఆ దుండగుణ్ణి పట్టుకోవాలి తను, అందుకు ఏం చెయ్యాలా అని ఆలోచించసాగాడు. ఆ వ్యక్తికి ఈ యువతులగురించి ఎలా తెలుస్తోందా అని సీరియస్‌గా ఆలోచించిన ప్రశాంత్‌కి మెట్రిమోని సైట్స్ గుర్తుకువచ్చాయి. విడాకులు తీసుకున్న యువతుల వివరాలు ఆ సైట్స్‌లో సేకరించడానికి అవకాశం ఉంది. వాటి వివరాలు నిర్వాహకులకుల్ని అడిగితే సులభంగా తెలిసిపోతుంది. ఇలా ఆలోచిస్తున్న ప్రశాంత్‌కి ఇంకో విషయం కూడా స్ఫురించింది. సరిగ్గా ఆరేళ్ళ క్రితం ఇదే విధమైన హత్యే ఒకటి జరిగినట్లు గుర్తుకువచ్చి, ఆతృతగా ఆ ఫైల్ కోసం వెతకసాగాడు. ఓ గంటసేపు వెతికిన తర్వాత అతని ప్రయత్నం ఫలించింది. ఆ ఫైల్ చేతిలోకి తీసుకొని, దుమ్ము దులిపి, తన కుర్చీలో కూర్చొని చదవసాగాడు. చదువుతున్న కొద్దీ అతని కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. ఇంక చాలా సులభంగా ఆ సీరియల్ సైకో కిల్లర్‌ని పట్టుకోవచ్చని భావించి కుర్చీలోంచి లేచాడు.

★★★

రెండు రోజుల తర్వాత మళ్ళీ తెల్లవారు ఝామున గజపతినగర్ నాలుగవ వీధిలో అదే విధంగా మరో హత్య జరిగిందన్న వార్త వినగానే ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ తన పరివారంతో హుటాహుటిన అక్కడకి చేరుకున్నాడు.

ఆ ఇంట్లో హతురాలు సునీత ఒంటరిగా ఉంటోంది. ఆమె కూడా అదే పద్ధతిలో హత్య చెయ్యబడింది. చుట్టుపక్కల వాళ్ళని విచారించి, క్లూస్ టీం పని పూర్తైన తర్వాత, బాడీని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. దీర్ఘంగా నిట్టూర్చుతూ ఆధారాలు ఏమైనా దొరుకుతాయేమోనని ఇల్లంతా గాలించాడు. సునీత తన భర్తతో విడిపోయి ఒంటరిగా ఉంటోంది. అంతా పరిశీలించిన మీదట ఆమె మాజీ భర్త సునీల్‌ని కలుసుకోవడానికి బయలుదేరాడు. ఆమె భర్త సునీల్ ఉంటున్న నీలకంఠనగర్ వెళ్ళాడు. అప్పుడే ఆఫీసుకు బయలుదేరబోతున్న అతన్ని ఆపి, "మీ భార్య విషయమై మీతో కొంచెం మాట్లాడాలి." అన్నాడు ప్రశాంత్.

"కూర్చోండి ఇన్‌స్పెక్టర్‌గారూ! ఏమిటి సంగతి?" అని అడిగాడు.

"మీ భార్య హత్య చెయ్యబడింది." చాలా కూల్‌గా చెప్పి అతని మొహంలో భావాలు చదవసాగాడు ప్రశాంత్.

ఒక్క క్షణం సునీల్ నోటివెంట మాట రాలేదు.

"నిజమా, అయ్యో పాపం సునీత! మా ఇద్దరిమధ్య కలిగిన అభిప్రాయ భేదాల వల్ల విడిపోయాము కాని, ఆమె అంటే నాకు ప్రేమ మాత్రం పోలేదు." అన్నాడు విచారంగా.

# “సైకో కిల్లర్ “

“నిన్న రాత్రి పది పదకొండు గంటల మధ్య ఆమె హత్య చెయ్యబడ్డది. ఆ సమయంలో మీరెక్కడున్నారు?” అని అడిగాడు ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ అతన్ని నిశితంగా గమనిస్తూ.

“నిన్న రాత్రా! నేను రెండు రోజులైంది విశాఖపట్నం వెళ్ళి, ఇవాళ ఉదయమే కోణార్క్ ట్రైన్‌లో తిరిగి వచ్చాను.” అంటూ,”అయినా నన్నెందుకు ఈ విషయం అడుగుతున్నారు, నేనే ఈ హత్య చేసానని అనుమానమా!” అన్నాడు సునీల్ కోపంగా.

“అనుమానం కాదు మిస్టర్ సునీల్, మీరే ఈ హత్య చేసారు.” అన్నాడు ప్రశాంత్.

“నేనా, నేనెలా ఈ హత్య చేస్తాను? నేను నిన్న రాత్రి ట్రైన్‌లో ఉన్నాను. ఈ ఉదయమే తిరిగి వచ్చాను. ఈ హత్య కూడా ముమ్మాటికీ ఆ సీరియల్ కిల్లర్, సైకో పనే! ఇప్పటివరకూ అరడజను హత్యలు చేసాడు కదా!” అన్నాడు సునీల్.

“నిజమే, ఆ అరడజను హత్యలూ అతనే చేసాడు, కానీ ఈ హత్య మాత్రం మీరే చేసారు, ఎందుకంటే ఆ సీరియల్ కిల్లర్ పట్టుబడి రెండు రోజులైంది. అతను ఇప్పుడు మా కస్టడీలో ఉన్నాడు. ఇంకో విషయం. మీకు తెలియదేమో, గూడ్స్ బండి పట్టాలు తప్పడంతో కోణార్క్ ట్రైన్ రద్దైంది. మీరు మీ ఎలిబీ కోసం ముందుగా టికెట్ చేసుకున్నారు కానీ, టివిలో వార్తలు మాత్రం చూడలేదు. పైగా మీ మాజీ భార్య ఇంటికి మీరు వెళ్ళినట్లు రెండిళ్ళ అవతల ఉండే సీసీటివిలో రికార్డై ఉంది. మీ మాజీ భార్యని హత్య చేసి, ఆ హత్యా నేరం కూడా సీరియల్ కిల్లర్ ఖాతాలో పడిపోతుందనుకున్నారు, కానీ అతను ఇంతకుముందే మాకు పట్టుబడి మా కస్టడీలో ఉన్నట్లు మీకు తెలియదు. ఇప్పటికైనా ఒప్పుకోండి మీరే ఈ హత్య చేసినట్లు.” అన్నాడు ప్రశాంత్.

తల వంచుకొని నిలబడ్డాడు సునీల్. అతని మొహం ఒక్కసారి ఎర్రగా మారిపోయింది.

“అవును, ఆమెని నేనే హత్య చేసాను. కసితీరా పొడిచి చంపాను. మా పెళ్ళికి ముందే సునీతకి ఆమె బాయ్ ఫ్రెండ్ అజిత్‌తో సంబంధం ఉంది. ఆమె తండ్రి వాళ్ళ పెళ్ళికి ఒప్పుకోకపోవడంతో మరెం చెయ్యలేక నా చేత తాళి కట్టించుకుంది. మా పెళ్ళైన తర్వాత ఈ విషయం నాకు తెలిసింది. ఆమె పెళ్ళైన తర్వాత కూడా నా కళ్ళు కప్పి తన పాత ప్రియుణ్ణి కలుస్తూనే ఉంది. ఆ విషయమై మా ఇద్దరిమధ్య తరుచూ వాగ్వాదం జరిగేది. అలా మా పెళ్ళి విచ్ఛిన్నమై విడాకులకు దారి తీసినా ఆమె అంటే నాకు కోపం పోలేదు. ఆమె నన్ను అంత నిర్లక్ష్యంగా గడ్డిపోచ కింద తీసి పారెయ్యడం నాకెంతో బాధ కలిగించింది. ఈ మధ్యే వాళ్ళిద్దరూ పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. నాకింత క్షోభకు గురిచేసి, మనఃశాంతి లేకుండా చేసి మరో పెళ్ళికి సిద్ధపడిన ఆమెకి తగిన శిక్ష విధించాలనుకున్నాను. అవకాశం సైకో కిల్లర్ రూపంలో వచ్చింది. అదే విధంగా హత్య చేస్తే, ఈ హత్య కూడా అతనిపైనే పడుతుందనుకున్నాను. కానీ ఈ లోగా ఆ సైకో పట్టుబడటం కేవలం నా దురదృష్టం. నేను చేసింది నేరమే అయినా నాకిప్పుడు ఎంతో తృప్తిగా ఉంది. రండి, ఇన్‌స్పెక్టర్, నన్ను అరస్ట్ చెయ్యండి.” అన్నాడతను చేతులు చాస్తూ.

★★★★

అప్పటికే జరిగిన పలు హత్యలు నగరాన్ని ఒక ఊపు ఊపి ఉండటం వల్ల వివరాలు వెల్లడించడానికి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు పోలీసు ఉన్నతాధికారులు. సీరియల్ కిల్లర్ సురేష్‌ని చాకచక్యంగా పట్టుకున్నందుకు, అలాగే మాజీ భార్యని హత్య చేసి తప్పించుకోవడానికి ప్రయత్నించిన సునీల్‌ని పట్టుకున్నందుకు ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్‌ని అభినందించాడు ఎస్పీ పరశురాం.

“సార్! సురేష్ సీరియల్ కిల్లర్ అని ఎలా గుర్తించారు? అతన్ని ఎలా పట్టుకున్నారు?” అని అడిగాడో

# "సైకో కిల్లర్ "

ప్రముఖ టివి విలేకరి.


"ముందు నుండి ఎవరో సైకో ఈ హత్యలన్నీ చేస్తున్నాడని అనుమానం వచ్చింది. ఆఖరిగా వసంత అనే అమ్మాయి హత్య జరిగిన తర్వాత, ఆరేళ్ళ క్రితం సరిగ్గా అలాంటి హత్యే ఒకటి జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది. అప్పుడు నేను ఇంకా పోలీసు ఉద్యోగంలో చేరలేదు. వార్తా పత్రికల్లో చదివిన కథనం, టివిలో చూసిన సంఘటనలు గుర్తుకు వచ్చాయి. సరిగ్గా ఆరేళ్ళ క్రితం సురేఖ అనే మహిళని ఆమె మాజీ భర్త అయిన సురేష్ హత్య చేసాడన్నది ఆ కథనం సారాంశం. తన భార్య తనని తీవ్రంగా వేధించేదని, మాటి మాటికి గృహ హింస కింద కేసు వేస్తానని బెదిరించేదని, తన తల్లితండ్రులను ఇంటి నుండి తరిమేసి వాళ్ళ మృత్యువుకి కారణమైందని అతను కోర్టుకి విన్నవించుకున్నాడు. తనని ఎప్పుడూ చిన్నబుచ్చేదని, ఆస్తి అంతా తన పేర్నరాయించుకొని అప్పులపాలు చేసిందని కూడా చెప్పాడు. చివరకి అతణ్ణుంచి విడాకులు తీసుకొని బాగా డబ్బుగల ఓ వ్యక్తిని పెళ్ళి చేసుకోవడానికి ఆమె సిద్ధమైనప్పుడు అతనిలో కసి పెరిగింది. ఆమెని హత్య చేసి పోలీసులకి లొంగిపోయాడు. అమెని హత్య చేసినా అతని కసి మాత్రం తీరలేదు. అతనికి ఆరేళ్ళు కఠిన కారాగార శిక్షపడి రెండు నెలల క్రితం జైలు నుండి విడుదలయ్యాడు. జైలు శిక్ష అతనిలో పరివర్తన తేలేకపోయింది, కానీ అతనిలో 'బై పోలర్ డిజార్డర్, మ్యానిక్ డిప్రెసివ్ సైకోసిస్, లేదా మూడ్ డిజార్డర్' సులభమైన భాషలో చెప్పాలంటే ఉన్మాదం పెరిగిపోయింది. సైకోగా మారిపోయాడు. తనకి జరిగిన అవమానం అతన్ని సైకోగా మార్చింది. తన భార్యలాంటి వారిని ఏరివేయాలని మనసులోనే సంకల్పించుకొని ఇలాంటి దుర్మార్గాలకి పాల్పడ్డాడు. అలాంటి వారి వివరాలు మెట్రిమోని సైట్స్‌లో సేకరించాడు. ఆ మహిళలని టార్గెట్ చేసుకున్నాడు. ఆ సైట్స్ నిర్వాహకుల నుండి సురేష్ ఆచూకీ తెలిసింది. రకరకాల పేరుతో ఒకే వ్యక్తి వాళ్ళను కలిసినట్లు గ్రహించాను. మిగతా కథంతా మీకు తెలిసిందే! అయితే అతన్ని మేము పట్టుకొని కస్టడీకి తరలించిన తర్వాత, తన మాజీ భార్యని హత్యచేసి ఆ నేరాన్ని సీరియల్ కిల్లర్‌పై నెట్టాలని చూసిన సునీల్ కూడా సులభంగానే దొరికిపోయాడు. మేము పూర్తిగా పరిశోధన సాగించడానికి సీరియల్ కిల్లర్ పట్టుబడినట్లు బయటకు వెల్లడించకపోవడం అతనిపాలిట శాపమైంది. ఏది ఏమైనా నేరం చేసినవాడు చట్టానికి దొరకక మానడు, శిక్ష పడకుండా తప్పించుకో జాలడు." అంటూ ముగించాడు ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్.

అతన్ని ప్రశంశలతో ముంచెత్తారు అందరూ.

సమాప్తం

కార్టూన్ కార్నర్

# నవ్వండి ప్లీజ్ !





## నవ్వటం ఒక యోగం ,

### నవ్వలేక పోవటం ఒక రోగం ,


### ఆ తరువాత మీ ఇష్టం

గొప్పల కృష్ణ











# ఎటువైపు పయనిస్తున్నాం....

కథ

కే .వి .సూర్య నారాయణ

"ఇంట్లో, ఖర్చు విలువ తెలియకుండా భార్యని, కష్టం విలువ తెలియకుండా కొడుకుని, బంధాల విలువ తెలియకుండా కూతుర్ని, ఎంత ప్రేమగా పెంచినా బాధ్యతలు లేని ఒక వంశాన్ని సమాజానికిచ్చినట్లు".

వాట్సప్ లో మెసేజ్ చూసి ఒక్కసారిగా మనసు కకావికలమైపోయింది  కారణం నా ప్రాణస్నేహితుడు రాజారావు, రాజారావు కుటుంబం గుర్తుకు వచ్చి. ఆ మెసేజ్ రాజారావుకి, రాజారావు కుటుంబానికి  అతికినట్లు సరిపోతుంది. అంతే కాదు అలా పెంచిన అతనిదీ తప్పే తప్పకుండా. అలా ఒక్కసారిగా మనసు గతం వైపు మళ్ళింది.

***

రాజారావు, నేను ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకు కలిసే చదువుకున్నాం. రాజారావు తండ్రిది దిగువ మధ్యతరగతి కుటుంబం. మాది వాళ్ళ కంటే ఆర్థికపరంగా ఒకటి రెండు మెట్లుపైనే. రాజారావు తండ్రి చాలా కష్టపడి చదివించాడు రాజారావుని.

**సాహితి సామ్రాట్ కథలు**

# ఎటువైపు పయనిస్తున్నాం

స్వతహగా కూడా రాజారావు తెలివైన వాడు కావడంతో ఇంటర్ ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యాడు. ఆపై ఇంజనీరింగ్ ఎంట్రన్స్ లో మంచి ర్యాంకు రావడంతో యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ సీట్ వచ్చింది కానీ యూనివర్శిటీ ఫీజు కట్టడానికి కూడా తండ్రి కి సాధ్యం కాకపోవడంతో రాజారావు మేనమామ ఆ ఫీజు కట్టి చదివించాడు. కష్టపడి చదివిన చదువుకు ప్రతిఫలంగా ఒక మంచి కంపెనీలో పెద్ద జీతంతో ఉద్యోగాన్ని సంపాదించాడు. ఫీజు కట్టి చదివించిన దానికి ప్రతిఫలంగా మేనమామ కూతుర్ని పెళ్ళిచేసుకున్నాడు. ఇక నా విషయానికొస్తే ఇంటర్ సెకండ్ క్లాస్ లో పాస్ అయి తర్వాత డిగ్రీ పూర్తి చేసి ఉన్న వ్యవసాయాన్ని చూసుకుంటూ ఊరులోనే ఉండిపోయాను.కానీ మా ఇద్దరి మధ్య స్నేహం మా పెళ్ళిళ్ళు అయిన తరువాత కూడా కొనసాగింది.

ఒకసారి రాజారావు ఫోన్ చేసి " ఒరేయ్! మంచి పోష్ ఏరియాలో విల్లా ఒకటి అరవై లక్షలు లోన్ పెట్టి తీసుకుంటున్నానురా" అన్నాడు.

"ఎందుకురా, ఏకంగా అంత అమౌంట్ లోన్ పెట్టి తీసుకోవడం,నీతిగా నిజాయితీగా ఉండే నీకు ఇఎంఐ భారమైపోదా " అన్నా.

"అంత పెద్ద హోదాలో ఉన్నారు, ఈ లో -క్లాస్ ఏరియాలో ఏంటండి ఉండటం మనం అని గొడవపెడుతుంది మీ చెల్లాయి, అందుకే తన మాట తీసేయలేకపోతున్నా " అన్నాడు. అనడమే కాకుండా కొన్ని రోజులకే విల్లా తీసుకున్నాను అని ఫోన్ చేశాడు.

మరి కొన్ని రోజులకు ఫోన్ చేసి " ఒరేయ్! బిఎండబ్ల్యూ కారు తీసుకుంటున్నాను రా,అదీ ముప్పై లక్షలు లోన్ పెట్టే రా" అన్నాడు.

"అంత భారీగా లోన్ పెట్టి తీసుకోవాలా" అన్నాను

" మీ చెల్లెలు పోరు పెడుతుందిరా,సరేనని తీసుకుంటున్నా" అన్నాడు

"మరొకసారి ఆలోచించు, మీ భార్యాభర్తల విషయాలలో కలుగచేసుకోవాలని కాదు కానీ ఎందుకో నాకు చెల్లెలు తీరు అంత సమంజసంగా అనిపించటం లేదు,అంత లగ్జరియస్ లైఫ్ అదీ లోన్స్ పెట్టి లీడ్ చేయటం అవసరమంటావా? నేను అసూయతో చెప్పటం లేదు ఈ మాటలు. స్థాయిని మించి ఖర్చు చేసి తర్వాత ఇబ్బందులలో పడటం అవసరమా, చెల్లాయికి చెప్పు" అన్నా. కానీ నా మాటలు రాజారావుకి ఏమోగానీ, అతని భార్యకు గానీ నచ్చినట్టు లేదనుకుంటా. కొంతకాలం మా మధ్య మాటలు కరువయ్యాయి.

★★★ మరల మొన్నామధ్య రాజారావు ఫోన్ చేసి " ఒరేయ్! నీకు తెలుసుకదా, మా అబ్బాయిని కష్టం విలువ తెలియకుండా పెంచాము. చిన్నప్పటినుంచి ఊటీలో రెసిడెన్షియల్ స్కూల్ లో ఉంచి చదివించాం. ఇంటర్మీడియట్ కొచ్చేసరికి వాడు అడిగిందల్లా కొని ఇవ్వడం మొదలుపెట్టా, లగ్జరీ బైక్, గాగుల్స్, స్పోర్ట్ షూస్,అలాగే వాడు అడిగినంత పాకెట్ మనీ, దేనికి,ఎందుకు అని అడగకుండా ఇచ్చాను.నేను పడ్డ కష్టాలు వాడు పడకూడదని అనే ఉద్దేశంతోనూ,వాళ్ళ అమ్మ మాట తీసేయలేక, అంతేకాక స్వతహాగా మంచివాడు, తెలివైన వాడే కదా అని. కానీ వాడికి అన్ని చెడు అలవాట్లు అయ్యాయి. అతి కష్టం మీద ఇంటర్మీడియట్ అయిందనిపించాడు. ప్రిస్టేజియస్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ లో అత్యధిక డొనేషన్ కట్టి చేర్పించాను. అక్కడకు వెళ్ళిన తర్వాత డ్రగ్స్ కి అలవాటు పడ్డాడు అని చాలా ఆలస్యంగా తెలిసింది.అది తెలిసిన తర్వాత అన్నీ కట్టడి చేసాను. చదువు మానిపించి ఇంటి దగ్గరకు తీసుకొచ్చి పెట్టాను. ఆ మత్తు మందులకు బానిస అయిపోవడంతో చేతిలో డబ్బులు లేకపోవడంతో మా ఇంటిలోనే దొంగతనంగా డబ్బులు తీయడం మొదలుపెట్టాడని

# ఎటువైపు పయనిస్తున్నాం

లేట్ గా తెలుసుకున్నాను. ఎక్కడా డబ్బు అందనీయకుండా జాగ్రత్తపడ్డాను,ఇక తట్టుకోలేక ఇతరుల ఇళ్ళల్లో దోపిడీలు ,దొంగతనాలు చేయడం మొదలుపెట్టి ఇదుగో ఇప్పుడు ఎవరినో హత్య చేసి వాళ్ళదగ్గర డబ్బు దోచుకునిపోయాడట. పోలీసులకు దొరికిపోయి ఇప్పుడు జైలులో ఉన్నాడు రా."అని కళ్ళనీళ్ళుపెట్టుకున్నాడు.

"సరే, జరిగిందేదో జరిగింది,కాలమే అన్నింటిని పరిష్కరిస్తుంది,జాగ్రత్త" అని సర్దిచెప్పాను.

★★★

ఒక పది రోజుల క్రితం అనుకుంటాను ,మరల రాజారావు ఫోన్ చేసి ఇలా చెప్పుకుంటూ పోయాడు.

"మా అమ్మాయి విషయానికొస్తే చాలా గారాబంగా పెంచాము. అటు మీ చెల్లాయి కూడా దానికి వంటపని గానీ, ఇంటిపని గానీ నేర్పించలేదు సరికదా ఒక పూచికపుల్ల అక్కడిది తీసి ఇక్కడ పెట్టమని పురమాయించకుండా పెంచింది. అందుకే ఇప్పుడు మా మాట వినిపించుకోకుండా తయారయింది. ఏదో చదువు అయిందనిపించిన తర్వాత మంచి సంబంధం అని పెళ్ళిచేసాము. ఏ మాత్రం బాధ్యత లేకుండా, బంధాలకు తావివ్వకుండా పెంచామేమో అత్తవారింట దగ్గర అదే ప్రవర్తనతో ఉండి అత్త మామల పట్ల గానీ, ఆమె భర్త పట్లగానీ బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించేసరికి వాళ్ళు దీని టార్చర్ తట్టుకోలేక పెళ్ళైన కొద్దికాలానికే మా అల్లుడు విడాకుల నోటీస్ పంపించాడు. అదుగో ఇప్పుడు మా ఇంటి దగ్గరే కాలక్షేపం చేస్తుంది. పోనీ ఇంతచేసి ఏమైనా మార్పు వచ్చిందా అంటే వీసమెత్తైనా మార్పు రాలేదు తనలో" అని తన బాధనంతా వెళ్ళగక్కాడు


"విడాకులు పరిష్కారం కాదుకదా, పైగా మీ అమ్మాయి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించడం వల్లే అంటున్నావు కదా, జాగ్రత్తగా మీ దంపతులిద్దరూ మాట్లాడి కౌన్సలింగ్ ఇవ్వండి, సున్నితంగా వ్యవహరించండి"అని చెప్పా. సరేనంటూ ఫోన్ పెట్టేసాడు.

★★★ సరిగ్గా రెండురోజుల క్రితం ఫోన్ రాజారావు దగ్గరనుంచి.

"ఏంట్రా, ఏమైంది?" నిలదీశా, ఏంటో చాలా విచారంగా ,బాధతో మాట్లాడుతున్నట్టు అనిపించి.

"ఒరేయ్! ఇదే చివరిసారి నీతో మాట్లాడటం, నువ్వు తప్పించి నాకెవ్వరూ ప్రాణస్నేహితులు లేరు. నీతో నా బాధలు చెప్పుకుని ఈ లోకం నుంచి నిష్క్రమిద్దామని అంటూ ఫ్లాట్, కార్ కి ఇఎంఐ లు ప్రాంప్ట్ గా కట్టకపోవడంతో డిఫాల్టర్ నోటీస్ వచ్చింది. దానికి తోడు, ఇంకా ఉన్న సమస్యలతో ఆ నోటీస్ కి ఏ మాత్రం రెస్పాండ్ కాకపోవడంతో ఇల్లు జప్తు చేశారు, కార్ తీసుకెళ్ళిపోయారు. మా వాడు చూస్తే జైలు పాలయ్యాడు. మా అమ్మాయి గొడవ ఇంకా సెటిల్ కాలేదు, ఈ పరిస్థితులలో ఇంటిల్లిపాది ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకుని చివరిసారిగా నీకు చెప్పి ఈ లోకం నుంచి వీడ్కోలు తీసుకుందామని " అనేసరికి ఒక్కసారిగా మ్రాన్పడిపోయి వెనువెంటనే ఎట్టి పరిస్థితులలోను అటువంటి పిచ్చిపనులు చేయకు అని ,ఇంకా " నీకు ఉన్న ఆస్థిని అమ్మి ఆ బాకీలని తీర్చవచ్చు, మీ అమ్మాయిని ఒక మంచి సైకాలజిస్ట్ కి చూపిద్దాం, ఇక మీ వాడి సంగతంటావా,స్వతహాగా తెలివైన వాడే కదా జైలులో ఉన్న ఆ కాలం వాడికి జీవితం అంటే ఏంటో పాఠం నేర్పుతుంది" అని చెప్పే లోపే ఫోను పెట్టేసాడు. ఆపై ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ రావడంతో రాజారావు భార్య మొబైల్ కి చేసినా స్విచ్ఛాఫ్ రావడంతో అదే ఊరిలో ఉన్న వాళ్ళ దగ్గరి బంధువులకు ఫోన్ చేసి అలెర్ట్ చేసేటప్పటికే జరగరాని ఘోరం జరిగిపోయింది,ఇంటిల్లిపాది ఆత్మహత్య చేసుకుని ఈ లోకాన్ని వీడారు.




★★★ ప్రస్తుత జనరేషన్ లో ఇలాంటి వారు ఎక్కువైపోతుండటంతో "ఇంట్లో, ఖర్చు విలువ తెలియకుండా భార్యని, కష్టం విలువ తెలియకుండా కొడుకుని, బంధాల విలువ తెలియకుండా కూతుర్ని, ప్రేమగా పెంచితే వచ్చే నష్టమేమిటొ కొంతమంది కైనా తెలిసి వాళ్ళలో మార్పు వస్తుందనే ఆశతో ఆ వాట్సప్ మెసేజ్ కి ఈ వాస్తవ కథను జతపరస్తూ కలానికి పని కల్పించాను.

-సమాప్తం-






# “తోడు-నీడ”

కథ

సుప్రసిద్ధ వెండితెర వేల్పులంతా ఆ సభలో కొలువు తీరనున్నారు. ఇంద్ర సభ అంత అంగరంగ వైభవంగా వేదికను తీర్చిదిద్దారు. అక్కడ ‘ఫిలింఫేర్ అవార్డు’ల ప్రధానోత్సవం జరగబోతోంది. ఈ “ఫిలింఫేర్ అవార్డ్”ను అందుకోవటం “ఆస్కార్ అవార్డ్” గెలుచుకోవటమంత గొప్పగా భావిస్తారు విజేతలందరు. యాంకరింగ్ చేసే జోడీలో ఒకరు తెలుగు నటులయితే, మరొకరు తమిళ చిత్రసీమనుండి వచ్చారు.

VIP వరుసలో కూర్చున్న టాలీవుడ్, కోలీవుడ్‌లకు చెందిన ప్రఖ్యాత నటీనటులతో పాటు బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ తారలు కూడా ఆ సభకు వచ్చి, ఆ ప్రాంగణానికి ఎంతో వన్నె తెచ్చారు. వారి వెనుకగా వర్ధమాన నటీనటులు, సినీరంగంలో తెర వెనుక నుండి నడిపించే దర్శకులు, నిర్మాతలు, కథకులు, మాటల, పాటల రచయితలు, సంగీత దర్శకులు, కెమెరామెన్, కాస్ట్యూమ్ డిజైనర్స్, స్టంట్ మాస్టర్స్, ఇలా విభిన్న విభాగాలకు చెందిన ప్రముఖులు వచ్చి ఆసీనులయ్యారు. రకరకాల నృత్యాలతో, వీనులవిందైన సంగీతంతో చూపరులకు కనుల విందు చేస్తున్నారు నిర్వాహకులు.

# "తోడు-నీడ"

సభ మొదలయ్యింది. అవార్డ్స్ ప్రకటనలకు సమయం ఆసన్నమయ్యింది. యాంకర్స్ ప్రసిద్ధ నటులను, ప్రభుత్వ అధికారులను, రాజకీయ ప్రముఖులను పిలిచి వారి చేతులమీదుగా అవార్డ్ విజేతలకు జ్ఞాపికలనందిస్తున్నారు. యాంకర్ ఒకొక్క విజేతను సభకు పరిచయం చేస్తూ ఏ రంగంలో వారికి అవార్డ్ వచ్చిందో చెపుతూ, సందర్భోచితంగా ఆయా సినిమాలలోని సన్నివేశాలను వేదికపై అమర్చిన స్క్రీన్ పై ప్రదర్శిస్తూ వారిని ఆహ్వానిస్తూంటే, ఆయా తారలు వేదిక మీదకు రాగానే కరతాళ ధ్వనులు హోరెత్తుతున్నాయి.

యాంకర్ లక్ష్మి, "ఈ సారి ఉత్తమ 'కాస్ట్యూమ్ డిజైనర్'గా ఒక యువతి ఎన్నిక కావటం మా మహిళాలోకానికే గౌరవంగాను, గర్వ కారణంగానూ భావిస్తున్నాను. ఓ చిత్రంలో పాత్రల వ్యక్తిత్వాలను, ప్రాధాన్యతలను తెలిపేలా చేసి, ఆ పాత్రల ఔన్నత్యాన్ని ప్రతిబింబించేది వారి వస్త్రాలంకరణ. వేషధారణ ఆధారంగానే ఆపాత్రలకు ఔచిత్యం అబ్బుతుంది. సాధారణంగా ఒక్కో చిత్రానికి సుమారుగా 3000ల నుండి 4000 వరకు వస్త్రాలను ఆయా పాత్రధారులకు సన్నివేశాల ఆధారంగా తయారుచేయవలసి ఉంటుంది. సాంఘీక చిత్రాలకంటే పౌరాణిక, చారిత్రాత్మక, జానపద చిత్రాలకు కాస్ట్యూమ్ డిజైనింగ్ మరింత శ్రమతో కూడిన విషయం. అంతటి శ్రమను తీసుకుని ఒక చారిత్రిక సినిమాకు పనిచేసి శ్రీమతి అర్చనాశంకరన్ ఈ సారి ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ అవార్డ్‌ను గెలుచుకున్నారు. అర్చనగారు వచ్చి బహుమతి తీసుకొనవలసిందిగా కోరుతున్నాం" అంటూ ఆహ్వానించారు.

హర్షధ్వానాలు, కరతాళధ్వనుల మధ్యన హుందాగా నడుస్తూ వేదికపైకి చేరుకుంది అర్చన. "మొట్టమొదటిసారిగా మీరు ప్రఖ్యాత ఫిలింఫేర్ అవార్డ్‌ను తీసుకుంటున్నారు. మీ ఆనందాన్ని మీ మాటలలో చెప్పండి" అంటూ మైక్ ఇచ్చింది యాంకర్ లక్ష్మి.

మైక్ తీసుకుంటూ అర్చన "పెద్దలందరికి నమస్కారం. ఇంతవరకు వెండితెర వెనుక నుండి పని చేసాను, ఇప్పుడు వేదికపైకి అవార్డ్ తీసుకోవటానికి వస్తున్నాను" అంటూ "అమ్మా! పై నుండి చూస్తున్నావా?" అన్న ఆమె గొంతు గద్గదమయ్యింది. కాసేపాగి పెద్దలంతా అనుమతిస్తే ఈ అవార్డ్‌ను నా 'తోడు' అయిన నా భర్త శ్రీ శంకరన్‌గారి చేతులమీదగా అందుకోవాలని ఆశిస్తున్నాను" అంది అర్చన.

ఆమెకు అవార్డ్ ఇవ్వటానికి వచ్చిన పెద్దలు అందుకు సమ్మతిస్తూ పక్కకు జరిగారు. వారి అభ్యర్ధనపై శంకరన్ వేదికపైకి వచ్చి అర్చనకు అవార్డునందించారు.

"ఈ అవార్డును నా 'నీడ' అయిన మా అమ్మకు సమర్పిస్తున్నాను" అంటూ అనంతమైన ఆకాశంవైపు చూస్తూ నమస్కరించింది అర్చన. చుట్టూ ఉన్న పెద్దలంతా "పాపం చిన్నతనంలోనే అమ్మను కోల్పోయిందేమో?" అనుకుంటూ మౌనం వహించారు.

సభా కార్యక్రమం పూర్తి అయ్యింది. న్యూస్ ఛానల్స్ వాళ్ళు, దినపత్రికలవాళ్ళు అవార్డ్‌గ్రహీతలను ఇంటర్వ్యూ చేస్తున్నారు. అందరికన్నా ఎక్కువగా వారిని ఆకర్షించింది అర్చన వేదికమీద చెప్పిన తల్లి సెంటిమెంట్. దీనిపై ప్రత్యేకమైన ఫోకస్ పెట్టాలని ఎవరికి వారు మనసులో అనుకొని అర్చనను చుట్టుముట్టారు.

"మేము హోటల్ ప్రశాంత్‌లో ఉంటున్నాం. రేపు అక్కడికి రండి" అంటూ వాళ్ళకు నచ్చచెప్పి అర్చనతో పాటు హోటల్‌కు బయలుదేరాడు శంకరన్.

మరునాడు బ్రేక్‌ఫాస్ట్ పూర్తిచేసుకుని భార్యాభర్తలిద్దరూ తమ రాబోయే సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. ఇంతలో ఇంటర్‌కాంలో "మిమ్మల్ని కలసుకోవటానికి పత్రికలవారు వచ్చారు. పంపించమంటారా?" అంటూ రిసెప్షనిస్ట్ అడిగింది.

సాహితి సామ్రాట్ కథలు

# "తోడు-నీడ"

అర్చన అనుమతితో వచ్చిన పత్రికలవాళ్ళు, "మేడం! శుభాకాంక్షలండి. మీరింత అందంగా ఉన్నారు కదా! మరి తెరపైకి రాకుండా తెరవెనుక ఎందుకుండి పోయారు?" అంటూ సరదాగా అడిగారు.

"నేను స్వతహాగా బిడియస్తురాలిని. ఏనాడు నేను వెండితెరపై మెరవాలని అనుకోలేదు" అంది అర్చన.

ఆమె మాటలకు అడ్డువస్తూ "మేడం! మీరు డిగ్రీ చదివారుకదా! ఏదయినా ఉద్యోగంలో చేరక ఈ వృత్తిని ఎందుకు ఎంచుకున్నారు?" అని అడిగాడో విలేఖరి.

"మా అమ్మగారు నాకు మూడు ఏళ్ళ వయస్సులో చనిపోయారు. అప్పటి నుండి నేను అమ్మమ్మ దగ్గర పెరిగాను. చదువుతోపాటు, అమ్మమ్మ దగ్గర బట్టలు ఎలా కుట్టాలో నేర్చుకున్నాను. వయస్సులో పెద్దవారైనా అమ్మమ్మ, టైలరింగ్‌లో ఈనాటి మెళకువలన్నింటినీ నేర్పింది.

చిన్నప్పటి నుండి నాకు సినిమాలంటే చాలా ఇష్టం. ఆ వూరిలో రెండు థియేటర్స్ వుండేవి. నా మామయ్యలు, పెద్దమ్మలతో కలసి సినిమాలకు వెళ్ళేదానిని. ఆ సినిమాలలో నటీనటులు వేసుకునే బట్టలు నాకెంతో నచ్చేవి. ఇంటికొచ్చి నేనూ అలాగే అలంకరించుకునేదానిని.

నన్ను చూసిన అమ్మమ్మ "నీవు పెద్దయితే సినిమా వాళ్ళ బట్టలు కుడతావా? ఏమిటి?" అంటూ వేళాకోళమాడేది.

"నా చిన్నతనాన ఓ రోజు అమ్మమ్మ, పెదమ్మ అంతాకలసి మా అమ్మ గురించి కబుర్లు చెప్పుకుంటున్నారు. అక్కడే కూర్చుని హోంవర్క్ చేసుకుంటున్న నేను వాళ్ళ మాటలను వింటున్నాను.

మా పెద్దమ్మ "అమ్మా! చెల్లికి రంగురంగుల గౌనులు కుట్టటం, వాటికి వర్క్ చేయడమంటే ఎంతో ఇష్టం కదమ్మా! దాంతోనే అర్చన పుట్టడానికి ముందుగా ఎన్నో డ్రస్సులను కుట్టింది. పాప పుట్టాక నెలకోసారి పుట్టినరోజు చేసి, ప్రతిసారీ ఓ కొత్త గౌను వెయ్యాలని ఆశ పడింది. చిట్టితల్లికి చలివేయకుండా కుట్టిన బుల్లి బొంతలు, అల్లిన స్వెట్టర్లు ఎన్నెన్నో ఆ గదిలో సూట్‌కేస్ నిండా ఉన్నాయి.." అంటోంది తల్లితో.

నేను పరిగెత్తుకెళ్ళి ఆ గదిలోని సూట్‌కేస్ లాక్కొచ్చి, అందులో మా అమ్మ నాకోసం దాచిన బహుమతులను చూపించమని గొడవ చేసాను.

అమ్మమ్మ చూపిన ఆ గౌన్లు చూస్తున్న నా కళ్ళు పుచ్చపూవుల్లా విచ్చుకున్నాయి. నేను చూసిన సినిమాలలోని పాపలు వేసుకునే గౌన్ల మాదిరిగా ఉన్నాయి ఆ బట్టలు. అబ్బా! అమ్మ నాకోసం ఎంత బాగా కుట్టింది. నాపై అమ్మకు ఎంత ప్రేమ!. వాటిని చూడగానే నేను కూడా అమ్మలా బట్టలు కుట్టటం నేర్చుకోవాలన్న బలమైన కోరిక ఏర్పడింది. ఆ కోరిక నాతో పాటే పెరిగి పెద్దదై, ఈ అవార్డ్‌ను తెచ్చిపెట్టింది" అంది నవ్వుతూ అర్చన.

"మేడం! మీ మాటలలో ఇంతవరకూ మీ నాన్నగారి ప్రస్తావన తీసుకురాలేదేమిటి. వారు.." అంటూ ఆపాడు ఆ విలేఖరి.

"మా నాన్నగారు వున్నారు. అమ్మ పోయిన తరువాత రెండో పెళ్ళి చేసుకున్నారు. నేను అమ్మమ్మగారి దగ్గర పెరగటంతో ఆయనతో నాకు అనుబంధం పెరగలేదు. నేను ఆరవ తరగతి చదువుతూండగా నాన్న వచ్చి, అమ్మమ్మతో "అర్చనను ఎంతకాలం మీరు సాకగలరు? మీరూ పెద్దవాళ్ళవుతున్నారు. ఇకనుండి తండ్రిగా దాని బాధ్యతలను నన్ను నిర్వర్తించనీయండి" అంటూ నన్ను ఆయన ఉంటున్న ఊరికి తీసుకెళ్ళారు.

మా పిన్ని ఆయనను అమ్మమ్మ దగ్గరకు పంపేటప్పుడు అమ్మ నగలతో పాటు నన్ను తీసుకురమ్మని చెప్పి పంపింది. కానీ అమ్మమ్మ "అర్చన పెళ్ళిలో ఆ నగలను దానికి ఇస్తాం. చిన్నపిల్లకు ఇప్పుడు ఆ నగల

సాహితి సామ్రాట్ కథలు

# "తోడు-నీడ"

అవసరమేముంది?" అంటూ నగలను ఇవ్వలేదు.

నగలు లేకుండా ఉత్తచేతులతో నన్ను తీసుకువచ్చిన నాన్న మీద పిన్ని అంతెత్తున అరిచింది. ఆ కోపమంతా నాపై చూపించింది. నన్ను చదువుకోనీయకుండా ఇంటి పనులను చేయించింది. వేళకు తిండి పెట్టకుండా కడుపు మాడ్చి బాధించింది. నాన్న వ్యాపారపనుల మీద వూర్లు తిరిగేవారు. వారు ఇంటి దగ్గర లేని సమయాలలో నా బాధలు రెట్టింపు అయ్యేవి. పిన్ని చేతిలో దెబ్బలు తినని రోజంటూ ఉండేది కాదు.

ఇంట్లో మాట్లాడటానికి మరొక మనిషి లేక, అంత చిన్న వయస్సులోనే ఓదార్పుకోసం నా నీడనే అమ్మగా భావించి, ఆ నీడతోనే మాట్లాడుకుంటూండేదాన్ని. అలా ఓ సంవత్సరం నా జీవితంలో పీడకలలా గడిచిపోయింది.

ఓరోజు మా మామయ్య రావటంతో ఆయన కాళ్ళకు చుట్టుకుపోయి నా బాధలనన్నింటిని చెప్పాను. ఆయన పిన్నితో ఏమీ మాట్లాడకుండా, నన్ను అమ్మమ్మ దగ్గరకు తీసుకువచ్చేసారు. అమ్మమ్మ దగ్గర హాయిగా చదువుకుంటూ, నా డిగ్రీని పూర్తి చేసాను.

"కాలమంతా ఒకేతీరుగా గడిచిపోతే మనిషి తనను మరిచిపోతాడేమో" అని ఆ భగవంతుడు మనిషికి కష్టాలను తెచ్చిపెడుతూంటాడు. మామయ్యకు అనారోగ్యం చేయటంతో వాళ్ళ కుటుంబం ఆర్థిక సమస్యలలో పడింది.

ఇంతకాలం నన్ను ఎంతో ప్రేమతో చూసుకున్న వారికి, ఆ స్థితిలో నేను భారం కాదలచుకోలేదు. వారికి చెప్పి, ఒప్పించి నా బ్రతుకుబాటను వెతుక్కుంటూ హైదరాబాద్‌కు వచ్చాను.

"జీవితంలో ధైర్యాన్ని కోల్పోకపోతే, ఏదయినా సాధించవచ్చు" అన్న ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసిన నాకు నా స్నేహితులు అండగా నిలబడ్డారు. వారి సాయంతో డిజైనింగ్ నేర్చుకుని, సినిమా రంగంలోకి అడుగులేసాను" అంటూ ఆగింది అర్చన.

"మేడం! మీరు ఎంతో కష్టపడి ఈ దశకు చేరుకున్నారు. మీకు శంకరన్‌గారితో పరిచయమెలా జరిగింది? వారితో జరిగిన మీ వివాహం ప్రేమ వివాహమా?" అని అడిగారొక విలేఖరి.

"దీనికి సమాధానం నేను చెపితే బాగుంటుంది" అంటూ కల్పించుకున్నాడు శంకరన్.

అర్చన ఓ సినిమా షూటింగ్‌లో నాకు పరిచయమయ్యింది. తన స్నేహితురాలు ఆ సినిమాలో ఓ పాత్ర వేసింది. అది చూడటానికి ఆమెతో కలిసి అర్చన అక్కడకు వచ్చింది. "ఓ మూలగా కూర్చుని ఏవో బొమ్మలను గీసుకుంటూ అప్పుడప్పుడూ పరిసరాలను గమనిస్తూ వున్న ఈ అమ్మాయి సినిమా ప్రపంచానికి కొత్త" అని చూపరులకు ఇట్టే తెలిసిపోయింది.

"సినిమా షూటింగ్‌కు వచ్చిన నటీనటుల శోభను, అభినయాన్ని చూడకుండా, ఏం రాస్తోందీమె?" అన్న ఆసక్తి నాలో కలిగి, ఆమెను పలకరించేలా చేసాయి. "మీ పేరేమిటి? ఎక్కడినుండి వచ్చారు? ఏ పని మీద వచ్చారు?" అంటూ ఆమెతో మాటలు కలిపాను.

అర్చన తన చేతిలోని పుస్తకాన్ని నాకు ఇచ్చింది. కళ్ళు చెదిరేలా, అక్కడున్న నటీనటులు వేసుకున్న దుస్తులకు భిన్నంగా వారికి నప్పేలా, హుందా పెరిగేలా, ఆ సన్నివేశానికి అర్థం చెప్పేలా కాస్ట్యూమ్ డిజైన్స్ చాలా గీసింది. మీరు కాస్ట్యూమ్ డిజైన్స్ చేస్తారా? అంటూ ఆమెతో పరిచయం పెంచుకున్నాను.

"అర్థం చేసుకునే మనస్సు, ఓదార్చే హృదయం, చేయందించే స్నేహం ఓ మనిషికి నిజమైన ఆస్తులు" అని నమ్మినవాణ్ణి నేను. అందుకే ఆమె గీసిన కాస్ట్యూమ్ డిజైన్స్‌ను నాకు తెలిసిన వారందరికి చూపించాను.

సాహితి
సామ్రాట్
కథలు

# "తోడు-నీడ"

అర్చన కూడా తన నిర్మలమైన ప్రవర్తనతోనూ, హుందాతనంతోను అందరిని ఆకట్టుకుంది. అలా శతదినోత్సవ సభలకు, అవార్డ్ ఫంక్షన్లకు నటీనటులకు డ్రస్ డిజైనింగ్ చేయటం మొదలు పెట్టింది.  ఒకవేళ వాళ్ళకు తాను ఇచ్చిన డిజైన్ నచ్చకపోతే, వాటిని తాను ధరించి ఆ సభకు వెళ్ళి వాళ్ళను ఆశ్చర్యపరిచేది.

అలా సినిమా వాళ్ళకు, కాలేజీలకు వెళ్ళే ఆడపిల్లలకు మంచిమంచి డ్రస్సులను డిజైన్ చేసి ఇచ్చేది. అర్చన చేసే పనితనం కారణంగా ఆమెకు మార్కెట్లో డిమాండ్ పెరిగింది దీనికి నేను కొంత చేయూతనిచ్చినా, " అమ్మ ఆశలను నేను తీర్చాలి" అంటూ తాను రేయింబవళ్ళు కష్టపడి ఈ స్థాయికి చేరుకుంది.

అర్చన 'కష్టమొస్తే కన్నీళ్ళను దాచి, ఆలోచనలను పెంచుకుని, ఆ కష్టాలను అధిగమించింది'. తన నిజాయితి, సత్ప్రవర్తన, అమాయకత్వానికి ముగ్ధుడనైన నేను ఆమెకు తోడుగా, రక్షణ కవచంలా ఉండాలని నిర్ణయించుకున్నాను. "ఊపిరి ఉన్నంతవరకు ప్రాణానికి ప్రాణంగా నిలిచేది స్నేహమే". మా ఇద్దరి మధ్యన అంత గొప్ప స్నేహం ఏర్పడింది.

ఆమె కూడా "అమ్మ నీడ, నా తోడు జీవితాంతం తనతోనే ఉంటే ఇంక కావలసిందేముంది" అనటంతో వాళ్ళ పెద్దల అనుమతి తీసుకుని వివాహబంధంతో ఒకటయ్యాం" అన్నాడు శంకరన్.

"మేడం ఆఖరిగా ఓ ప్రశ్నండి. ఈ వెండితెర వెలుగుల్లో ఓ ఆడపిల్లగా మీరు ఈ స్థాయి కొచ్చారు కదా! దీనికి మీరు పడిన శ్రమ ఒక్కటే కారణమనుకుంటున్నారా?"  అని అడిగాడు మరో విలేఖరి.

అమ్మానాన్నల ప్రేమకు దూరమై పెరిగిన నేను, నాఆత్మబలం, ఆత్మనిగ్రహం కోసం భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన "ఆత్మైవహి ఆత్మనో బంధు ఆత్మైవ రిపు ఆత్మాః" అన్న శ్లోకాన్ని నిత్యం మననం చేసుకుంటూ ఆచరణలో పెట్టటానికి ప్రయత్నించాను.

అమ్మను కోల్పోయినప్పుడుగాని, పినతల్లి చేతిలో బాధలను అనుభవించినప్పుడుగాని 'నాకు శత్రువును, మిత్రుడిని నేనే కావాలి' అన్న పట్టుదలతో  నా జీవితాన్ని మలచుకున్నాను.


నేను చిన్నతనంలో ఏబాధలైతే పడ్డానో వాటిని కొంత మందికైనా దూరం చేయాలనే తలంపుతో అనాధ పిల్లల ఆశ్రమాలకు ప్రతినెలా నా సంపాదనలో కొంత భాగాన్ని సహాయంగా అందిస్తున్నాను. మా అమ్మ నాకోసం అపురూపంగా దాచిన దుస్తుల్లాంటి దుస్తులను రెండునెలలకొకసారైనా ఆ పిల్లలకు అందిస్తున్నాను" అంది ఆనందంగా అర్చన.

"మంచి కళను కలిగి ఉండటమే కాదు మంచి వ్యక్తిత్వాన్ని కలిగిన మనిషికి ఈసారి అవార్డ్ నిచ్చారు" అంటూ అర్చనకు మరోసారి శుభాకాంక్షలను చెపుతూ కదిలారు ఆ విలేఖరులు.

★★★

మన పురాణాలు

# శిబి చరిత్ర








ఆచార్య ఇరపని మాధవి

పూర్వం భృగుతుంగ పర్వత శిఖరంపై శిబి చక్రవర్తి యజ్ఞం చేశాడు. అప్పుడు ఆ మహానుభావుడి గుణగణాలు ఇంద్రుడు, అగ్ని పరీక్షించదలిచారు . ఇంద్రుడు డేగ రూపం ధరించాడు. అగ్ని పావురంగా మారాడు. డేగ పావురాన్ని తరుముతుండగా ప్రాణభయంతో పావురం శిబి చక్రవర్తి శరణు వేడింది. డేగ పావురాన్ని వెంటాడుతూ వచ్చి శిబితో " శిబి చక్రవర్తీ! నువ్వు సత్యాన్ని, ధర్మాన్ని ఆచరించడం వల్ల నిష్కళంకమైన వాడివని విని వున్నాను.

ఇప్పుడు నేను చాలా ఆకలితో ఉన్నాను.నాకు ఆహారం విఘ్నం కలిగించడం నీకు న్యాయమా? ప్రాణులన్నీ ఆహారం మూలంగానే బ్రతికి పెరుగుతున్నాయి.

# శిబి చరిత్ర

ఈ పావురం నాకు ఆహారం కానినాడు నా ప్రాణాలు నిలువవు. అలా జరిగితే నా సంతానం, నా భార్య బ్రతుకలేరు. ఒక్క పావురాన్ని కాపాడి ఇన్ని ప్రాణాలను హింసించడం ధర్మానికి వ్యతిరేకం కదా ! ధర్మ స్వరూపాన్ని తెలిసిన జ్ఞానులు ధర్మానికి ఏమాత్రం హాని కలిగించే ధర్మాన్నైనా ధర్మంగా మనసులో భావించరు. నిజమైన ధర్మం జగత్తుకంతటికీ మేలు కలిగించాలి. ఈ పావురం నాకు వేదాలచేత విధించబడిన ఆహారం. "డేగలు పావురాలను భక్షిస్తాయి" అనే వేదవాక్యం ఉంది కదా! కనుక ఈ పావురాన్ని నాకు ఆహారంగా నీవు వదలాలి" అంది. దానికి శిబిచక్రవర్తి "ఈ పావురం ప్రాణభయంతో వచ్చి నన్ను ఆశ్రయించింది. ఆశ్రయించిన వారిని ఎలాంటి నీచుడైనా విడువలేడు కదా! ఇక నేను ఎలా నన్ను ఆశ్రయించిన పావురాన్ని విడిచిపెట్టగలను, ఆశ్రితులను విడవటం ధర్మం కాగలదా? నువ్వే చెప్పు. నువ్వు పక్షివి అయినా ధర్మం తెలిసినట్లుగా మాట్లాడుతున్నావు. ఆశ్రయం కోరి వచ్చిన వారిని విడవటం కన్నా గొప్ప అధర్మం మరేదైనా ఉన్నదా? నీ ఆకలి ఈ పావురాన్ని తింటే గానీ తీరదా? నీ ప్రయత్నం



కేవలం నీ పొట్ట పోసుకొని ఆకలి తీర్చుకోవటానికే అయితే ఈ అడవిలో ఎన్ని జంతువులు లేవు. లేళ్ళు, దున్నలు, పందులు, పక్షులు వీటి మాంసాలను ఈ పక్షి కంటే అధికంగా నీకిస్తాను. ఈ పావురం మీద కోపాన్ని విడిచిపెట్టు. నేను ఎలా అయినా ఈ పక్షిని విడువను" అని చెప్పాడు. దానికి డేగ "ఓ రాజా! ఈ పావురం నాకు ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఆహారం . ఈ పక్షిని రక్షించాలనే అభిప్రాయం నీకుంటే దీని బరువుతో సమానమైన నీ శరీరమాంసం ఇప్పుడు వెనుతీయకుండా నాకు ఇవ్వు. అప్పుడు నీ చిత్తశుద్ధి తెలుస్తుంది" అంది. దానికి శిబి చక్రవర్తి సంతోషించి "పక్షులన్నిటిలో ఉత్తమమైనదానివి, నీవు నాపై దయచూపావు"అన్నాడు.

వెంటనే శిబి చక్రవర్తి కత్తితో తన శరీరంలోని మాంసాన్ని కోసి తరాజుతో తూకం వేయసాగాడు. అతడి శరీరంలోని మాంసం అంతా సమర్పించినా ఆ తులాభారంలో

మన పురాణాలు

# ధర్మవ్యాధుడి కథ



పావురం ఉన్న భాగమే క్రిందకు దిగుతుంది. దానికి ఆశ్చర్యపోయి శిబి చక్రవర్తి తానే తక్కెడలో కూర్చున్నాడు. అతడి ఆత్మార్పణతో కూడిన త్యాగానికి, గొప్ప గుణానికి ఇంద్రుడు, అగ్ని ఆనందించి డేగ, పావురం రూపాలు వదిలివేశారు. తమ నిజరూపాలతో ప్రత్యక్షమయ్యారు. శిబి చక్రవర్తిని " నీ త్యాగం, ధైర్యం, శౌర్యం మరి ఎవరిలో కనిపించవు. నీ కీర్తి మానవులు శబ్ద బ్రహ్మన్ని ఉపాసిస్తుండేంత వరకు విలసిల్లుతుంది" అంటూ అభినందించి, వరమిచ్చి వెళ్ళిపోయారు.

"అహింసా పరమో ధర్మః" అనేది నిరూపించే కథ ఇది. శరణన్న వారిని రక్షించటం ధర్మమని ఈ కథ తెలుపుతుంది . ధర్మరక్షణ కొరకు ఆత్మార్పణకు కూడా పూనుకున్న శిబి చక్రవర్తి కథ వైదిక వాఙ్మయంలోనే కాక బౌద్ధ, జైన గాథల్లో కూడా ప్రసిద్ధి చెందింది.

★★★

## ధర్మవ్యాధుడి కథ

పూర్వం కౌశికుడనే బ్రాహ్మణుడు ఎల్లప్పుడూ వేదాలను అధ్యయనం చేస్తూ ఒక గ్రామంలో ఉండేవాడు. ఒకరోజు అతడు గ్రామ సమీపంలోని ఒక చెట్టు కింద కూర్చుండి వేదాలు వల్లెవేస్తుండగా చెట్టు మీదున్న కొంగ అతడిపై రెట్టవేసింది. అతడు కోపంగా దానిని చూడగా అది చచ్చి క్రింద పడింది. అది చూచి కౌశికుడు బాధపడుతూ తన హృదయ కాఠిన్యాన్ని నిందించుకున్నాడు. నిష్కారణంగా ఒక జీవిని హింసించినందుకు మనశ్శాంతిని కోల్పోయి చాలాసేపు చింతించాడు. మధ్యాహ్నం కావటంతో గ్రామంలోకి వెళ్ళి ఒక ఇంటిముందు నిలిచి భిక్షాం దేహి అన్నాడు. ఆ ఇంటి ఇల్లాలు భిక్ష ఇవ్వటానికి పాత్ర సిద్ధం చేస్తుండగా ఆమె భర్త ఆకలితో తూలుతూ వచ్చాడు. ఆమె భర్తకు స్నానం చేయించి, భక్తితో భోజనంపెట్టి, అతడు నిద్రించిన తర్వాత వాకిట్లోనిబ్రాహ్మణుడికి భిక్ష పెట్టడానికి వెళ్ళింది. కౌశికుడు ఆమెను కోపించి భిక్షను ఆలస్యంగా పెట్టి తనను అవమానించిందని నిష్ఠురాలాడాడు. స్త్రీలకు భర్తల కంటే అతిథులే ముఖ్యమని, బ్రాహ్మణులను దేవతలు కూడా భక్తితో పూజిస్తారని, ఆమె తనను అవమానించిందని, అవమానించబడిన బ్రాహ్మణుల కోపం భూమినే కాలుస్తుందని తెలీదా అని అడిగాడు. దానికి ఆమె తనకు బ్రాహ్మణ మహాత్మ్యం తెలుసని, తన భర్తే తనకు దైవమని, త్రికరణ శుద్ధిగా అతడిని సేవించటం కంటే మించిన ధర్మం లేదని చెప్పింది. కౌశికుడు కోపాగ్నితో కొంగను చంపిన విషయం తెలిపి అది తన పాతివ్రత్యం కారణంగానే తెలుసుకోగలిగానంది. బ్రాహ్మణులు ముందు క్రోధమోహాలనే అంతశ్శత్రువులను జయించాలని హితవు పలికింది. సత్యం పలికేవాడు, అహింసావ్రతుడు, గురుజనహితం కోరేవాడు, ఇంద్రియాలను జయించి సర్వభూతాలను తనవలె భావించేవాడు, కామరహితుడు, షట్కర్మనిరతుడు, పుణ్యాత్ముడు అయినవాడే బ్రాహ్మణుడని పెద్దలు చెబుతారని, శమదయాదులు విప్రుల ధర్మసాధనలనీ, వేదవిహిత విధులు ముఖ్యంగా ఆచరించాలని చెప్పింది. ధర్మం అనేక మార్గాలలో అన్వయించుకోవలసిన అతి సూక్ష్మమైన విద్య అనీ, స్వాధ్యాయపరుడైన కౌశికుడు ధర్మసూక్ష్మాన్ని తెలుసుకోలేదని చెప్పింది. మిథిలానగరంలో జితేంద్రియుడు, సత్యవాది, మాతాపితృ భక్తియుక్తుడైన ధర్మవ్యాధుడనే బోయవాడున్నాడని, అతడిని దర్శించి ధర్మాలన్నీ తెలుసుకోమని హితవు పలికింది. స్త్రీలు ఎలాంటి అపరాధాలు చేసినా క్షమార్హులు కనుక తనను క్షమించమని కోరింది. కౌశికుడు ఆమె మాటలకు చిత్తశాంతి పొంది, ఆమెను ఆశీర్వదించి, ధర్మవ్యాధుడిని దర్శించటానికి వెంటనే బయలుదేరాడు.

సశేషం




★ సతి
పతి
ఆలోచనలూ,పనులూ సమాంతరమైతే చెరో గతి
–పి.బాలాత్రిపుర సుందరి, హైదరాబాదు

★పిలుపు
వలపు
జంటగా ఉండేందుకు రెండు హృదయాలను కలుపు.
–ఆర్.రమాదేవి,అంగూల్ (ఒడిస్సా)

★ప్రచారం
విచారం
ప్రతిభలేని వాళ్ళ సభల్లో నిలవడం సాహితీగ్రహచారం
–ఎం.వి.ఉమాదేవి, బాసర్, నెల్లూరు

★ తాతలు
నేతలు
తప్పులుచేస్తే వారసులైనా తప్పవు ప్రతిపక్షాల వాతలు.
–ఉపద్రష్ట సుబ్బలక్ష్మి, హైదరాబాదు

## జీవితసత్యాల ఆవిష్కరణం
## -సామాజిక బ్రతుకు ఘటనల
## వ్యాఖ్యానం: సప్తపదులు

★ఆచి
తూచి
ఇంగితజ్ఞానం లోపిస్తే అడుగడుగునా వస్తుంది పేచి
–కాళీపట్నపు శారద, హైదరాబాదు

★ స్వభావం
ద్వైదీభావం
అధికారాన్ని ప్రదర్శించాలంటే ఎప్పటికప్పుడు తగ్గించుకోవాలి అహంభావం.
–ఆలేటి పరంజ్యోతి,ఖమ్మం

★ ఎదురుచూపు
బెదురుచూపు
మంచి గురువు జీవితానికి కావలసిన దారిచూపు.
–ఉమాదేవి పోచంపల్లి గోపరాజు, రిచ్మండ్, టెక్సాస్,అమెరికా

★ చదవాలి
ఎదగాలి
ఎంత చదివినా మంచిపేరు సంపాదించాలంటే ఒదగాలి.
–డాక్టర్ షహనాజ్ బతుల్, హైదరాబాదు

ఆసక్తి కలవారు సప్తపదుల వాట్సాప్ గ్రూప్ లో 9704867867 కు ఫోన్ చేసి చేరి నియమాలు తెలుసుకునిరాయండి.గ్రూప్ లో ఎన్నిక అయిన కొన్ని ప్రతినెలా సుమతిలో ప్రచురితమవుతాయి -సం.

ఫ్యామిలీ సీరియల్



# విధి విన్యాసం

సీరియల్



రాయప్రోలు సుజాతా ప్రసాద్

" ఊరుకో రజనీ! ఊరుకో! అంతా గతం! దాన్ని ఎంత త్వరగా వదిలిపెడితే అంత మంచిది! చాలా కష్టమని నాకు తెలుసు. ఇంత పోరాటం ఎంత ధైర్యంగా చేసావో అంత సమర్థతతో దీన్ని వదిలిపెట్టు." ఓదార్పుగా చెప్పాను.

" అలాగే ప్రయత్నిస్తున్నాను మేడమ్! కానీ ఆడబిడ్డని గర్భంలో చంపేసే ఏ యాడ్ వచ్చినా, ఎవరు మాట్లాడినా, కవిత చదివినా, అప్పటి నా సిట్యువేషన్ మీ ఊహకి అందదు.నా కడుపులో నాశనమైన ఆడపిల్లల ఘోషతో చెవులు మనసు నిండిపోతాయి. అసలు అప్పుడే అతన్ని ఎందుకు వదిలించుకోలేదు? ఒకే తప్పు ఎందుకు మళ్ళీ మళ్ళీ చేసాను? ఈ సంసారాన్ని కాపాడుకోడానికి ఎందుకింత ప్రయత్నం చేసాను? ఎందుకు? ఎందుకు? చివరికి నాకు మిగిలిందేమిటి?.....

ఫ్యామిలీ సీరియల్

# విధి విన్యాసం

## జరిగిన కథ

రజనీ గురించి శుభవార్త విన్న విజయ తమ పరిచయం జ్ఞాపకం చేసుకుంటుంది. ... ఇద్దరు పిల్లల తల్లి విజయకు, టెంత్ చదివే రజనీకి స్నేహం ఏర్పడుతుంది. ఆవయసులో రజని ప్రేమలో పడడం విజయకు నచ్చదు. తను ప్రేమించిన మధు గురించి, తన ఫ్యూచర్ ప్లాన్స్ గురించి చెప్పి విజయను కన్విన్స్ చేస్తుంది రజని. కొన్ని సంవత్సరాల పాటు ఇద్దరిమధ్య కమ్యూనికేషన్ ఉండదు. తరువాత ఒకే మండలంలో టీచర్స్ గా కలుస్తారు. రజనీకి విజయ పిల్లలు శివ, అంజు అంటే చాలా ఇష్టం. రజనీకీ శ్రీ ధన్య, శ్రీ నిధి ఇద్దరు పిల్లలు. ఆమె భర్త మధు పెద్దగా ఎవరితోనూ కలవడు. అతనికి యాక్సిడెంట్ అయి ట్రీట్మెంట్ తీసుకుంటాడు. శివ, విజయల మధ్య బంధాన్ని చూసి తనకూ ఒక బాబు ఉంటే బావుండును అంటుంది విజయతో రజని. విజయ ఇంట్లో ఇంజనీరింగ్ చదువుతున్న మరిది కూతురు రేణు ప్రేమలో పడి అతన్నే చేసుకుంటానంటుంది. విజయ, రఘు నచ్చచెప్పినా వినదు. రజనీ చిన్నపుడే పెళ్ళి చేసుకుని బావుంది కదా అని ఆర్గ్యూ చేస్తుంది. ఆ మాటలు తలుపు అవతల నుంచి విన్న రజనీ బాధపడి తన జీవితం గురించి రేణూ కి ఉత్తరం వ్రాస్తుంది. .ఆ ఉత్తరంలో రజనీ సంసారం మధు వలన ఎంత నరకమైందో తెలుస్తుంది. రజని, తను ఆఖరి పోరాటం చేస్తానని, కొన్నాళ్ళు ఫోన్ కి దొరకనని వ్రాస్తుంది. విజయ చాలా బాధపడుతుంది. ఆ ఉత్తరం రేణులో మార్పు తెస్తుంది.

విజయకు మనుమరాలు పుడుతుంది. ఆ సమయంలో మళ్ళీ రజని కాంటాక్ట్ లోకి వస్తుంది. తన పెళ్ళి, మధులో మార్పులు, తన పడ్డ యాతన అన్నీ విజయకు చెప్తుంది అతని బాధ పడలేక డివోర్స్ ఇస్తుంది రజని.

**. ఇక చదవండి**

ఆఖరాఖరికి వెక్కిళ్ళ మధ్య కొట్టుకు పోతుంటే మాట నంగిగా అయిపోయి, దుఃఖ తీవ్రతకి వణికపోతుంటే... నా ఒళ్ళోకి తీసుకున్నాను.

ఎలా ఓదార్చను? ఈ బిడ్డని? ఏమని చెప్పి ఊరుకో బెట్టను? నా ఈ చిన్ని నేస్తం జీవితంలోని విషాదాన్ని, విషాన్ని ఎలా తొలగించగలను? ముందు ఎన్నాళ్ళ హృదయ భారమో తీరనీ అనుకున్నాను. ఊరుకో రజనీ! అంటూనే ఉన్నాను, నాకు కూడా కన్నీళ్ళు ఆగడం లేదు. కానీ ప్రస్తుతం ఇది కర్తవ్యం కాదు. తనని కొత్త ఆలోచనలలో ముంచేయాలి! ఒకే విధంగా మారని గతం గురించి ఆలోచిస్తూ, ముడుచుకు పోతూ, బాధ పడితే ఎలా? ముందుకు ఏలా సాగుతుంది? ఇది సరికాదనిపించింది.

రజనీ! ఒక్కసారి లేచి మోహం కడుక్కని రా! నా మాట విను. చీకటి పడింది. అన్ని గదుల్లో లైట్లు వేసి రా! అని బలవంతంగా లేపి వాష్ బేసిన్ దగ్గరకి పంపాను. నా ఫోన్ లో ఇందాకటి నుంచి మెసేజెస్ వస్తున్న సౌండ్ వినిపిస్తోంది. మిగతావి ఎలా ఉన్నా ఆయన ఏం

పెట్టి ఉంటారో చూదామని ఫోన్ తీసి చూసాను. అరగంట క్రితమే ఇంటి దగ్గర బయలుదేరినట్లు తన మెసేజ్ ఉంది. ఇంకో పది నిమిషాలలో వచ్చేస్తారు. వస్తున్నపుడు దారిలో ఏద యినా హొటల్ లో టిఫిన్

ఫ్యామిలీ సీరియల్

# విధి విన్యాసం

పేక్ చేయించి మా ఇద్దరికీ తెమ్మని నేను రిప్లై పెట్టాను. ఏం చేస్తోందో చూదామని వెళ్ళాను. మొహం తుడుచుకుంటూ, స్టవ్ మీద పాలు పెడుతోంది. "సారీ మేడమ్! బాగా గొడవ చేసినట్లున్నాను." అంది సిగ్గుగా! బాగా ఏడిచిందేమో కళ్ళు మంకెన పూలలా ఉన్నాయి. మీరు టీ తాగరు కదా! పాలు తెస్తాను. అంటూ వేడి పాలు రెండు కప్పుల్లో వేసి తెచ్చింది. అరె! నాతో పాటు నువ్వు పాలెందుకు తాగడం! టీ చేసుకోలేక పోయావా? అన్నాను. "నాకు కూడా పాలే ప్రిఫరబుల్ టీ కంటే!" అంటూ నాతో పాటే తనూ పాలు తాగింది.

"ఏమీ అనుకోకుండి. బాగా బరస్ట్ అయిపోయాను. చాలా సార్లు ఇటువంటి ఆలోచనలతో కుత కుత లాడిపోతుంది మనసు. కానీ షేర్ చేసుకునేందుకు మనిషి లేక అణచి పెట్టిన బాధ ఈ రోజు అగ్ని పర్వతంలా బద్దలయి లావాలా కన్నీళ్ళ ప్రవాహమయింది." అంది రజని.

"నీకు ఓ మాట చెప్తాను. అర్థం చేసుకో! మొత్తం జరిగిన సంఘటనలన్నీ నీ ఇష్ట ప్రకారం జరగలేదు కదా! ఆ టైమ్ కి నీకున్న ఆప్షన్స్ లో ఏది బెస్ట్ అనిపిస్తే దాన్నే నీ ఛాయిస్ గా తీసుకున్నావు. నువ్వయినా, నేనయినా ఎవరయినా ఇంతకంటే చేసేదేముంది? పెళ్ళికయినా అతనిలా ప్రపోజ్ చేయగానే నువ్వు ఎగిరి గంతేసి ఒప్పేసుకోలేదు. ఏడాది టైమ్ తీసుకున్నావు. పెద్దవాళ్ళ అంగీకారం కోసం చూసావు. ఎవరయినా ఇంతకంటే ఏం చేస్తారు? తొలిసారి అబార్షన్ అప్పుడే విడిపోవలసింది అని ఇప్పుడు బాధపడుతున్నావు. ఒక వేళ అలాగే చేసావనుకో! అతను చెప్పినట్లు వింటే, జీవితం వేరేగా ఉండేదేమో అని ఇంతకింత పశ్చాత్తాప పడవా? ఇప్పుడయితే ఎట్లీస్ట్ పూర్తి ప్రయత్నం చేసానని ఒక సంతృప్తన్నా ఉంది. ఇంతకంటే ఇంకో ఛాయిస్ లేదు., జరిగిన సంఘటనలకు నీ మీద కర్తృత్వం వేసుకుని బాధపడుతుంటే ప్రస్తుత కర్తవ్యం నుండి విమూఢత రావడం తప్ప మరేమీ లాభం లేదు. నాకు అప్పుడు ఏదీ మంచిదనిపిస్తే అదే చేసాను అని ఒక దృఢ సంకల్పం తెచ్చుకో. ఇదంతా విధి ఆడుతున్న వింత ఆటగా స్వీకరించు. ఇక్కడ నుంచి నాజీవితంలో అంతా మంచి జరుగుతుంది. అంతా బావుంటుంది. నా నిర్ణయాలన్నీ భవిష్యత్తు కి చక్కటి బాట వేస్తాయి. అని పాజిటివ్ గా ఆలోచించు. ఇది నీకు హెల్ప్ ఫుల్ అవుతుంది కానీ నేనే నా జీవితాన్ని నాశనం చేసుకున్నాను అని మార్చలేని గతం గురించి తీవ్రంగా ఆలోచిస్తే డిప్రెషన్ లోకి వెళ్ళడం తప్ప ఏమీ లాభం లేదు. అది నీకు ఆ పిల్లలకి కూడా మంచిది కాదు. అతనంటే అప్రాచ్యుడు కాబట్టి వాళ్ళ విలువ తెలీలేదు. కానీ నువ్వలా కాదు కదా! చక్కగా వాళ్ళని బాగా పెంచుకో! రేపటి సూర్యోదయం నీది. నువ్వు కొత్త చరిత్రకి శ్రీకారం చుడతావని నా నమ్మకం. నాకు తోచింది, తెలిసింది చెప్పాను. ఇక ఆపై నీ ఇష్టం. నీ మంచి కోరే వాళ్ళెవరైనా ఇదే చెప్తారు అని నా స్ట్రాంగ్ ఫీలింగ్!"

మేడమ్! జరిగిన దానికి ఆ పైవాడి మీదో, విధి మీదో కోపగించు కోకుండా, దుఃఖ పడకుండా ఉండడం చాలా కష్టం. కానీ దాని వలన నాకు, పిల్లలకు హాని జరుగుతుందని ఎప్పటికప్పుడు జ్ఞాపకం తెచ్చుకుంటూ దాని లోంచి పైకి రావాలి. ప్రయత్నిస్తాను మేడమ్! ఎప్పుడయినా నా కంట్రోల్ లో లేని అవస్థ వస్తే మీ దగ్గరే మళ్ళీ రిఫ్రెష్ అవుతాను. ఇంత చికాకైన జీవితంలో మీలాంటి మంచి స్నేహితురాలనండి, గైడనండి. ఒక శాంతి స్థానాన్ని ఆ భగవంతుడిచ్చాడు. అందుకు ఎన్ని కృతజ్ఞతలు చెప్పుకోవాలి నేను? ఎంతో ఆర్ద్రంగా అంది

తను మాట్లాడడం అయిందో లేదో కాలింగ్ బెల్ మోగింది. రజని లేస్తుంటే ఆపి నేను వెళ్ళాను. తలుపు తీస్తే రఘు ఉన్నారు. టిఫిన్ ఇచ్చేసి "ఇక్కడే నా ఫ్రెండ్ ఉన్నాడు. కలిసి ఇరవై నిమిషాల్లో వస్తాను. రెడీ గా ఉండగలవా? "అన్నారు." సరే!" అన్నాను. తను ఉంటే రజని ఫ్రీ గా

# విధి విన్యాసం

మాట్లాడలేదేమో అని ఆయన వెళ్ళి పోయారని అర్ధమయింది.

" ఎవరు మేడమ్? నేను రానా?" రజని లేచి రాబోతుంటే వారించాను ."వద్దులే. సర్ వచ్చారు. మనకి టిఫిన్ తెచ్చారు. ఓ పావుగంటలో వస్తానన్నారు. ఈ లోపల మనం తినేస్తే.". అన్నాను.

"అదేంటి మేడమ్! ఇక్కడకి వచ్చాక నేను చేసి పెట్టాలి, లేదా నేనే తెప్పించాలి. అక్కడ నుండి సార్ తేవడమేమిటి? అయినా ఆయనను అలా బయటనుంచి పంపేసారేమిటి? అని గొడవ చేసింది. ఇప్పుడలాంటి ఫార్మాలిటీస్ ఏమిటి? ప్రత్యేకంగా ఏమీ ఇబ్బంది పడలేదు. దారిలో వెహికల్ ఆపి తేవడమే కదా! నన్ను తీసికెళ్ళడానికి వచ్చినపుడు వస్తారులే ". అని సమర్ధించేసాను. ఇద్దరం కలిసి టిఫిన్ చేసాం. అయిపోయాక అడిగాను. వాట్ నెక్స్ట్? ప్లాన్ ఏమిటి? అని.

ఈ మధ్య అంతా పిల్లల చదువు బాగా డిస్టర్బ్ అయిపోయింది. వాళ్ళని ఈ సంవత్సరం కేంద్రీయ విద్యాలయ లో జాయిన్ చేస్తాను. అక్కడికి దగ్గర్లోనే ఇల్లు తీసుకుంటాను. నేనే ఎంత దూరమయినా తిరుగాలని అనుకుంటున్నాను. ధన్య కొంచెం పెద్దదయింది. ఫర్వాలేదు. స్కూల్ నుంచి నేనొచ్చే లోపల ఇంటికొచ్చి స్నాక్స్ తిని మళ్ళీ ట్యూషన్ కి వెళ్ళే వరకు తను మేనేజ్ చేయ గలదు. నేను వెళ్ళాక నేను చూసుకుంటాను. ఇక నుంచి "ఆ మనిషి" టెన్షన్ ఉండదు. జీవితాన్ని వేరేగా డిజైన్ చేసుకోడానికే ప్రయత్నం చేస్తాను. ప్రామిస్! అంది. కొంచెం మామూలుగా అయిందనిపించింది. " విష్ యు ఆల్ ది బెస్ట్ రజని. ఎటువంటి అలజడులు లేకుండా నీ జీవితం ప్రశాంతంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను." అన్నాను. ఈ లోగా రఘు వచ్చారు. ఆయన రజనీని పలకరించి చాలా డిప్లమాటిక్ గా మాట్లాడారు. "విశేషాలన్నీ మేడమ్ గారికి చెప్పాను సర్! భవిష్యత్తు లో మళ్ళీ మీలాంటి ఆత్మీయులకి దూరంగా అజ్ఞాతవాసం చేసే అవస్థ పట్టదనే ఆశిస్తాను." అంది." నీ ఆత్మ విశ్వాసమే నీకు శ్రీరామ రక్ష రజనీ!" ఆయనకూడా తనని బ్లెస్ చేసారు. ఆ తరువాత మేము బయలు దేరిపోయాం. తను వాళ్ళ అమ్మగారింటికి వెళ్ళిపోయింది. రజని గురించి విన్నాక "పోనీలే! ఇప్పటికయినా తలకడుగుకున్నట్లయింది. వెధవ పోరు తీరింది. ఆ పిల్లకి ఇక ముందు అంతా మంచే జరగుతుందని జరగాలని ఆశిద్దాం" అన్నారు.

ఆ వేసవి సెలవుల లోనే రజని ఇల్లు చూసుకుని మారిపోయింది. సెంట్రల్ స్కూల్ కి చాలా దగ్గరగా పిల్లల కెటువంటి ఇబ్బంది లేకుండా! ఇల్లు మారాక ధన్యని, నిధిని తీసుకుని అంజుని, బాబుని చూడటానికి వచ్చింది. తను వస్తోంది అనగానే అంజుకి, రేణుకి, డివోర్స్ తప్ప మరో మార్గం లేని తన పరిస్థితి చెప్పాను. మా ఇద్దరి మధ్య ఇప్పుడు ఎటువంటి రహస్యం లేకపోవడం అనే హాయిని తను అనుభవిస్తున్నట్లు అనిపించింది. రేణు వచ్చి కాస్త సంకోచంగా తన దగ్గర నిలబడి థాంక్స్ మేడమ్! అంది. రజని తనతో చేయి కలిపి నువ్వు సరి అయిన రీతిలో స్పందించి నందుకు నేనే నీకు థాంక్స్ చెప్పాలి. అంతే కాదు. మేడమ్ గారి దగ్గర నేను ఓపెన్ అవడానికి ఒక ట్రిగ్గర్ పాయింట్ నువ్వే! ఆ సంఘటన అందరికీ అన్ని రకాలుగా మేలే చేసిందనుకో! బాగా చదువుకో! క్యాంపస్ సెలక్షన్స్ లో మంచి జాబ్ కొట్టి, మా అందరికీ మంచి ట్రీట్ ఇవ్వాలి. సరేనా? "అంది. ఆ రోజు బాగా గడిపి రజని వెళ్ళి పోయింది.

ఇక అక్కడి నుండి మా మధ్య రాకపోకలు బాగానే జరుగుతుండేవి. పాపాయికి మూడో నెల వెళ్ళిపోతుందనగా బాలసారె చేసాం. వేద్య అని పేరు పెట్టారు. బాలసారె కి వచ్చిన శివ ఉంటుండగానే వాడి సహాయంతోనే అంజుని, పాపని హైదరాబాద్ దిగబెట్టాం. భగవంతుని కరుణ వలన దానికి హెల్త్ లో ఎన్ని

# విధి విన్యాసం

ఇష్యూస్ వచ్చినా మొత్తానికి తల్లీ, పిల్ల ఇద్దరినీ క్షేమంగా వాళ్ళ ఇంటికి చేర్చ గలిగాం. మా జీవితంలో అంజుని పురిటికి తీసుకుని వచ్చిన దగ్గరనుంచి మళ్ళీ వాళ్ళింట్లో దింపే వరకూ మా మనసులలో శాశ్వతంగా ఒక మంచి అధ్యాయంగా నిలిచి పోయింది.

రోజులు ప్రశాంతంగా జరిగి పోతున్నాయి. రజని, నేను అడపాదడపా కలుస్తూనే ఉన్నాం. ఓ సారి కలిసినపుడు “ఏమిటి విశేషాలు రజని ? “అంటే ఏముంది మేడమ్! అంతాతెల్లవారి లేచిన దగ్గరనుంచి పడుకోబోయే వరకూ పరుగే పరుగు! అంది గొంతులో కాస్త విసుగు కనిపించింది. “అంతా రొటీన్! రొటీన్! ఇంక అంతకంటే చెప్పడానికి ఏముంది? “అంది. “ఎంత అదృష్టమో

కదా? ఏ అలజడి లేకుండా రొటీన్ గా రోజులు గడవడం! ప్రతీ రోజు నీ శక్తికి మించిన అలజడిని భరించిన నీకు నేను చెప్పాలా?” అన్నాను. తను కొంచెం షాక్ అయి ఆలోచనగా ఉండిపోయింది. “ధన్య, నిధి ఎలా చదువుతున్నారు? వాళ్ళ చదువు విషయం లో నిశ్చింతగా ఉన్నావా?”అడిగాను.

“ఆ... మేడమ్! ధన్య ని అసలు తిరిగి చూడక్కరలేదు. అంత బాగా దాని చదువు అదే చూసుకుంటుంది. ఎప్పుడో నా సహాయం అడుగుతుంది. నిధిని మాత్రం దగ్గరే ఉంచుకుని చూడాల్సిందే! వాళ్ళ క్లాసులలో వాళ్ళకి మంచి గుర్తింపు ఉంది. ఫస్ట్, సెకండ్ రాకపోయినా నేను వర్రీ కాను. ఎందుకంటే ఫస్ట్ ర్యాంకర్ కి వీళ్ళకి మార్కుల్లో పెద్ద తేడా ఉండదు. అది చాలు. పిల్లలని మరీ హైరాన పెట్టడం నాకు ఇష్టం ఉండదు” అంది ప్రసన్నంగా. మరి చూసావా? ఏ విశేషాలు లేవన్నావు. ధన్య నీ సహాయం లేకుండా చదువుకోవడం, నిధి నీ సహాయంతో చదవడం రెండూ విశేషాలు కాదా? ఇన్నాళ్ళు అసలు ఆ చిన్న ప్రాణాలు జరుగుతున్న సంఘటనలకు ఎంత కొట్టుకుపోయాయో? ఒక స్కూల్ లో కంటిన్యూ గా కూడా చదివించ లేక పోయినా వాళ్ళు ఇంత బాగా పికప్ అయ్యారంటే నిన్ను నువ్వు అభినందించుకోవలసిందే! అన్నాను.

“నిజమే మేడమ్! ఒకోసారి ఎందుకో అలా విరక్తిగా ఉంటుంది. అన్నట్లు మళ్ళీ దెబ్బలాడద్దు చెప్పడం మరిచి పోయానని. నాది ఇంగ్లీషు యమ్.ఏ ఫస్టియర్ అయిపోయింది. 56%. పెద్దగా రాలేదు.” అంది కాస్త నిరాశగా!

“బాగానే వుంది. నువ్వు చెప్పేవన్నీ విశేషాలే! కానీ వాటి బలం తగ్గించి చెప్తున్నావు. ఇటు ఉద్యోగం, అటు పిల్లలు, సంసారం, అన్నీ బ్యాలెన్స్ చేస్తూ, ప్రైవేట్ గా చదివి 56% తెచ్చుకోవడం విశేషం లేదు, కాదు అంటున్నావు. అసలు స్వీట్ తెచ్చి, ఇచ్చి చెప్పాల్సిన మాట. ఇలా చెప్పావు. సరే నేనే స్వీట్ చేసి పెడతానుండు.” అన్నాను ఉత్సాహంగా! “ఎందుకు మేడమ్! ఇప్పుడవన్నీ? నాకేదో సాధించేసానని ఫీల్ లేదు.” అంది నిరాసక్తంగా! నేను వినలేదు. కొద్దిగా క్యారెట్ హల్వా చేసి పెట్టాను. “ఇది నీకు ఇష్టమని ఎప్పుడో చెప్పిన

గుర్తు ఉంది. తిని చూడు. పిల్లలకి బాక్స్ లో పెట్టి ఇస్తానులే! వాళ్ళని తీసుకు రాకుండా

ట్యూషన్ కి పంపి వచ్చావాయె! అన్నాను నిష్ఠూరంగా!”

“ధన్య పెద్దదవుతోంది మేడమ్! దానికి ఇప్పటికే వయసుకి మించిన జ్ఞానం ఉంది. మీ దగ్గర నేనేదైనా బరెస్ట్ అయితే అది ఎలా ఫీల్ అవుతుందో అన్న భయం కొద్దీ తీసుకు రాలేదు.” “ముందు నువ్వునేనిచ్చిన స్వీట్ సంతోషంగా తిని నీ సక్సెస్ ని ఎంజాయ్ చేసే మూడ్ లోకి వస్తే తప్ప నేనేం మాట్లాడను.’ అన్నాను కాస్త అలుకగా!

“సారీ! మేడమ్! ఇంక కంప్లైంట్ లేదు. మీరింతలా చెప్పాక ఇక వేరే ఆలోచనే లేదు. మరి మీరూ తెచ్చుకోండి” అంది. ఇద్దరం స్వీట్ తిన్నాం. అయిపోయాక అడిగాను “చెప్పు ఏం జరిగింది?

ఫ్యామిలీ సీరియల్

# విధి విన్యాసం

ఎందుకు మళ్ళీ డిస్టర్బ్డ్ గా కనిపిస్తున్నావు? ఏమయింది? ఏంలేదు అని బుకాయించకు. నువ్వు మాట్లాడింది ధన్య వినకూడదని నువ్వనుకున్నావంటే ఖచ్చితంగా ఏదో విషయం ఉంది. అభిమానించే వాళ్ళ దగ్గర పైకి చెప్తే కాస్త మనసు తేలికవుతుంది.” అన్నాను.

రజని ఎప్పుడూ లేనిది మాటలకోసం తడుముకుంటున్నట్లు ఉంది. “మనిషికి బతకాల్సిన అవసరం, బతకాలన్న కోరిక ఉన్నపుడు ఎవరో బలవంతంగా చంపేయడానికి ప్రయత్నిస్తుంటే బతికి బయట పడితే చాలనిపిస్తుంది. కానీ ఆ టెన్షన్ వదిలి బతుకులో పడ్డాక కొన్నాళ్ళు బాగానే ఉంటుంది. కానీ తరువాత ఇంకొంచెం కంఫర్ట్, ఇంకొంచెం రిలీఫ్ కావాలనిపిస్తుంది. ప్రస్తుతం నా పరిస్థితి అదే! అతని నుంచి విడి బతికితే చాలని ప్రయత్నించాను. ఇప్పుడు ఇంత భారము మోయడానికి ఈ భుజాలు అలసిపోతున్నాయి. ఉప్పు ఉందా? పప్పు ఉందా? లేదా? గేస్ బిల్లు, కరెంటు, బిల్లు, ఫోన్ బిల్లులు ఏ డేట్స్ లోగా కట్టాలి? పిల్లల ఫీజులు, పుస్తకాలు, వాళ్ళ పరీక్షలు, ఆరోగ్యాలు, హాస్పిటల్స్, బ్యాంకు పనులు, లోన్ తీర్చకోవడం ఇంకో పక్క స్కూల్ ఒత్తిడులు ఇవన్నీ తట్టుకోలేక పోతున్నాను. కొంచెం విశ్రాంతి కావాలనిపిస్తోంది. డాడీ ఆయనకి అనిపించినపుడు తప్ప నాకు అవసరం ఉందని ఫోన్ చేసినా రారు. అమ్మ ఆయనని దాటి రాదు. అన్నయ్య తొందరలో ఇండియా వస్తాడని విన్నాను. అన్నయ్య వస్తే కాస్త పరిస్థితిలో మార్పు వస్తుందేమో మరి చూడాలి. అసలు రిలాక్సేషన్ అనేది లేకుండా ఇలాగే జీవితాంతం ఒంటరి పోరాటం చేస్తూ పని చేయాలి అనే ఊహ చాలా భయపెడుతోంది. జీవితం అంటే విసుగు వస్తోంది. ఎన్నాళ్ళు ఇలా? వై మి? అనే ప్రశ్న వద్దనుకున్నా వస్తోంది.” తనకి తను, తనలో తాను మాట్లాడు కుంటున్నట్లుగా చెప్పుకు పోతున్న రజనీని సాలోచనగా చూసాను.

“రజనీ! ఒకరి బాధతో ఇంకొకరిది పోల్చి చెప్పడం అనేది చాలా నాన్సెన్స్ అనిపిస్తుంది నాకు. ఎవరి ఇబ్బంది, కష్టం వాళ్ళకే తెలుస్తాయి. వాళ్ళని చూడు. వాళ్ళకంటే నువ్వు బావున్నావని పక్కవాళ్ళు చెబితే చిరాకు చిందులేస్తుంది. కానీ, మనం అలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నపుడు ఖచ్చితంగా అలాంటి వాళ్ళతో కాసేపు మాట్లాడాలి. ఒకే విధంగా వెళ్ళిపోతున్న ఆలోచనలలో మునిగి పోకుండా పైకి మనంతట మనమే రావాలి. అందరికీ భగవంతుడు అన్నీ ఇవ్వడు. నేను కెరియర్ ని వదిలేసికూడా ఆయన దగ్గరే ఉండాలనుకున్నాను. కానీ కుదరలేదుగా! ఒకటి కాదు, రెండు కాదు, పదిహేను సంవత్సరాలు ఇద్దరం విడిగా ఉన్నాం. నాకే ఎందుకు ఇలా జరిగింది అని ప్రశ్న వేసుకుని, నన్ను నేను వేధించుకుంటే ఈ సంసారంలో పనులు ఇలా జరిగి ఉండేవి కావు. నిరాశ పడలేదనను కానీ ఎప్పటికప్పుడు అందులోంచి ప్రయత్నించి పైకి వచ్చాను. ఎందుకంటే నేను ఆ నిర్ణయం తీసుకున్నది పిల్లల భవిష్యత్తు కోసం. ఆ లక్ష్యం వైపు ప్రయాణం సాగుతున్నంత సేపు నాకే ఎందుకు? అని ప్రశ్నించుకోకూడదు. ఇంతా ఆయనని వదిలి వచ్చాక పిల్లలు వృద్ధి లోకి రాకపోతే మా గతి ఏమిటి చెప్పు. అలాగ జరగనందుకే ఆ భగవంతునికి ఎన్నో నమోవాకాలు చెప్పుకున్నాను.” ఒక్కక్షణం ఆగాను. తను నా మాటలకి ఎలా రియాక్ట్ అవుతోందో అని చూసాను.

(ఇంకా ఉంది )

వాస్తవ కథ

# ఆవు-పులి

ఈదరశ్రీనివాస రెడ్డి



విశాఖపట్నం ట్రాన్స్ఫర్ అయ్యి రెండు నెలలు కావస్తోంది.
ఈ రెండు నెలల్లో సరైన ఇల్లు దొరకకపోవడంతో హైదరాబాద్ నుండి ఫ్యామిలీని విశాఖపట్నానికి మార్చడం కుదరలేదు. గట్టిగా వెతికితే ఇల్లు దొరికేదేమో,కాని కొత్త ఆఫీసు, కొత్త బాసు కావడంతో పని ఒత్తిడి కాస్త ఎక్కువ ఉండటంతో ఇల్లు వెతకడం కుదరక ఆఫీసు గెస్ట్ హౌస్ లోనే ఇంతకాలం నెట్టుకుంటూ వచ్చాను.

ఇంటిదగ్గర ఫామిలీతో ఉన్నంత కాలం ఆదివారాలు, సెలవు రోజులలో కూడా ఇంటి పనులతో క్షణం కూడా తీరిక ఉండేది కాదు, కానీ ఇప్పుడు ఒక్కడినే ఉండడంతో ఆఫీస్ అయిన తర్వాత సాయంత్రాలు, ఆదివారాలు ఏమి తోచక రామకృష్ణ బీచ్ లో కాలక్షేపం చేయడం నేర్చుకున్నాను.ఈ రెండు నెలల్లో దాదాపుగా రోజు మార్చి రోజు రామకృష్ణ బీచ్కి వస్తూనే ఉన్నాను, ఆ అమ్మాయిని కూడా వచ్చినప్పుడల్లా చూస్తూనే ఉన్నాను.

బీచ్ రోడ్డు పక్కన పేవ్మెంట్ మీద సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన సిమెంటు బెంచి లో కూర్చుని రోడ్డు మీద వచ్చి పోయే జనాలను పరీక్షిస్తూ అప్పుడప్పుడు తల వెనక్కి తిప్పి సముద్రం వైపు చూసేది. సముద్రం కేసి చూసినప్పుడల్లా నా వంకే చూస్తున్నట్లు అనిపించేది.

మొదట్లో నన్ను కాదేమో అనుకుని సరిపెట్టుకునే వాడిని కానీ, పదేపదే తన కళ్ళతోనే పరిచయం నవ్వులు విసిరుతుంటే నేను కూడా కళ్ళతోనే పలకరించటం మొదలుపెట్టాను. అలా మా మధ్య మొదలైన పరిచయం ఓ పది రోజులు పోయేసరికి పెదవులు విచ్చుకునేదాకా ఎగబాకింది.

వైజాగ్ వచ్చిన మొదటి నెలలో పని ఒత్తిడితోనే సరిపోయి ఇంటి గురించి గాని ఇతర ఏ ఆలోచనలూ కూడా నా దరి చేరలేదు. కానీ నేను మనిషినే కదా? ఆ అమ్మాయి పరిచయమైన దగ్గర నుండి నాలో ఏవో ఏడ తెగని దాగుడుమూతలు, అందరిలా నాలోను సాగే ఊగిసలాట, ఎవరికి వారికే అనుభవంలోకి మాత్రమే వచ్చే ఎడబాటు. మనసును ఎంత కట్టి పడేద్దాం అనుకున్నా కూడా ప్రతిక్షణం కళ్ళల్లో ఆమె విసిరిన నవ్వుల వెలుగులే కనిపడసాగాయి.

ఆరోజు కొద్దిగా ధైర్యం చేసి ఆమె కూర్చున్న సిమెంట్ బెంచ్ మీదే ఒక పక్కగా నేనూ కూర్చున్నాను. సముద్రపు గాలులకు ఆమె నల్లటి కురులు నాకు తగిలీ తగలనట్లు తగులుతూ మనసులో కోరికలను రెచ్చగొడుతున్నాయి.

“ఇలాంటప్పుడే వేడివేడి కాఫీ ఒక కప్పు తాగితే మనసు ఇంకా హాయిగా ఉంటుంది”అని నాలో నేను అనుకున్నానో, బయటకు

వాస్తవ కథ

# ఆవు-పులి

అన్నానో తెలియదు గానీ

“నాకు తాగాలని ఉంది” అంటూ నా వైపు చూస్తూ లేచి నిలబడి ముందుకు అడుగులు వేసింది

ఇంత త్వరగా నాతో మాటలు కలుపుతుందని ఊహించని నేను మౌనంగా ఆమెను అనుసరించాను

బీచ్ ఎదురుగా ఉన్న కాఫీ కెఫోకి



నడుచుకుంటూ వెళ్లి తనకు బాగా తెలిసిన ప్రదేశం అన్నట్లు ఒక మూలగా వేసిన కుర్చీలో కూర్చుంది. కాస్త బిడియంగా ఆమెకు ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాను.

ఇంతలో “ఆర్డర్ చెప్పు అక్కా” అంటూ ఒక కుర్రాడు మాకు ఎదురుగా వచ్చి నిలబడ్డాడు. అక్కడ ఉన్న వాళ్ళందరూ

ఆమెకు పరిచేయస్తులలాగానే ఉన్నట్టున్నారు. నాకే ఏదో కొత్తగా ఉంది. పెళ్లయి ఆరేళ్లు గడుస్తున్నా కూడా ఇంతవరకు వేరే ఆడదానితో ఇలా కూర్చుని మాట్లాడింది లేదు.

రెండు కాఫీ ఆర్డర్ ఇచ్చి, నా వైపే చూస్తూ “మీ పేరు చెప్పారు కాదు” అడిగింది

నా అసలు పేరు చెప్పాలా వద్దా అనిఒక నిమిషం తటపటాయించి “వాసు” అంటూ ముక్తసరిగా జవాబు ఇచ్చాను.

నా జవాబుకు ప్రతిస్పందనగా ఆమె పెదవులపై ఓ చిరునవ్వు మెరిసీ మెరవనట్లు మెరిసి మాయమైంది.

ఆ నవ్వు నేను అబద్ధం చెబుతున్నానని నన్ను వెక్కిరిస్తున్నట్లు అనిపించింది

ఇంతలో కాఫీ రావటంతో ఇద్దరం మౌనంగా కాఫీని రుచి చూడసాగాము. కాఫీ తాగుతున్న అంతసేపు ఆమె రెండుకళ్ళూ నన్నే వేటాడసాగాయి.

వాటి నుండి తప్పించుకోటానికి ప్రయత్నిస్తూ, కాఫీ వంక చూస్తూ” మీ పేరు..”అంటూనసిగాను

నా మాటలు వినపడనట్లు, “ఇంతకీ మీరేం చేస్తుంటారు” అడిగింది

సమాధానం చెప్పడం ఇష్టం లేక, కాఫీ తాగడం పూర్తవడంతో లేచి నిలబడ్డాను, బిల్లు చెల్లించడానికి జేబులో చెయ్యి పెడుతూ

బిల్లు చెల్లించి కేఫ్లో నుండి బయటకు వచ్చే లోపు ఆమె రోడ్డుమీద నిలబడి వచ్చే పోయే వాళ్లని గమనించ సాగింది.

వాస్తవ కథ

# ఆవు-పులి

నా రాకను గమనించి "కాసేపు అలా నడుద్దామా?" అంది

పరాయి స్త్రీ పక్కన నడుచుకుంటూ వెళితే ఆఫీసులో వాళ్ళు ఎవరైనా చూస్తే ఏమవుతుందో అని లోలోపల ఆలోచిస్తూ ఉండగానే ఆవిడ నా సమాధానం కోసం ఎదురు చూడకుండా నాలుగు అడుగులు ముందుకేసింది, నాకు ఆమెను అనుసరించక తప్పలేదు

అప్పటికే చీకటి పడుతుండడంతో ఎవరూ చూడరులే అనే ధైర్యంతో గబగబా అడుగులు వేసి ఆమె పక్కకు చేరాను

నాలుగు అడుగులు కలిసి నడిచిన తర్వాత, "ఇంతకీ మీరేం చేస్తారో చెప్పలేదు" అని మళ్ళీ అడిగింది

"బిజినెస్ .."అంటూ మరోసారి అబద్ధం చెప్పాను

నేను చెప్పిన జవాబు నమ్మిందో లేదో గాని"విశాఖపట్నానికి మీరు కొత్తా?" మళ్ళీ అడిగింది

ఆమె అడుగుతున్న ప్రశ్నలు కాస్తంత చికాకుగా ఉన్నా, ఆమెతో కలిసి నడవడం మాత్రం ఏదో కొత్త అనుభూతిని ఇస్తోంది

"అన్నీ నన్నే అడుగుతున్నారు, మీ గురించి చెప్పలేదు?" అంటూ ఈసారి నేను ప్రశ్నించాను

"చెప్పడానికి ఏముంది, నన్ను చూస్తే మీకు అర్థం కావట్లేదా ఎటువంటి దాన్నో" అంటూ జవాబిచ్చింది

ఆమె జవాబులో ఎన్నో అర్థాలు స్ఫురించాయి. వాటిలో నాకు నచ్చింది ఏదో ఏరుకోమన్నట్టుంది.

మరో మాట మాట్లాడకుండా మౌనంగా నడవడం మొదలు పెట్టాను

ఒక నిమిషం తర్వాత తనే," ఒక వెధవను నమ్మి ఇంట్లో నుంచి బయటకు వచ్చాను. వాడికి కావలసింది నేను కాదని నాతో తెచ్చుకున్న డబ్బు ,నగలని తెలిసేటప్పటికి, వాడు వాటితో జెండా పీకేసాడు. మోసపోయానని తెలిసి ఇంటికి తిరిగి వెళ్ళలేక ఆత్మహత్య చేసుకుందాం అనుకున్నాను.

కానీ అప్పటికే నా కడుపులో పెరుగుతున్న బిడ్డను చంపుకోలేక ఆ ప్రయత్నం మానుకున్నాను" చెపుతూ ఆగింది

"మరి మళ్ళీ పెళ్లి చేసుకోలేదా?" ఆసక్తి ,హేళన కలగలిపి అడిగాను. ఎందుకంటే ఇలాంటి కథలు చాలా వినుంటాను కాబట్టి

నా అంతరార్థం అర్థమైందో ఏమో ఆమెకి" ఏం మీరు చేసుకుంటారా?" అంటూ ప్రశ్నించింది

నాకు అప్పటికే పెళ్లి అయిందని చెప్పడానికి నోటి దాకా మాటలు వచ్చినా ,ఎక్కడ చులకన అయిపోతానో అని చెప్పటం ఇష్టం లేక నోట్లో మాటలు నోట్లోనే కుక్కేసుకున్నాను

"అలా అని కాదండీ ,ఏ తోడు లేకుండా బిడ్డతో ఎలా బతుకుతున్నారోనని" అంటూ నసిగాను.

"తోడు లేకపోవడం ఏమిటండీ? ఆడది కోరుకోవాలి కానీ రోజుకో మగాడు తోడు వస్తాడు అడక్కుండానే, ఈరోజు మీరు వచ్చినట్లు" అంటూ నా వంక చూసింది

ఒక్కసారిగా ఆమె అన్న మాటలకు సిగ్గుతో చచ్చిపోయాను. ఆమె ముఖంలో చూడలేక తలదించుకుని అడుగులు వేయటం మొదలు పెట్టాను

ఉన్నట్టుండి," ఆకలిగా ఉంది ఏదైనా తిందామా? అడిగింది

"దగ్గర్లో రెస్టారెంట్ ఉంది వెడదామా?" జేబులు తడుముకుంటూ అన్నాను

జేబులో నోట్ల కట్టలు మెత్తగా తగలడంతో, ధైర్యంగా రోడ్డు మీద పోతున్న ఆటోని ఆపాను. నాకన్నా ముందే ఆటోలో ఎక్కి తనే

వాస్తవ కథ

# ఆవు-పులి

ఒక రెస్టారెంట్ పేరు చెప్పింది. ఆమె పక్కన కూర్చుని ఆటలో ప్రయాణించడం చాలా ఎక్సైటింగ్ గా ఉంది. ఆమె మాత్రమే ఏమీ పట్టనట్లు ఎలా కాస్త బయటకు పెట్టి చల్లగాలిని పిలుస్తోంది.

రెస్టారెంట్ దగ్గర దిగగానే," చాలా ఆకలిగా ఉందండీ" అంటూ లోపలికి అడుగు పెట్టింది. ఆ మాటలు అంటున్నప్పుడు ఆమె కళ్ళలో నీళ్లు కనపడ్డాయి

ఎప్పుడు తిన్నదో ఏమో ?ఆమె పరిస్థితి చూసి జాలి వేసి, "సరే పదండి లోపలికి వెళ్దాం" అంటూ లోపలికి నడిచాను

నేను ఆర్డర్ ఇచ్చేలోపే, ఒక దమ్ బిర్యాని, ఒక ప్రాన్స్ కర్రీ, నాలుగు రోటీలు,ఒక చేపల పులుసు,ఒక థమ్సప్ ఆర్డర్ ఇచ్చేసి నా వంక చూసింది ఇక మీ వంతు అన్నట్లు

"రెండు రోటీ, ఒక చికెన్ కర్రీ" అంటూ నేను కూడా ఆర్డర్ ఇచ్చి ఆమె వైపే చూస్తూ కూర్చున్నాను

"ఏమిటి అలా చూస్తున్నారు? నా పరిస్థితి చూస్తుంటే మీకు జాలేస్తోందా? నిజానికి ఈ పని నాకు ఇష్టం లేదు, కానీ వేరే ఆధారం కూడా లేదు. నా బిడ్డను బతికించుకోవడానికి ఇంతకంటే మార్గం కనబడలేదు" అంటూ తలదించుకుంది.

"బతకడానికి ఇదొక్కటే కాదుగా, చాలా మార్గాలు ఉన్నాయి. దిక్కు లేని వాళ్ళందరూ ఇలాగే బ్రతుకుతున్నారా?" కొద్దిగా ధైర్యం తెచ్చుకుని ప్రశ్నించాను

"మీరన్నది నిజమే కానీ, నా దగ్గర ఉన్నదీ ప్రతి ఒక్కరూ కోరుకునేది అదే అయినప్పుడు ఈ మార్గం ఎంచుకుంటే తప్పు ఏమిటి అనిపించింది. మీరు కూడా అదే కదా నా నుంచి కోరుకుంటోంది" అంటూ జవాబు ఇచ్చింది

ఆ జవాబు నా చెంప చెళ్ళు మనిపించింది. ఆ నిమిషాన అక్కడి నుంచి లేచి వెళ్ళిపోదాం అనుకున్నాను. కానీ ఎంతైనా మాగాడిని కదా కోరిక తీరకుండా అక్కడినుండి పోబుద్ది కాలేదు.

ఇంతలో సప్లయర్ ఆర్డర్ చేసినవన్నీ తీసుకురావడంతో, వాటన్నిటినీ తన ముందు పెట్టుకుని ఆబగా తినటం మొదలుపెట్టింది. ఆమె ఆకలి చూస్తూ ఉంటే రెండు మూడు రోజుల నుంచి అన్నం తిన్న దానిలా అనిపించలేదు. నేను తెప్పించుకున్న రోటీలు కూడా ఆమెకే పెట్టి అలా చూస్తూ ఉండిపోయాను.

"మీరేం అనుకోను అంటే, ఇంకొక బిర్యాని ఆర్డర్ ఇస్తాను"వేళ్ళు నాక్కుంటూ నా వంక చూసింది

నా జవాబు కోసం చూడకుండానే ఆర్డర్ ఇచ్చింది మరో బిర్యాని పార్సల్ చేయమని.

నేను జేబులు తడుము కోవటం చూసి," బిజినెస్మేన్ అన్నారు" అంటూ నా వంక ప్రశ్నార్థకంగా చూసింది

ఆమె అనుభవం ముందు నా అబద్దాలు తేలిపోతున్నాయనిపించింది..

ఫింగర్ బౌల్ లో చేతులు కడుక్కుంటూ, "మీరేమీ తినరా? ఆకలి వేయట్లేదా?" అంటూ అడిగింది

నాకు తిండి మీద ధ్యాస పోవట్లేదు. ఎప్పుడెప్పుడు నా కోరిక తీర్చుకుందామా అని ఉంది. కానీ బయటపడటానికి మర్యాద అడ్డం వస్తోంది.

"పర్లేదు లెండి, పెద్దగా ఆకలి లేదు, పదండి" అంటూ బిల్లుకు సరిపడా డబ్బులు టేబుల్ మీద ఉన్న ప్లాస్టిక్ పర్సులో పెట్టి పైకి లేచాను.

బిర్యానీ పార్సెల్ ప్యాకెట్ తీసుకుని తను నా వెనుక నడిచింది.

అప్పటికే ఆలోచనలతో మెదడు వేడెక్కి పోవటంతో రెస్టారెంట్

వాస్తవ
కథ

# ఆవు-పులి



బయట ఉన్న కిళ్ళి బంకులో ఒక సిగరెట్ కొని ముట్టించాను

ఆమె కూడా ,రెస్టారెంట్ బయట ఉన్న బేకరీలో నాలుగైదు రకాల బిస్కెట్ ప్యాకెట్లు,కేకులు, రెండు మూడు రకాల కూల్ డ్రింకులు తీసుకుని డబ్బులు నేను ఇస్తాను అన్నట్లు నా వైపు చూపించి ఆటో ఎక్కి కూర్చుంది.

ఆమె వాలకం చూస్తుంటే ,నామీద నాకే ఎందుకో జాలి కలిగింది. కోరిక మాట దేవుడెరుగు, ఈ రాత్రికి ఆమెకు అవసరమైనవి అన్ని నాచేత కొనిపిస్తున్నట్టు అనిపించింది.

బేకరీ వాడికి డబ్బులు చెల్లిస్తూ ఉంటే వాడు కూడా అదే అర్థం వచ్చేట్టు చూసిన చూపులు సూటిగా నా కళ్ళల్లో దిగబడ్డాయి.

ఆటో ఎక్కుతుంటే ఆటో డ్రైవర్ కూడా అవే చూపులతో నా వంక చూడటం మొదలుపెట్టాడు.ఆ చూపులకు అర్థం తెలియనంత పిచ్చివాడిని మాత్రం కాదు నేను.

ఆటో ముందుకు కదిలిన తర్వాత," ఏ హోటల్ కి వెళ్దాం" అంటూ నా వైపు చూసింది

ఆమెకు జవాబు ఇవ్వకుండా ఆటో బయట తలపెట్టి ఆలోచిస్తూ ఉండిపోయాను. అయిందేదో అయింది, ఆమెను ఇక్కడితో వదిలించుకుందామా? లేక పోతే ఈ రాత్రికి నా జేబులు ఖాళీ అవ్వటం ఖాయం అనిపించింది.

ఏమిటి ఆలోచిస్తున్నారు మీకు ఇక్కడ హోటల్స్ ఏమీ తెలియవా, "డ్రైవర్ తాజ్ రీజెన్సీ కి పోనివ్వు" అంటూ తనే ఆటో డ్రైవర్ కి ఆదేశం ఇచ్చింది మాహారాణిలా.

"తాజ్ రీజెన్సీ నా, అది ఫైవ్ స్టార్ హోటల్ కదా?" నా ప్రమేయం లేకుండానే నా నోట్లో నుంచి మాటలు వచ్చేసాయి. నా మాటలు విన్న దానిలా

"మరి, ఫైవ్ స్టార్ హోటల్కు కాకుండా , ఏ రైల్వే స్టేషన్ పక్కన లాడ్జికో వెళితే మీ పరువు ఏమికాను" అంటూ ఎదురు ప్రశ్నించింది

ఆమె మాటలు వింటూ ఉంటే ,పులి నోట్లో పడ్డ లేడీ పిల్లలా నా పరిస్థితి తయారయింది అనిపించింది. ఇక్కడ దాకా వచ్చిన తర్వాత వెనక్కి తగ్గడం కూడా అనవసరం అనిపించింది. ఆ కోరిక ఏదో తీర్చుకుని వెళ్ళమని నా అంతరంగం చెబుతోంది. ఇంక ఎక్కువ మాట్లాడడం కూడా అనవసరం అనిపించి మౌనంగా చీకట్లోకి చూస్తూ ఉండిపోయాను

దారి మధ్యలో ఆటో వేరే దారిలోకి వెళుతూ ఉండటం గమనించి, "ఇటెక్కడికి ఇది తాజ్ రీజెన్సీకి వెళ్లే దారి కాదే ?"అంటూ ప్రశ్నించాను

"మా ఇంటికి, ఇంటి దగ్గర కాస్త పని ఉంది. ఆ పని చూసుకుని హోటల్ కి వెళ్దాం" అంటూ జవాబిచ్చింది

" ఇలాంటి వాళ్ళకి ఇలాంటప్పుడు ఇంట్లో పనే ముంటుంది . నిజంగానే ఇంటి దగ్గర పని ఉందా లేక నన్ను ఇంటికి తీసుకెళ్ళి, నా ఒంటి మీద ఉన్న నగలు, వాచి అన్ని దోచుకుని వదిలి పెడుతుందా?" అనుమానంతో పాటు మొదటిసారి భయం కూడా వేసింది నాకు

ఈ ఆడ పులి ఈ రాత్రికి నా అంతు చూసేదాకా వదిలేటట్టు లేదనిపించింది. ఆలోచనలలో ఉండగానే ఆటో ఓ చిన్న పాతకాలం నాటి డాబా ముందు ఆగింది.

"ఇప్పుడే వస్తానంటూ, నా జవాబు కోసం ఎదురు చూడకుండా తను నా చేత కొనిపించిన బిరియాని, బిస్కెట్ ప్యాకెట్లతో గబగబా నడుచుకుంటూ ఇంట్లోకి వెళ్లింది.

ఒక పది నిమిషాలు తర్వాత తను ఇంట్లో నుంచి బయటికి వచ్చింది. తనతో పాటు ఒక ఆరేళ్ల పసిపిల్ల ఏడ్చుకుంటూ బయటకు రావడం గమనించాను. బహుశా ఆ పసిపిల్ల ఆమె వెంట పడుతుంటే వద్దని ఓదారుస్తున్నట్టుంది.

ఆ దృశ్యం నా కళ్ళల్లో మెదలాడుతుంటే చిన్నప్పుడెప్పుడో

వాస్తవ కథ

# ఆవు-పులి

చదువుకున్న ఆవు–పులి పాఠం గుర్తుకొచ్చింది. పులి దగ్గరికి వెళ్ళే ముందు తన దూడకు పాలిచ్చి వచ్చే ఆవులాగా ఆమె నాకు కనిపించటంతో ,ఒక్క క్షణం నా మీద నాకే అసహ్యం వేసింది.

ఇందాకటిదాకా నా మనసులో ఆమెను పులిగా ఊహించుకున్నాను, కానీ నిజమైన పులి నేనేనని తెలియజేసింది ఆ నిమిషం.

మనిషిలో కోరికల పులి పంజా విప్పితే మృగంగా మారతాడు అనటానికి నేనే ఒక ఉదాహరణ ఏమో అనిపించింది. గుండెల్లో ఏదో తప్పు చేశాననే భావన ఎగతన్నుకుంటూ వస్తూ ఉంటే ఆ బాధ భరిస్తూ ఆటోలో కూర్చోలేక చిన్నగా కిందకు దిగి నిలబడ్డాను.

పసిపిల్లను ఇంట్లోకి పంపించి, తలుపు దగ్గరగా వేసి,

చీరచెంగుతో కళ్ళు తుడుచుకుంటూ నా వైపు చక చకా నడుచుకుంటూ వచ్చింది

నేను ఆటో దిగి నిలబడటం చూసి,లేటయిందేమో ననుకుని" సారీ అండి మీకు ట్రబుల్ ఇచ్చాను, వెళ్దాం పదండి"అంది

మౌనంగా జేబులో నుండి మెత్తగా బొత్తిలా ఉన్న డబ్బులు బయటకి తీసి లెక్కపెట్టకుండా ఆమె చేతిలో పెట్టి వెనక్కి తిరిగి చూడకుండా ఆటో ఎక్కేసాను.

నా వెనకాలే ఆటో దగ్గరికి వచ్చి నన్ను చూస్తూ నిలబడింది.
నాకేం మాట్లాడాలో అర్ధం కాక "ఉంటాను.." అన్నాను ముక్తసరిగా

తన రెండు చేతులు జోడించి ,"మీలాంటి వాళ్ళు చాలా అరుదుగా ఉంటారు. మీరు నన్ను చూసినట్టు చూసే వాళ్లు చాలా తక్కువ మంది ఉంటారు. మీరు ఎప్పటికీ నాకు గుర్తుండిపోతారు" అంది

ఆ మాటలకు ఆమె ముఖంలోకి చూసే ధైర్యం లేక సిగ్గుతో తలవంచుకొని, ఆటోను ముందుకు పొమ్మన్నాను.

పదడుగులు ఆటో ముందుకు వెళ్ళిన తర్వాత వెనక్కి తిరిగి చూశాను, ఆమె అక్కడే అలానే నిలబడి నావైపు చూస్తోంది. దూరం నుంచి చీకట్లో ఆమె మొహం కనబడట్లేదు కానీ ఆమె ముఖంలో ఏమేమి భావాలు కదులుతున్నాయో, మెదులుతున్నాయో మాత్రం నా మనసుకు తెలుస్తోంది.

సమాప్తం


ఆధ్యాత్మికం



# ధర్మ సందేహాలు

సహస్ర వ్యాస కవి

## గోవుతో గృహప్రవేశం ఎందుకు చేయిస్తారో తెలుసా?



జీవితంలో సొంత ఇల్లు కట్టుకోవాలనే కోరిక ప్రతి ఒక్కరికి ఉంటుంది. సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడానికి ఎన్ని కష్టాలను పడటానికి అయినా సిద్ధపడతారు. ఊరు సొంత ఊరు అని చెప్పుకోవాలంటే సొంత ఇల్లు ఉండాలని భావిస్తారు. లేదంటే ఆ ఊరికి తాము పరాయివాళ్ళం అనే భావన కలుగుతుంది. అందువల్ల ప్రతి ఒక్కరు సొంత ఇల్లు ఉండాలని అంత ప్రాధాన్యత ఇస్తూ ఉంటారు.

ఇల్లు కట్టుకున్నాక బంధులను పిలిచి 'గృహప్రవేశం' చేస్తుంటారు. ఆ సమయంలో కొత్త ఇంటిలోకి ముందుగా గోమాతను తీసుకువెళ్లి మొత్తం ఇల్లంతా తిప్పుతారు. ఆ తర్వాతే ఇంటి యజమాని, కుటుంబ సభ్యులు ఇంటిలోకి వెళతారు. ఈ ఆచారం అనాదిగా వస్తుంది.

ఇక ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరూ తమ బంధు మిత్రులను ఆహ్వానించి 'గృహప్రవేశం' చేస్తుంటారు. గృహ ప్రవేశానికి ముందు ఆ కొత్త ఇంట్లో గోమాతను తిప్పడం మన ఆచారంగా వస్తోంది. గోవు సకలదేవతా స్వరూపంగా చెప్పబడింది. గోవుతో పాటే సమస్త దేవతలు వస్తారని శాస్త్రం చెబుతోంది. అందువలన నూతన గృహాల్లోకి గోవును ప్రవేశ పెట్టడాన్ని శుభసూచకంగా విశ్వసిస్తుంటారు. నూతన గృహంలో గోవు మూత్రం... పేడ వేసినట్లయితే మరింత శుభకరంగా భావిస్తుంటారు.

అయితే పట్టణాల్లో అపార్ట్ మెంట్ల సంస్కృతి ఎక్కువగా కనిపిస్తూ వుంటుంది. అందువలన బహుళ అంతస్తులు కలిగిన ఈ భవనాల్లోకి ఆవును తీసుకు రావడం కుదరదు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలనే విషయంగా చాలా మందికి సందేహం కలుగుతుంటుంది. లక్షలు ఖర్చుపెట్టినా ఆవు అడుగు పెట్టకుండా అయిందేననే అసంతృప్తి కలుగుతుంటుంది. అయితే శాస్త్రం ఇందుకు చాలా స్పష్టమైన సమాధానం చెబుతోంది.

బహుళ అంతస్తుల్లో గృహప్రవేశం చేసే వాళ్లు ... ఆ భవనం ప్రాంగణంలో ఆవు దూడలను అలంకరించి పూజించాలి. ఆవుదూడలకు అవసరమైన ఆహారాన్ని సమర్పించడమే కాకుండా, వాటి యజమానులను దక్షిణ తాంబూలాలతో సంతృప్తి పరచాలి. గోవు పేడను... మూత్రాన్ని తమ నివాస స్థలంలో చిలకరించవలసి వుంటుంది. ఈ విధంగా చేయడం వలన ఆవును నేరుగా ఇంట్లో తిప్పిన ఫలితం లభిస్తుంది.

★★★

పిల్లల కథ

# విజయ తంత్రం కథలు

## కోతి గంట



ఓ చిక్కటి అడవిలో, మను అనే ఒక నేర్పరి కోతి ఉండేది. ఒకరోజు, చెట్ల మధ్య ఊగిసలాడుతూ, ఉంటె బంగారం గంట ఒక కొమ్మ నుండి వేలాడుతూ ఉన్నట్లు కనిపించింది. గంట అందానికి ముగ్ధుడైన మను, దాన్ని తన సొంతం చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు.

మ ను గంటను పట్టుకోవడానికి ప్రయత్నించినప్పుడు, అది పెద్దగా మోగింది, అడవి మొత్తం ప్రతిధ్వనించింది. ధ్వనికి ఆనందించిన మను, కొత్త ఆనందాన్ని పొందాడు . గంటను ఎక్కడికి వెళ్లినా తనతో పాటు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాడు.

అడవిలోని ఇతర జంతువులు మనుతో పాటు వచ్చిన మధురమైన ధ్వని గురించి ఆసక్తి వినసాగాయి .అవి ఎంచక్కా గుమిగూడి మోగే గంటణి చూసేవాళ్ళు .

శ్రద్ధ లోపించిన మను, ఆటపాటల విన్యాసాలు చేయడం ప్రారంభించాడు. గంటను ఆనందంగా మోగించి నప్పుడల్లా పరవశించిన జంతువులు మను మాయా గంటను పొగిడసాగాయి

.. అయితే, కాలక్రమేణా, గంట నిరంతరం మోగింపు కొన్ని జంతువులను చిరాకు పరిచింది. వారు నిరంతర శబ్దంతో తమ రోజువారీ కార్యకలాపాలపై దృష్టి పెట్టడం కష్టంగా భావించారు. విద్యా అనే తెలివైన పక్షి మను వద్దకు వచ్చి, గంటను ఆలోచనతో ఉపయోగించమని సలహా ఇచ్చింది.

మొదట నిర్లక్ష్యంగా ఉన్నా, మను ఇతరులపై దాని ప్రభావాన్ని పరిగణించకుండా గంటను మోగించడం కొనసాగించాడు. చివరకు, నిరంతర శబ్దాన్ని భరించలేని జంతువులు అడవి సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించాయి.

సమావేశంలో, విద్యా పరిస్థితిని వివరించింది, ఇతరుల శ్రేయస్సును పరిగణించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. తన తప్పును గుర్తించిన మను, సమతుల్యత అవసరాన్ని అర్థం చేసుకుని, గంటను మరింత జాగ్రత్తగా ఉపయోగించడానికి అంగీకరించాడు.

ఆ రోజు నుండి, మను అడవికి ఆనందాన్ని కలిగిస్తూ, ఎప్పుడప్పుడు, తీపిగా మోగే గంటకు ప్రసిద్ధి చెందాడు. జంతువులు మను సామరస్యాన్ని అభినందించాయి, అంతేకాకండా మను ఆనందాన్ని పొందడంలో ఇతరులను పరిగణించడం యొక్క విలువను నేర్చుకున్నాడు.


కథ యొక్క నీతిబోధ ఏమిటంటే, ఇతరుల శాంతి మరియు శ్రేయస్సులను భంగపరచకుండా, ఆనందం మరియు అందం ఆస్వాదించడం మంచిది.

★★★






దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి



తేడాలు కనిపెట్టండి




బొమ్మకు రంగులు వెయ్యండి



రాశి ఫలాలు

# ఈ నెల మీ అదృష్టం....

కొలుకుల చంద్ర శేఖర్









ప్రయత్నాలు సిద్ధిస్తాయి. పట్టుదలతో శుభఫలితాలు అందుకుంటారు. ఆవార సంప్రదాయాలకు పెద్దపీట వేస్తారు. ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. ఆదాయానికి తగిన వ్యయం ఉంటుంది. ఆరోగ్యం సహకరిస్తుంది. కుటుంబసభ్యుల సహకారంతో మంచి జరుగుతుంది. ముఖ్యమైన నిర్ణయాల విషయంలో ధైర్యంగా వ్యవహరించాలి. ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. శుభకార్య పరంపర కొనసాగుతుంది.




పలలంతో అనుకున్నది సాధిస్తారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగానిర్వహిస్తారు. వృత్తిఉద్యోగవ్యాపారాల్లో విజయసిద్ధి కుటుంబపరంగా శుభవార్తలు వింటారు. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు శుభకార్యాల్లో పాల్గొంటారు. భూగృహ లాభాలున్నాయి. ఆరోగ్యప్రదంగా– ఆర్థికపరంగా ఏర్యాలేదనిపిస్తుంది. శత్రువులు పరోక్షంగా ఇబ్బందిపెట్టవచ్చు. విద్యార్థులకు మంచి ప్రయోజనాలు .




మంచి శుభకాలం ప్రయత్నాలు ఫలిస్తాయి ఆర్థికంగానూ శుభఫలితాలున్నా ఖర్చులు తగ్గించుకోండి. పెట్టుబడులకు అప్పులకు దూరంగా ఉండండి ముఖ్యమైన వ్యవహారంలో పెద్దల సహకారం లభిస్తుంది. కలిసివచ్చిన కాలాన్ని మంచిపనులకు పరియోగం చేయండి. ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగపరంగా బాధ్యతలు పెరుగుతాయి కుటుంబసభ్యుల ప్రోత్సాహం లభిస్తుంది.




: గ్రహ సంచారంలో మార్పు లేదు ముఖ్యమైన నిర్ణయాల్లో తొందరపాటు వద్దు. శత్రువులతో ఆచితూచి వ్యవహరించాలి అనవసర విషయాల్లో తలదూర్చకండి ప్రయాణాల్లో జారక సహించండి. మిత్రుల సూచనలు మేలు చేస్తాయి. పక్కా ప్రణాళికలతో సత్ఫలితాలు సాధిస్తారు. ఆరోగ్య–ఆర్థికపరమైన విషయాల్లో శ్రద్ధ వహించాలి. ఖర్చులు అధిరం




మిశ్రమంగా గ్రహసంచార ఫలితాలు అభీష్టాలు సిద్ధిస్తాయి. అప్పగించిన పనులు సమర్థవంతంగా పూర్తిచేస్తారు. ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోకండి. కొన్ని సంఘటనలు నిరుత్సాహపరిచినా కోలుకుంటారు. కీలక విషయాల్లో అప్రమత్తత అవసరం ఖర్చుటక్కునా ప్రయోజనాలు పొందుతారు. కొన్ని ముఖ్య కార్యాలు వెంటనే పూర్తికాకపోయినా సహనం కోల్పోవద్దు,





అవసరానికి సహాయం చేసేవారున్నారు. ఆర్థికంగా అనుకూల ఫలితాలు. సమాజంలో కీర్తిప్రతిష్టలు పెరుగుతాయి. ఆర్థికంగా రం లభిస్తుంది. కుటుం మిత్రబలం పెరుగుతుంది. పెద్దల సహకారం జీవితం అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలు వ్యనిహరించండి. ఆరోగ్యపరంగా మంచి మార్పులు.

# ఈ నెల మీ అదృష్టం...








విజయాలు చేసుకుంటారు. లాభదాయక ఫలితాలు పెద్దలు మీ పనితీరులో సంతృప్తి చెందుతారు. కుటుంబసభ్యులకు శుభకాలం ఆరోగ్యం. సహకరిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది. తగిరింత ఆదాయం లభిస్తుంది. మరస్సౌఖ్యం ఉంటుంది. సంతానపరంగా శుభవార్తలు కుంటారు. శుభకాలం కోనసాగుతున్న భవిష్యత్ అమలు చేయండి.




కీర్తిప్రతిష్ఠలుపెరుగుతాయి. వృత్తిఉద్యోగ వ్యాపారాల్లో ప్రోత్సాహకర వాతావరణం, ఆశయ సాధనలో సఫలీకృతులవుతారు. వ్యాపారంలో మంచి లాభాలు శుభకార్యాల్లో పాల్గొంటారు. కుటుంబసభ్యుల సహకారంతో నూతన కార్యక్రమాలు చేపడతారు. కీలక విషయాల్లో ముందుచూపుతో వ్యవహరించడం ఉత్తమం. దూర ప్రయాణాలు కలిసివస్తాయి. చిన్న చిన్న ఆటంకాలు అధిగమిస్తారు, .




మేలు జరిగే  విధంగా గ్రహసంచారం. చేపట్టిన పనులు ఆలస్యమైనా. పూర్తిచేస్తారు. కుటుంబసభ్యుల సహకారం లభిస్తుంది. వృత్తిఉద్యోగవ్యాపారాల్లో ఆర్థికంగా బాగుంటుంది. బంధమిత్రుల ఆదరాభిమానాలు ఉంటాయి. ఆరోగ్యం వత్తిడి తగ్గుతుంది. సంతృప్తికరం. ఆధ్యాత్మికంగా శుభకాలం. ముఖ్య వ్యవహారాల్లో ఆవేశం పనికిరాదు. నెల చివర్లో ప్రశాంతంగా ఉంటారు.




అనుకూల మైన కాలం. మహాకష్టాలు నెరవేర్చుకుంటారు. చిన్న తరహా వత్తిడులు ఉన్నా అధిగమిస్తారు. చేపట్టిన పనుల్లో మంచి ఫలితాలు సాధిస్తారు పనితీరుతో అందరినీ ఆకట్టుకుంటారు.. అర్థికపరంగా సంతృప్తికరం సంతానాభివృద్ధికి సంబంధించిన శుభవార్తలు వింటారు. ప్రయాణాలు కూలిస్తాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. స్వల్ప అనారోగ్య సూచనలు ప్రతి చిన్న విషయానికి ఆగ్రహావేశాలకు లోనుకావద్దు




వ్యాపారంలో  తొందరపాటు నిర్ణయాలు వద్దు ఆరోగ్యాని రధక్ష్యం చేయకండి. ఆత్మీయుల సహకారం మేలుచేస్తుంది ఆర్థికంగా పారుపు సూత్రాన్ని పాటించండి .డబ్బు వృధాగా ఖర్చుకాకుండా చూసు కొండి .




ఊహించని ఫలితాలు వస్తాయి. వచ్చినఅవకాశం చేజారకుండ దూసికోవాలి అవసరానికి నోటీవారి సాయం అందుతుందిఅపరిచితులతో జాగ్రత్తగా వ్యవహరించండి. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.

**రూ. 25 /-** రూపాయలు


సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**


ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును




చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును

# సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

## సుమతి 'సాహితీ సామ్రాట్ ' పోటి మార్చి- 2024 ఫలితాలు

### ఈ నెల ఉత్తమ కథలు :

**మొదటి బహుమతి రూ1000 /-**

1.అమ్మనౌతా -డా.ఎం .సుగునారావు

2.జీవుతంలో మలుపులు -కె .రాధా హిమబిందు

(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును

**రెండవ బహుమతి రూ500/-**

1.పుత్రునికి పునర్జన్మ -కె .శైలజ

2. సమాధి కట్టండి -పి .వసంత

(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

**కన్సొలేషన్ బహుమతి పొందిన కథలు :**

1. మాతంగి గోత్రస్య -పి .రత్నాకర్

2. ఇళావని -ఆర్ .ప్రతాప్

3. నకిలీ మనిషి -ది .పద్మావతి

4. మానవత్వం పరిమళించే -కె .అమృత జ్యోత్స్న

(బహుమతి లేకపోయినా పోటికి పరిగణించబడును )

**సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథలు :**

1. భిక్షుకి -యు .మధుపత్ర్ శైలజ

2. అపర్ణ -యశోద కైలాష్

4. బ్లాక్ బటర్ఫ్లై -ఎం .వీరేశ్వర రావు

### ఈ నెల ఉత్తమ కవితలు:

**మొదటి బహుమతి రూ500 /-**

1. అచ్చరం -తాటి హరీష్

2. ఆత్మహత్య -ఎస్.వి.రమణారావు

(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

**రెండవ బహుమతి రూ250/-**

1.కొడి గట్టిన దీపం -ఎస్ .శ్రీనివాసరావు

2. దేహపు బావిలో -కె .ప్రసాద్

(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును)

**కన్సొలేషన్ బహుమతి**

1. నాకెందుకు భయం -కె వి సూర్యనారాయణ

2. మళ్ళీమామూలే -పి .అన్నపూ ర్ణ

3. శ్రమ పూల దేహం - పి .సీతారామరాజు

(బహుమతి లేకపోయినా పోటికి పరిగణించబడును)

**సాధారణ ప్రచురణకు ఎన్నికైనవి :**

1. సజీవ శవ ఆక్రందన -ఆళ్ళ నాగేశ్వరరావు

2.నేరం నాది కాదే -కె .భానుప్రియ

3. వివర్ణమైన స్వర్ణభారతం -జి .సూర్యనారాయణ

4. చిన్నారి నేస్తం - ఇ .మాధవి

**సుమతి**

**అంతర్జాల సకుటుంబ మాస పత్రిక**

## సుమతి" సాహితి సామ్రాట్ " పోటీలు

## సుమతి సాహితి సామ్రాట్ పోటీలు

జనవరి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు
ప్రతి నెల కథలు కవితల పోటి నిర్వహించబడుతుంది .
ఉత్తమ కథకు మొదటి బహుమతి రూ1000/-,
రెండవ బహుమతి రూ500 /-
ఉత్తమ కవితకు మొదటి బహుమతి రూ250/- ,
రెండవ బహుమతి రూ116 /-

ఇవ్వబడుతుంది
ఎక్కువ బహుమతులు పొందిన కథా/కవితా రచయతలకు

### "సుమతి సాహితి సామ్రాట్ "

బిరుదుతో సత్కరించబడతారు
ప్రతి నెల 25 వ తారీఖు లోపల వచ్చిన వాటిని అ నెలలో పోటికి తీసుకోవటం జరుగుతుంది
మీ రచనలను పంపవలసిన చిరునామా
sumathi.potilu@gmail.com




www.tsreddy.in

photoindiabza

T.S.REDDY FRPS

PHOTO INDIA

SINCE - 1984

0866 - 2437338
+91 98480 74688

photoindiabza

www.photoindia.in

photoindiabza@gmail.com

# 29-36-33, Museum Road, Vijayawada - 520002 A.P,INDIA